ఈనాడు కర్నూలు

ఆదివారం 7 జనవరి 2018 | 16 పేజీలు

బాబోయ్.. బాంబ్ సైక్లోన్! 14లో

రతనాల సీమకు చంద్రోదయం



ఈనాడు డిజిటల్ - కర్నూలు

కందనవోలు ప్రగతి వెలుగులతో విరాజిల్లుతోంది. ఎన్నో కీలక పరిణామాలకు నాంది పలికింది. అభివృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయి. వీటితో పాటుగా ముఖ్యమంత్రిగా జిల్లాకు వచ్చిన తొలిసారి ఇచ్చిన హామీల్లో మరికొన్ని ప్రాజెక్టులు పట్టాలెక్కాల్సి ఉంది. చంద్రబాబు కరుణ కోసం మరికొన్ని సమస్యలు ఎదురుచూస్తున్నాయి. జిల్లాకు వచ్చిన ప్రతిసారీ వరాల జల్లులు కురిపిస్తున్న నేత సిద్ధాపురం ఎత్తిపోతల ప్రారంభం సందర్భంగా ఈసారి ఏం ప్రకటిస్తారోనని జిల్లావాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు ఎనర్జీ టానిక్‌గా కొత్త సంవత్సరం జిల్లాలో తొలిసారి అడుగు పెడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఎమ్మెల్సీ విజయం కానుకగా జిల్లా నేతలు ఇప్పటికే ఇచ్చారు.

- నెరవేరిన సిద్ధాపురం ఎత్తిపోతల
- చేనేతలను ఊరిస్తున్న టెక్స్‌టైల్ పార్కు
- పుడమి పుత్రులను అక్కున చేర్చుకోవాలి
- జిల్లాలో నేడు ముఖ్యమంత్రి పర్యటన

14వ సారి ఆగమనం

రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రస్థాయిలో స్వాతంత్ర్య దిన వేడుకలు జిల్లాలో జరిగాయి. ఆ సమయంలో 50కి పైగా హామీలు ముఖ్యమంత్రి ఇచ్చారు. అలా ఇప్పటివరకు కర్నూలు జిల్లాలో 13సార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. ఈ పర్యటనల సమయంలో ఇచ్చిన హామీల సంఖ్య 147. ఈ హామీల్లో ఇప్పటి వరకు 78 హామీలు పరిష్కరించారు. 62 హామీలు వివిధ దశల్లో ఉన్నాయి. ఏడు హామీలు ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. 14వ సారి జిల్లాకు అడుగు పెడుతున్న ముఖ్యమంత్రి ఈ హామీలపై దృష్టి పెట్టే అవకాశం ఉంది. రూ.180 కోట్లతో ప్రతిపాదనలు పెట్టినా....

(మిగతా 2లో)



సూపర్ మచ్చి..

నంద్యాలలో శనివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

నొప్పుల నుండి స్వేచ్ఛ పొందండి

డా. కేర్ హోమియోపతి

టోల్ ఫ్రీ: 1800 103 1636



గాయత్రి ఎస్టేట్, కర్నూలు. మరింత సమాచారం కొరకు: 9030 56 1188

రోహిణి ఇన్‌ఫ్రా అవెన్యూస్ ప్రై. లి. వారి

శ్రీవారి సుదర్శనం



Independent 2 BHK 30'x45' Deluxe Houses

కర్నూలు నగర కార్పొరేషన్ పరిధిలో
నంద్యాల చెక్‌పోస్టుకు అతి సమీపంలో
నందికొట్కూరు రోడ్‌కు, యెలుకూరు ఎస్టేట్స్ ప్రక్కన, కర్నూలు.

ఈ రోజుల్లో ఇల్లు కొనేవారు తెలివైన వారు కానీ మా ప్రాజెక్ట్‌లో కొనేవారు విలువైన ఆస్తులు కొనే తెలివైన వారు

మా ప్రత్యేకతలు
- క్లియర్ టైటిల్
- వాస్తు ప్రకారం నిర్మాణం
- బ్లాక్ టాప్ రోడ్స్
- 24x7 సెక్యూరిటి
- మెయిన్ ఎంట్రెన్స్ ఆర్చ్
- ఓవర్ హెడ్ ట్యాంక్
- లోన్ సౌకర్యం
- డ్రైనేజి ఫెసిలిటి
- స్ట్రీట్ లైట్స్
- సిసి కెమెరా ఫెసిలిటి

Shop No. 10, 11, 12, Soma Arcade, Near Raj Vihar, RS Road, Kurnool.
91 60 03 89 88
888 666 2148.

సిద్ధాపురం ఎత్తిపోతల పథకం
ప్రారంభోత్సవ ఆహ్వానము





ఆత్మకూరు మండల ప్రజల జీవనాడి మండల పంటపొలాలను సస్యశ్యామలం చేయడానికి నాటి దివంగత మంత్రివర్యులు బుడ్డా వెంగళ రెడ్డి గారి కలలను సాకారం చేస్తూ అవిశ్రాంత శ్రామికులు మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సహకారంతో నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారి పర్యవేక్షణలో నిర్మించిన సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర మంత్రులకు, శాసనసభ్యులకు, నియోజకవర్గ ఇంఛార్జీలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, కర్నూలు జిల్లా ప్రజలకు స్వాగతం - సుస్వాగతం.



శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు

శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు
శాసనసభ్యులు శ్రీశైలం నియోజకవర్గం

నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రీశైలం నియోజకవర్గం.

పెద్దకర్మ



వృత్తిపట్ల అంకిత భావం, జీవితం పట్ల మీ నిబద్ధత ఎందరికో ఆదర్శనీయం. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే మీ నిరాడంబరత మీ ఔన్నత్యానికి దర్పణం. మంచితనానికి మారుపేరుగా నిలిచి, ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు పంచి మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన కీ॥శే॥ సురగౌని. రామాంజనేయులు గారి మరణం మాకు తీరని లోటు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే. సురగౌని.రామాంజనేయులు గారు
రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజినీర్ - APSPDCL
జననం: 1-07-1957, మరణం: 28-12-2017

భార్య: శ్రీమతి S.రంగమ్మ
తల్లి: S.క్రిష్ణవేణమ్మ

తమ్ముళ్లు - మరదళ్లు
S.ప్రసాద్ - S.కళావతి
S.మంజునాథ్ - S.సుకన్య
S.శ్రీనివాసులు - S.లావణ్య

కూతురు - అల్లుడు
K.అనూష - K.మహర్షి

కుమారుడు: S.సాయి శ్రీకాంత్ (B.Tech)
VIT యూనివర్సిటీ, వేలూరు.

కుటుంబసభ్యులు, బంధుమిత్రులు మరియు మిత్రులు

గమనిక: 7.1.2018వ తేది ఆదివారం మా స్వగృహం డోర్.నం.87/1201-11-3, సోమిశెట్టినగర్, Near హోసన్నా మందిరం, కర్నూలు నందు ఉదయం 10.30 గంటలకు పెద్దకర్మ జరుగును. సెల్: 9490153589, 7989201807.

(Dwaraka) https://t.me/telugudailynews

ఎనిమిదేళ్లకే.. నూరేళ్లు నిండాయా తల్లీ..!

☛ చిన్నహోతూరు ఘటనలో ఎనిమిదికి చేరిన మృతుల సంఖ్య

కొత్తపేట (హొళగుంద), న్యూస్‌టుడే : ఆస్పరి మండలం చిన్నహోతూరు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన నెరణికితండా మజరా కొత్తపేటకు చెందిన స్రవంతి (8) చికిత్స పొందుతూ మృతిచెందారు. గాయపడిన చిన్నారిని మెరుగైన వైద్యం కోసం కర్ణాటకలోని బళ్లారి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స కోలుకోలేక శనివారం మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. ప్రమాదం జరిగిన రోజు ఏడుగురు చనిపోయాగా.. చిన్నారి మృతితో ఆ సంఖ్య ఎనిమిదికి చేరింది. బాధాకర విషయమేమింటంటే ప్రమాద ఘనలో చిన్నారి తండ్రి నారాయణప్ప సైతం మృతి చెందారు. ఒకే కుటుంబంలో తండ్రీ కుమార్తె చనిపోవడంతో బంధువుల రోదనలు మిన్నంటాయి. స్థానిక ప్రాథమిక పాఠశాలలో చిన్నారి నాలుగో తరగతి చదివేదని సర్పంచి తిమ్మప్ప తెలిపారు. కుటుంబ సభ్యులంతా వలస వెళుతుండటంతో చిన్నారిని ఒక్కదాన్నే ఇంటి వద్ద వదలి వెళ్లలేక వారి వెంట తీసుకెళ్లారు. విధి వక్రించి తిరుగు ప్రయాణంలో కుటుంబ యజమాని, కుమార్తెను పోగొట్టుకుని సుంకమ్మ (భార్య) విలపిస్తున్న తీరు గ్రామస్థులను కంట తడిపెట్టించింది.


స్రవంతి (పాత చిత్రం)


విలపిస్తున్న గ్రామస్థులు

కురువ అవివాహితులకు సువర్ణావకాశం

☛ నేడు ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం



కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో కురువ సంఘం సహకారంతో కురువ కులస్థుల అవివాహితులైన యువతీ యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంది. దీనిద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరమవుతుంది. ఆసక్తి గల యువతీయువకుల తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంతోపాటు సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 7వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఈ దిగువ చిరునామాలో సంప్రదించొచ్చు.

డాక్టర్ టి.పుల్లన్న, శ్రీ బాలాజీ క్లినిక్, మద్దూర్‌నగర్, కర్నూలు.

ఫోన్ నంబరు : 80085 51140

రిజిస్ట్రేషన్‌కు వచ్చేటప్పుడు వధువు, వరుడు Biodata, ID proof (Aadhar/Pan card/Voter ID/Driving Licence/Passport)&photos వెంట తీసుకురావాలి. లేదా మా WhatsApp Number :**9398371191కు, ఈ-మెయిల్ : kurnool@eenadupellipandiri.net కు పంపొచ్చు.**

కేంద్రం నిధులతో రాష్ట్రం సోకులు

☛ భాజపా నేత ధ్వజం

కర్నూలు బీక్యాంపు, న్యూస్‌టుడే : సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే తెదేపా నాయకులు ముఖ్యమంత్రి బొమ్మ ముద్రించుకుంటూ కేంద్ర ప్రభుత్వాన్ని చిన్నచూపు చూస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య విమర్శించారు. ఆయన శనివారం కర్నూలులో మాట్లాడారు. చంద్రన్న బీమా పథకం, ఎన్టీఆర్ గృహాల మంజూరుకు సంబంధించి కేంద్రం నిధులు ఇస్తోందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కింద ఎస్సీలకు ఇచ్చే ఇనోవా కారుకు సైతం రుణాలు ఇస్తుంటే కేవలం ముఖ్యమంత్రి ఫొటో మాత్రమే వేయించుకోవడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరు చూస్తుంటే సొమ్మొకరిది.. సోకొకరిది అన్న చందంగా మారిందన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న రోజులో తెదేపా భారీ మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన ఉంటే భాజపా నాయకులకు కనీసం ఆహ్వాన పత్రికలు పంపకపోవడం దారుణమన్నారు.

పక్కదారి పడుతున్న పేదల రేషన్ బియ్యం

శిరువెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాల సమాచారమివ్వండి.. ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం నిందితులపై చర్యలు తీసుకుంటాం అని పోలీసు అధికారులు గ్రామ సభలు పెట్టి మరీ చెబుతుంటారు. అందుకు స్పందించిన మండలంలోని ఓ వ్యక్తి ఆటోలో పేదల బియ్యం (రేషన్ దుకాణాల ద్వారా తీసుకునే కార్డుదారుల నుంచి కొనుగోలు చేసి తీసుకువెళ్తున్న ఆటో) పక్కదారి పడుతున్నాయని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఓ పోలీసు అధికారికి సమాచారమిచ్చారు. తక్షణమే స్పందించి తన సిబ్బంది ద్వారా సంబంధిత ఆటోను వెంబడించి పట్టుకోమని చెప్పాల్సిన ఆ అధికారి నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో సమాచారమిచ్చిన వ్యక్తి ముక్కున వేలేసుకోవాల్సి వచ్చింది. సంబందిత విషయం సీఐ యుగంధర్‌బాబు వద్ద 'న్యూస్‌టుడే' శనివారం ప్రస్తావించగా.. తన పరిధిలో పనిచేస్తున్న ఓ పోలీసు అధికారి సమాచారమిచ్చిన వ్యక్తికి నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చిన విషయం తెల్సిందన్నారు. ఆ సమాచారం తనకు వెంటనే తెలియగా.. సంబంధిత ఆటోను తమ సిబ్బంది వెంబడించేలోపే అది కనుమరుగైందన్నారు. ఈ విషయమై నిఘా ఉంచామని తెలిపారు.


ఆటోలో తరలిపోతున్న రేషన్ బియ్యం

సెలవుపై డీఈవోకు అవగాహన కరవు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరుగుతున్న గ్రామాల్లో ఆదివారం పాఠశాలలు నిర్వహించాలని పాఠశాల విద్యా కమిషనర్ గతంలోనే స్పష్టంగా ఉత్తర్వులు ఇచ్చారని, కానీ జిల్లా విద్యాధికారిణికి అవగాహన లేక జిల్లాలోని ఉపాధ్యాయులను ఇబ్బందులను గురిచేస్తున్నారని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు హెచ్.తిమ్మన్న శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. సెలవుపై గందరగోళం నెలకొందని డీఈవో దృష్టికి తీసుకెళ్లగా ఆదివారం కూడా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలను నడపాలని చెప్పడం బాగాలేదన్నారు. రాత్రి సమయంలో కలెక్టర్ గారు మార్పులు చేశారంటూ బుకాయించడం మంచిదికాదన్నారు.

శ్రీశైలం జలాశయం నీటిమట్టం 869.30 అడుగులు

సున్నిపెంట సర్కిల్ న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయం నీటిమట్టం శనివారం సాయంత్రం 5 గంటల సమయానికి 869.30 అడుగులకు చేరుకోగా నిల్వ సామర్థ్యం 138.6125 టీఎంసీలుగా నమోదైంది.

భారతీయ స్టేట్ బ్యాంక్
ప్రాంతీయ వ్యాపార కార్యాలయములు, కర్నూలు
మొండి బకాయిల పరిష్కారానికి మేళా
మొండి బకాయిల పరిష్కారానికి 2018 జనవరి 8, 9, 10 తేదీలలో భారతీయ స్టేట్ బ్యాంక్ ...
ప్రదేశం : కర్నూలు
తేది : 07-01-2018
Sd/- రీజనల్ మేనేజర్
ప్రాంతీయ వ్యాపార కార్యాలయములు, కర్నూలు

కర్ణాటక బ్యాంకు, నంద్యాల శాఖ
ఫోన్: 08514-245800, 9440323468

గోదాములోని సరకు నిల్వల ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందు మూలముగా కర్ణాటక బ్యాంకు నంద్యాల మేనేజరుగారు గతంలో 2017 సెప్టెంబరు 3వ తేదీన ఈనాడు దినపత్రిక కర్నూలు జిల్లా ఎడిషన్ నందు **1.వాణి వెంకటేశ్వర కోల్డ్ స్టోరేజి, 2.లక్ష్మి కోల్డ్ స్టోరేజి** గోదాములలోని సరుకు (ఎండు మిరపకాయలు, పసుపు, పెసలు కందులు) నిల్వల బహిరంగ వేలం ప్రకటన ఇచ్చారు. అయితే ఈరోజు వరకు కాలవ్యవధి తీరినా రుణ గ్రహీతలు రుణ మొత్తం చెల్లించుటలో విఫలమైనందు వలన తిరిగి ఇ-వేలము/ బహిరంగ వేలము వేయుటకు నిశ్చయించినారు.

నియమ నిబంధనలు: 1.ఇ-వేలమును ఎక్కడ ఎలా ఉన్నది అలాగే మరియు ఏది ఎలా ఉంటే అలాగే అను పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించబడును. 2.ఇ-వేలంను పోర్టల్‌ను www.mktyard.com ద్వారా తేది 23/01/2018 నుండి అమ్మకం అయినంత వరకు ప్రతిరోజు ఉదయం 11.00 నుంచి 4 గంll వరకు నిర్వహించబడును. 3. ఇ-వేలం యొక్క వివరములతో కూడిన పద్ధతి మరియు నియమ నిబంధన వలన ఆసక్తి గల బిడ్డర్లు www.mktyard.comలో చూడగలరు. మరియు బహిరంగ వేలంలో కూడ పాల్గొనే అవకాశం కలదు.

తేది: 07/01/2018 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం: నంద్యాల **కర్ణాటక బ్యాంక్, నంద్యాల.**

రతనాల సీమకు.. చంద్రోదయం

(మొదటిపేజీ తరువాయి) సుంకేసుల 0 కి.మీ. నుంచి పాత కడప ట్యాంకు వరకు కేసీ కెనాల్ 306 కి.మీ. పొడవున ఉంది. 1996-2004 వరకు ఆధునికీకరణకు అనుమతి ఇవ్వడంతో కేసీ కెనాల్ కాల్వలో లైనింగ్ పనులు జరిగి చక్కగా తయారైంది. బచావత్ అవార్డు ప్రకారం తుంగభద్ర నుంచి కేసీ కెనాల్‌కు 39.090 టీఎంసీల నీరు ఇవ్వాల్సి ఉంది. అప్పట్లో లైనింగ్ వల్ల కేసీలో నీరు వృథా కాదు కాబట్టి 8 టీఎంసీలు ఎస్‌ఆర్బీసీకి ఇచ్చేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వగలిగింది. 2009 వరదల తర్వాత సుంకేసుల 0-40 కి.మీ. పడిదెంపాడు వరకు లైనింగ్ పూర్తిగా దెబ్బతిని కాల్వ సామర్థ్యం 3,850 క్యూసెక్కులు అయినా 2,500 క్యూసెక్కులు మించి వదల్లేక పోతున్నారు. దీని మరమ్మతులకు రూ.180 కోట్లు ప్రతిపాదనలు సిద్ధం చేసి పలుసార్లు ప్రభుత్వానికి నివేదించినా ఫలితం లేదు. మరోవైపు తుంగభద్ర నుంచి కేసీ కెనాల్ ఆయకట్టుకు 3.5 టీఎంసీల నీరు అత్యవసరమని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా.. 1 టీఎంసీకి అవకాశం ఇచ్చారు. 1.40 లక్షల ఎకరాల్లో ఆయకట్టు ఉండటం వల్ల ఈ ఏడాది ఫిబ్రవరి వరకు నీటి అసవరం ఉంది. మిగిలిన 2.5 టీఎంసీలు వెంటనే అందేలా చూడాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

చేనేతలకు అండ లభించాలి

చంద్రబాబు నాయుడు పాదయాత్రలో చేనేతలకు ఇచ్చిన హామీ ప్రకారం 2014లో మళ్లీ తెదేపా అధికారంలోకి వచ్చాక ఎమ్మిగనూరు-ఆదోని రాష్ట్రీయ రహదారిపై బనవాసీ వద్ద జౌళి పార్కు మంజూరు చేశారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఈ భూమి కొలతలు వేయగా 91.31 ఎకరాలు లెక్క తేలింది. ఈ భూమిని 2015లో హ్యాండ్‌లూమ్స్(చేనేత) పరిశ్రమల శాఖ అధికారులకు అప్పగించారు. టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుపై 'డిటైల్ ప్రాజెక్టు రిపోర్టు'(డీపీఆర్) ఎట్టకేలకు పూర్తి చేశారు. నెల రోజుల క్రితం సైతం స్థల పరిశీలన చేశారు. ఏదైనా పరిశ్రమ ముందుకు రావాలంటే టెక్స్‌టైల్స్ పార్కు కోసం కేటాయించిన స్థలంలో రహదారులు, నీటిసౌకర్యం, వీధిదీపాలు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని రూ.50 కోట్లకు బడ్జెట్ అవసరమని ప్రతిపాదనలు హ్యాండ్‌లూమ్స్ కమిషనర్ శ్రీనివాస్ శ్రీనరేష్ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. నెలలు గడుస్తున్నా నేటికీ నిధులు మంజూరు ఊసేలేదు. ఈ పార్కు ఏర్పాటైతే వేలాది మంది చేనేతలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగం.


జౌళి పార్కుకు వేసిన శిలాఫలకం

కర్షకులు కంటతడితో ఎదురుచూపు

జిల్లాలో అక్టోబర్‌లో కురిసిన అధిక వర్షాలకు పంటలు వర్షార్పణం అయ్యాయి. నీళ్లల్లో పంటలు నాని పొలాలు వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెగుళ్లు, నాణ్యత లేని పంటతో అప్పుల ఊబిలో అన్నదాతలు కూరుకుపోయారు. జిల్లాలో సుమారు 58,698 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. ఆ తర్వాత గణనలో 21,693 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినట్లు ధ్రువీకరించారు. డిసెంబరులో కరవు బృందం సైతం జిల్లాలో పర్యటించి వెళ్లింది. కరవు సాయం కోసం 34 మండలాల్లో 30,994 మంది రైతులు రూ.30.66 కోట్ల పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు.

☛ 30 కిలోల బరువు గల జత గంపలు పత్తికొండ మార్కెట్‌లో రూ.30-40 ధర పలుకుతున్నాయి. కొన్నిరోజుల కిందట అయితే కిలో 40 పైసలు పలికింది. పెట్టిన పెట్టుబడులకు సైతం రాక టమోటా రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. కూలీలకు కూలీ ఇచ్చిన ఖర్చు కూడా మార్కెట్‌కు వెళితే రావడం లేదంటూ పంటను పొలాల్లో వదిలేస్తున్నారు. జిల్లాలో 17 వేల హెక్టార్లలో టమోటా ఈ ఏడాది సాగైంది.


మర్లమడికి గ్రామంలో నీట మునిగిన మిర్చిపైరు(పాతచిత్రం

☛ ఆయిల్‌ఫెడ్ ద్వారా జిల్లాలో ఆరు కేంద్రాలు ఏర్పాటుచేసి వేరుశనగ కొనుగోళ్లు మొదలు పెట్టారు. గోదాముల కొరతతో కొనుగోళ్లకు నిరంతరం ఆటంకంగా మారుతోంది. ప్రస్తుతం నెల్లూరు, గూడూరు పరిధిలో ఎస్‌డబ్ల్యూసీ, సీడబ్ల్యూసీ గోదాములు తీసుకుని కొనుగోలు చేసిన పంటను తరలిస్తున్నారు. జిల్లాలో 79 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి ఉంటుందని అధికారుల అంచనా కాగా, ఆయిల్‌ఫెడ్ ద్వారా 19వేల మెట్రిక్ టన్నులు అంటే 1.90 లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు 70 వేల క్వింటాళ్లు రైతుల నుంచి కొన్నారు.

వరద పరిరక్షణ గోడ ఆలకించరూ...

2009 వరద సమయంలో జిల్లా ప్రజలు వణికిపోయారు. గత అక్టోబరులో కురిసిన వర్షాలకు సైతం వరదనీరు పోటెత్తడంతో మళ్లీ కర్నూలు మునకేయాల్సిందేనా? అని ప్రాణభయంతో రాత్రిళ్లు నిద్ర కాశారు. జిల్లాకు వరద పరిరక్షణ గోడ ఏర్పాటుకు హంద్రి, వక్కెరవాగు, సుద్దవాగు, తుంగభద్ర నదుల రక్షణ గోడ పథకం పేరుతో 2008, డిసెంబరులో రూ.244 కోట్లు నిధులు మంజూరయ్యాయి. గుత్తేదారు పనుల జాప్యంతో 2009లో వచ్చిన వరదలకు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. మరెన్నడూ చేదు అనుభవాన్ని ప్రజల దరిచేరకుండా అప్పట్లో మట్టిగోడ బదులు కాంక్రీట్ గోడ ఏర్పాటు చేయాలంటూ రూ.750 కోట్లతో ప్రతిపాదనలు పెట్టినా ఆచరణకు నోచుకోలేదు.

(Dwaraka) https://t.me/telugudailynews

✦ జిల్లాలో కర్నూలు-I డిపో మినహా అన్నీ నష్టాల్లోనే

✦ రూ.5.61 కోట్లతో అతి ఎక్కువగా ఎమ్మిగనూరు డిపో

✦ రూ.84.45 లక్షలతో అతి తక్కువగా నంద్యాల డిపో

నష్టం తగ్గినా.. ఏం 'లాభం' లేదు..!

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: ఎన్ని ప్రణాళికలు, పథకాలు రూపొందించినా ఆర్టీసీ ప్రగతి చక్రం లాభాల బాట పట్టడం లేదు. నష్టాల నుంచి గట్టెక్కడం లేదు. ఆదాయాన్ని పెంచడానికి ఏం చేసినా ఫలితం మాత్రం కనిపించడం లేదు. రాష్ట్రంలో 18 డిపోలు మాత్రమే లాభాల్లో నడుస్తుండగా, మన జిల్లాలో మొత్తం 12 డిపోలకుగాను కర్నూలు-1 మాత్రమే లాభాలు ఆర్జిస్తోంది. మిగతా 11 డిపోలు నష్టాల బాటలోనే పయనిస్తున్నాయి. గతేడాది కంటే నష్టాలు తగ్గినప్పటికీ లాభాలు మాత్రం రావడం లేదు. ఇక లాభాలు రాకపోయినా సరే కనీసం ఖర్చుకు తగిన ఆదాయం వస్తుందా అంటే అది కూడా రావడం లేదు. ఇంకా ఎన్నాళ్లు ఆర్టీసీ బస్సు లాభాల బాట మీదకు వస్తాయో వేచిచూడాల్సిన పరిస్థితి.

2017 ఏప్రిల్ నుంచి నవంబరు వరకు జిల్లాలోని డిపోల్లో లాభాలను పరిశీలిస్తే అత్యధిక నష్టం ఎమ్మిగనూరు డిపోకు రూ.5.61 కోట్లు వచ్చింది. అతి తక్కువ నష్టం నంద్యాల డిపోకు రూ.84.45 లక్షలు వచ్చింది. కర్నూలు-1 డిపో రూ.1.96 కోట్లు లాభాలతో రాష్ట్రంలో 18వ స్థానంలో నిలిచింది. గతేడాది రూ.58 కోట్లు నష్టం ఉండగా, ఈ ఏడాది రూ.34 కోట్లు నష్టం వచ్చింది. అంటే రూ.24 కోట్లు నష్టం తగ్గింది.



జిల్లాలో మొత్తం 12 ఆర్టీసీ డిపోలు ఉన్నాయి, వాటిల్లో జిల్లాలో గతేడాది లాభ, నష్టాలు ఇలా ఉన్నాయి.

డిపో	2016-17	2017 - నవంబరు వరకు
కర్నూలు-1	రూ.1.96 కోట్లు నష్టం	రూ.1.88 లాభం

☛ జిల్లాలోని మిగతా 11 డిపోల నష్టాల తీరు ఈ కింది విధంగా ఉంది

డిపో	2016-17	2017 - నవంబరు వరకు
నంద్యాల	రూ.5.65 కోట్లు	రూ.84.45 లక్షలు
కర్నూలు-2	రూ.2.81 కోట్లు	రూ.1.29 కోట్లు
ఆళ్లగడ్డ	రూ.4.43 కోట్లు	రూ.2.96 కోట్లు
కోవెలకుంట్ల	రూ.3.73 కోట్లు	రూ.2.87 కోట్లు
ఆదోని	రూ.7.4 "	రూ.4.88 "
బనగానపల్లె	రూ.5.79 "	రూ.3.30 "
నందికొట్కూరు	రూ.5.15 "	రూ.4.11 "
ఆత్మకూరు	రూ.7.9 "	రూ.4.63 "
ఎమ్మిగనూరు	రూ.8.1 "	రూ.5.61 "
డోన్	రూ.5.46 "	రూ.3.62 "
పత్తికొండ	రూ.1.72 "	రూ.1.99 "

పెరుగుతున్న డీజిల్ ధరలు..

గతంలో లీటర్ డీజిల్ రూ.50 ఉండేది. ప్రస్తుతం రూ.67 పెరగడంతో నష్టాలు తగ్గడం లేదు. జిల్లాలో రోజుకు 9 వేల నుంచి 10 వేల లీటర్ల డీజిల్ ఖర్చవుతుంది. ఒకేసారి సుమారు రూ.17 పెరగడంతో ఆర్టీసీకి భారం పెరిగింది. దీంతో ఎన్ని ప్రణాళికలు రూపొందించినా నష్టాలు తప్పడం లేదు. ఈ ఏడాదిలో ఆదాయం రాని మార్గాలు (రూట్లు) తగ్గించినప్పటికీ నష్టాలు తగ్గాయి, కానీ లాభాలు మాత్రం రాలేదు.

రీజియన్ స్వరూపం

☛ ఆర్టీసీ బస్సులు	:	652
☛ అద్దె బస్సులు	:	222 (ఇంద్ర 9, సూపర్ లగ్జరీ 114, అల్ట్రా డీలక్స్ 38)
☛ పల్లె వెలుగు	:	444
☛ ఎక్స్‌ప్రెస్ సర్వీసులు	:	162
☛ మార్గాలు	:	342
☛ రోజుకు తిరిగే కి.మీ.	:	3.50 లక్షలు
☛ రోజుకు రాబడి		రూ.90-95 లక్షలు
గమ్యస్థానాలకు చేరే ప్రయాణికులు	:	3.25 లక్షలు

నష్టాలు రావడానికి కారణాలు

✦ ఎక్కువగా ప్రైవేట్ బస్సు సర్వీసులు పెరగడం

✦ ప్రస్తుతం ఆటోలు విపరీతంగా పెరిగి పల్లె వెలుగు సర్వీసుల ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది.

✦ వ్యక్తిగత వాహనాలను ఎక్కువగా వినియోగిస్తుండటంతో ఆర్టీసీకి ఆదరణ తగ్గింది, మహోత్సవాలకు కూడా ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తుండటం కూడా ప్రభావం చూపిస్తోంది.

✦ ఆర్టీసీకి ఎక్కువగా సూపర్ లగ్జరీ, దూర ప్రాంత్రాలకు వెళ్లే బస్సు సర్వీసుల ద్వారానే వస్తుంది. సూపర్ లగ్జరీ బస్సులు కేవలం 40 శాతం మాత్రమే ఉండి, పల్లె వెలుగు బస్సు సర్వీసులు 60 శాతం ఉండటంతో లాభాలు రావడం లేదు.

విపరీతమైన నష్ట నివారణకు చర్యలు

● విపరీతమైన నష్టాలకు అడ్డుకట్ట వేసేందుకు రద్దీ లేని మార్గాల్లోని బస్సులు రద్దు చేయడం, ప్రయాణికుల అవసరాల మేరకు బస్సులు నడపడం.

● లీటర్ డీజిల్‌కు 5.75 కి.మీ. మైలేజీ, ప్రతి బస్సుకు కనీసం ఓఆర్ 85 శాతంపైగా సాధించడం లక్ష్యంగా పెట్టారు.

● కి.మీ.కు రూ.37 రాబడి వస్తే తప్ప నష్టాల నుంచి బయటపడే పరిస్థితి లేదు. ప్రస్తుతం రూ.27.74 ఉండగా దానిని పెంచడం, ఒక్కో బస్సు రాబడి రూ.10,375 వస్తుండగా రూ.11 వేలు దాటేలా చర్యలు తీసుకోవడం.

● ప్రయాణికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం, సమయపాలన కచ్చితంగా పాటించడం, పరిశుభ్రంగా బస్సుల నిర్వహణ, ప్రయాణికులతో సిబ్బంది మర్యాదగా వ్యవహరించేలా ప్రతి డిపో మేనేజర్ చర్యలు తీసుకోవడం. ప్రయాణికులు ఆటోల్లో ఎక్కకుండా బస్సుల్లో వెళ్లేలా అవగాహన కల్పించడం.

ఖర్చు పెరుగుతోంది - మధుసూదన, ఉప సీటీఎం, నంద్యాల

ఆర్టీసీ సంస్థలో ఖర్చులు పెరుగుతున్నాయే తప్పా ఆదాయం రావడం లేదు. గతంతో రూ.50 ఉన్న డీజిల్ ప్రస్తుతం రూ.67కు పెరిగింది. దీంతో ఖర్చు ఎక్కువగా వస్తూ నష్టాలు తప్పడం లేదు. గతంలో ఉండే నష్టాలకంటే ప్రస్తుతం చాలా వరకు తగ్గాయి. గతంలో నంద్యాల ఆర్టీసీ డిపో రూ.5.65 కోట్లు నష్టాల్లో ఉండగా ప్రస్తుతం రూ.84.45 లక్షలు మాత్రమే ఉంది. ఓఆర్‌ను 70 నుంచి 77 శాతం వరకు పెంచడంతో నష్టాలు తగ్గుతున్నాయి. రాబోయే రోజుల్లో మరింత నష్టాలు తగ్గించి లాభాల బాటలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమశాఖగా మార్పు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని ఆ శాఖ సహాయ సంచాలకులు భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమశాఖ పేరును విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖగా మార్చినట్లు చెప్పారు. వీరికి ఎలాంటి సమస్యలున్నా తమ కార్యాలయంలో ఫిర్యాదు చేయొచ్చన్నారు. 18 ఏళ్లు పైబడిన వారు వైద్య ధ్రువపత్రం ఆధారంగా నెలకు రూ.1,500 పింఛను పొందేందుకు అర్హులని చెప్పారు.



8వ తేదీ నుంచి ప్రయోగ పరీక్షలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి సిల్వర్‌జూబ్లీ కళాశాలలోని అంబేడ్కర్ ప్రాంతీయ కేంద్రంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మొదటి సెమిస్టర్ సైన్సు ప్రాక్టికల్ తరగతులు 8వ తేదీ నుంచి ఉంటాయని కేంద్రం సహాయ సంచాలకులు ఎం.అజాంతకుమార్ శనివారం తెలిపారు. తరగతులకు హాజరయ్యేటప్పుడు తప్పనిసరిగా ఫీజు రసీదు తెచ్చుకోవాలన్నారు. ఈనెల 8 నుంచి 11 వరకు బాటనీ, 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఫిజిక్స్, 17వ తేదీ నుంచి 20 వరకు జువాలజీ, 21-24 వరకు కెమిస్ట్రీ, 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు గణిత పరీక్షలు ఉంటాయన్నారు.

నేడు జిల్లా ఖజానాశాఖ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ఖజానా ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం కలెక్టరేట్‌లో జరగనున్నాయి. జిల్లా ఖజానా శాఖలో సీనియర్ అకౌంట్స్ అధికారిగా పనిచేస్తున్న జడ్.కరుణాకర్ అధ్యక్షుడిగా, డోన్ ఉప ఖజానాధికారి ఎం.కె.రఘునందన్ కార్యదర్శిగా ఒక ప్యానల్‌గా పోటీ చేస్తోంది. జిల్లా ఖజానా శాఖలో సీనియర్ అకౌంట్స్ అధికారిగా పనిచేస్తున్న కె.శ్రీధర్ అధ్యక్షుడిగా, కర్నూలు ఉప ఖజానా కార్యాలయంలో సీనియర్ అకౌంట్స్ అధికారిగా పనిచేస్తున్న వై.యస్.వి. ప్రసాద్ మరో ప్యానల్ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. కలెక్టరేట్‌లోని జిల్లా ఖజానాశాఖ ఉప సంచాలకుల కార్యాలయ ఆవరణలో ఆయా ప్యానళ్ల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు ఫ్లెక్సీలను పోటాపోటీగా ఏర్పాటుచేశారు.

11న నారా లోకేష్ రాక

అవుకు, న్యూస్‌టుడే : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ ఈనెల 11న మండలంలోని రామాపురం గ్రామానికి రానున్నారని తెదేపా నాయకుడు ఉగ్రసేనా రెడ్డి శనివారం తెలిపారు. ముందుగా ఆయన బనగానపల్లిలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం రామాపురానికి చేరుకొని నూతనంగా ఏర్పాటు చేసిన ఓవర్‌హెడ్ ట్యాంకు, సీసీ రహదార్లను ప్రారంభిస్తారన్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

నిరుద్యోగ యువతకు ప్రాంగణ ఎంపికలు

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజరు విన్సెంట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 10న కర్నూలులోని కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 18 నుంచి 27 ఏళ్లలోపు మహిళలు అర్హులని చెప్పారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ అర్హత ఉండాలని వివరించారు. మరిన్ని వివరాలకు 86394 97419, 77028 99592 నంబర్లను సంప్రదించాలని కోరారు.





(Dwaraka) https://t.me/telugudailynews

శ్రీశైలం

కొనసాగుతున్న గాలింపు చర్యలు

ఈర్నపాడు(బండిఆత్మకూరు),.న్యూస్‌టుడే: ఈర్నపాడు సమీపంలో ఉన్న కేసీ కాల్వలో శుక్రవారం గల్లంతయిన నంద్యాలకు చెందిన గౌస్‌పీరా కోసం శనివారం ఎస్‌ఐ విష్ణునారాయణ ఆధ్వర్యంలో కాల్వ వెంట గాలించారు. రాత్రి వరకు ఈతగాళ్లతో గాలించినా ఆచూకి తెలియరాలేదని ఎస్‌ఐ చెప్పారు. అదృశ్యమైన వ్యక్తి భార్య, బంధువులు కూడా కాల్వ వెంట వెతికినా ప్రయోజనం లేకపోయింది.

6వ తరగతికి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు

తిమ్మాపురం, (మహానంది), న్యూస్‌టుడే: ఎం.తిమ్మాపురంలోని ఆదర్శ పాఠశాలలో 2018-19 సంవత్సరంలో 6వ తరగతి చదువుకునేందుకు ప్రవేశ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లుగా ప్రధానాచార్యిణి ఫర్హానాబేగం శనివారం తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాలన్నారు. ఇందులో మీ సేవ ద్వారా పొందిన కుల, ఆదాయ పత్రాలను జత చేయాలన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి వచ్చే జూన్ మాసంలో పాఠశాలల ప్రారంభం నుంచి ప్రవేశాలు జరుగుతాయని వివరించారు.

సిద్ధాపురం తీరు మారుతోంది

◆ నాటి సెటిల్‌మెంట్ గ్రామం నేటి సిద్ధాపురం ◆ మారుతున్న జీవనశైలి



సిద్ధాపురం గ్రామం

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే:

దట్టమైన నల్లమల అరణ్యంలో ఆత్మకూరు పట్టణానికి 12 కి.మీల దూరంలో అడవిలో విసిరేసినట్లుండే ఓ కుగ్రామం సిద్ధాపురం. బ్రిటీష్ కాలంలో సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి జీవన శైలిలో మార్పులు తెచ్చేందుకు కొన్ని కుటుంబాలను ఈ గ్రామానికి తీసుకువచ్చారు. వారి జీవనోపాధి కోసం అప్పటి బ్రిటీష్ అధికారులు సిద్ధాపురం చెరువును తవ్వించారు. పూర్తిగా వర్షాధారం కావడంతో పంటలు పండని కాలంలో ఇక్కడి ప్రజలు దోపిడీలు, సారా తయారీ వంటి వాటిలో నిమగ్నమయ్యేవారు. కాల క్రమంలో వీరి జీవన శైలిలో మార్పులు వచ్చాయి. వివిధ వృత్తుల్లో స్థిరపడ్డారు. సిద్ధాపురం ఎత్తి పోతల పథకం పారంభంతో చెరువు కింద పొలాల్లో రెండు, మూడుకార్ల పంట పండే అవకాశం ఉంది. మారుతున్న గ్రామ తీరుపై న్యూస్‌టుడే ప్రత్యేక కథనం.

◆ రాష్ట్రంలో స్టూవర్ట్‌పురం, సిద్ధాపురం, మరో మూడు గ్రామాలు దోపిడీలు, దొంగతనాలు వంటి వృత్తులకు నిలయాలుగా ఉండేవి. వారి నేర వృత్తిని.. మాన్పించేందుకు బ్రిటీష్ పాలకులు ఇక్కడకు తరలించారు. దొంగలు ఇతర నేరగాళ్లు జీవితంలో స్థిరపడేందుకు ఈ గ్రామాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఇది సెటిల్‌మెంట్ గ్రామంగా పేరొందింది.


◆ 1927లో నెల్లూరు జిల్లా కావలి మండలం కపపరాలతిప్ప, తమిళనాడు రాష్ట్రంలోని అప్పటి మద్రాసు, దేవనకొండ, తదితర ప్రాంతాల నుంచి 45 కుటుంబాలను ఇక్కడికి తీసుకువచ్చారు. మద్రాసు నుంచి 20, దేవనకొండ నుంచి 20, నెల్లూరు జిల్లా కావలి నుంచి 5 కుటుంబాలు తరలించారు. వారి జీవనోపాధి కోసం పొలాలను ఇచ్చారు. సాగునీటి సమస్యను తీర్చేందుకు అప్పట్లోనే చెరువు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. చెరువు నిర్మాణంతో గ్రామాన్ని ఇక్కడి నుంచి మరో ప్రాంతానికి తరలించారు. కాల క్రమంలో ప్రస్తుతం దాదాపు 365 కుటుంబాలు జనాభా 1310 కి చేరింది.

◆ **పాఠశాల... ఆసుపత్రి ఏర్పాటు:** అప్పట్లో బ్రిటీష్ పాలకులు వీరి జీవనోపాధికి పొలాలను ఇచ్చారు. పిల్లల చదువులకు పాఠశాలను నిర్మించారు. వైద్యం కోసం ఆసుపత్రిని నిర్మించారు. మరి కొన్ని వసతులు కల్పించారు. వారి జీవన విధానం పరిశీలించేందుకు గ్రామంలో ఒక బ్రిటీష్ అధికారి నియమించి కార్యాలయం ఏర్పాటు చేశారు.

◆ **మారుతున్న జీవనశైలి:** ప్రస్తుతం దొంగతనాలు చాలా వరకు తగ్గాయి. సిద్ధాపురం నీటితో నిండితే వీరికి సిరుల పంటే. ఒక ఏడు పండి మరో ఏడు ఎండి వర్షాభావంతో పేదరికంలో మగ్గేలా చేసింది. దీంతో కొందరు నాటు సారా తయారీనే ప్రధాన వృత్తిగా మార్చుకున్నారు. సారా నియంత్రణ కోసం అటు పోలీసులు, ఇటు ఎక్సైజ్ సిబ్బంది తరచూ నిర్వహిస్తున్న దాడులు కొందరిని ఆలోచింప జేశాయి. వీరి పొలాలన్నీ చెరువు కిందే ఉన్నాయి. ఎత్తిపోతల పథకం ప్రారంభించనుండటంతో పంటలు పుష్కలంగా పండనున్నాయి. తమ పిల్లలు చదువుకుని జీవితంలో స్థిరపడాలని వారు ఆశిస్తున్నారు. కొందరు గ్రామం వదిలి ఆత్మకూరులో స్థిరపడగా మరికొందరు అక్కడే ఉంటున్నారు. గ్రామంలో డిగ్రీ వరకు చదివిన వారి సంఖ్య చాలా తక్కువగానే ఉంది.



అప్పటి బ్రిటీష్ దొర కార్యాలయం



సిద్ధాపురం చెరువు స్మారకం

కలగా వంతెన నిర్మాణం

సిద్ధాపురం నుంచి ఆత్మకూరుకు రావాలంటే మార్గ మధ్యలో భవనాశి వాగు దాటాల్సిందే. వంతెన నిర్మాణం కోసం చాలా ఏళ్లుగా నిరీక్షిస్తున్నారు. ఇబ్బందులు పడలేక ఆటోడ్రైవర్‌లు, గ్రామస్థులు శ్రమదానంతో వాగుపై మట్టిరాళ్ల కట్టను నిర్మించుకున్నారు. వంతెన నిర్మాణంపై గత ఏడాది దిల్లీ కమిటీ పరిశీలనకు వచ్చినా ఆమోదానికి పలు ఆటంకాలు ఎదురయ్యాయి.

సెటిల్‌మెంట్ కోసం గ్రామం ఏర్పాటైందట - రమణమ్మ, సర్పంచి



అప్పట్లో సెటిల్‌మెంట్ కోసం గ్రామం ఏర్పాటైందట. మొదట్లో చెరువు ప్రాంతంలో ఉన్నా తర్వాత ప్రస్తుతం ఉన్న ప్రాంతానికి తరలించారు. 1927 లో ఇక్కడ గ్రామం ఏర్పడింది. 45 కుటుంబాలను ఇక్కడకు తరలించారని పెద్దలు చెబుతున్నారు. తల్లిదండ్రులతో పాటు కొద్ది మంది పిల్లలను ఇక్కడకు తీసుకువచ్చారు. అప్పట్లో వచ్చిన పిల్లల్లో ఒకరిద్దరు రెండేళ్ల క్రితం వరకు బతికే ఉన్నారు. ఆ తర్వాత కాలం చేశారు.

ఇంత హడావుడి ఎందుకు? -బుడ్డా శేషారెడ్డి

వేల్పనూరు (వెలుగోడు), న్యూస్‌టుడే: సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వస్తున్న సందర్భంగా ఎందుకు ఇంత హడావుడి చేస్తున్నారని నియోజకవర్గ వైకాపా బాధ్యుడు బుడ్డా శేషారెడ్డి విమర్శించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెరువుకు సంబంధించి పంట కాల్వ పనులు పూర్తి కాకముందే ఎలా ప్రారంభిస్తున్నారని ప్రశ్నించారు. రాయలసీమ ప్రాంత రైతులకు ఆయువుపట్టైన సిద్ధేశ్వరం అలుగును సర్వే చేయించి దానికి మంజూరు చేసి రాయలసీమ రైతులకు న్యాయం చేయగలరా ఆయన ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ముంతల విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటి ముంపు నిరుద్యోగులను పర్మినెంటు చేయాలి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: శ్రీశైలం రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాల నిరుద్యోగుల సుదీర్ఘ పోరాటం ఫలితంగా కొందరికి ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాలు కల్పించారనీ, ఇంకా 200 మందికి ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని వీరందరికీ శాశ్వత ప్రతిపాదనక నియామకాలు చేయాలని నీటి ముంపు కుటుంబాల నిరుద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు శనివారం ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తమ సమస్యలను విన్నవించేందుకు అనుమతులు తీసుకున్నామన్నారు. నీటిపారుదలశాఖలో పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగుల స్థానంలో తమను నియమించాలని కోరుతున్నట్లు తెలిపారు.

ఈనెల 7 నుంచి పోలవరం పాదయాత్ర : చింతల

వెలుగోడు, న్యూస్‌టుడే: నోట్ల రద్దుతో ప్రజలకు ఒరిగింది ఏమి లేదని శ్రీశైల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు చింతల మోహన్‌రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఈ నెల 7న తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం నుంచి పశ్చిమగోదావరి జిల్లా పోలవరం వరకు 68 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తారని తెలిపారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, పళ్లంరాజు, పనబాక లక్ష్మీ, జేడీ శీలం, బాపిరాజు, మనోహర్‌తో పాటు పలువురు నేతలు పాల్గొంటున్నారని చెప్పారు. ఈ యాత్ర 7,8,9వతేదిల్లో సాగుతూ 10న పోలవరంలో సామూహిక నిరాహారదీక్ష చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు హకీం బాషా, రాఘవరెడ్డి, సాగర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చింతలమోహన్‌రావు

'నవరత్నాలు తలకు పూసుకోవడానికే..'

సున్నిపెంట సర్కిల్ న్యూస్‌టుడే: జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు తలకు పూసుకునేందుకే పనికి వస్తాయని రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యుడు జులానాయక్ ఎద్దేవా చేశారు. సున్నిపెంట లేబర్‌కాలనీలో శనివారం తహసీల్దారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజలి ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిత సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న జులానాయక్

నేడు పాఠశాలలు పనిచేస్తాయి

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ వంటి పాఠశాలలన్నీ పనిచేస్తాయని మండల విద్యాధికారి రామసుబ్బయ్య తెలిపారు. ఆదివారం సాధారణ సెలవుగా ఉండేదాన్ని జన్మభూమి-మాఊరు కార్యక్రమాల సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

నేడు తిమ్మాపురంలో 5కే రన్

తిమ్మాపురం, (మహానంది), న్యూస్‌టుడే: ఎం.తిమ్మాపురంలో ఆదివారం ఉదయం 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా ఎంపీడీఓ ఎస్.నరసింహులు శనివారం తెలిపారు. ప్రతి వ్యక్తి శారీరక, మానసిక ఆనందాన్ని సాధించేందుకు పరుగు ఓ దివ్యౌషధంగా మారుతుందన్నారు. ప్రతి గ్రామం నుంచి ఈ 5కే రన్‌లో పాల్గొనాలని విజ్ఞప్తిచేశారు.

సీఎం సభకు 34 బస్సులు సిద్ధం

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలంలోని 11 గ్రామపంచాయతీలు, 9 మజరా గ్రామాల నుంచి 34 బస్సుల్లో ఆత్మకూరు మండలం సిద్ధాపురం గ్రామంలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యక్రమానికి వెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు

శనగ, మినుము పంటలకు మద్దతు ధర కల్పించాలి

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వం శనగ, మినుము పంటలకు మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని రైతు సేవా సంఘం జిల్లా కార్యదర్శి దినకర్ అన్నారు. కరివేన గ్రామంలో రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మద్దతు ధర లేకపోవడంతో శనగలు రూ. 3 వేల నుంచి రూ. 3,500ల వరకు, మినుములు రూ. 4 వేల నుంచి రూ. 4,500ల వరకు కొంటున్నారని దీంతో రైతులు నష్టపోతున్నట్లు తెలిపారు. ఆదివారం సీఎం కు మద్దతు ధరపై వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న రైతు సేవా సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి దినకర్

ఈనాడు దినపత్రిక/అన్నదాత మాసపత్రిక కావలసిన వారు సంప్రదించాల్సిన ఫోన్ నెం. 80085 13479 80081 43687
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు
80085 35372 80082 39988 80086 44429
1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతి రోజు ఉదయం 9 గం|| నుంచి సాయంత్రం 5.30 గం|| వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

శుభాకాంక్షలు

మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు

పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం, స్వదేశీ, విదేశీయానం, నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి

సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా?

అతితక్కువ ధరలో ప్రకటనల కోసం ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

Cell:99899 97625

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

శ్రీశైలం

ప్రజాభ్యున్నతే లక్ష్యంగా సీఎం అవిశ్రాంత కృషి



సాధికార మిత్రలను పరిచయం చేస్తున్న ఐకేపీ ఏపీఎం తిరుపాల్‌రెడ్డి



రైతులకు రాయితీపై అందజేసిన రోటావేటర్‌ను ప్రారంభిస్తున్న డీఐజీ గోపాలరావు



బాలికల నృత్యాలు

బుక్కాపురం, (మహానంది), న్యూస్‌టుడే: ప్రజాభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అవిరళ కృషి చేస్తున్నారని నోడల్ అధికారి బ్రహ్మం పేర్కొన్నారు. బుక్కాపురంలో శనివారం గ్రామ సర్పంచి షేక్ అమ్మణ్ణి, ఎంపీటీసీ జి.వర లక్ష్మీల అధ్యక్షతన ఎంపీడీఓ నరసింహులు జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను నిర్వహించారు. అల్లినగరం గ్రామానికి చెందిన అంగన్‌వాడి కార్యకర్త ఉమామహేశ్వరీ ఆధ్వర్యంలో బాలికలు కోలాటాలు, చిన్నారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్లతోసహా ఐసీడీఎస్, గ్రామంలోని ప్రముఖుల పేర్లను కలుపుతూ రైయిమ్స్‌ను పాడి అలరింపజేశారు. ఐకేపీ ఏపీఎం తిరుపాల్‌రెడ్డి సాధికార మిత్రలను సభకు పరిచయం చేశారు. తహసీల్దార్ ఏసీ సుబ్బరాయుడు, ఎంఈఓ రామసుబ్బయ్య ఏఓలు మురళీకృష్ణనాయక్, షఫీవుల్లా, శ్రీనివాసులు, ఏఎస్ఓ అరుణ, ఏపీఎం శ్రీవిద్య, గీతాలక్ష్మీ తదితరులు గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను చేశారు.

అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం -డీఐజీ

వేల్పనూరు(వెలుగోడు), న్యూస్‌టుడే: గ్రామాల్లో సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేయడం కోసమే ప్రభుత్వం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తోందని గుంటూరు రేంజ్ డీఐజీ, శ్రీశైల నియోజకవర్గ జన్మభూమి-మాఊరు కార్యక్రమ ప్రత్యేక అధికారి గోపాలరావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని వేల్పనూరులో అధికారులు జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ చిన్నారులను బాగా చదివించుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఎంపీపీ అన్నారపు సీతమ్మ, మండల ప్రత్యేక అధికారి లాలాలజపతిరావు, సర్పంచి ఏసన్న, ఎంపీడీఓ శివనాగ ప్రసాద్, తహసీల్దారు శ్రీనివాసగౌడు, ఏఓ సునీతా, ఎంఈఓ బ్రహ్మంనాయక్, ఏపీఎం శ్రీనివాసులు , పలు శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

మహానంది, న్యూస్‌టుడే: మండలంలోని 11 గ్రామపంచాయతీల్లో జన్మభూమి-మాఊరు సభల నిర్వహణలు గ్రామాల్లో నిత్యసందడిని చేస్తున్నాయి. ఇందులో భాగంగానే ప్రతిరోజు మధ్యాహ్నం నుంచి గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల అధికారులు వెంకటేశ్వర్లుగౌడు, రమణమ్మల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రోజుకో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. క్రమంలోనే ఎం.తిమ్మాపురంలో ప్రత్యేకాధికారి శ్రీనివాసనాయుడు, సర్పంచి చెన్నకేశవరావుల ఆధ్వర్యంలో నంద్యాలకు చెందిన రామకృష్ణా డిగ్రీ కళాశాల విద్యార్థినులు కుర్చీల ఆటలు, జన్మభూమి ప్రతిజ్ఞలు, మహానందిలోని ప్రత్యేకాధికారి వీరప్రతాప్, వీఆర్వో సత్యనారాయణ, మహానందిలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చెంచు విద్యార్థులతో సంక్రాంతి ముగ్గులు వేయించడం. బుక్కాపురంలో బాలికల నృత్యాలు అలరించాయి.



మహానందిలో ముగ్గులు వేస్తున్న చెంచుల పిల్లలు

గత జన్మభూమి వినతులను పరిష్కరించండి

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గత జన్మభూమిలో ఇచ్చిన సమస్యలు ఇంత వరకు పరిష్కరించలేదని ఇప్పటికైనా జన్మభూమిలో ఇచ్చిన సమస్యలను పరిష్కరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఏసురత్నం, నాయకులు రణధీర్‌లు డిమాండ్ చేశారు. పట్టణంలోని 10 వార్డులోని గరీబ్‌నగర్‌లో నిర్వహించిన వారు మాట్లాడుతూ 4 వ జన్మభూమిలో ఇచ్చిన అర్జీలు ఇంతవరకు పరిష్కరించలేదన్నారు. గరీబ్‌నగర్‌లో పైప్‌లైన్ మరమ్మతు అయి 4 నెలలైనా పట్టించుకోలేదన్నారు. సీసీ రోడ్లు వేయలేదన్నారు. డ్రైనేజీల సమస్య పరిష్కరించలేదన్నారు. నగరంపంచాయతీ ఛైర్మన్ నూర్‌మహమ్మద్, కమిషనర్ రమేష్‌బాబులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం కౌన్సిలర్ ఆలిసా, నాయకులు జయకృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

మహానంది భక్తులతో కళకళ

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో స్వయంభువుగా వెలసిన శ్రీ మహానందీశ్వరస్వామివార్ల తోపాటు శ్రీకామేశ్వరీ దేవి అమ్మవార్లను పలు ప్రాంతాలకు చెందిన భక్తులు శనివారం దర్శించుకున్నారు.. రుద్రగుండం పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి దర్శనం, పూజలు చేసుకున్నారు.



మహానందిలో ప్రసాదం కోసం నిలిచిన భక్తులు

Name of Change

Old Name INENI. SRINIVASULU , S/o.KRISHNA MURTHI, H.No 7/146, Gajulapalli (V), Mahanandi (Mdl), Kurnool (Dist). My Father New Name is I.GOPALAKRISHNAMURTHY. As per S.S.C, Aadhaar and Driving Licence Certificates.

New Name: INENI SRINIVASULU S/o I.GOPALAKRISHNAMURTHY, H.No.7/146, Gajulapalli (V), Mahanandi (M), Kurnool Dist.

స్వాగతం - సుస్వాగతం

సిద్దాపురం ఎత్తిపోతల పథకం జాతికి అంకితం ఇవ్వడానికి నేడు ఆత్మకూరు విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి గారికి, నియోజకవర్గ ప్రజలకు, తెలుగు దేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు స్వాగత సుమాంజలులు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు

శ్రీ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి గారు శాసనసభ్యులు, శ్రీశైల నియోజకవర్గం

పల్నాటి భరత కృష్ణమూర్తి / సర్పంచు ఇందిరేశ్వరం ఆత్మకూరు (మం.)

స్వాగతం.. సుస్వాగతం

సిద్దాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి నేడు ఆత్మకూరుకు విచ్చేయుచున్న

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు

శ్రీ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి గారు ఎమ్మెల్యే, శ్రీశైలం

ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారికి, నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు స్వాగత సుమాంజలులు

వి.వి.క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు రేగడగూడూరు, వెలుగోడు మం॥

ఘనంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: సున్నిపెంటలోని డీఏవీ ఉన్నత పాఠశాలలో శనివారం రాత్రి శ్రీసద్గురు త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా ఏపీ జెన్‌కో కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రం ముఖ్య ఇంజినీరు కుమార్‌బాబు, దేవస్థానం ఈవో ఎన్.భరత్‌గుప్తా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సంగీత గాత్రకచేరీతో అబ్బురపరిచారు. సంగీత కచేరీతో పాటు వీణా, తబలా, హార్మోనీ వంటి వాయిద్యాలను విద్యార్థులు అలవోకగా వాయించి ఆకట్టుకున్నారు. కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రం పర్యవేక్షక ఇంజినీరు రాంబాబు, సంగీత ఉపాధ్యాయులు కోటి, తెలుగు ఉపాధ్యాయులు శర్మ తదితరులు పాల్గొన్నారు



సంగీత కచేరీ నిర్వహిస్తున్న విద్యార్థులు

తెరపై ఈనాడు

లక్ష్మీరంగ: ఒక్క క్షణం, **రంగమహల్:** మిడిల్ క్లాస్ అబ్బాయి, **షిర్డీసాయి:** 2 కంట్రీస్



మాట్లాడుతున్న ఛైర్మన్ నూర్‌మహమ్మద్

తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని నగర పంచాయతీ ఛైర్మన్ నూర్‌మహమ్మద్ అన్నారు. పట్టణంలోని గరీబ్‌నగర్‌లో శనివారం జర్మభూమి మన ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమేష్‌బాబు, కౌన్సిలర్ అలీసా, నాయకులు జయకృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అన్నివిధాలా సన్నద్ధంగా ఉండాలి

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అధికారులు జన్మభూమి కార్యక్రమంలో అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా సిద్ధాపురం చెరువు వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం హెలిప్యాడ్ నుంచి నేరుగా స్టేజ్-2 వద్ద ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తారన్నారు. ఆదివారం ఉదయం మరోసారి సమీక్ష నిర్వహించి వారి వారి శాఖల సంబంధించిన అంశాలపై అడగుతానని సిద్ధంగా ఉండాలని సూచించారు.



మాట్లాడుతున్న జిల్లాఎస్పీ గోపీనాథ్‌జెట్టి

సమన్వయంతో పనిచేయండి:

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: పోలీసుఅధికారులు సిబ్బంది సమన్వయంగా పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని జిల్లాఎస్పీ గోపీనాథ్ జెట్టి ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆత్మకూరు పరిధిలోని సిద్ధాపురానికి రానున్న నేపథ్యంలో బందోబస్తుకు వచ్చిన పోలీసులతో జిల్లాఎస్పీ సమావేశం అయి దిశానిర్దేశం చేశారు.

స్వాగతం-సుస్వాగతం

సిద్దాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి ఆత్మకూరుకు విచ్చేయుచున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి గారికి, ఆత్మకూరు మండల టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు స్వాగతం - సుస్వాగతం.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు

శ్రీ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి గారు శాసనసభ్యులు, శ్రీశైల నియోజకవర్గం

డా॥ టి.సలాం

సింగిల్ విండో డైరెక్టర్, ఆత్మకూరు.

సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ ఆహ్వానం

ఆత్మకూరు మండల ప్రజల జీవనాడి, మండల పంట పొలాలను సస్యశ్యామలం చేయడానికి నిర్మించిన సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, శ్రీ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి గారికి, రాష్ట్రమంత్రులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు స్వాగతం - సుస్వాగతం.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు

శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు ఎమ్మెల్యే, శ్రీశైల నియోజకవర్గం

పి.నాగార్జునరెడ్డి తెలుగుదేశం పార్టీనాయకులు వడ్లరామాపురం, ఆత్మకూరు మం॥

వై.శివారెడ్డి తెలుగుదేశం పార్టీనాయకులు ఇందిరేశ్వరం, ఆత్మకూరు మం॥

EENADU THE WAY CLASSIFIEDS

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

"సుమన్" బ్రాండ్ వెర్మిసెల్లీ, మసాలాలు, మిర్చి, ధనియా పౌడర్స్, ఇంగువ మొ॥ 100 రకములు అమ్ముటకు సూపర్ టాకిస్ట్ & డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 85198 91155/ 83676 72292, HYD.

BUSINESS OFFER

గొప్ప బిజినెస్ ఆఫర్: చాయ్ బాబు చాయ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ & టీస్టాల్స్ కొరకు సంప్ర॥ ✆ 93935 25252, 99855 55532, 70137 14142, 90141 42345.

EDUCATION


D.Ed. అడ్మిషన్ కొరకు 2016-2018 అడ్మిషన్లు కలవు. D.Ed. సీట్లు మేనేజ్‌మెంట్ కోటాలో కలవు. కొద్ది సీట్లు మాత్రమే కలవు. Ag సంప్ర: 90598 60817 , 77029 66308.

PERSONAL MESSAGE

మీ ఇంటిలో ప్లంబింగ్ మోటర్ & ఎలక్ట్రికల్ సమస్య "ఇంకెందుకూ చింత" ఒక్క ఫోన్ కాల్‌తో మీ చెంతకు శ్రీకృష్ణ ఏజెన్సీస్, కర్నూలు. సంప్ర॥ 99492 10105, 90008 92015.

REAL ESTATE

నంద్యాల రోడ్డు, నందికొట్కూరు రోడ్డు, బళ్లారి చౌరస్తా రోడ్డులో ఇండిపెండెంట్ హౌస్ మరియు ప్లాట్స్ కలవు. సంప్ర॥ 97031 62556.



FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

కర్నూలు నెహ్రూనగర్ నందు MS9 సౌమ్య డిలక్స్ నందు 1850 sft వెస్ట్‌ఫేస్ గల ఫ్లాట్ (301) అమ్మకంనకు కలదు. సంప్ర: దినేష్: 99893 03030, 93938 43030.

HOUSE FOR SALE

అమృత హోమ్స్: కర్నూలు, బి.తాండ్రపాడు నందు శ్రీ చైతన్య స్కూలు వెనుకల అన్ని వసతులతో అప్రూవల్ కల్గిన. 1 BHK (13 లక్షల నుండి) మరియు 2 BHK (19 నుండి 26 లక్షలలో) ఇండిపెండెంట్ హౌసెస్ బ్యాంకు లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. Cont: 99853 43829.

సాయికృప హోమ్స్: కర్నూలు నుండి కోడుమూరు రోడ్డులో, రేడియో స్టేషన్ దగ్గర, అన్ని వసతులతో మున్సిపల్ అప్రూవల్ కల్గిన 2 BHK ఇండిపెండెంట్ హౌసెస్ బ్యాంకు లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. Cont: 99853 43829.

సిద్ధార్థ హోమ్స్: కర్నూలు, బళ్లారి చౌరస్తాలో హనుమాన్ వే బ్రిడ్జి దగ్గర, అన్ని వసతులతో మున్సిపల్ అప్రూవల్ కల్గిన 2 BHK ఇండిపెండెంట్ హౌసెస్, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. Cont: 99853 43829.

PLOT FOR SALE

శ్రీ సాయి అమృత కాలనీ-2, ఎయిర్‌పోర్ట్, ఉర్దూ యూనివర్సిటీ, సోలార్ హబ్, జైరాజ్ ఇస్పాత్ స్టీల్ పరిశ్రమ మొదలగు వాటితో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ ప్రాంతం నందు హైవే నుండి సోలార్ ప్రాజెక్టుకు వెళ్లేదారిలో రోడ్డుకు ఆనుకొని 2.75 సెంట్ల ప్లాట్లు కేవలం 1,70,000/- లలో అమ్మకమునకు కలవు. సంప్ర: 99853 43829.

10 సెంట్లు తూర్పు 80 అ॥, పొడవు 60 అ॥ రోడ్డు కర్నూలు, బుధవారపేట. 23, 24 ప్లాట్లు అమ్మబడును. మంచినీటి బోరు 6 1/2" ఉన్నది. సంప్ర॥ 94929 43527, 98669 84077.

LEASE / RENT

కర్నూలు సంతోష్‌నగర్ హైవేపై రైస్‌మిల్ ఎదురుగా, హర్ష హోటల్ పైన, I ఫ్లోర్, 34.5x50=1725 sq, IInd ఫ్లోర్ 34.5x50= 1725 sq. Lease/ Rent ఇవ్వబడును. ✆ 98855 19522.

TOLET

కర్నూలు అబ్బాస్‌నగర్ మసీదు లైన్‌లో 2 BHK, 3 BHK కొత్త బిల్డింగ్‌లో 2వ ఫ్లోర్ నందు కలవు. సంప్ర॥ 90328 75378, 70136 58051.

Flat for Rent KPS Grand Apartment Flat No: 107, Chanikyapuri Colony, Near Montessory School, A.Camp, Kurnool. ✆ 98660 09937.

COMMERCIAL

NR పేట, I.T.ఆఫీస్ ఎదురుగా నూతన షాపింగ్ కాంప్లెక్స్‌లో గ్రౌండ్ ఫ్లోర్ ఉత్తర ముఖం షాప్ నెం.4 (32'x17') అద్దెకు కలదు. డాక్టర్ కపుల్స్‌కు, ఆఫీసులకు అనుకూలము. ✆ 94406 23918.

కర్నూలు కింగ్ మార్కెట్ దగ్గర ఉర్దూఘర్ ప్రక్కన, 14 షాపులు అద్దెకు కలవు. ఆఫీసులకు, షాపులకు, కోచింగ్ సెంటర్స్‌కు అనుకూలం. Ph: 98664 60788, 98854 32458.

JOBS

Wanted Sales Executives for Aayu Copper Bottles. Exp in Home Appliances. CV to krishna_machiraju@yahoo.co.in ✆ 8096688198

FACULTY / TEACHERS

English Fluent Addl. Teachers for Social, Physics, Lower Classes & Office Receptionist. # Unique EHS. ✆ 97045 75543.

AGRIBUSINESS

MUSHROOMS

ఫ్రెష్ పుట్టగొడుగుల డీలర్‌షిప్. మష్రూమ్స్ పెంపకం ద్వారా రోజూ ఇంట్లో పనిచేస్తూ 10 వేలు ఆపై ఆదాయం. శిక్షణ ఇచ్చి మష్రూమ్స్ కొంటాం. విత్తనాలు లభించును. ✆ 9966158007.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Sale-A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles- Reg. In Andhra Pradesh. Ct: 9912395688

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/- . 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugunafoods.co.in Ph: 7680901127, 040-30923000

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Dealers for Automobile Equipment (for Mileage) Neoplatron India Pvt. Ltd. Contact Ph: 7337441146.

Wanted Distributors For New Andhra Coffee Industrial Leading in Hyderabad Since-25 Years ✆ 9394957575/ 9394930008

Wanted Distributors. ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353, 9849777717.

BUSINESS OFFER

Work With Global Garner App In Your Home Town & Earn Monthly Income. Contact: 9100050814

Wanted Finance for well Established Organization in Hyderabad for Monthly Interest Basis ✆ 9581435689/ 9441395689.

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపు ఒత్తులు మీ ద్వారా తయారు చేయించి By Back తీసుకోబడును. రోజుకు 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 89397 01408, 73580 90036.

రిసార్ట్స్, రియల్ఎస్టేట్ & టూరిజం ద్వారా M/F ఎవరైనా విద్య వయస్సుతో నిమిత్తం లేకుండా స్వల్ప పెట్టుబడితో రోజువారి ఆదాయం సం॥ 9177549124/ 9603255581

మంచి ఆదాయం సంపాదించండి. కాగితం ప్లేట్లు/ కప్పులు తయారీ ద్వారా తిరిగి కొనుగోలు. ముడి పదార్థం ఉచితం. కొత్త సంవత్సరం డిస్కౌంట్ అందుబాటులో ఉంది. వాసు ఎంటర్‌ప్రైజెస్. ✆ 8587844784, 9899108864.

2 లక్షల పెట్టుబడితో మీ ఆఫీసు/ఇంటివద్దే కోల్డ్ ప్రెస్డ్ టెక్నాలజీ (మెషినరీ) ద్వారా అన్నిరకాల వంటనూనెలు తయారుచేసి మాకు రెగ్యులర్‌గా సప్లైచేయడానికి స్త్రీ/ పురుష జాబ్‌వర్క్ కాంట్రాక్టర్లు/ బిజినెస్ అసోసియేట్స్ కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ మేకింగ్ ఛార్జెస్ ఇవ్వబడును. సంప్ర: 7993981306/ 9885494846/ 9493967959/ 9493966328.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

సొంతంగా ఫైర్ & సేఫ్టీ ఇనిస్టిట్యూట్ పెట్టాలనుకునేవారికి మంచి అవకాశం తక్కువ ధరకే ఫ్రాంఛైజీ లైసెన్స్, సపోర్ట్ ఇవ్వబడును. ✆ 9666696796 / 9666696085.

Are You Looking for Investors to Develop your Business we will do Agents also Contact Call: 8838928406

మోను క్యాండిల్స్ నంద్యాల చెక్‌పోస్టు, కర్నూలు. ఇంట్లోనే ఉండి మైనపు వత్తులు తయారు చేసి రోజుకు 400-800 వరకు సంపాదించే అవకాశం అచ్చు, మైనం సప్లై చేయబడును. అగ్రిమెంట్ కలదు. ✆ 90595 81265.

BEAUTY CARE

WANTED

అనుభవం గల బ్యూటీషియన్లు కావలెను. సంప్ర॥ షాపు నెం. 6,7, ఫస్ట్ ఫ్లోర్, వి.ఆర్.ప్లాజా, బిర్లా కాంపౌండ్, కర్నూలు. Ph: 98666 41369, 96668 68909.

COMPUTER EDUCATION

కేవలం పరీక్ష ఫీజుతో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం. M.S.Office, DTP, Tally, Hardware, 'C'. ఈ రోజే సం॥ నైస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, కర్నూలు. ✆ 93968 61308.

EDUCATION

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

HOME TUTIONS

Wanted a Tuition Teacher for 10th Class Girl, Sri Chaitanya School for all Subjects, Home Tuition, Srinivasa Nagar, KNL. ✆ 99633 68816.

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

BA Bcom Bsc MA Mcom Msc MBA MCA Msw Mlisc Blisc In Anu Ct KCNS Distance Edu Knl. ✆ 9603937005

FINANCIAL SERVICES

FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 89778 00014, 040 - 40020011. www.fortunecreditservices.com

INDUSTRY

MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.

REAL ESTATE

హైదరాబాద్‌లో తూప్రాన్‌పేట్, గ్రీన్‌సిటీ, హయత్‌నగర్, కుంట్లూరు, పెద్దఅంబర్‌పేట్, కొహెడ, తుర్కయాంజాల్, మంగళపల్లిలలో ప్లాట్లు కొనబడును. ✆ 9849688626

కర్నూలు కొత్తబస్టాండ్ దగ్గర షాప్స్ వాయిదాల పద్ధతిలో అమ్మబడును & ఓపెన్ ప్లాట్స్ వాయిదాల పద్ధతిలో కలవు. & కర్నూలు దగ్గరలో ఇండిపెండెంట్ ఇల్లు కలవు. క్రిష్ణమూర్తి: 95330 49765.

విశాఖపట్నంలో ఇండ్లు / స్థలాలు / Flats కొనాలన్నా / అమ్మాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా / తీసుకోవాలన్నా కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియర్ వర్క్స్ కొరకు సంప్ర. @ Sunil ✆ 7993034455.

HOUSE FOR SALE

అంజనాద్రి బిల్డర్స్ & డెవలపర్స్ కర్నూలు న్యూ కన్‌స్ట్రక్షన్స్ నందికొట్కూరు రోడ్డు, యెలుకూరు ఎస్టేట్స్ ప్రక్కన 2BHK తూర్పు ఫేస్, ఇండ్లు కలవు. సంప్ర: ✆ 98859 03499.

కర్నూలు నగరంలో నంద్యాల చెక్‌పోస్టుకు కేవలం 1 కి.మీ. దగ్గరలో రోహిణి ఇన్‌ఫ్రా వారి మరో ప్రతిష్ఠాత్మకమైన "శ్రీవారి సుదర్శనం" నందలి ఇండిపెండెంట్ 2BHK హౌసెస్, బ్యాంకు లోన్. 91600 38988.

అంజనాద్రి టవర్స్ అపార్ట్‌మెంట్‌లో 2 బెడ్‌రూం, 5వ ఫ్లోర్ కబోర్డ్+POP అన్ని వసతులతో ఫ్లాట్ అమ్మబడును. సనత్‌నగర్, NDK రోడ్డు, నియర్ నంద్యాల చెక్ పోస్ట్, కర్నూలు. 98859 03499.

మిగతా క్లాసిఫైడ్స్ 7వ పేజీలో

HEALTH CARE

A Special Feature on ఆరోగ్యమే మహాభాగ్యం

డా॥ కె.చంద్రమౌళీరెడ్డి, M.D.GEN, MED, IDCCM. జనరల్ ఫిజిషియన్ & ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ మెడిసిన్ ఉ॥ 10-00 AM to 2-00 PM వ, సా॥ 5-00 PM to 9 PM సంప్ర॥ శ్రీ సాయిచంద్ర క్లీనిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874, 230794.

ACUPUNCTURE

డా॥ S.నూర్‌అహ్మద్, ACU PRDAT ప్రాక్టీషనర్స్ గ్యాస్ట్రబుల్, కీళ్ల నొప్పులు, సయాటిక చర్మ వ్యాధులు, పైల్స్, ఎత్తు పెరుగుదల మొ॥ HIJA-MA THERAPY, కప్పింగ్ థెరపి, కృష్ణానగర్, SBH ప్రక్కన, కర్నూలు. ✆ 94906 01837.

ENT

డా॥ వి.సుబిన్, M.S. (ENT) చెవి, ముక్కు, గొంతు వ్యాధి వైద్య నిపుణులు, ఆధునిక ఎండోస్కోపి సదుపాయం కలదు. Time 6 PM-9 PM. అడ్రస్: శ్రీ సాయిగణేష్ మెడికల్స్, మద్దూరునగర్, కర్నూలు. Ph: 08518-273919.

CHEST PHYSICIAN

డా॥ శివకృష్ణ.K, MBBS, M.D [Chest] ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు & అలర్జి స్పెషలిస్ట్. శ్రీశ్వాస చెస్ట్ & అలర్జి స్పెషాలిటి క్లినిక్, 3వ లైను, N.R.పేట, కర్నూలు. ✆ 08518-227337, 97007 16443,

ORTHOPEDIC

సన్‌రైజ్ హాస్పిటల్ నంద్యాల చెక్‌పోస్టు సర్కిల్ డా॥ రాజయ్య, M.S. [Ortho] జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జన్ మరియు ట్రామా, స్పైన్, ఆర్థోస్కోపి సర్జన్. సంప్ర: 99593 94645.

డా॥ M.రాజేష్‌కుమార్, MS, Ortho ఫెల్లోషిప్ ఇన్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ (సన్‌షైన్ హాస్పిటల్స్ Hyd) విజయ డయోగ్నోస్టిక్స్ దగ్గర, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. E.H.S కేసులకు చికిత్స. Cont: 99492 47168.

NUERO

డా॥ హరి న్యూరోమైండ్ క్లినిక్, మానసిక ఒత్తిడి, దిగులు, భయం, అనుమానం, మద్యపానం మానుటకు మొ॥నవి. డా॥ హరిప్రసాద్ (10 AM-3 PM) డా॥ S.జీవన (6 PM-9 PM) బుధవారపేట, కర్నూలు. ✆ 88860 77788.

INFERTILITY

డా॥ బి.టి.సీత టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్, రాధాకృష్ణన్ హాస్పిటల్స్, ప్రకాష్ నగర్, కర్నూలు నందు సంతానం లేనివారికి IUI, IVF, ICSI, Vitrification ఆధునిక పద్ధతిలో చికిత్స. సెల్: 94402 59748.

AYURVEDIC

యోగఋషి బాబారాందేవ్ ఆశీర్వాదంతో అన్ని రకాల వ్యాధులకు ఆయుర్వే చికిత్స అందించబడును. డాక్టర్ కన్సల్టేషన్ ఉచితం. సంప్ర: పతాంజలి చికిత్సాలయం, పాత కంట్రోల్‌రూమ్ దగ్గర, కోట్లసర్కిల్, హర్యాన జిలేబి సెంటర్‌పైన, కర్నూలు. 98856 22516, 226641.

Dr. G.అమర్‌నాథ్, M.D., సయాటిక, చర్మవ్యాధులు, పైల్స్, సోరియాసిస్ మొ॥ వ్యాధులకు శ్రీ వెంకటసాయి ఆయుర్వేదిక్ & పంచకర్మ హాస్పిటల్, V.R.కాలనీ, కర్నూలు. 94408 50025.

GASTROENTEROLOGY

డా॥ M.D.జిలాని, M.S. Prof. థైరాయిడ్, హెర్నియా, వరిబీజం, పిత్తాశయం. మొ॥ ★ డా॥ ఫెహమీనా. M.D. గర్భిణీ & స్త్రీవ్యాధి నిపుణులు. KGN హాస్పిటల్, KVR గార్డెన్, కర్నూలు. ★ హెల్త్‌కార్డ్ సౌకర్యం కలదు. 94417 64542.

SKIN

డా॥ ఎస్.కొండారెడ్డి, M.D. D.D. చర్మవ్యాధుల నిపుణులు, ప్రొఫెసర్ (Retd), క్లినిక్. అపోలో ల్యాబ్ దగ్గర, NRపేట, కర్నూలు. చర్మవ్యాధులు, HIV ఎయిడ్స్, సెక్స్ సమస్యలు చూడబడును. 08518 - 228666, 89787 66142.

డా॥ వై.అరుణకుమారి, M.D., (Derm) అన్ని రకాల చర్మవ్యాధులకు చికిత్స చేయబడును. ఫొటోథెరపి, అవాంచిత రోమాలకు, Diode Laser ద్వారా చికిత్స. కనిష్క క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. Ph: 80966 99693.

డా॥ వై.వెంకటసుబ్బయ్య, M.D. D.D. చర్మ, సుఖ మరియు కుష్ఠ వైద్యనిపుణులు సంప్ర: చక్రి మెడికల్స్, SBI బ్యాంక్ ప్రక్కన, విశ్వభారతి లైన్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 08518 - 232999, 94923 93693.

GYNOCOLOGY

డా॥ ఎం.మౌనిక, M.B.B.S., DNB, OBG, గర్భిణి మరియు స్త్రీవ్యాధి నిపుణులు. ఉ: 10 A.M to 2 PM. సంప్ర: రజినీస్ క్లినిక్, పార్క్ స్క్వేర్, Opp: ఇన్‌కమ్ టాక్స్ ఆఫీస్, N.R.పేట, కర్నూలు. Ph: 77024 94434.

డా॥ కె.అరవింద, M.B.B.S., DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణులు సా॥ 5 PM to 9.00 PM వరకు సంప్ర: శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయిత్రి ఎస్టేట్, కర్నూలు. Cell: 88970 87874, 230794.

THYROID

డా॥ పి.రాధారాణి, M.D., D.M. ఎండోక్రైనాలజి & షుగర్ వ్యాధి నిపుణులు. శ్రీ సాయిరాం ఎండోక్రైన్ డయాబెటిక్ సెంటర్, రెయిన్‌బో హాస్పిటల్ లైన్, N.R.పేట, కర్నూలు. ప్రతినెల 2వ ఆదివారం షుగర్ టెస్ట్ ఉచితంగా చేయబడును. ✆ 90528 28519.

డా॥ పి.శ్రీనివాసులు, MDDM [PGI చండీగర్] రాయలసీమలో సీనియర్ [ప్రొఫెసర్], ఎండోక్రైనాలజిస్ట్ & షుగర్ వ్యాధి నిపుణులు వంశీ డయాబెటిక్ ఎండోక్రైన్ & మెటర్నిటీ సెంటర్, కర్నూలు. 229922, 234567.

CANCER

డా॥ B.రవీంద్రబాబు, M.S., MCh, సర్జికల్ అంకాలజీ రాయలసీమలో ఏకైక క్యాన్సర్ సర్జన్ క్లినిక్: రవీస్ క్యాన్సర్ కేర్, N.R.పేట, కర్నూలు. ✆ 225166, 88975 39376.

CHILDREN & SKIN SPECIALIST

డా॥ N.శ్రీనివాసులురెడ్డి, M.D., DCH చిన్నపిల్లల & చర్మవ్యాధుల స్పెషలిస్ట్, చందమామ క్లినిక్, Opp: బాలాజీ నర్సింగ్ హోమ్, N.R.Peta, కర్నూలు. ఫోన్: 08518 225031, సెల్: 98491 46647.

HAIR CARE

డా॥ యం.సుబ్రమణ్యస్వామి, M.D., బట్టతలకు రోబోటిక్, FUE Techniqus ద్వారా Hair Transplant చేయబడును. తెల్ల మచ్చలు నయం చేయబడును. Cont: బిర్లాగేట్, కర్నూలు. ✆ 98662 37227, 275507.

PSYCHIATRIST

డా॥ రాజశేఖర్‌రెడ్డి.కె.టి., M.D., (Psychiatry) (Vizag) నరములు & మానసిక వైద్యనిపుణులు. సంప్ర॥ 10 AM-2 PM, 5 PM-9 PM. కాటం న్యూరో సైక్యాట్రి క్లినిక్, విజయ డయోగ్నోస్టిక్స్ ప్రక్కన, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 99483 12813.

NUERO

డా॥ సౌజన్య, MD, DM (Neuro) మెదడు, వెన్నుపాము, నరముల స్పెషలిస్టు. డా॥ అనంత్, MD, DM (Nephro) మూత్రపిండాల స్పెషలిస్టు. సోయ, కిడ్నీ & న్యూరో క్లినిక్, N.R.పేట, కర్నూలు. Ph: 08518-278888.



(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

CLASSIFIEDS

REAL ESTATE

LAND FOR SALE

తిరుపతి నుండి 7 Km అన్ని కార్ల షోరూంల దగ్గర & NH.18Aకు 295 మీటర్ల దూరంలో 1 ఎకరం (రెసిడెన్షియల్ & కమర్షియల్) చుట్టూ 33 అ॥ రోడ్‌తో అమ్మకం. 95739 97225, 85000 59810.

కర్నూలు నుండి రాజధాని రోడ్డులో 12 కి.మీ. దూరంలో గార్గేయాపురం దగ్గర, తూర్పు ఉత్తరం సిమెంటు రోడ్డు కల్గిన 1 ఎకరా 46 సెంట్లు పొలం అమ్మకానికి కలదు. ధర 60 లక్షలు. 83090 44632.

PLOT FOR SALE

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 9848589182/ 9392303122

2.5 సెంట్ల ప్లాటు కేవలం 1,66,000/- మాత్రమే. కర్నూలు, ఓర్వకల్లు దగ్గర నంద్యాల రోడ్డులో ఎయిర్‌పోర్టు, సోలార్ ప్రాజెక్టు మధ్యలో వెలసిన శ్రీ ఆంజనేయ ఎస్టేట్స్ వారి జయలక్ష్మినగర్ నందు ప్లాట్లు కలవు. సంప్ర: 97015 93238.

కర్నూలు –నంద్యాల రోడ్డుకు మయూరి గ్రీన్ సిటి నందు ప్లాటు నెం: 101 (15 సెంట్లు) నార్త్ ఫేస్ గల ప్లాటు అమ్మబడును. Rate: 1.50 L per cent. Cell: 70132 12127.

కర్నూలు – నంద్యాల హైవే @ ఓర్వకల్లు దగ్గర DTCP అప్రూవల్ 5 ప్లాట్లు రోడ్డు ఫేసింగ్ (23 సెంట్లు) ఒక సెంటు ధర 85,000/- ఫిక్స్‌డ్. ✆ 90000 12411, 99481 11099.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

నంద్యాలకు అతిసమీపంలో అందరకి అందుబాటు ధరలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో 30x40 సైజులతో Open Plots కలవు. Free site vist spot Registration. ✆ 96401 22383, 86392 97770.

కోడుమూరు రోడ్డు సల్కాపురం దగ్గర మెయిన్ రోడ్డును అనుకొని శ్రీరాఘవేంద్రనగర్‌లో & కాల్వబుగ్గ దగ్గర 30X40 సైజులో ప్లాట్లు అతితక్కువ ధరకే కలవు. ✆ 9440768615, 7799116657.

కర్నూలు – డోన్ రోడ్‌లో కార్బోరేట్ ఫ్యాక్టరీ ఎదురుగా గల మానస ఢాబా వెనుక ప్లాట్ నెం. 375, సర్వే నెం. 103/1, 2.82 సెంట్ల ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర॥ 9603567454.

హైదరాబాద్‌లో శిల్పలేఅవుట్ బాటసింగారం, తూప్రాన్ పేట్, కోహెడ, తొర్రూర్, మల్కాపూర్, జనహర్షలో ప్లాట్లు కొనబడును. ✆ 9848797945/ 9393523941

Ready to Construction Open Plot Size 40x60 (5.5 Cents) with Municipal Corporation approved Plot Surrounding Houses also Bore Facility "North Face", Opp: KMC Park in Mother Land Near Ramachandra Mission, Ganesh Nagar, Beside Sai Vaibhav Colony, Ph: 98665 50371, 82475 03555, Cent @ 8 Lacks.

కోడుమూరు రోడ్డు, సల్కాపురం దగ్గర, సుమిత్రానగర్‌లో 2.75 సెం॥ 30x40 సైజులో ప్లాటు ధర రూ॥ 4.50 లక్షలకే అమ్మబడును. సంప్ర॥ 93939 37353, 96521 74410.

బళ్లారి చౌరస్తాకు 2 కి.మీ. లోపు 2 BHK ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. మెయిన్ రోడ్డుకు వాకబుల్ డిస్టెన్స్‌లో కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర॥ శాంతి: 90007 34177.

44 Cents, 8 Plots, DTCP Approved One Block in Supraja Nagar, Near Rajiv GruhaKalpa, Peddapadu Road, are for sale. Cent 2 Lakhs Suitable for Flats. ✆ 98488 74275.

ప్లాట్లు... ప్లాట్లు...ప్లాట్లు... కొనబడును, అమ్మబడును. కొనిచ్చి అమ్మబడును. Govt. ఎంప్లాయ్‌కు EMI కలదు. DTCP అప్రూవల్. బ్యాంకు లోన్ కలదు. Ph: 81796 09214.

సోమయాజులపల్లె దగ్గర NH.40కు అతి సమీపంలో 2.75 సెం॥ సైజులు గల 3 ప్లాట్లు కలిపి మొత్తం రూ.4 లక్షలకే అమ్మబడును. సం॥ 93939 37353, 96521 74410.

COMMERCIAL SPACE FOR SALE

SHOP for Sale 625sft Main Road Facing Shop, T.J. Shopping Mall City Prime area SBI Circle, Kurnool. Ph: 8919358900/ 9010351111.

LEASE / RENT

కర్నూలు టెలికాం నగర్, బిస్లెప్ చర్చి ఆనుకొని మెయిన్ రోడ్డుకు ప్లాటు నెం: 4, 5 సెంట్లు ఖాళీ స్థలం & బోరు కలదు. వాటర్ ప్లాంటుకు అనుకూలం. ✆ 98497 96800, 98858 88365.

కర్నూలు, V.R.కాలనీ, రోడ్ నెం. 2, పున్నమి హోటల్ ఎదురుగా, 1800 చ॥అ॥ బిల్డింగ్ బ్యాంకులకు, వ్యాపార సంస్థలకు లీజుకు/ అద్దెకు ఇవ్వబడును. వివరాలకు సంప్ర॥ 94906 41127.

LEASE / SALE

కర్నూలు కొత్తబస్టాండ్ ఎదురుగా, U-కాన్ షాపి, 3rd ఫ్లోర్‌లో 750 sft to 3000 sft. గల కమర్షియల్ స్పేస్ సేల్/ రెంట్‌కు కలదు. సంప్ర॥ 99517 42226, 98488 74275.

TOLET

కర్నూలు మద్దూర్ నగర్ 3వ లైను మయాస్ స్కిన్ సెంటర్ ఎదురుగా 2BHK ఇండిపెండెంట్ హౌస్ అన్ని వసతులతో అద్దెకు కలదు. Ph: 93945 08797, 77993 91959.

COMMERCIAL

కర్నూలు నగరం మధ్యలో మెయిన్ రోడ్డుకు 2వ ఫ్లోర్‌లో 1000 sft. కమర్షియల్ స్పేస్, లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 99517 42226.

కర్నూలు బళ్లారి రోడ్, మెయిన్ రోడ్‌ను ఆనుకొని, హనుమాన్ కాటా ఎదురుగా, SRMT ప్రక్కన, 7100 sft గల గోడౌను అద్దెకు కలదు. Ph: 99489 19500, 99489 19600.

కర్నూలు, ఉడ్‌ల్యాండ్స్ కాంపౌండ్, గురుకృప హోటల్ ప్రక్కన, 1800 చ.అ. విస్తీర్ణంలో బిల్డింగ్ కార్పొరేట్ ఆఫీసులకు, క్లినిక్‌లకు, ఏజెన్సీలకు అనుకూలం. 98497 96800.

JOBS

Upto 12,000/- Salary for Sales Executives 1 Yr. Experience, Degree/ PG Required for Surgical Shop, Kurnool, ✆ 92466 41899.

Wanted Marketing Executives for Sowbhagya Enterprises, Smart Phone & Bike Compalsury. Sal: 8 to 15k ✆ 8465835741/ 9494086432

Wanted Marketing Excutives Sal: 6,000 to 15,000/-. Marketing Manager's, Q: any degree, Sal:10,000 to 20,000/-. ✆ 8886779315.

వృద్ధాశ్రంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆94936 36855, 89779 27555.

Wanted Qualified ANM/GNM Nurses and Receptionist (Qlf: Inter/ Degree) Bhageeratha Hospital, Opp: Birla Compound, KNL. 91606 89040, 91541 10110.

ప్రముఖ ఫ్లైఉడ్, పేపర్, సిమెంట్ ఫ్యాక్టరీలకు సెక్యూరిటి గార్డ్స్, హెల్పర్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ M/F కావలెను. జీతం: రూ. 13 వేలు - 18 వేలు. రూమ్ + మీల్స్ ఫ్రీ. ✆ 91336 11487, 80968 01953.

నంద్యాల, శిరివెళ్ళ ఏరియాలలో ఫీల్డ్‌వర్క్ చేయుటకు కావలెను. సం॥ చిరునామా MJ Enterprises శేషు శ్రీనివాసులు కాంప్లెక్స్, Near ఆంధ్రాబ్యాంక్ నూనెపల్లె. ✆ 87904 04122.

ప్రముఖ సంస్థలలో మెయింటెనెన్స్ ఇంజనీర్స్, DEO, Jr. అసిస్టెంట్స్, అటెండర్స్, సూపర్‌వైజర్స్ M/F. max994466@gmail.com. ✆ 7660097618, 7995913818.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

నర్సులు కావలెను. హైద్రాబాదుకు దగ్గర్లోని అందమైన వృద్ధాశ్రమానికి ANM (8వేలు), GNM (10 వేలు), BSC (13 వేలు) కావలెను. వసతి, భోజనం ఉచితం రిటైర్డ్ నర్సులు కూడా సంప్ర: ✆ 9010922214.

వెల్దుర్తి లిమ్రాస్ హోటల్ నందు పనిచేయుటకు Exp: సప్లయర్స్, రూమ్ బాయ్స్, తందూరి రోటి మాస్టర్ కావలెను. భోజనం + రూం వసతి కలదు. NH-44, గుత్తిరోడ్, వెల్దుర్తి. సంప్ర: 94401 66868.

"Pioneers" ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: 10+2. జీ: 8K to 12K ✆ 7095285600 / 9010832600.

అనుభవం గల ANM, GNM కావలెను. మరియు హెల్పర్స్ M/F 10th పాస్. భోజనం+ హాస్టల్స్. జీతం: 8-10. Ph: 8374526544.

సమతా హిందీ ప్రచారవిభాగ్‌కు జిల్లాలోని అన్ని ప్రాంతాలలో DHOగా చేయుటకు ఇంటర్ ఆపైన అభ్యర్థులు 73826 44910కు SMS/ samatahindi.webplus.net ఆన్‌లైన్‌లో అప్లై చేయగలరు. జీ: 9 వేలు+.

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడీవార్డెన్, లేడీకుక్, వాచ్‌మెన్ ఫ్యామిలి కావాలి. ఏజ్: 35సం॥లోపు. భోజనం + వసతి సౌకర్యం. ఆసక్తిగలవారు మాత్రమే సంప్ర: ✆ 7893218380

కర్నూలు వాసులకు మాత్రమే ప్రముఖ కంపెనీలో ఉద్యోగఅవకాశం. ఆకర్షణీయమైన జీతం + ఇన్‌సెంటీవ్స్ + ఫ్యామిలి హెల్త్ బెనిఫిట్ +ప్రమోషన్స్. Q: Any డిగ్రీ. వయస్సు: 25 to 45. Lic Agent & మహిళలకు ప్రాధాన్యత. సంప్రదించండి. ✆ 9393887788.

ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, Photoshop Designer's కావలెను. Mourya Inn, Kurnool. ✆ 98666 19750.

ప్రశాంతి డిజైనర్ షాపి నందు పనిచేయుటకు లేడీ టైలర్స్ కావలెను. షాపు నెం. 3, Near అయ్యప్ప స్వామి టెంపుల్, అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, కర్నూలు. Cell: 99661 17686, 89196 71568.

దేవి ఫంక్షన్ హాల్ నందు పనిచేయుటకు ఎలక్ట్రీషియన్ కావలెను. Exp: 2 Years, నంద్యాల చెక్‌పోస్ట్, కర్నూలు. ✆ 92469 22668, 99499 87587.

మీ అర్హతకు తగ్గ ఉద్యోగం కావలెనా! సంప్ర॥ A to Z Consultance, మద్దూర్ నగర్, కర్నూలు. సంప్ర॥ 88869 25503.

MNC ద్వారా నిరుద్యోగులకు ఉచిత ఉద్యోగ/ వ్యాపార సువర్ణఅవకాశం. P/F టైం, M/F, All మార్కెటింగ్ ఏజెంట్లు 98492 46365, 70135 49348.

నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశం. మా కంపెనీలో పార్ట్/ ఫుల్‌టైంగా పనిచేస్తూ నెలకు 10-20 వేలు సంపాదించే అవకాశం. 18 సం॥ పైబడినవారు. 83286 64858, 87903 90389.

Matsya Infra Projects Ltd. Wanted Marketing Executives and Front Office Receptionist. Cont: 91603 33331.

జ్యోతి మాల్ యందు సెక్యూరిటీ గార్డ్స్, పార్కింగ్ బాయ్స్, లిఫ్ట్ గర్ల్స్, హౌస్ కీపింగ్, సూపర్‌వైజర్స్, గార్డెన్ బాయ్స్ (తోటమాలి)గా పనిచేయుటకు ఆసక్తిగలవారు సం॥ 99592 17874, 99892 41261.

M-సేవలో పనిచేయుటకు Operator's కావలెను. స్త్రీ/పు సంప్ర॥ Mourya Inn Complex, కర్నూలు. 96660 82922.

Require Marketing Staff Contact: Pushpak Multicuisine Restaurant. Gayatri Estates, Kurnool.

Female BAMS Doctor, Female Accountant to work as Manager & PRO at AYURVEDA Hospital in Kurnool. 81420 08777.

కావలెను: శివాని ఆటోమోటివ్స్ అండ్ సిస్టమ్స్ ప్రై. లి. నందు పనిచేయుటకు లారి & కారు మెకానిక్స్ (ITI), ఎలక్ట్రీషియన్ & స్వీపర్స్ కావలెను. Cell: 88861 13221, 77998 84774.

ప్రముఖ సంస్థ నందు కర్నూలు, నంద్యాల, ఆదోని, డోన్, నందికొట్కూరు నందు పనిచేయుటకు B.M, SO's, టెలికాలర్స్ కావలెను. Q: ఇంటర్ To MBA. జీతము: 8000/- to 20,000/- ✆ 91213 45591.

Wanted Lady Receptionist, Nurses, Pharmacist, Technicians, Computer Operator, and Lady Supervisors. Sri Vijaya Durga Cardiac Centre, Gayatri Estates, Kurnool. 277113, 277106.

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388

SECURITY GUARDS

OPDSS సంస్థలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు అనుభవం కలిగిన M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం, డ్యూటీ 12 గం॥ 98855 49300, 79892 21884.

TOURS & TRAVELS

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశి 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారా॥ 20/2 & 6/3 దివ్యదేశ॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

గోవా, కర్ణాటక 20 క్షేత్రాలు జనవరి 19న, శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రముల యాత్ర జనవరి 29న, శివరాత్రికి రామేశ్వరం 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

GREETINGS

రహదారి భద్రత వారోత్సవ శుభాకాంక్షలు.

శ్రీనివాస్ యాదవ్, శ్రీ సాయి ట్రావెల్స్ వారి రహదారి భద్రత వారోత్సవ శుభాకాంక్షలు. సంప్ర॥ అశోక్ నగర్, పాత RTO ఆఫీస్, కర్నూలు. 94406 55243.

పద్మావతి మోటర్ డ్రైవింగ్ స్కూల్ వారి రహదారి భద్రత వారోత్సవ శుభాకాంక్షలు. 2 వీలర్/ 4 వీలర్ డ్రైవింగ్ శిక్షణ ఇవ్వబడును. ప్రొ॥ రవికుమార్. 94403 65658.

శ్రీ విజయలక్ష్మీ మోటర్ డ్రైవింగ్ స్కూల్ వారి రహదారి భద్రత వారోత్సవ శుభాకాంక్షలు. స్త్రీ/పు డ్రైవింగ్ శిక్షణ ఇవ్వబడును. T.విజయలక్ష్మీ, అశోక్‌నగర్. 96429 32489.

డ్రీమ్స్ డ్రైవింగ్ స్కూల్ వారి రోడ్డు రహదారి భద్రత దినోత్సవ శుభాకాంక్షలు. మహిళలకు 2 వీలరు శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ హేమలత: 97016 04881.

శ్రీ లక్ష్మీవెంకటేశ్వర మోటార్ డ్రైవింగ్ స్కూల్ వారి రహదారి భద్రత వారోత్సవ శుభాకాంక్షలు. Old RTO ఆఫీస్, కర్నూలు. R.గిరిబాబు. 93999 74588.

ఇంధన పొదుపు, రోడ్డు భద్రత వారోత్సవాల శుభాకాంక్షలు. ఇంధనంను ఆదా చేయండి. వనరులను నిల్వ చేయండి. M/s. సూర్య ఫ్యూయల్స్, రిలయన్స్ పెట్రోల్ పంప్, నంద్యాల రోడ్, కర్నూలు.

ఇంధనాన్ని పొదుపు చేయండి, ప్రకృతి వనరులను కాపాడండి. K.Sudhakar Reddy & Co. Old Busstand, చింతాల. నాగరాజు: 94407 02497.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.


తాడుట్ల కోటలో గుప్త నిధుల తవ్వకాలు

☛ ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మాచవరం, న్యూస్‌టుడే : రాజులు పాలించిన కోటలో రత్నాలు, వజ్రాభరణాలు ఉంటాయని కొందరు అక్రమార్కులు తవ్వకాలు చేపడుతుండగా.. స్థానిక పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. తమదైన శైలిలో విచారించటంతో అసలు విషయాలు వెలుగు చూశాయి. గుంటూరు జిల్లా మాచవరం మండల పరిధిలో ఈ తవ్వకాలు జరిగాయి. దీనికి సంబంధించిన వివరాలను సత్తెనపల్లి డీఎస్పీ కాలేషావలి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. కర్నూలుకు చెందిన సిద్ధాంతికి, బెంగళూరులో స్థిరాస్తి వ్యాపారం నిర్వహించి నష్టాలు పాలైన సంజీవరెడ్డిగారి మారుతీ పరిచమయ్యాడు. అలాగే కారంపూడిలో బత్తాకాయల వ్యాపారం చేసే కొండా సత్యనారాయణ, సోమశేఖర్ (పెద హత్తూర్, కర్నూలు), మల్లెల ఏసోబు (కొండమోడు, రాజుపాలెం మండలం), బందరు వీర బ్రహ్మయ్య (నాగిరెడ్డిపాలెం, బెల్లంకొండ మండలం), కందూరు శ్రీనివాసరెడ్డి(నాగిరెడ్డిపాలెం, బెల్లంకొండ), కారుమూరు కిషోర్ (పిడుగురాళ్ల), రెంటాల లక్ష్మయ్య (పిడుగురాళ్ల), నారాయణ (ధర్మవరం, దుర్గి) ఒకరి కొకరు పరిచయాలతో (గొలుసు మాదిరి) ఒకటయ్యారు. మాచవరం మండలం వేమవరం-గోవిందాపురం నడుమ కృష్ణానది ఒడ్డున, అటవీప్రాంతంలో తాడుట్ల కోట ఉందని, అక్కడ నెలకొల్పిన ఆంజేయస్వామి విగ్రహం కింద సొరంగ మార్గంలో గుప్త నిధులు ఉన్నాయని వీరందర్నీ సిద్ధాంతి నమ్మించాడు. సొరంగంలో అమ్మవారి విగ్రహం కనిపించాక, తనకు ఫోన్ చేస్తే వచ్చి పూజలు చేసి, దాని వెనుక ఉన్న గుప్త నిధులను స్వాధీనం చేసుకుందామని నమ్మబలికాడు. దాంతో వీరంతా నాలుగురోజులు క్రితం వంట సామగ్రి, తవ్వకాలకు బండరాళ్లు అడ్డువస్తే పేల్చేందుకు పేలుడు పదార్థాలు, మద్యం వెంట తీసుకువచ్చారు. కోటలోని ఆంజనేయుని విగ్రహం వద్ద తవ్వకాలు ప్రారంభించారు. దాదాపు 30 అడుగుల వరకు గొయ్యి తవ్వారు. ఇందులో ధర్మవరానికి చెందిన నారాయణ అనే యువకుడు పారిపోయాడు. మిగిలిన ఎనిమిది మందిని స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించగా, సిద్ధాంతి చెప్పిన ప్రకారం తవ్వకాలు చేపట్టేందుకు ఇక్కడకు వచ్చినట్లు నిందితులు ఒప్పుకున్నారు. మొత్తం 10మందిపై కేసు నమోదు చేశామని, లోతుగా విచారించి దీని వెనుక ఎవరైనా ఉన్నారా.. లేదా అనేది తెలుసుకుంటామని డీఎస్పీ తెలిపారు. తవ్వకాల ప్రదేశంలో 33 జిలెటిన్‌స్టిక్స్, 35 డిటోనేటర్లు, ఒక ఫ్యూజు వైరు, గడ్డపలుగులు, పారలు, వంట సామాగ్రి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. సమావేశంలో సీఐ, ఎస్సై, సిబ్బంది ఉన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

ఆస్పరి, న్యూస్‌టుడే : మండలంలోని కారుమంచి గ్రామం వద్ద ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. శనివారం సాయంత్రం పత్తికొండ డిపోకు చెందిన బస్సు ఎమ్మిగనూరు నుంచి పత్తికొండకు వెళ్తుండగా స్టీరింగ్ కట్‌కావడంతో పాటు వెనుక చక్రం ఊడిపోవడంతో బస్సు అదుపుతప్పింది. డ్రైవర్ రాయప్ప పరిస్థితిని గమనించి చాకచక్యంగా వ్యవహరించి బస్సును పొలాల్లోకి తీసుకెళ్లి ఆపడంతో ప్రమాదం తప్పింది. బస్సులో 86 మంది ప్రయాణికులు ఉన్నారు. అదృష్టవశాత్తు ఎవరికీ ఏమీ కాలేదు. డ్రైవర్ రాయప్పను ప్రయాణికులు అభినందించారు. గతంలోనూ ఇదే రూటులో బిలేకల్లు- జూటూరు మధ్య, కైరుప్పల వద్ద ఆర్టీసీ బస్సు ఇదేవిధంగా ప్రమాదానికి గురైందని ప్రయాణికులు తెలిపారు.



పొలాల్లోకి దూసుకెళ్లిన బస్సు

మద్యం మత్తులో
గొంతుకోసి దారుణ హత్య

హుసేనాపురం(ఓర్వకల్లు), న్యూస్‌టుడే: మండలంలోని హుసేనాపురం వద్ద జాతీయ రహదారి పక్కన గుర్తు తెలియని దుండగులు మద్యం మత్తులో ఒక వ్యక్తిని గొంతుకోసి దారుణంగా హత్య చేసిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్సై చంద్రబాబు నాయుడు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు చింతలపల్లె గ్రామానికి చెందిన ఎల్లస్వామి(65) హుసేనాపురంలో ఎనిమిదెకరాల భూమి కౌలుకు తీసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. శుక్రవారం ఉదయం బయటికి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. గ్రామానికి చెందిన కూలీలు పొలానికి వెళ్తుండగా ఉదయం ఎల్లస్వామి మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. కర్నూలు గ్రామీణ సీఐ నాగ రాజు యాదవ్, ఎస్సై చంద్రబాబునాయుడు క్లూస్‌టీం ఎస్సై శివారెడ్డి ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. హత్య జరిగిన ప్రదేశంలో పడిన మద్యం సీసాలను, చేతి గడియారం, పర్స్‌ను పరిశీలించారు. దుండగులు మద్యం సీసాతో గొంతుకోసి రెండు కళ్లు పీకేసి కడుపులో పొడిచి ప్రేగులు బయటకు పడవేసినట్లు గుర్తించారు. శుక్రవారం సాయంత్రం ఎల్లస్వామితోపాటు మరో ఇద్దరు వ్యక్తులు గ్రామ సమీపంలో మద్యం తాగారని స్థానికులు తెలిపారు. మద్యం తాగుతున్న సందర్భంలో రాత్రి వీరి మధ్య ఘర్షణ జరిగి హత్యకు దారితీసి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులను విచారించి మద్యం దుకాణం వద్ద సీసీ పుటేజీలను పరిశీలించగా మృతుడి వెంట హుసేనాపురం గ్రామానికి చెందిన పెద్దవెంకటస్వామి, గడ్డం ఉన్న మరో వ్యక్తి ఉన్నట్లు గుర్తించారు. పెద్ద వెంకటస్వామిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. హత్యకు దారితీసిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. మృతుడికి భార్య లక్ష్మీదేవి, కుమారుడు లక్ష్మీకాంతయ్య ఉన్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ నాగరాజుయాదవ్, ఎస్సై



సీఎం చంద్రబాబు చేతులమీదుగా పురస్కారం అందుకుంటున్న శివప్రసాద్

■ చదువులో రాణిస్తూ.. కుట్టుతో జీవిస్తూ

■ సీఎం చేతుల మీదుగా పురస్కారం

విభిన్న ప్రతిభావంతుడు

ఎవరు ఏమి చెప్పినా చెవికెక్కదు. ఏమైనా చెప్పమని అడిగినా పెదవి విప్పలేడు. అది విధి రాసిన రాత. అందుకే స్వేదం చిందించి కష్టపడైనా జీవించాలనుకున్నాడు. బడి మానేసిన అతడి చురుకుదనం గుర్తించిన ఓ ఉపాధ్యాయుడు సహకారం అందించడంతో నుదుటి రాత మారి పోయింది. కష్టపడి చదివిన ఆ విద్యార్థి ఏకంగా ముఖ్యమంత్రిచే రాష్ట్ర స్థాయి ప్రతిభా పురస్కారం అందుకునే స్థాయికి ఎదిగారు. అతడే కోడుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన శివ ప్రసాద్. ప్రస్తుతం ఆదోనిలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు.

- న్యూస్‌టుడే, కోడుమూరు గ్రామీణ


కంటి చూపుతో అభ్యసిస్తున్న విద్యార్థి

గోనెగండ్ల మండలం వేముగోడుకు చెందిన వీరన్న, ఇందిరమ్మ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి ఇద్దరు కుమారులు, కుమార్తె సంతానం. వారి పెద్ద కుమారుడు శివప్రసాద్ పుట్టుకతో వినలేడు. మాట్లాడలేడు. విభిన్న ప్రతిభావంతుడు కావడంతో తల్లిదండ్రులు కుమారుడికి వైద్యం చేయించినా ఏ మార్పు రాలేదు. వైకల్యంతో పుట్టడంతో చదువు చెప్పించేందుకు తండ్రి ఎంతో కష్టపడాల్సి వచ్చింది. నంద్యాల నవ జీవన్ బధిరుల పాఠశాలలో శివప్రసాద్‌ను చేర్పించారు. మూడు నెలలకే ఉండలేక సొంతూరికి వెళ్లిపోయారు. అమ్మ ఆత్మహత్య చేసుకుంటానని చేసిన మూగ సైగలతో చలించిపోయిన శివప్రసాద్ చదువుపై శ్రద్ధ వహించారు. గార్గేయపురంలో 3, 4వ తరగతులు పూర్తి చేశారు. మళ్లీ ఇంటిముఖం పట్టి తండ్రికి వ్యవసాయ పనుల్లో సహకరిస్తూ మరో వైపు కుట్టు శిక్షణలో తర్ఫీదు పొందారు. అతడి చురుకుదనం చూసిన ఉపాధ్యాయుడు ప్రతాప రెడ్డి మళ్లీ ఎనిమిదో తరగతిలో చేర్పించాడు. ఆలస్యంగా మొదలైన ఆ పిల్లాడి విద్యాభ్యాసం కొనసాగుతూ వచ్చింది.

అత్యధిక మార్కులతో ఘనత

ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు, సైగలను కంటిచూపుతో అర్థం చేసుకుంటూ పదో తరగతిలో 5.7మార్కులతో శివ ప్రసాద్ ఉత్తీర్ణత సాధించారు. అనంతరం 2015 నుంచి 2017వ సంవత్సరం వరకు కోడుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి విద్యా కోర్సు పూర్తి చేశారు. విద్య నేర్చుకునేటపుడు నోటితో చదివే దానికంటే కంటిచూపుతో చదివితే ఎక్కువ కాలం గుర్తుండిపోతుందని మేధావులు చెబుతుంటారు. దానిని నిజం చేస్తూ 2017లో ఇంటర్మీడియట్‌లో ఏకంగా 721 మార్కులు సాధించారు. విభిన్న ప్రతిభావంతులలో రాష్ట్రంలోనే అత్యధిక మార్కులు సాధించిన ఘనుడుగా నిలిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అమరావతిలో విభిన్న ప్రతిభావంతుల విభాగంలో రాష్ట్ర ప్రతిభా పురస్కారం అందుకున్నారు. బంగారు పతకం, ప్రశంసా పత్రంతో పాటు రూ.20 వేల చెక్కును సీఎంచే అందుకున్నారు. పురస్కారం కింద త్వరలోనే ల్యాప్‌టాప్ ఇవ్వనున్నట్లు విద్యార్థి తండ్రి చెప్పారు. ఇంటర్‌లో కళాశాలకు ఒకరోజు గైర్హాజరు కాలేదని ఆధ్యాపకులు తెలిపారు. పాఠాలను ఎక్కువగా రాయడంతోపాటు ప్రశ్నలు, జవాబులు తయారు చేసుకోవడంతో ఆ విద్యార్థి పరీక్షలలో మంచి మార్కులు సాధించాడని ఆధ్యాపకులు తెలిపారు. ప్రస్తుతం ఆదోనిలోని డిగ్రీ కళాశాలలో బీఏలో సీఏ మొదటి సంవ్సతరం చదువుతున్నారు. భవిష్యత్తులో కార్యాలయంలో రాసే పని వస్తే బాగుంటుందని తల్లిదండ్రుల కోరిక.

నేటి చిత్రం




నిధులు చెత్త పాలు

డోన్ పురపాలక సంఘం పరిధిలోని వీధుల్లో కుండీల వద్ద, కాల్వల్లోని చెత్తాచెదారాన్ని తొలగించేందుకు తోపుడు బండ్లు కొనుగోలు చేశారు. వాటికి రంధ్రాలు పడిపోవడంతో వెచ్చించిన నిధులు వృథా అయ్యాయి. వినియోగించకపోవడంతో ఇలా ఎండా, వానలకు తుప్పు పట్టిపోతున్నాయి.

- న్యూస్‌టుడే, డోన్ పట్టణం

పథకం పేరు: సిద్ధాపురం ఎత్తిపోతలు	చెరువు సామర్థ్యం: 0.645 టీఎంసీలు	ఆయకట్టు: 21,300 ఎకరాలు	పనులు ప్రారంభం: 2007-08	ఎత్తిపోతల ప్రారంభోత్సవం: 7.1.2018	ప్రాజెక్టు ప్రారంభ అంచనా వ్యయం: రూ. 72.63 కోట్లు (2007-08)	ప్రస్తుత అంచనా వ్యయం: రూ. 116.52 కోట్లు (2016 అంచనా)


ప్రారంభానికి సిద్ధమవుతున్న సిద్ధాపురం ఎత్తిపోతల పథకం..

సిద్ధాపురం గంగా ప్రవాహమే..



జిల్లా ప్రజల సాగునీటి కలలు నెరవేర్చే 'సిద్ధాపురం' ఎత్తిపోతల పథకం ప్రారంభానికి ముస్తాబైంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 7వ తేదీన పథకాన్ని ప్రారంభించి.. జల హారతి కార్యక్రమంలో పాల్గొననున్నారు. నీటి పారుదల శాఖ అధికారులు, ఇంజినీర్లు గత వారం రోజులుగా సిద్ధాపురం ఎత్తిపోతల పథకం వద్ద ప్రారంభ ఏర్పాట్లలో తలమునకలయ్యారు. సీఎం పాల్గొనే కార్యక్రమంతోపాటు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నందున ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం అప్రమత్తమై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. జలవనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పెద్ద కార్యక్రమం కావడంతో పూర్తి స్థాయిలో జిల్ల అధికారులతో పాటు కర్నూలు సీఈ సి.నారాయణరెడ్డి గత ఐదు రోజులుగా అక్కడే మకాంవేసి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే అన్ని సర్కిళ్ల ఎస్ఈ, ఈఈలకు స్వయంగా సీఈ బాధ్యతలు అప్పగించడంతో ఎక్కడా ఎలాంటి పొరబాట్లు జరుగ కుండా పర్యవేక్షించారు. అన్ని విభాగాల ఇంజనీర్లు అందుబాటులో ఉంటూ విద్యుత్తు అంతరాయం, మోటారు పంపుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రారంభించే సమయానికి వెలుగోడు జలాశయంలో నీటి నిల్వలు, విడుదల, పంపింగ్‌లో ఇబ్బందులు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, జల హారతికి అన్నీ సిద్ధం చేయాలని ఇంజినీర్లను ఆదేశించారు.

- న్యూస్‌టుడే, కర్నూలు జలమండలి,ఆత్మకూరు గ్రామీణ

■ నేడు సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభం

■ సీఎం చంద్రబాబు, మంత్రి దేవినేని హాజరు

■ 21,300 ఎకరాలకు సాగునీటి సౌకర్యం

సాగునీటి ప్రాజెక్టుల ప్రదర్శనా చిత్రాలు

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సిద్ధాపురం పథకం వద్ద జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన ప్రదర్శన చిత్రాలు(ఫొటో ఎగ్జిబిషన్)ఏర్పాటు చేస్తున్నారు. సుంకేసుల, గాజులదిన్నె, గోరుకల్లు, ఎస్సార్బీసీ, తెలుగుగంగ కాల్వలు, భానకచర్ల, శ్రీశైలం జలాశయంతో పాటు 'నీరు-చెట్టు'ద్వారా చెరువుల పూడికతీత, చెక్ డ్యాంలు, తదితర ఛాయాచిత్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ బాధ్యతలను కర్నూలు జలమండలి ఎస్ఈ శ్రీరామ చంద్రమూర్తికి అప్పగించారు. సాగునీటి ప్రాజెక్టుల వివరాలు, ఆయకట్టు, ఖరీఫ్‌లో సాగు, శ్రీశైలం జలాశయానికి చేరిన నీరు, వినియోగించిన నీరు.. ఇతర వివరాలతో కూడిన వివరాలతో నివేదిక తయారీ బాధ్యత హంద్రీనీవా ఈఈ జి.విశ్వనాథానికి అప్పగించారు. వీటిని సీఎంకు అందజేసేందుకు సిద్ధం చేస్తున్నారు. దీంతోపాటు సీఎం పర్యటనకు జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతోపాటు.. కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు, ఇతర అధి కారులు హాజరవుతున్నారు. వీరికి ఏర్పాట్లుచేసే బాధ్యతను తెలుగుగంగ ఎస్ఈ శ్రీనివాసరెడ్డికి అప్పగించారు. పర్యటన పూర్తయ్యే వరకు అన్ని విభాగాల ఇంజినీర్లు, సిబ్బంది అప్ర మత్తమై విధులకు హాజరుకావాలని సీఈ నారాయణరెడ్డి ఆదేశించారు.

ట్రయల్ రన్ విజయవంతం


వెలుగోడు జలాశయంలోని నీటిని సిద్ధాపురం చెరువులోకి ఎత్తిపోసి.. తద్వారా 21,300ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.115కోట్ల వ్యయం చేయనుండగా.. ఇప్పటి వరకు రూ.90కోట్ల నిధులు వెచ్చించారు. సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ట్రయల్ రన్ విజయవంతమైందని, నీటి విడుదలకు సిద్ధంగా ఉన్నామని, సీఎం చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభ మవుతుందని సీఈ సి.నారాయణరెడ్డి తెలిపారు. ఆయకట్టుకు సంబంధించి.. అన్ని ఏర్పాట్లు చేశామని పంటకాల్వలు, ఇతర నిర్వహణ పనులు చేపడతామని 'న్యూస్‌టుడే'కు తెలిపారు. జిల్లాలో ముఖ్యమైన ప్రాజెక్టులైన పులి కనుమ, అవుకు, గోరుకల్లు జలాశయాలకు సీఎం పర్యటన మరోసారి ఉంటుందని తెలిపారు. వెలుగోడు జలాశయంలో ఇపుడు 10.190టీఎంసీ నీరు నిల్వ ఉందని తెలిపారు.


సభా వేదిక వద్ద పోలీసుల తనిఖీలు


ప్రాంగణంలో పర్యటిస్తున్న కలెక్టర్, తదితరులు

నాలుగు మోటార్లతో ఎత్తిపోత

సిద్ధాపురం ఎత్తిపోతల పథకం కోసం స్టేజ్- 1 వద్ద రెండు 4200 కేవీఏ సామర్థ్యం గల మోటార్లు, స్టేజ్-2 వద్ద రెండు 4వేల సామర్థ్యం గల మోటార్లు సిద్ధం చేశారు. ఈ మోటార్లు నడిపేందుకు రెండు స్టేజ్‌ల వద్ద రెండు విద్యుత్తు ఉప కేంద్రాలు నిర్మించారు. ఐదువేల కిలోవాట్స్ సామర్థ్యంగల నియంత్రికలను ఏర్పాటు చేశారు. అటవీ ప్రాంతం కావడంతో భూగర్భ విద్యుత్తు తీగలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఐదారు సార్లు ట్రయల్ రన్ నిర్వహించారు. ఎత్తిపోతల పథకం వ్యయంలో 15 శాతం మొత్తాన్ని నిర్వహణకు కేటాయించారు. ప్రాజెక్టు దక్కించుకున్న ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ ఇండియా లిమిటెడ్ సంస్థ దీనిని పర్యవేక్షిస్తోంది.


ఎత్తిపోత ద్వారా చెరువులోకి వెళ్తున్న నీరు

ప్రజలందరికీ ప్రయోజనం - బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే

సిద్ధాపురం ఎత్తి పోతల పథకం ద్వారా ఆత్మకూరు ప్రాంత వాసులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రయోజనం చేకూరనుంది. మా నాన్న బుడ్డా వెంగళరెడ్డి కాలంలోనే దీనికోసం పోరాటం చేశారు. అన్న బుడ్డా సీతారామిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు సర్వేకు అనుమతించారు. మళ్లీ తేదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం నిధులు విడుదల చేసి త్వరితగతిన పూర్తి చేయించారు. సాగు నీటితో పంటలు సాగవుతాయి. కూలీలకు పనులు, వ్యాపారులకు లాభాలుంటాయి. రైతు, వ్యాపారుల ఆదాయం పెరిగితే పిల్లల చదువులు బాగుపడగాయి. సీఎంతో హామీ తీసుకుని ఏడాదిన్నర లోనే పూర్తి చేసి రైతుల కల సాకారం చేస్తున్నాం.


చెరువు కింద సాగులో ఉన్న పొలాలు

దశాబ్దాల కల తీరిన వేళ

సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ఆత్మకూరు ప్రాంత రైతుల దశాబ్దాల కళ. ఒకప్పటి సెటిల్‌మెంట్ గ్రామం కావడంతో 1200 ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా సిద్ధాపురం చెరువును 1911లో బ్రిటీష్ ప్రభుత్వం నిర్మించింది. అప్పటి నుంచి వర్షాలు లేక చెరువు తరచూ ఎండుతుండడంతో మూడు దశాబ్దాల కిందట బుడ్డా వెంగళరెడ్డి హయాంలో ఎత్తిపోతలే పరిష్కారమని నిర్ణయించారు. అనంతరం రైతుల పోరాటంతో అప్పటి ఎమ్మెల్యే బుడ్డా సీతారామిరెడ్డి హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సర్వేకు అనుమతులిచ్చారు. ఎన్నో ఒడిదుడుకుల నడుమ 2007-08లో ఎత్తిపోతల పథకం పనులకు శ్రీకారం చుట్టారు. రూ.116.52కోట్ల అంచనాలతో పూర్తిచేశారు. పథకం ప్రారంభానికి సిద్ధమైంది. దీంతో ఆత్మకూరు చుట్టు ప్రక్కల 12గ్రామాల పరిధిలోని 21,300 ఎకరాలకు సాగునీరు అందించేందుకు అవకాశం ఉంది. భవిష్యత్తులో దీని పరిధి విస్తరించి మరో రెండు, మూడు గ్రామాల చెరువులకు నీరందించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

రైతుల చిరకాల స్వప్నం - శివశంకర్‌నాయక్, రైతు సంజీవనగర్‌తండా

సిద్ధాపురం ఎత్తి పోతల పథకం ఈ ప్రాంత రైతుల చిరకాల స్వప్నం. మా పెద్దల కాలం నుంచి ఎప్పుడు పూర్తవుతుందా అని ఎదురు చూస్తున్నారు. సీఎంచే ప్రారంభోత్సవం జరుగుతున్నందుకు ఆనందంగా ఉంది. చుట్టు పక్కల 12 గ్రామాల పరిధిలో వేలాది రైతులు సాగు నీటిపై ఆశలు పెట్టుకున్నారు. చెరువు కింద కొద్ది మంది రైతులు వరి నారు సిద్ధం చేసుకున్నారు. చెరువుకు నీరు చేరితే రెండు కార్లు పుష్కలంగా పండుతాయి. ఈ ప్రాంతం సస్య శ్యామలం అవుతుంది. బావుల్లోను నీరు చేరుతుంది. భూగర్భజలాలు పెరుగుతాయి. అటవీ ప్రాంతంలో చెరువు ఉండటంతో అడవి జంతువులకు తాగునీరు అందుంది. రైతులు భవిష్యత్తులో బాగుంటారు.


ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న కబడ్డీ పోటీలు


బంతి కోసం క్రీడాకారుల పోటా పోటీ


కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు

ఉత్కంఠగా.. ఉత్సాహంగా

నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా అంతర్‌రాష్ట్ర కబడ్డీ పోటీలు, పుట్‌బాల్ పోటీలు ఉత్కంఠగా సాగుతున్నాయి. మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కబడ్డీ పోటీల్లో ఇరు జట్ల సభ్యులు గెలుపుకోసం పోటీ పడ్డారు. ప్రధానంగా హైదరాబాద్, మహబూబ్‌నగర్, బెంగళూరు, రాయచూరు, తదితర ప్రాంతాల నుంచి 80 జట్లు పాల్గొన్నాయి. బెంగళూరు, నల్గొండ, అనంతపురం, ప్యాపిలి, గుంతకల్లు, బళ్లారి, హైదరాబాద్, ఉత్తనూరు, కర్నూలు, గుడేకల్లు జట్లు రెండో రౌండ్‌లో విజయం సాధించాయి. ఆదివారం సెమీఫైనల్, ఫైనల్ పోటీలు జరుగనున్నాయి. జాతరకు వచ్చిన జనం ఆసక్తిగా తిలకించారు. జూనియర్ కళాశాలలో పుట్‌బాల్ పోటీలు నిర్వహించారు.

- న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

అమ్మా, నాన్న నిరక్షరాస్యులే. తమ ఇద్దరు కుమారులు, ఒక కుమార్తెను ఏ కోర్సు చదివించాలో.. ఉన్నత విద్యాభ్యాసానికి ఎలా పంపాలో తెలియదు. అయినా తమ కష్టాలు వారి పిల్లలకు రాకూడదనుకున్నారు తల్లిదండ్రులు. తన సోదరుడి సహకారంతో ఉన్నత విద్యకు సూచనలు తెలుసుకుని కుమారులను చదివించారు. వారు ఎంచుకోవాల్సిన బాట సూచించారు. నాన్న కలలను నిజం చేసే రీతిలో.. కష్టపడి ప్రతిభ చూపారు. ఇద్దరు వైద్య కోర్సులో ఉత్తీర్ణత సాధించగా, తాజాగా ప్రకటించిన గ్రూప్-2లో అత్యధిక మార్కులు గడించి ఉద్యోగం సాధించేందుకు అర్హత సాధించారు. మధ్య తరగతి కుటుంబంలో విద్యా ప్రస్థానం ఇలా...

- న్యూస్‌టుడే, నంద్యాల పాత పట్టణం


అన్న, తల్లిదండ్రులతో గ్రూప్-2 సాధించిన అభ్యర్థి రవి (కళ్లజోడు పెట్టుకున్న వ్యక్తి)

తండ్రి కల

తనయులు నెరవేర్చిన వేళ

నంద్యాల పట్టణం బైర్‌మల్ వీధిలోని తల్లిపీర్ ప్రాంతానికి చెందిన దూదేకుల హుసేన్ బాషా, దస్తగిరమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. ఇరువురూ నిరక్ష్యరాస్యులే కావడంతో తాము చదవలేకపోయినా.. తన కలలను తన సంతానంతో నిజం చేయించుకోవాలని తపించిపోయారు. రేయింబవళ్లు బంగారు పని చేస్తూ తన కుమార్తె లిఖిత, ఇద్దరు కుమారులు ప్రవీణ్, రవిలకు సహకరించారు. నాన్న కలలు నెరవేర్చే విధంగా వారు కష్టపడి చదివి ఎలాంటి ఖర్చు లేకుండా ఉచిత సీటు సంపాదించారు. మొదటి కుమార్తె లిఖిత ఎంబీబీఎస్ పూర్తిచేసి గైనకాలజిస్టుగా పని చేస్తున్నారు. రెండో కుమారుడు ప్రవీణ్ ఎంబీబీఎస్ పూర్తి చేసి పీజీలో ఎంట్రెన్స్ కోసం సిద్ధమవుతున్నారు. చిన్న కుమారుడు గ్రూఫ్-2 ఫలితాలలో ప్రతిభ సాధించి 313 మార్కులు సాధించి ఉద్యోగానికి అర్హత సాధించాడు.

■ తొలి ప్రయత్నంలోనే గ్రూప్-2కు అర్హత

తొలి ప్రయత్నంలోనే

పెద్ద కుమారుడైన ప్రవీణ్ ఇంటర్మీడియట్‌లో 900 మార్కులు సాధించి మెడికల్ ఎంసెట్‌లో 1600 ర్యాంకు సాధించారు. దీంతో అతడికి తిరుపతిలో మెడికల్ కళాశాలలో ఉచితంగా సీటు వచ్చింది. అతను ఎంబీబీఎస్ పూర్తి చేసి ప్రస్తుతం పీజీ ఎంట్రెన్స్ రాయడానికి సిద్ధమవుతున్నారు.

- చిన్న కుమారుడు రవి శాంతినికేతన్ పాఠశాలలో పదోతరగతి చదివారు. పదో తరగతిలో 600ల మార్కులకు 499 సాధించారు. రావూస్ జూనియర్ కళాశాలలో ఎంపీసీలో ఇంటర్మీడియట్ చదివి 1000 మార్కులకు 874 మార్కులు తెచ్చుకున్నారు. ఎంసెట్ రాసి ఎస్వీఆర్ కళాశాలలో 2014లో బీటెక్ పూర్తి చేశారు. అప్పటి నుంచి గ్రూప్స్‌కు సిద్ధమవుతూ ముందుగు వేస్తున్నారు. 2016లో 313 మార్కులు సాధించి ఉద్యోగానికి అర్హత సాధించారు.

బాబాయి ప్రోత్సాహంతోనే చదివాం

- రవి, గ్రూప్2 సాధించిన అభ్యర్థి

మా ఇంట్లో మా తల్లిదండ్రులు చదువుకోలేదు. మా బాబాయి హుసేన్‌షా జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఆయన ఇచ్చిన సలహాలు, సూచనలతోనే మేం చదువుకున్నాం. మా ఇంట్లో అన్న, అక్క ఇద్దరు వైద్యులయ్యారు. దీంతో ఇంట్లో ఒకరైనా సివిల్స్ రాయాలని సూచించి శిక్షణ ఇప్పించారు. దీంతో తొలి ప్రయత్నంలోనే 313 మార్కులు వచ్చాయి. సివిల్స్ సాధించడమే నా లక్ష్యం. ఇందుకోసం ఇంటి దగ్గరనే సిద్ధమవుతున్నాను.

బాబూ.. మా బాధ ఆలకించు...!


వీరంతా బోధకాలు బాధితులే

శాస్త్ర విజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందుతున్నా కొన్ని రకాల వ్యాధులు మనిషిని నిర్వీర్యం చేస్తున్నాయి. ఏ ప్రాంతంలోనైనా 150 అంతకంటే ఎక్కువ మంది బోధకాల బాధితులుంటే అక్కడ ఒక ఫైలేరియా ఉప కేంద్రం ఏర్పాటు చేయాలి. ఈ నిబంధన ఆత్మకూరు ప్రాంతానికి వర్తింపజేయకపోవడం వల్ల వందల సంఖ్యలో వ్యాధిగ్రస్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. నల్లమల అటవీ సమీప గ్రామాలో దోమల బెడద కారణంగా ఫైలేరియా వాధి తీవ్రత ఎక్కువగా ఉంది. 40 ఏళ్లుగా గిరిజనులు ఈ సమస్యతో బాధపడుతున్నారు. - న్యూస్‌టుడే, ఆత్మకూరు గ్రామీణ

★ఏనుగు పాదం ... బతుకు భారం
★ఫైలేరియా ఉప కేంద్రం ఏర్పాటులో నిర్లక్ష్యం
★రాష్ట్రంలో బోధ బాధితుల్లో రెండో స్థానం

రాష్ట్రంలో విజయనగరం జిల్లా తర్వాత కర్నూలు జిల్లా ఆత్మకూరు పరిధిలో బాధితుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గుర్తించారు. అయినా ఉప కేంద్ర ఏర్పాటును పట్టించుకోక పోగా కనీసం మందులు అందని దుస్థితి. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆయనైనా ఆవేదనను ఆలకిస్తారేమోనని బాధితులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

★ వ్యాధి ప్రభావిత గ్రామాలు: జిల్లాలో 5 మండలాలు, 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 37 ఉప ఆరోగ్య కేంద్రాల పరిధిలో దాదాపు 250 మంది ఫైలేరియా (బోధకాలు) బాధితులున్నట్లు అధికారులు గుర్తించారు. లెక్కల్లోకి చేరని వారు మరి కొందరున్నారు.

★ 2014లో వైద్య ఆరోగ్య శాఖ లెక్కల ప్రకారం జిల్లాలో బోధకాలు బాధితులు 226 మంది ఉన్నారు. 2015లో మొక్కుబడిగా చేసిన ర్యాండమ్ సర్వేలో 12 కొత్త కేసులు గుర్తించారు. అప్పటి నుంచి నిర్ధారణ పరీక్షలే లేవు. స్థానికంగా ఫైలేరియా ఉప కేంద్రం ఏర్పాటు ప్రతిపాదనలు పట్టాలెక్కట్లేదు. ఏటా వ్యాధి పీడితులు పెరుగుతున్నా పరీక్షించే దిక్కేలేదు. వ్యాధి సోకిన వారు పనులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు.

★ 2014లో ప్రభుత్వం బోధకాల నిర్మూలనకు శ్రీకారం చుట్టింది. ఐదు నుంచి ఏడేళ్లలో పూర్తిగా నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకున్నా ఆ తర్వాత దాని ఊసే ఎత్తట్లేదు. నల్లమల అటవీ సమీప గ్రామాల్లో దోమల నిర్మూలనలో యంత్రాంగం విఫలం కావటం, సిబ్బంది బాధ్యతారాహిత్యంతో ప్రజలకు ఇబ్బందులు తప్పట్లేదు. నామ మాత్రపు సర్వేలతో వ్యాధి తీవ్రత పెద్దగా లేదంటూ ఉప కేంద్రం ఏర్పాటులో నిర్లక్ష్యం చేస్తున్నారు.

★ గ్రామాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయట్లేదు. వ్యాధిగ్రస్థులకు మందులు ఇవ్వటంలేదు. జిల్లాల్లో కొన్ని మండలాల్లో వ్యాధి క్రిమి ప్రభావం చూపుతోంది.

ఆరోగ్య ఉప కేంద్రం ఎందుకంటే

★ ఫైలేరియా ఉప కేంద్రం ఏర్పాటుతో బాధితులతో పాటు కొత్తగా వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంది.

★ ఉప కేంద్రంలో వ్యాధి సంబంధ వైద్యాధికారి ఒకరు ఉంటారు. ఇద్దరు ఎంపీహెచ్ఓలు, ఐదారుగురు మగ ఆరోగ్య కార్యకర్తలు, ఒక ఫైలేరియా నిర్ధారణ టెక్నీషియన్ ఉంటారు.

★ బాధితుల్లో ఎక్కువ మంది పేద కుటుంబాల వారే ఉన్నారు. ఉప కేంద్రం ఏర్పాటుతో వీరికి మందులు ఉచితంగా అందుతాయి.

★ వ్యాధి సోకాక నయం చేయటం కష్టం. దీనికి నివారణ ఒక్కటే మార్గం. వ్యాధిని ముందుగానే గుర్తిస్తే సరైన మందులు వాడటం ద్వారా తీవ్రత పెరగకుండా నయం చేయవచ్చు.


రమిజాబి, కరివేన

★ మధ్యస్థ వ్యాధి గ్రస్తులకు శస్త్ర చికిత్సల ద్వారా వ్యాధి ప్రభావాన్ని కొంత వరకు అదుపు చేయవచ్చు. ఉప కేంద్రం ఏర్పాటుతో వీరికి ఆ సేవలు అందించే అవకాశం ఉంది. వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో కొత్తవారికి సోకకుండా అవసరమైన మందులు పంపిణీ చేయడం, జాగ్రత్తలు పాటించడం జరుగుతుంది.

★ రక్తనమూనాలు రాత్రి 12 గంటల సమయంలో సేకరించాల్సి ఉంటుంది. టెక్నీషియన్ అందుబాటులో ఉంటే ఆ సమయంలో పరీక్షలు నిర్వహించే వీలుంటుంది. మహిళా ఆరోగ్య సిబ్బంది రాత్రి విధులు నిర్వహించటం కష్టం, మగ ఆరోగ్య కార్యకర్తలుంటే ప్రయోజనం ఉంటుంది.

పింఛన్ సౌకర్యం కల్పించాలి
- పక్కీరయ్య, కృష్ణాపురం, బాధితుడు



మా కుటుంబంలో అమ్మ, అక్క బావలతో పాటు నాకు సోకింది. అమ్మ వ్యాధితో బాధపడుతూనే చనిపోయింది. బోధకాల వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం వికలాంగుల పింఛన్‌కు అర్హులుగా ప్రకటించాలి. 20 ఏళ్ల క్రితం రోగం సోకింది. కాలు చాలా బరువుగా ఉంటుంది. పనులు చేసుకుని బతికే వాళ్లం. ఎక్కువ సేపు నిలబడినా పనిచేసినా నొప్పి భరించలేం. బరువైన కాలుతో పనులకు వెళ్లలేకపోతున్నాను. చికెన్ కొట్టు పెట్టుకున్నాను. పల్లెటూరు కావటంతో పెద్దగా వ్యాపారం జరుగదు. నొప్పి మందులకు రోజుకు రూ. 20 నుంచి రూ. 30 వరకు ఖర్చవుతోంది.

ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటు చేయాలి
- భరత కృష్ణమూర్తి, సర్పంచి, ఇందిరేశ్వరం

నల్లమల అటవీ సమీప గ్రామాల్లో బోధకాలు ప్రభావం ఎక్కువగా ఉంది. దోమకాటుతో ఇతరులకు సోకుతుంది. ఫైలేరియా ఉప కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారులపై ఒత్తిడి చేయగా 2015లో ఒకసారి ర్యాండమ్ సర్వేలో రక్త నమూనాలు సేకరించి వెళ్లారు. 500ల మందిని పరీక్షిస్తే 12 కొత్త కేసులు గుర్తించారు. ఒక గ్రామంలో ఇందరు ఉంటే మండలాల్లో ఎంత మందికి సోకి ఉండొచ్చు?. అన్ని గ్రామాల్లో రక్త పరీక్షలు చేస్తే చాలామంది బాధితులు ఉండే అవకాశం ఉంది. ఈ ప్రాంతంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు అందించాలని సర్వసభ్య సమావేశాలు, జన్మభూముల్లో వినతులు ఇచ్చినా పట్టించుకోవట్లేదు. కనీసం వ్యాధి సోకిన వారికి మందులకు దిక్కులేదు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
- పుల్లారెడ్డి, మండల ఉపాధ్యక్షులు, ఇందిరేశ్వరం

ఈ ప్రాంతంలో బోధకాల బాధితులు ఎక్కువగానే ఉన్నారు. రాష్ట్రంలో మన జిల్లా రెండో స్థానంలో ఉంది. మండల సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రస్తావించినా ఉప కేంద్రం ఏర్పాటకు అవసరమైనంత తీవ్రత లేదంటూ పట్టించుకోలేదు. వ్యాధి గ్రస్థులకు పరీక్షలు, మందులు, కొత్తవారికి సోకకుండా ఉండాలంటే ఉప కేంద్రం అవసరం. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం. సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి సీఎం వస్తున్న సందర్భంగా ఆయన దృష్టికి తీసుకెళ్లాలని కోరాం.

నల్లమల ఘాట్ విస్తరణ.. నత్తనడకన

★ ముందుకు సాగని పనులు

★ ట్రాఫిక్ జామ్ అయితే తాగునీరు, ఆహారం కోసం అగచాట్లు

★ ఇరుకుదారిలో వాహన చోదకుల ఇక్కట్లు


ట్రాఫిక్ జామ్ కావడంతో నిలిచిన వాహనాలు

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కర్నూలు నుంచి రాజధాని అమరావతికి వెళ్లేందుకు నల్లమలే ప్రధాన రహదారి. ఈ మార్గాన్ని నాలుగురోడ్ల దారిగా మారుస్తామని ప్రభుత్వం 2016లో హామీ ఇచ్చినా ఇంత వరకు విస్తరణ పనులు చేపట్టక పోవడంతో ప్రయాణికులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ అనుభవం ఎదుర్కొన్న ప్రయాణికులు ఈ మార్గంలో మరోసారి ప్రయాణం అంటేనే వణికిపోతున్నారు. నల్లమలలో ఆత్మకూరు- దోర్నాల మధ్య కర్నూలు గుంటూరు రహదారిపై నల్లమలలోని రోళ్లపెంట ఘాట్ ఆపై మలుపుల్లో తరచూ వాహనాలు ఎక్కలేక ఆగిపోతూ రాకపోకలు స్తంభించిపోతున్నాయి. జాతీయ రహదారి విస్తరణ పనులు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన తర్వాత 2016లో సర్వే చేపట్టారు. రెండేళ్ల కావస్తున్నా ఇంతవరకు విస్తరణ పనులు చేయలేదు.

నల్లమలలో 10 మీటర్ల వెడల్పే

కర్నూలు నుంచి అమరావతికి నాలుగు వరుసలు, కొన్ని చోట్ల ఆరు వరుసల దారికి సర్వే చేయగా నల్లమలలో 10 మీటర్ల వెడల్పుకే సర్వే చేశారు. కొన్ని చోట్ల 7 మీటర్ల వెడల్పే చేయనున్నారు. వెంకటాపురం - సంజీవనగర్ తండాల మధ్య పల్లెకట్ట నుంచి దోర్నాల వరకు ఒక వరుస దారి కావడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పల్లెకట్ట వద్ద ఉన్న 10 వ నెంబర్ కి.మీ రాయి నుంచి ప్రకాశం జిల్లా కొత్తూరు వరకు మొత్తం 39 కి.మీలు పొడవున నల్లమలలో దారి విస్తరణ పనులు చేయనున్నారు. మొత్తం రహదారి 10 మీటర్ల వెడల్పు చేసేందుకు సర్వే చేశారు. నల్లమలలో 7 మీటర్ల వెడల్పుతో తారు రోడ్డు, ఇరు వైపులా మీటరున్నర వెడల్పుతో మట్టితో రోడ్డు వేయనున్నారు.

పొరుగు జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలకు రవాణా మార్గం

నల్లమల గుండా అమరావతికి గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ప్రధాన రహదారి మార్గం ఇది. పెద్ద మంతనాల నుంచి రోళ్లపెంట మధ్య ఘాటు రోడ్డు ప్రమాకరంగా ఉంది.

నాలుగు రోడ్ల దారి చేస్తేనే

వాహనాలు, ప్రయాణికుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని కర్నూలు గుంటూరు రహదారిని నాలుగు వరుసల దారిగా అభివృద్ధి చేస్తేనే ఇబ్బందులు తీరుతాయి.

సీమాంధ్ర బంధం చిధ్రం

నల్లమల రాయలసీమ, ఆంధ్రా ప్రాంతాలకు చక్కటి వారధిగా నిలిచే అటవీ మార్గం వానా కాలం వస్తే చాలు ప్రయాణికులు, వాహన చోదకులకు నరకం చూపిస్తుంది. ఆత్మకూరు నుంచి దోర్నాల మధ్య 58 కి.మీ ఉండగా అందులో దాదాపు 20 కిలోమీటర్ల మేర అటవీ మార్గం ఉంది. ఇందులో 15 కి.మీ మేర దారి పక్కన గోతులు, ఛిద్రమైన దారులు ఇబ్బంది పెడుతుంటాయి. ఏటా తాత్కాలిక మరమ్మతులతో కానిచ్చేస్తున్నారు. కొద్ది పాటి వర్షాలకే ఏర్పడే గోతులు మోకాలిలోతుకు చేరి దర్శనమిస్తుంటాయి.

పాత ... భారీ వాహనాలతో ఇక్కట్లు

పాతకాలం నాటి కాలం చెల్లిన వాహనాలు, అధిక లోడ్‌తో వచ్చే వాహనాలు, పొడవాటి లారీలతో నల్లమలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటికి తోడు సింగిల్ రోడ్డుకు అడుగడుగునా ఇరువైపులా ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి.

కృష్ణమ్మ రావాలి.. కష్టాలు తీరాలి

★ నీటి కోసం పశ్చిమ ప్రాంత రైతుల ఎదురుచూపు

★ తొలిదశలో 68 చెరువులకు అనుమతిచ్చినా ప్రయోజనమే

★ సీఎం ప్రకటనపైనే అందరి చూపు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో 106 చెరువులకు కృష్ణా జలాలను నింపాలన్న ప్రతిపాదన ఏళ్ల తరబడి ముందుకుసాగడం లేదు. ఈ చెరువులకు హంద్రీనీవా నీటిని నింపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2015లో ఆలూరులో జరిగిన సభలో హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు ఆయన హామీ నెరవేరలేదు. దీంతోపాటు పత్తికొండ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి సైతం 106 చెరువులకు హంద్రీనీవా నీటిని నింపేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు. కాగా 106 చెరువులకు నీటిని నింపేందుకు (4.80 టీఎంసీలు) ఎత్తిపోతల పథకాలు, మోటార్ల ఏర్పాట్లు ఇతరత్రా వ్యయం రూ.879 కోట్లకు చేరడంతో ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను తిరస్కరించింది. దీంతో తిరిగి ఈ వ్యయాన్ని రూ.551 కోట్లకు కుదించారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు.

తొలిదశలో 68 చెరువులట..

హంద్రీనీవా నీటిని 106 చెరువులకు నింపే ప్రక్రియను కాస్త మార్పులు చేసి తొలిదశలో 68 చెరువులకు నీటిని నింపేందుకు అధికారులు తిరిగి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీటికి రూ.241 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. దీనిద్వారా ఆలంకొండ వద్ద (89.90 కి.మీ.లు) ఒక పంపు నిర్మాణం ద్వారా మిగిలిన చెరువులకు నీటిని గ్రావిటీ ద్వారా పంపాలని ప్రతిపాదన చేశారు. వాస్తవంగా ఈ ప్రతిపాదన పత్రాలు, నివేదికలు తీసుకొని గతేడాది నవంబరులో కలెక్టరు, ఎస్ఈలు విజయవాడలో జలవనరులశాఖ కార్యదర్శి, ఈయన్‌సీలను సంప్రదించారు. నెలరోజుల వ్యవధిలో జిల్లాకు వచ్చి స్వయంగా పరిశీలించి 68 చెరువులకు తొలివిడతగా అనుమతి ఇస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటివరకు అతీగతీ లేకపోవడం గమనార్హం.

సీఎం ప్రకటన చేసే అవకాశం : పశ్చిమ ప్రాంతంలోని 68 చెరువులకు హంద్రీనీవా నీటిని నింపేందుకు ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు చేరాయి. వీటిపై రైతులు పెద్దఎత్తున ఆశలు పెట్టుకోవడంతోపాటు నేతల హామీలు ఉన్నాయి. ఈ క్రమంలో ఆదివారం సిద్ధాపురం పథకం ప్రారంభ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి అధికారిక ప్రకటన చేసే అవకాశముందని పలువురు ఎదురుచూస్తున్నారు.


హంద్రీనీవా కాల్వలో నీటి ప్రవాహం

(Dwaraka) https://t.me/telugudailynews



నిధులు.. గదిలో భద్రం

దూర ప్రాంతాల నుంచి బడికి వెళ్లే బాలిక నడవకూడదని ప్రభుత్వం నిధులు కేటాయించి సైకిళ్లను అందజేసింది. హాలహర్వి మండలం గూళ్యం ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందించాల్సిన 12 సైకిళ్లను ఇదిగో ఇలా మూలన పడేశారు. శిథిలమై పనికిరాకుండా పోతున్నాయి.



జనమూ మారాలి

ప్రమాదాలు ముంచుకొస్తున్నా.. యువత తీరు మారడం లేదు. ఫుట్‌బోర్డు ప్రయాణం ప్రాణాల మీదకు తెస్తుందని తెలిసినా.. ఇదిగో ఇలా ఆదోని-ఎమ్మిగనూరు రహదారిలో ఆర్టీసీ బస్సు టాపుపైనా, తలుపులకు వేలాడుతూ ప్రయాణం చేస్తున్నారు. జాగ్రత్తలు తీసుకోకుంటే ప్రమాదం సుమా.



ఒకేకాలితో.. సైకిల్‌పై సవారీ

గుండె ధైర్యం ఉంటే కృషి చేసి ఏదైనా సాధించవచ్చు. నంద్యాల పట్టణంలోని ఎస్బీఐ కాలనీకి చెందిన సుబ్బయ్య ప్రమాదంలో కాలు పోగొట్టుకున్నారు. అనంతరం బతుకుపై ఆశతో సాధన చేసి సైకిల్ ఒక కాలుతోనే తొక్కడం నేర్చుకున్నారు. 40 కిలోల బరువును మోస్తూ వెళ్లగలుగుతున్నారు.

పౌర పాత్రికేయం





పది స్తంభాల గుడి

వేయి స్తంభాలు కాదు.. పది స్తంభాల గుడి కట్టాలనుకున్నారు. రాతి స్తంభాలు ఏర్పాటు చేసుకున్నారు. గర్భగుడి నిర్మించినా ఆలయం పూర్తి చేయకపోవడంతో స్తంభాల మధ్య ఇలా బోసిపోయి కనిపిస్తోంది. మండలంలోని ముడుమాలలో బీరప్ప దేవాలయాన్ని ఇలా వదిలేశారు మరి.



గోవులు చేరి.. ఏదీ దారి

ఆకలి తీర్చలేక గోవుల యజమానులు.. వాటిని ప్రధాన రహదారిలో వదిలేస్తున్నారు. మేతకోసం వచ్చినా ఏదీ దొరకక ఇదిగో ఇలా రహదారిపైనే తిష్ఠ వేశాయి. ఆదోని పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఇలా పశువులు దారిపై చేరి వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నాయి.



గూడు లేక.. గోడపైకి

పక్షులు కొలువు తీరేందుకు మొక్కలు కరవయ్యాయి. పట్టణాల విస్తరణతో గూడు కట్టుకునే చోటు లేకుండాపోయింది. ఆళ్లగడ్డ పట్టణంలోని వసంతరాయుడు వీధిలో ఏడీఏ వరప్రసాద్ ఇంటి పై అంతస్తు గోడపై ఇలా కూర్చుండిపోయాయి. నిత్యం ఇలా పావురాలు కూర్చుని ఆకట్టుకుంటున్నాయి.



ప్రచార పత్రాలను విడుదల చేస్తున్న మంత్రి అఖిలప్రియ

20, 21 తేదీల్లో భూమా స్మారక రాయలసీమ బ్యాడ్మింటన్ పోటీలు

నంద్యాల క్రీడా విభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని ఆర్‌కే అకాడమీలో ఈ నెల 20, 21 తేదీల్లో భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డి స్మారక రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అకాడమీ ఛైర్మన్ డా.రామకృష్ణారెడ్డి శనివారం తెలిపారు. ఈ క్రీడలకు సంబంధించిన ప్రచార పత్రాలను మంత్రి భూమా అఖిలప్రియ, నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా విడుదల చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ.. ఆర్‌కే అకాడమీ నిర్వహిస్తున్న 6 జిల్లాల బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు క్రీడాకారులు అధిక సంఖ్యలో హాజరవాలని కోరారు. క్రీడాకారులు ఇలాంటి పోటీల్లో పాల్గొని తమ ప్రతిబను నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ మేనేజర్ హేమంత్‌రెడ్డి, శిక్షకుడు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సాత్రి సుబ్బయ్య మాదిగ

చిన్నచూపు తగదు

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరు గారుస్తోందని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సాత్రి సుబ్బయ్య మాదిగ ఆరోపించారు. కర్నూలు బుధవారపేటలోని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. చట్టాన్ని పక్కదారి పట్టించేందుకు నాన్‌బెయిల్ అఫెన్స్‌ను స్టేషన్ బెయిల్‌గా మార్చారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలపై చిన్నచూపు చూస్తున్నాయని, మాదిగలపై దాడులు జరిగినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాలల సామాజిక వర్గానికి నామినేటెడ్ పోస్టులు, మంత్రి పదవులిచ్చి మాదిగలను కించపరుస్తున్నారన్నారు. ఏబీసీడీ వర్గీకరణ చేయకుండా రక్షణ చట్టాలను బలహీనపరచడమే పనిగా పెట్టుకున్నారన్నారు. తమకు అన్యాయం జరిగితే రిలే నిరాహార దీక్షలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ భానుప్రసాద్ మాదిగ, నగర అధ్యక్షుడు రవిమాదిగ, ఉపాధ్యక్షుడు నాగరాజు, కమిటీ సభ్యులు అయ్యస్వామి, రాజశేఖర్ మాదిగ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రదర్శనలు ఏర్పాటుచేస్తాం

కర్నూలు నగరం (కల్చరల్), న్యూస్‌టుడే : కర్నూలులోని టీజీవీ కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయి కళాకారులతో నాటక, సాహిత్య, నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రేక్షకులు ఆదరించాలని పారిశ్రామిక వేత్త, టీజీవీ కళాక్షేత్రం ఛైర్మన్ టీజీ భరత్ కోరారు. తిరుపతి వేంకటకవులు రచించిన 'శ్రీకృష్ణ రాయబారం' పద్యనాటక వందేళ్ల పండగను టీజీవీ కళాక్షేత్రంలో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తిరుపతి వేంకటకవులు తెలుగు సాహిత్యంలో అగ్రగణ్యులని, వందేళ్లనాటి కృష్ణరాయబారంలోని పద్యాలను ఇప్పటికీ ప్రజలు ఆదరించడం వారి ప్రతిభకు తార్కాణమన్నారు. కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, మహమ్మద్‌మియ్యా, శ్రీనివాసరెడ్డి, రాజారత్నం పాల్గొన్నారు. పద్యాల పోటీల్లో ప్రతిభ కనబరిచిన కళాకారులకు టీజీ భరత్ నగదు బహుమతి ఇవ్వడంతో పాటు సత్కరించారు. పోటీల్లో శ్రీకృష్ణ పాత్రధారి బీసీ రాజుకు మొదటి బహుమతి లభించింది. అర్జున పాత్ర వేసిన ఎం.వెంకటస్వామి, కర్ణ పాత్రధారి కేశవులుకు రెండు, మూడు బహుమతులు లభించాయి. టి.రాజశేఖర్‌రావు, షేక్షావలి, దూపం వేణునాథ్, ఎం.లక్ష్మారాజు, ఎం.రామేశ్వరరెడ్డికి ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు.



కళాకారులతో టీజీ భరత్





జ్యోతి వెలిగిస్తున్న శాసన మండలి ఛైర్మన్ ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్సీ ప్రభాకర్ , నృత్యం చేస్తున్న యువతులు

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

రావూస్ జూనియర్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం యువతకు ఉన్నత చదువులు అభ్యసించడానికి ఎన్నో పథకాలు ప్రవేశపెడుతోందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని శాసన మండలి ఛైర్మన్ ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పురపాలక టౌన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన రావూస్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను కళాశాల కరస్పాండెంట్ ఎంవీ అప్పారావు అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఆయనతోపాటు ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నంద్యాలలో ప్రతిభావంతులను తయారు చేసే విద్యాసంస్థలు ఉండటం గర్వకారణమన్నారు. కర్నూలు కంటే నంద్యాల పట్టణం చదువుకు ఎంతో అనువైన ప్రాంతమన్నారు. గతంలో నంద్యాల చుట్టుపక్కల పంటలు పండక కరవు ఏర్పడటంతో చదువుకునేవారు తక్కువగా ఉండేవారని తెలిపారు. కానీ తెలుగు గంగ వచ్చాక పుష్కలంగా రెండు కార్లు పంటలు పండుతుండటంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువు చెప్పించాలని అనుకుంటున్నారని పేర్కొన్నారు. బాలికలు బాగా చదువుకుంటే ఆ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.రామకృష్ణారెడ్డి, మహానంది దేవస్థానం మాజీ ఛైర్మన్ సురేష్‌రెడ్డి, వైద్యుడు డా.రవికృష్ణ, కేడీసీ బ్యాంక్ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్టంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్‌పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూధన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్


5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలిసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ



8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)
ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్‌హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్టీలకు రూ. 50 వేలు, ఎస్సీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.


ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH

ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.



'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, <u>but</u> he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of <u>no more</u> than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews



హాయ్! బుజ్జీ!!



బాబోయ్... బాంబ్ సైక్లోన్!

అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలోమీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్న మాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు? ఏమిటి? ఎలా?



ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

– **పి.గోవిందరెడ్డి,** ఇంటర్, బద్వేల్, కడపజిల్లా

జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

– **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

జవాబు: సుడోకు


3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!

చూడండి చెయ్యండి

చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!





కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.



2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

నెల్లూరులో జనవరి 21న బలిజ వధూవరుల వివాహ పరిచయ వేదిక

బలిజ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ నెల్లూరులో జనవరి 21న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : డి.ఎస్.ఆర్. కళ్యాణ మండపం, డోర్ నెం. 23-1219, శోధన్‌నగర్, ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, నెల్లూరు.

ప్రత్యేకతలివీ..... వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.

ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 11-01-2018.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, 24-384ఎ, 2వ అంతస్తు, పి.ఎస్.ఆర్.ఎన్‌క్లేవ్, సరస్వతినగర్, **నెల్లూరు.** ఫోన్స్ : 8897511778, 9704671294, **అనంతపురం :** 8008551134, **కర్నూలు :** 8008551140, **తిరుపతి :** 9121178837, **కడప :** 8008551141, **ఒంగోలు :** 9121178831.

రిజిస్ట్రేషన్ కోసం వచ్చునపుడు వధువు/వరుడుల ID Proof (Aadhar / Passport / Driving Licence / Voter ID) & Photo వెంట తీసుకురాగలరు లేదా మా WhatsApp Number : 8008550212 కు పంపగలరు.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 క్రిరాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ.7:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 01:30, సా.06:30, రా.8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
★ డా.ఈటీవీ (ఉ.09:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, **ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్)** - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, **ఉ.9.30: గోరు ముద్దలు** - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, **ఉ.9.45: మమ్మీస్ కిచెన్** - చిల్లీ చీజ్ ఫ్రైస్, **ఉ.11.00: బాబాయ్ హోటల్** - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, **ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని** - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, **మ.12.00, రా.8.30: సూపర్ భీమ్** - గేమ్ షో, **మ.1.00, సా.5.30: అతిథి** - మీ ఇంటింటి నేస్తం, **మ.1.30, రా.10.30: ఆహారవీధిలో** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.2.00: చోటా షెఫ్** - టమాటో అటుకులు, **మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు** - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, **మ.2.45: పదండి విందుకు** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్)** - మిక్స్డ్ వెజ్ సాగూ, **మ.3.30: కారాలు, పొడులు** - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, **రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - వంకాయ బజ్జీ, **రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు)** - బ్రొకోలి సూప్, **రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో** - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: **శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360^{0}, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, **శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360^{0}, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

ZEE తెలుగు: **ఉదయం:** 06-30 టెలిషాపింగ్, 07-00 జీటియమ్- టెలిషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

maa: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

GEMINI: **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

HBO: ఉదయం: 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, మధ్యాహ్నం: 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నూక్స్: ది గ్రేటర్ గుడ్.

STAR MOVIES: **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హజల్, 11-08 ప్రెడేటర్.

PIX: **ఉదయం:** 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. పూత, పిందె దశల్లో కందిలో చేపట్టాల్సిన సస్యరక్షణ
2. నువ్వులో ఎరువులు, నీటి యాజమాన్యం
3. జీరోటిల్లేజ్ విధానంలో మొక్కజొన్న సాగు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

నీలి ఆకుపచ్చ నాచు వాడటం వల్ల లాభాలు: 30 శాతం వరకు నత్రజని రసాయన ఎరువును ఆదా చేసుకోవచ్చు. నత్రజనిని పొలం లోనే సులభంగా ఉత్పత్తి చేసుకోవచ్చు. నేల స్వభావాన్ని అభివృద్ధి పరుస్తుంది. ఎండలో ఆరబెట్టి చాలా కాలం వరకు నిల్వ ఉంచుకోవచ్చు. తక్కువ ఖర్చుతో వాడదగిన ఎరువు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

మల్లెలో అధిక దిగుబడికి చర్యలు

మల్లె పూలలో నాణ్యమైన దిగుబడి రావాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యానశాఖ విశ్రాంత సంయుక్త సంచాలకుడు వేంపల్లి లక్ష్మిరెడ్డి సూచించారు.

కొమ్మ కత్తిరింపులు: పూలు పూసే రెమ్మల (కొమ్మలు)ను ఎక్కువ సంఖ్యలో పొందేందుకు, తద్వారా అధిక పూల దిగుబడి పొందేందుకు కొమ్మల కత్తిరింపులు తప్పక చేయాలి. కత్తిరింపులు చేసే ముందు మల్లె తోటలకు నవంబరు నుంచి నీరు పారించకుండా మొక్కలను నీటిఎద్దడికి గురి చేసి, వాడబెట్టి ఆకులు రాలే విధంగా చేయాలి. లీటరు నీటికి 3 గ్రాముల పెంటాక్లోరిఫినాల్ లేదా 3 గ్రాములు పొటాషియం అయొడైడ్ మొక్కలపై పిచికారి చేస్తే ఆకులు రాలతాయి. జనవరి మొదటి పక్షం నుంచి ఐదేళ్ల వయస్సు లోపు ఉన్న మల్లె తోటల్లో కొమ్మలను భూమి నుంచి రెండు అడుగులు ఉంచి మిగిలిన భాగాన్ని కత్తిరించాలి.



తవ్వకాలు: కొమ్మల కత్తిరింపులు చేసిన తరువాత తేలికపాటి తడినిచ్చి నేల మెత్తబడేలా చేయాలి. భూమి ఆరిన తరువాత మొక్కల చుట్టూ 30 సెం.మీ. వదిలి నేలను 15 సెం.మీ. లోతుకు తవ్వి వారం రోజులు ఎండనివ్వాలి. తేలిక తడి ఇచ్చి తేమ ఆరిన వెంటనే చెట్ల వరుసల మధ్యలో దున్ని కూడా కలుపు పోయేటట్లు చేయవచ్చు. పూలు పూసినప్పటి నుంచి పూల కోతలు ముగింపు వరకు కనీసం నాలుగైదుసార్లు తవ్వకాలు చేయాలి.

ఎరువులు: అవసరాన్ని మించి ఎరువులు ముఖ్యంగా నత్రజని ఎరువులు వేస్తే శాఖీయ పెరుగుదల ఎక్కువై పూల దిగుబడి తగ్గుతుంది. కత్తిరింపులు చేసిన తరువాత చేసే మొదటి తవ్వకం అయ్యాక వారం రోజులకు ఒక్కో చెట్టుకు 10కిలోల పశువులఎరువు, 500 గ్రాములు వేప లేదా ఆముదం పిండి, 200 గ్రాములు అమ్మోనియంసల్ఫేట్, 200 గ్రాములు సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 75 గ్రాములు మ్యూరేట్‌ఆఫ్‌పొటాష్ గాడిలో వేసి మట్టితో మూసి వెంటనే నీటి తడివ్వాలి. ఒక దఫా పూసిన పూలను 10 రోజుల వరకు కోయాల్సి ఉంటుంది. ఇలా కోయడం పూర్తయిన తరువాత 10 రోజులు నీరు పారించకుండా కొద్దిగా వాడబెట్టి, తవ్వి చెట్టుకు 100 గ్రాములు సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 100గ్రా. అమ్మోనియంసల్ఫేట్, 50 గ్రాములు మ్యూరేట్ ఆఫ్‌పొటాష్ గాడిలో వేసి మట్టితో కప్పి నీరు పారించాలి. ఈ విధంగా పూత దిగుబడి ఆగిపోయే లోపల నాలుగు సార్లు రసాయన ఎరువులు వేయాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. **భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?**
   ఎ) అల్లూవియల్ సమూహం
   బి) లాటరైట్ సమూహం
   సి) చెర్నోజెమ్ సమూహం
   డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి
2. **క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?**
   ఎ) అరటి బి) కనకాంబరం
   సి) ద్రాక్ష - కార్నేషన్
   డి) మామిడి, పనస, సపోట
3. **తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?**
   ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు
4. **ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?**
   ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో
   సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు
   డి) ఏప్రిల్ మాసం
5. **రబీ లేదా వేసవి పంటగా కృష్ణా – గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?**
   ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటి పక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి
6. **కందలో పక్వదశను గుర్తించడం ఎలా?**
   ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి
   సి) ప్రక్క కొమ్మలు వస్తాయి
   డి) ఆకులు తెల్లగా మారిపోతాయి
7. **ఖరీఫ్‌సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైనసమయం ఏది?**
   ఎ) మే-జూన్ మొదటి వారము
   బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు
   సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు
8. **కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి –4444, జెఆర్‌సి–321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్‌ఓ –632) అనునవి ఏ పంట రకాలు?**
   ఎ) సంకర వరి బి) సంకర పత్తి
   సి) గోగు డి) జనుము

సమాధానాలు:
1) సి 2) సి 3) ఎ 4) డి 5) ఎ 6) ఎ 7) సి 8) డి

–కూర్పు: **గొంటుముక్కల రామయ్య,** కర్నూలు

(Dwaraka) https://t.me/telugudailynews


రథం ముందు వసంతోత్సవం ఆడి వెళ్తున్న ఆలయ ధర్మకర్త, సభ్యులు


అలంకరణలో స్వామి మూలవిరాట్


నంది కోలాటం

ముగిసిన నీలకంఠుడి బ్రహ్మోత్సవాలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: శ్రీనీలకంఠేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు తీర్థావళీ వసంతోత్సవంతో శనివారం రాత్రి ఘనంగా ముగిశాయి. ఆలయంలో మూలవిరాట్‌కు ఆకు పూజ, కుంకుమార్చన, పుష్పాలతో అలంకరించారు. రాత్రి పార్వతీ పరమేశ్వరులను రథంపై ఉంచి ఊరేగింపుగా ప్రధాన దేవాలయం నుంచి బొడ్రాయి వద్ద ఉన్న బావి వరకు ఊరేగింపుగా వెళ్లారు. అక్కడ బావిలో పార్వతీ పరమేశ్వరులకు పవిత్ర స్నానం చేయించి హారతి ఇచ్చారు. అనంతరం రథాన్ని ఊరేగింపుగా దేవాలయం వద్దకు లాగారు. రథం ముందు నందికోలాటంతో భక్తులు ముందుకు సాగారు. ఉత్సవమూర్తుల విగ్రహాలను పలువురు భక్తులు తలపై పెట్టుకుని నృత్యం చేశారు. అనంతరం దేవాలయంలో ఉంచి ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు. భక్తులు రంగులు(బుగిటి)ని రాసుకుని రథం ముందు భక్తులు నడిచారు. బ్రహ్మోత్సవాలు ఐదు రోజుల పాటు దేవాదాయ శాఖ, వంశపారంపర్య ధర్మకర్త, సభ్యులు అధ్వర్యంలో కనులపండువగా జరిగాయి. కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్త మాచాని నీలకంఠప్పనాగరాజు, శివశంకర్, సభ్యులు మాచాని జగదీష్, మాచాని శివకేష్, గడిగె మోహన్, ఎస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా సాగుతున్న అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బీవీ స్మారక ఫుట్‌బాల్ పోటీల్లో వివిధ జట్లు క్రీడలు సాగాయి. మన దేశంలోని కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, ఏపీ, రాష్ట్రాల నుంచి జట్లు ఇందులో పాల్గొన్నాయి. రెండో రోజున పోటీలు నువ్వానేనా అన్నట్లు సాగాయి. ఈ టోర్నమెంట్‌లో 42 జట్లు పాల్గొన్నాయి. వీటిలో చెన్నై, హైదరాబాదు, బెంగళూరు, చిత్తూరు(ఆఫ్రికన్ల జట్టు) క్రీడాకారుల మధ్య పోటీలు రసవత్తరంగా సాగాయి. నాకౌట్ పద్ధతిలో జరుగుతున్న ఈ ఫుట్‌బాల్ పోటీలను వేలాది మంది ప్రజలు తిలకించారు. ఆదివారం క్వాటర్స్, సెమీఫైనల్స్ పోటీలు జరగనున్నాయి. అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ పోటీల విభాగంలో చిత్తూరు(ఆఫ్రికన్లు) వర్సస్ హైదరాబాద్ జట్ల మధ్య పోటీలు రసవత్తరంగా సాగాయి. ఆట మధ్యన చిత్తూరు జట్టు క్రీడాకారులు 3 గోల్స్ సాధించి హైదరాబాద్‌పై విజయం సాధించింది. అలాగే హసన్(కర్ణాటక) జట్టు వర్సస్ ఎమ్మిగనూరు గెలాక్సీ జట్ల మధ్య పోరుగా సాగగా 3-0 గోల్స్‌తో హాసన్ విజయం సాధించింది. అలాగే కోసిగి- కోడుమూరు జట్ల మధ్య పోరు జరగ్గా పెనాల్టీలో కోడుమూరు విజయం సాధించింది. హుబ్లీ వర్సస్ గద్వాల జట్లు పోటీలో 1-0తో హుబ్లీ విజయం సాధించింది. హుబ్లీ 2 వర్సస్ కర్నూలు జట్ల మధ్య జరిగిన పోటీల్లో హుబ్లీ2 5-4 గోల్స్ తేడాతో గెలుపొందింది. కర్నూలు- పెబ్బేర్ జట్టు మధ్య పోటీల్లో 1-0తో కర్నూలు జట్టు విజయం సాధించింది. ఇడుపులపాయ-ఎమ్మిగనూరు గెలాక్సీ మధ్య జరిగిన పోటీల్లో 0-1తో గెలాక్సీ జట్టు విజేతగా నిలిచింది. ఆదోని-జాలియన్స్(కర్నూలు) మధ్య పోటీలు జరిగాయి. ఇందులో పెనాల్టీలో 5 గోల్స్‌తో కర్నూలు గెలిచింది. యునైటెడ్ జట్టు(ఎమ్మిగనూరు) - గోనెగండ్ల జట్ల మధ్య జరిగిన పోటీల్లో ఎమ్మిగనూరు గెలుపొందింది.

నేడు క్వాటర్, సెమీఫైనల్స్ పోటీలు: వివిధ జట్ల మధ్య జరుగుతున్న పోటీలు నాకౌట్ దశలో సాగుతున్నాయి. ఆదివారం క్వాటర్ ఫైనల్స్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లు సెమీఫైనల్, ఫైనల్ పోటీల్లో తలపడతాయి. బీవీ స్మారక టోర్నమెంట్‌లో భాగంగా జరిగే పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి జట్లు పాల్గొన్నాయి. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్లకు బహుమతులను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అందజేస్తారని నిర్వాహకులు కౌన్సిలర్ రామకృష్ణ, సంజన్నచౌదరి, ఎంపీపీ శంకరయ్య తెలిపారు.


శివాజీ కాంస్య విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కేంద్రమంత్రి మహేశ్ శర్మ

శివాజీ స్ఫూర్తికేంద్రాన్ని సందర్శించిన కేంద్రమంత్రి


శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తికేంద్రాన్ని శనివారం కేంద్ర పర్యటకశాఖ మంత్రి మహేశ్ శర్మ సందర్శించారు. కేంద్రమంత్రికి స్ఫూర్తికేంద్రం మేనేజర్ వంశీ స్వాగతం పలికారు. శివాజీ కాంస్య విగ్రహానికి కేంద్ర మంత్రి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేంద్రమంత్రి వెంట స్థానిక భాజపా నాయకులు సోమిశెట్టి మల్లికార్జున, కృష్ణాచారి, వేముల శ్రీనివాసులు, ఎన్.వెంకటేశ్వర్లు, గెల్లి వెంకటేశ్వర్లు ఉన్నారు. ఎస్సైలు వరప్రసాద్, ఓబులేషులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధాపురం ఎత్తి పోతల పథకం ప్రారంభోత్సవ సభకు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. సీఎం సభా ప్రాంగణాన్ని సర్వాంగసుందరంగా అలంకరించారు. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు స్టాళ్లను సిద్ధం చేశారు. సీఎం రాకకోసం హెలిప్యాడ్‌ను నిర్మించారు. సిద్ధాపురం గ్రామం నుంచి సభ జరిగే ప్రాంతానికి జనం వచ్చేందుకు వచ్చేందుకు రహదారి నిర్మించారు.


సిద్ధం చేస్తున్న శిలాఫలకం








ప్రయోగాలతోనే సైన్స్ అభివృద్ధి

■ రాష్ట్రస్థాయి చెకుముకి సైన్సు సంబరాలు ప్రారంభం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : సమాజంలో ప్రతిఒక్కరు ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని, విద్యార్థి తరగతి గదిలో అంశాలను పరిశీలనతోపాటుగా ప్రయోగాల్లో సాధన చేసినప్పుడే ఆవిష్కరణలు ఉద్భవిస్తాయని శాంతిస్వరూప్ ఫల్నాగర్ అవార్డు గ్రహీత సీహెచ్ మోహనరావు అన్నారు. నగరంలోని ఎ.క్యాంపు మాంటిస్సోరి పాఠశాలలో రాష్ట్రస్థాయి చెకుముకి సైన్సు సంబరాలు శనివారం ప్రారంభమయ్యాయి. అంతకుముందు వేదిక వద్ద ఏర్పాటుచేసిన

జాతీయ పతాకాన్ని, జనవిజ్ఞాన వేదిక పతాకాలను ఆవిష్కరించారు. విద్యార్థి చెకుముకి ప్రధాన సంపాదకులు ఎ.రామచంద్రయ్య మాట్లాడుతూ చిన్నారులను ఆకట్టుకునే రీతిలో సైన్సు ప్రదర్శనలు ఉంటున్నాయని, అందుకే వేదికలు విస్తృతమవుతున్నాయని చెప్పారు. మూడు రోజులపాటు విజ్ఞాన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని విజ్ఞానవంతులు కావాలని పిలుపునిచ్చారు. విరామం అనంతరం శిబిరానికి వచ్చిన జిల్లాస్థాయి విజేతలు శాస్త్రవేత్తలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెజీషియన్ సీహెచ్ శ్రీరాములు, మనోహర్, సీహెచ్ రవికుమార్, శ్రీనివాస్, మురళీధర్, కేవీవీ సత్యనారాయణ, రాజశేఖర్, తెలంగాణ జేవీవీ నాయకులు బీఎన్ రెడ్డి, యూటీఎఫ్ నేత సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రామచంద్రయ్య


మహానందీశుని మాలధారణ చేస్తున్న భక్తులు (దాచిన చిత్రం)

నేడు మహానందీశుని దీక్ష స్వీకరణ

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో స్వయంభువుగా వెలసిన శ్రీ మహానందీశ్వరస్వామివార్ల మాలధారణ దీక్షను ఆదివారం ఉదయం ప్రారంభిస్తున్నట్లుగా వేదపండితులు రవిశంకరఅవధాని శనివారం తెలిపారు. స్వామివార్లపై భక్తిప్రపత్తులు కలిగిన భక్తులు స్వామివార్ల దీక్షను స్వీకరించేవారు క్షేత్రానికి రావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. మహాశివరాత్రి తర్వాత ఫిబ్రవరి 16వ తేదీన దీక్ష విరమణ చేస్తారని చెప్పారు.

ప్రాజెక్టులు నిర్మించి సాగునీరు అందించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : తుంగభద్ర నదిపై ప్రాజెక్టులు నిర్మించి జిల్లాలోనే వెనుకబడిన పశ్చిమ ప్రాంతాలకు సాగునీరు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నగరంలోని సుందరయ్య భవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అలూరు ప్రాంతాల్లో సాగునీటి వనరులు లేక 20 ఎకరాల పొలం ఉన్న రైతులు సైతం పనులు లేక వలస వెళ్తున్నారన్నారు. హంద్రీనీవాకు తూము ఏర్పాటు చేసి 15 వేల హెక్టార్లకు సాగు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చి మరిచారని విమర్శించారు. వేదవతి రిజర్వాయరు నిర్మించి 80 వేల హెక్టార్లకు నీళ్లు ఇస్తామని కురవళ్లి సభలో చెప్పారన్నారు. నగరడోణ రిజర్వాయర్‌కు శిలాఫలకాలు వేసి మరిచి పోయారన్నారు. దేవరగట్టు వద్ద జింకల పార్కు ఏర్పాటుచేస్తామని చెప్పి నాలుగేళ్లైనా ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని ఆరోపించారు. ఆయా ప్రాంతాల్లో ప్రతిపాదించిన పనులు, ఇచ్చిన హామీలు, పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఎం రాష్ట్ర మహాసభలను ఆలూరులో నిర్వహించ తలపెట్టామన్నారు. ఈనెల 10, 11, 12 తేదీల్లో నిర్వహించే సభలకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు, రాష్ట్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే గఫూర్, వెంకటేశ్వర్లు తదితరులు హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యవర్గ సభ్యుడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



(Dwaraka) https://t.me/telugudailynews

ఆదోని

వివాహిత ఆత్మహత్యాయత్నం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : పెద్దకడబూరు మండలం చిన్నతుంబళం గ్రామానికి చెందిన మహాలక్ష్మి అనే వివాహిత నీటిలో యూరియా కలుపుకొని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని ఆస్పత్రి ఔట్‌పోస్టు పోలీసులు తెలిపారు. గుర్తించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం స్థానిక ప్రాంతీయ ఆస్పత్రిలో చేర్పించారు. మానసిక స్థితి సరిగా లేకపోవడంతో ఈ అఘాయిత్యానికి పాల్పడిందని తల్లి మహాదేవి పేర్కొన్నారు.

నేడు జన్మభూమి- మా ఊరు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే : ఆదోని పట్టణంలో ఆదివారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నాలుగు వార్డుల్లో జరగనుంది. ఉదయం 15వ వార్డు కౌడల్‌పేట షాదీ ఖానాలో, 17వ వార్డులో ఇందిరా గాంధీనగర్ రామాలయం, మధ్యాహ్నం 13వ వార్డులో చెన్నకేశవ స్వామి ఆలయం, 16వ వార్డులో అంబేడ్కర్‌నగర్ శారదనగర్ శక్తిగుడి ప్రాంతంలో జన్మభూమి కార్యక్రమం ఉంటుందని అధికారులు తెలిపారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కొండూరు లక్ష్మీనారాయణ

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన అవసరం

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని ఆర్ట్స్- సైన్స్ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, వృత్తిపరమైన సామర్థ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రధానాచార్యులు స్వరూపారాణి తెలిపారు. ఈసదస్సుకు ముఖ్యఅతిథిగా కొండూరి లక్ష్మీనారాయణ హాజరై పలు అంశాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ అందరికీ అందదని, అందిన వారు వారి సామర్థ్యాలను విద్యాభ్యాసం నుంచే పెంపొందించుకోవాలన్నారు. ఎంత జ్ఞానం పెంచుకుంటే అంత విజ్ఞానం పెరిగి అది వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కార మార్గాలను సూచిస్తూ సమాజంలోని మూఢ నమ్మకాలను తొలగిస్తు సంపూర్ణ జ్ఞానాన్ని పొందాలని కోరారు. ఈ సదస్సులో కళాశాల ఛైర్మన్ విట్టా కిష్టప్ప, వైస్ ఛైర్మన్ విజయలక్ష్మితో పాటు కరస్పాండెంట్ ద్వైవేదీనం రెడ్డి, సనత్ కుమార్, విట్టా సతీష్, అధ్యాపకులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు

'మరుగు'న పడ్డాయి..!

ప్రతి ఒక్కరూ చదువుకోవాలి.. అక్షరాస్యత పెంచాలి.. ఆడపిల్లల చదువు ఇంటికి వెలుగు అనే మాటలను మనం తరచూ వింటుంటాం. ప్రభుత్వ అధికారులు, పాలకులు నిత్యం ఇవే మాట్లాడుతుంటారు. క్షేత్ర స్థాయిలో మాత్రం దీనికి విరుద్ధంగా ఉంటోంది. చాలా పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవు. ఉన్న పాఠశాలల్లో మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. నీటి సమస్యతో వాటిని ఉపయోగించుకోలేక పోతున్నారు. ఫలితంగా ఆయా పాఠశాలల్లో బాలికలు చదువులు మానేసే పరిస్థితి కన్పిస్తోంది. బాలికలకు అనుగుణంగా ఎలాంటి వసతులు ఉండటం లేదు. ఈనేపథ్యంలో 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం.

–న్యూస్‌టుడే, ఆదోని గ్రామీణం

- పాఠశాలల్లో అక్కరకు రాని మరుగుదొడ్లు
- వేధిస్తున్న నీటి సమస్య ● అవస్థలు పడుతున్న విద్యార్థినులు

ఆదోని నియోజకవర్గంలో 140 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో దాదాపు 26 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. నియోజకవర్గంలో 43 మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలు, 16 ప్రాథమికోన్నత పాఠశాలు, 10 జడ్పీ పాఠశాలలు, 15 ప్రభుత్వ పాఠశాలలు, 14 ఎయిడెడ్ పాఠశాలు, 38 పురపాలక పాఠశాలలు, 2 కస్తూర్బా , 2 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. చాలా పాఠశాలల్లో వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

సమస్య తీవ్రం

ముఖ్యంగా మరుగుదొడ్ల సమస్య వేధిస్తోంది. రూ.లక్షలు చేసి నిర్మించినా.. నీటి వసతి లేని కారణంగా అవి కాస్త నిరుపయోగంగా ఉంచారు. దీంతో చాలా పాఠశాలల్లో విద్యార్థినులు కాలకృత్యాలు తీర్చుకోవడం కష్టంగా మారింది. ఎవరికి చెప్పుకోవాలో తెలియక మదనపడుతున్నారు. తప్పని పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. మరుగుదొడ్లు ఉన్నాయని చెబుతున్నా క్షేత్ర స్థాయిలో పరిస్థితి దారుణంగా ఉంది.



ఇక్కడ కన్పిస్తున్నది ఆదోని మండలం ఢణాపురం జడ్పీ పాఠశాల. ఈ పాఠశాలలో 220 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో 102 మంది ఆడపిల్లలు చదువును కొనసాగిస్తున్నారు. కాగా వీరికి తగ్గట్టు వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్లు ఉన్న నీటి సమస్య వల్ల నిరుపయోగంగా మారాయి. దీంతో విద్యార్థినులు అవస్థలు పడుతున్నారు.




మరుగుదొడ్డి పరిస్థితి ఇది

☛ ప్రతి పాఠశాలకు స్వీపర్‌ను నియమించారు. పొదుపు సంఘంలోని సభ్యురాలినే ఆస్థానంలో ఏర్పాటు చేశారు. వేతనం కింద ఉన్నత పాఠశాలకు రూ.4 వేలు, ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.2500, ప్రాథమిక పాఠశాలకు రూ.2వేల ప్రకారం చెల్లించడం జరుగుతుంది.

పరిశీలన

ఎవరూ పట్టించుకోవడం లేదు

–షబానా, గంగమ్మ, గంగోత్రి, పదో తరగతి



విద్యార్థినుల సమస్యలు ఎవరూ పట్టించుకోవడం లేదు. అధికారులు వస్తారు.. చూస్తారు.. పోతారు. మరుగుదొడ్లు ఉన్నా ప్రయోజనం లేకుండా ఉంది. నీటి సమస్య వల్ల వాటిని ఉపయోగించలేని పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నాం.

జీతాలు ఇవ్వడం లేదు

–హనుమంతమ్మ, చిన్నహరివాణం, ఆదోని మండలం



స్వీపర్‌గా పని చేస్తున్నా. పాఠశాలలు ప్రతి రోజు శుభ్రం చేస్తున్నాం. 6 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. దీంతో ఇబ్బందుల పడుతున్నాం. నెల నెలా జీతాలు ఇస్తే పని చేయడానికి బాగుంటుంది. ఇబ్బందులు పడుతూ పని చేయడం కష్టంగా ఉంది. అధికారులు స్పందించాలి.

సమస్యలు పరిష్కరిస్తాం

–శివరాములు, ఆదోని మండల విద్యాధికారి.



స్వీపర్‌కు సంబంధించి నాలుగు నెలల వేతనాలు ఇవ్వడానికి ప్రతిపాదనలు తయారు చేశాం. ఉన్నత అధికారులు జాబితా పంపించాం. పాఠశాలల్లో నిధులు ఉంటే స్వీపర్లకు జీతాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాం. ఇందుకు 5 మంది ప్రధానోపాధ్యాయులు స్పందించి అందించారు.



ఆదోని మండలం ఇస్వీ సమీపంలో పత్తి అధిక లోడుతో వెళ్తున్న వాహనాలు

ఆటోవాలా.. మారాలా..!

రహదారి ప్రమాదాలు నివారించాలని అధికారులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు. కాగా.. ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఆటో నిర్వాహకులు అధిక లోడు, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటూ ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారు. శనివారం ఆదోని-ఇస్వీ ప్రధాన రహదారిపై ఆటోలు, ఇతర వాహనాలు పత్తి అధికలోడుతో వెళుతుండగా 'న్యూస్‌టుడే' కెమెరాకు చిక్కింది.

నేటి చిత్రం

–న్యూస్‌టుడే, ఆదోని గ్రామీణం

నగరూరులో క్రికెట్ టోర్నీ

నగరూరు (ఆస్పరి), న్యూస్‌టుడే : నగరూరు గ్రామంలో హజ్రత్ బాబా సాహెబ్ వలి ఉరుసు సందర్భంగా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నవీన్, రాఘవేంద్ర, పరశురాం, శేషాద్రి, నాగేంద్ర తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ విజేతలకు రూ. 11,111, రూ. 5,555 వరుసగా అందజేస్తున్నట్లు తెలిపారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు పోటీలు

టీజీకే.నగర్(ఆదోని మార్కెట్), న్యూస్‌టుడే: పట్టణంలో టీజీ గోపాల్‌శెట్టి పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం జన్మభూమి-మా ఊరు పురస్కరించుకుని కళాశాల యజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. గ్రామీణాభివృద్ధికి తీసుకోవాల్సిన అంశంపై వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై విద్యార్థులతో బృంద చర్చ నిర్వహించారు. విద్యార్థినులకు మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యులు రామచంద్ర మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసులు, అధ్యాపకులు పద్మావతి, సుప్ప, కృష్ణమూర్తి, ప్రభాకర్, గోరంట్ల, విద్యార్థులు పాల్గొన్నారు.



మ్యూజికల్స్ చైర్స్ ఆడుతున్న విద్యార్థినులు

గుర్తుతెలియని వ్యక్తికి దేహశుద్ధి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని పట్టణం హవన్నపేటలో శనివారం ఓ గుర్తుతెలియని వ్యక్తి పిల్లల్ని ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించడంతో గుర్తించిన కాలనీ వాసులు ఆ వ్యక్తిని చితకబాదారు. కాలనీ వాసులు తెలిపిన వివరాల మేరకు.. కాలనీలో గుర్తుతెలియని వ్యక్తి పిల్లలతో మాట్లాడుతూ ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. కాలనీ వాసులు గుర్తించి కేకలు వేయడంతో ఆ వ్యక్తి పరుగెత్తి పోతుండగా కాలనీ వాసులు వెంబడించి దేహశుద్ధి చేశారు. మూడో పట్టణ పోలీసులకు అప్పగించారు. ఈ విషయమై ఎస్సై విజయ్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. కాలనీలు గుర్తు తెలియని వ్యక్తిని అప్పగించిన మాట వాస్తవమేనన్నారు. ఆ వ్యక్తి ఎవరు, ఎక్కడి నుంచి వచ్చాడు.. ఏ ఊరు.. ఎంత అడిగినా మాట్లాడటం లేదని, విచారిస్తున్నామని పేర్కొన్నారు.



గుర్తు తెలియని వ్యక్తి ఇతనే

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు డిమాండ్

ఆదోని విద్య, న్యూస్‌టుడే : ఆదోని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేంత వరకు తమ పోరాటం ఆగదని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, రాయలసీమ విశ్వవిద్యాలయం కార్యదర్శి రమణ పేర్కొన్నారు. శనివారం కార్యాలయంలో నూతన సంవత్సర కాలమానిని విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, ఆసిఫ్, మహేష్, జగన్, తిరుమలేష్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని విడుదల చేస్తున్న నాయకులు

ఈనాడు దినపత్రిక/అన్నదాత మాసపత్రిక కావలసిన వారు సంప్రదించాల్సిన ఫోన్ నెం. 80085 13479 80081 43687
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంట్‌ను సంప్రదించండి లేదా ఈ నెంబర్లకు ఫోన్ చేయండి 80085 35372 79950 02793
1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతి రోజు ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

ఆదోని

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం,
స్వదేశీ, విదేశీయానం, నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
Cell: 80087 09793

8న సద్గురు భంభంస్వామి ఆరాధన మహోత్సవం

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఆదోని పట్టణ శివారు కల్లుబావిలో వెలసిన సద్గురు భంభంస్వామి ఆరాధన మహోత్సవాలు ఈ నెల 8, 9వ తేదీల్లో జరుగుతోందని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. 8న ఆశ్రమంలో రాత్రి ఆఖండ భజన కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. 9న తెల్లవారు జామున జెండా కార్యక్రమం, 11గంటలకు అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో మమేకమవుదాం

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం శనివారం 5, 32, 33, 40వ వార్డుల్లో జరిగింది. పురపాలక సంఘం కమిషనర్ రామలింగేశ్వర్, ఎం.ఈ విశ్వనాథ్ వివిధ సభల్లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నవ సంకల్పంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దీంతో పాటు సంక్షేమ పథకాలతో ప్రజల కష్టాలు తీర్చాలని ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, అందరికీ ఇళ్లు, చంద్రన్న బీమా పథకాలను తెరపైకి తెచ్చిందన్నారు. ప్రతి పథకం రాష్ట్రంలోని ప్రతి ఇంటి తలుపు తడుతోందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో మనమంతా భాగస్వాములమవుదామన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రసాన నిర్వహించారు. ప్రజలకు చంద్రన్న బీమా పథకం బాండ్లు అందచేశారు. చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పట్టణ ప్రణాళిక అధికారి రంగస్వామి, డీఈలు సత్యనారాయణ, రామూర్తి, టీపీఓ శేకన్న, ఐసీడీఎస్ పీడీ సఫరున్ని సాబేగం, విద్యుత్తు శాఖ ఏఈ నాగేంద్ర, మెప్మా అధికారులు ప్రమీలారాణి, సువర్ణ, హుసేనయ్య, తెదేపా పట్టణ అధ్యక్షుడు గుంటెప్ప, కౌన్సిలర్లు, జన్మభూమి కమిటి సభ్యులు పాల్గొన్నారు.


చిన్నారుల దేశభక్తిగీత నృత్యం..


సంక్రాంతి కానుకలు అందచేస్తున్న పురపాలక అధికారులు

కనిపించని వైద్య శిబిరాలు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే : ఆదోని పట్టణంలో జన్మభూమి-మా ఊరు సభల్లో వైద్య ఆరోగ్య సేవలు కనిపించడం లేదు. సభల్లో వివిధ శాఖల సేవలు కచ్చితంగా ఉండాల్సిందేనని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించి జాబితాను పంపింది. అందులో సభలు జరిగే ప్రాంతాల్లో వైద్య సేవలు అందించాలని సూచించారు. అయితే ఎక్కడా కనిపించడం లేదు. ఏఎన్ఎంలు ఒట్టి చేతులతో వచ్చి.. ఖాళీగా కూర్చొని వెళ్లిపోతున్నారు. దీన్ని పురపాలక సంఘం కమిషనర్ అర్బన్ ఆరోగ్య కేంద్రాల జిల్లా పర్యవేక్షణాధికారి దృష్టికి తీసుకెళ్లగా.. తమకు రాష్ట్ర ప్రిన్సిపల్ కార్యదర్శి నుంచి ఎలాంటి ఉత్తర్వులు అందలేదని, దీంతో కేంద్రాల్లో వైద్య శిబిరాలు పెట్టడం లేదన్నారు.


ఖాళీగా కూర్చున్న ఏఎన్ఎంలు

క్రీడలకు ప్రోత్సాహం కరవు

ఆదోని పట్టణం, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలపట్ల ప్రభుత్వం చిన్నచూపుచూస్తోందని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మహానంది, డివిజన్ కార్యదర్శి తిక్కప్ప అన్నారు. ఆదోని మండలం సంతేకుడ్లూరు గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈబహుమతులను జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ నాయకులు రుద్రముని, అంగన్‌వాడీ టీచర్ ఎస్తేరమ్మ, తేదేపా నాయకులు మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఖాసీం, అయ్యప్ప, కేవీపీఎస్ నాయకులు శ్రీనివాసులు, ఆంజనేయులు, సతీష్, పరమేష్, కార్తీక్ పాల్గొన్నారు.

టీటీసీ పరీక్షలు వెంటనే నిర్వహించాలి

ఆదోని: టీటీసీ చదివే విద్యార్థులకు వెంటనే పరీక్షలు నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు రాజు డిమాండు చేశారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016-17 టీటీసీ చదివే విద్యార్థులకు వెంటనే పరీక్షలు నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులకు అర్హత కల్పించాలన్నారు. అదేవిధంగా టెట్ పరీక్షకు సుమారు 3లక్షలు మంది దరఖాస్తు చేశారని, అందరికీ పరీక్ష రాసే అవకాశం కల్పించాలని డిమాండు చేశారు. ఈసమావేశంలో నాయకులు శీను, సుందర్, విజయ్, సూరి పాల్గొన్నారు.

రక్తదాతకు సత్కారం

ఆదోని, న్యూస్‌టుడే : ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేస్తూ.. ఇప్పటి వరకు 46 సార్లు ఇచ్చి ఎందరో ప్రాణాలు కాపాడిన ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ డివిజన్ అధికారి జోనాథన్ విక్లీఫ్‌ను శనివారం బ్లడ్‌బ్యాంక్ వైద్యులు శివారెడ్డి సన్మానించారు. శనివారం జుమ్మలదిన్నె గ్రామానికి చెందిన నాగలక్ష్మి అనే గర్భిణికి రక్త అవసరం కాగా జోనాథన్ విక్లీఫ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జోనాథన్ విక్లీఫ్ మాట్లాడుతూ తనకు నెగిటివ్ గ్రూప్ రక్తమని దొరకడం కష్టమన్నారు. ఇప్పటి వరకు చాలా సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. అనంతరం నిర్వాహకులు జోనాథన్ విక్లీఫ్‌కు శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో నోబుల్ కళాశాల అధ్యాపకురాలు సంధ్యారాణి, ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.


జోనాథన్ విక్లీఫ్‌ను సన్మానిస్తున్న వైద్యులు శివారెడ్డి

ఆంగ్ల ఉపాధ్యాయుడిని నియమించాలి

ఆదోని విద్య, న్యూస్‌టుడే : పట్టణంలోని అండర్‌పేట ఉర్దు బాలికల పాఠశాలకు ఆర్ఎంఎస్ఏ ద్వారా పదోన్నతి పొందిన ఆంగ్ల ఉపాధ్యాయుడి స్థానానికి తీసుకున్న అభ్యర్థిని డిప్యుటేషన్ ద్వారా కాకుండా శాశ్వతంగా నియమించాలని ఎస్టీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌నాయుడు, ఉరుకుందప్ప, రాష్ట్ర నాయకులు నాగరాజు తదితరులు డిమాండు చేశారు. శనివారం పురపాలక కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2015లో జరిగిన పదోన్నతుల్లో అండర్‌పేట ఉర్దూ బాలికల పాఠశాలలో ఆర్ఎంఎస్ఏ స్థానాన్ని ఎవరికి కల్పించారని ప్రశ్నించారు. పదోన్నతి పొందిన వారు ఆపాఠశాలలో ఎందుకు చేరలేదన్నారు. ఒక వేళ వారు వేరొక పాఠశాలలో విధులు నిర్వహిస్తుంటే ఎందుకు చర్యలు చేపట్టలేదన్నారు. పురపాలక కార్యాలయం సిబ్బంది చేసిన పొరపాటును కప్పిపుచ్చుకుంటు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఆంగ్ల పోస్టును అండర్‌పేట ఉర్దు బాలికల పాఠశాలకు కేటాయించాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.


కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్టీయూ నాయకులు

వేరుసెనగ రైతుల నిరసన

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మార్కెట్ యార్డులోని కేడీసీఎంఎస్ కేంద్రం వద్ద రైతులు శనివారం మధ్యాహ్నం నిరసన వ్యక్తం చేశారు. 15రోజులుగా వేరుసెనగ బస్తాల వద్ద పడిగాపులు కాస్తున్నామని, ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారు. గోదాం, లారీల సమస్య అని చెబుతూ కాలం వెళ్ల దీస్తున్నారన్నారు. కొనుగోళ్లలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. చేతిలో ఉన్న డబ్బు అయిపోయిందని, భోజనాలు చేయడం కష్టంగా మారిందని రైతులు రామచంద్ర, శ్రీనివాసులు, ఈరన్న, రంగన్న తదితరులు వాపోయారు. కేడీసీఎంఎస్ మేనేజర్ శంకర్ రైతుల దగ్గరకు వచ్చి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ప్రస్తుతం ఐదు లారీలో 1700 బస్తాలు తరలించామన్నారు. ఆదివారం నుంచి వేరుసెనగ బస్తాలను ఒకే దగ్గర నిల్వ చేస్తే బిల్లులు వేస్తామని తెలిపారు. దీంతో రైతులు శాంతించారు.


కేడీసీఎంఎస్ కేంద్రం వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

పేదల పక్షపాతి.. చంద్రబాబు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల పక్షపాతి అని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు మీనాక్షినాయుడు అన్నారు. ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామంలో శనివారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మీనాక్షినాయుడు హాజరై మాట్లాడారు. తెదేపా ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరగదన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, రేషన్, పింఛను పంపిణీ చేశారు. ఎంపీపీ పద్మావతి, వైఎస్ ఎంపీపీ రాజేశ్వరి, సర్పంచిలక్ష్మి, ఎంపీడీవో క్రిష్టియానమ్మ, సీడీపీవో శాంతిదుర్గ, తెదేపా సీనియర్ నేత ఉమాపతినాయుడు,నాయకులు దేవేంద్రప్ప,రామస్వామి, భాస్కర్ రెడ్డి, సాధికాబేగాం, శ్రీదేవి,సుభద్రమ్మ, మహబుబ్ బాష,కృష్ణారెడ్డి,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సభను అడ్డుకున్న సీపీఎం నాయకులు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం పాండవగల్లు గ్రామంలో శనివారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని సీపీఎం నాయకులు అడ్డుకున్నారు. గ్రామంలోకి అధికారులు రాకుండా గంటకుపైగా బైఠాయించి ఆందోళన చేపట్టారు. గ్రామంలోని సమస్యలు పరిష్కారం కానప్పుడు జన్మభూమి ఎందుకంటూ అధికారులను నిలదీశారు. పంట నష్టపరిహారం మంజూరులో గ్రామానికి అన్యాయం జరిగిందన్నారు.. మీనాక్షినాయుడు, తహసీల్దారు శ్రీనాథ్, నోడల్ అధికారి రమణయ్య, కౌతళం ఎస్సై సుబ్రహ్మణ్యంరెడ్డి, వ్యవసాయ అధికారి పాపిరెడ్డి, గృహనిర్మాణ ఏఈ వర్మ సీపీఎం నాయకులతో చర్చలు జరిపారు. పరిష్కారానికి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.


సీపీఎం నాయకులతో చర్చిస్తున్న మీనాక్షినాయుడు

నేడు పట్టణంలో 5-కే రన్

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 5-కే రన్ కార్యక్రమం నిర్వహించనున్నామని శనివారం పురపాలక సంఘం కమిషనర్ రామలింగేశ్వర్ తెలిపారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా రన్ నిర్వహిస్తున్నామన్నారు. 6 గంటలకు పురపాలక మైదానం నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు పరుగు కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తెరపై ఈనాడు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే : సత్యం : అమెజాన్, శివం : 2 కంట్రీస్, రాజ్ : జుమాంజీ, రాజ్‌శ్రీ : టైగర్ జిందా హై, ద్వారకా కాంప్లెక్స్ స్క్రీన్ 1 : ఎంసీఏ, స్క్రీన్ 2 : హలో, స్క్రీన్ 3: మళ్లీ రావా, ప్రభాకర్ : కసి, సాయిబాబా : ఒక్క క్షణం.

ఆర్థిక సాయం అందజేత

హొళగుంద, న్యూస్‌టుడే : స్థానిక కోటవీధిలో రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన రాజా సాహెబ్ (46) కుటుంబానికి చంద్రన్న బీమా కింద ఆర్థిక సాయం అందజేసినట్లు తెదేపా మండల సమన్వయకర్త తిప్పయ్య, నాయకులు పంపాపతి శనివారం తెలిపారు. వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన బీమా పథకం నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతోందన్నారు. కార్యక్రమంలో నాయకులు దుర్గయ్య, కరూరు పీరన్న, సురేష్ తదితరులు ఉన్నారు.

HP GAS
వాసు గ్యాస్ ఏజెన్సీ
కొత్త గ్యాస్ కనెక్షన్స్ అతితక్కువ ధరకే ఇవ్వబడును, కనెక్షన్‌లేని తెల్లరేషన్ కార్డుదారులకు డిపాజిట్ రహిత కనెక్షన్ మరియు ఒకటే సిలిండర్‌తో ఇబ్బందిపడుతున్న వారికి రెండవ సిలిండర్ ఇవ్వబడును.
ఉచితం 31 జనవరి 2018 తేదీలోపు కొత్త గ్యాస్ కనెక్షన్ తీసుకొన్న వారికి ఉచితం
వివరాల కోసం : వాసు గ్యాస్ ఏజెన్సీ
ఫోన్: 94926 62054
HP GAS
బైపాస్ దగ్గర, ఎమ్మిగనూర్ రోడ్, ఆదోని - 518 302

(Dwaraka) https://t.me/telugudailynews

ఆళ్లగడ్డ

కూరగాయల ధరలు

నిన్నటివి (కిలో రూ.లో)

ఆళ్లగడ్డ: టమోటా 5, పచ్చిమిర్చి 20, ఉల్లిగడ్డలు 50, ఆలుగడ్డలు 20, వంకాయ 40, క్యారెట్ 40, బెండకాయలు.40, కాకరకాయలు 40, బీరకాయలు 40, అల్లం 45

మాంసం ధరలు

(కిలో రూ.లో)

పొట్టేలు మాంసం 440, కోడిమాంసం 160

నిత్యావసర వస్తువులు (కిలో రూ.లో)

ఆళ్లగడ్డ: కందిబేడలు 58, బియ్యం 46, చక్కెర 39, పామాయిల్ 72, సన్‌ఫ్లవర్ ఆయిల్ 84, తెల్లగడ్డలు 50, చింతపండు 200, బెల్లం 50, కొబ్బెర 170, శనగబేడలు 70, గోధుమపిండి 28, ఉప్మారవ్వ 40, ఇడ్లీరవ్వ 30, మినపబేడలు 70, వేరుశనగపప్పులు 75, ఎండు మిర్చి 100

తెరపై ఈనాడు

ఆళ్లగడ్డ: శ్రీరామ: లచ్చి, **భవానీ:** హలో, ఏవీ: ఒక్క క్షణం, **రామలక్ష్మి:** అమెజాన్ అడ్వంచర్, **ప్రతాప్:** ఎంసీఏ

న్యాయస్థానంలో నిర్మాణాలపై జిల్లా న్యాయమూర్తి ఆరా

ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డలో 5వ జిల్లా అదనపు న్యాయస్థానం ఏర్పాటు ప్రక్రియను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి శనివారం పరిశీలించారు. న్యాయస్థాన ప్రాంగణాన్ని పరిశీలించి, న్యాయవాదులతో సమావేశమయ్యారు. న్యాయస్థాన ప్రాంగణం, భవనం, సిబ్బంది ఉండే గదులు ఎక్కడ నిర్మించనున్నారన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు వి.నరేష్, పి.దివాకర్ ఉన్నారు.

ఎర్రచందనం అక్రమరవాణాపై ప్రత్యేక నిఘా

చాగలమర్రి, న్యూస్‌టుడే: నల్లమల అటవీ ప్రాంతం నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా సాగకుండా ప్రత్యేక నిఘా ఉంచామని అటవీశాఖ డీఎఫ్ఓ శివప్రసాదు పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ నల్లమలలో 22 వేల హెక్టార్లలో ఎర్రచందనం విస్తరించి ఉందని తెలిపారు. ఈ మొక్కలు, చెట్లకు జియోటాగింగ్ చేయించామన్నారు. నల్లమలలో ప్రత్యేకంగా 6 బీట్ల పరిధిలో 3 బేస్ క్యాంపులను ఏర్పాటు చేశామని తెలిపారు.

ముళ్లపొదల తొలగింపు

ఆళ్లగడ్డ గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని బత్తలూరు గ్రామం నుంచి నందింపల్లెకు వెళ్లే ప్రధాన దారి ఇరువైపులా ముళ్ల పొదలతో నిండి అధ్వానంగా మారింది. గ్రామస్థులు, రైతులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను జనవరి 2న బత్తలూరులో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి హాజరైన మంత్రి భూమా అఖిలప్రియ దృష్టికి గ్రామస్థులు తీసుకెళ్లారు. దీనికి స్పందించిన మంత్రి వెంటనే ముళ్లపొదల తొలగించేలా చర్యలు తీసుకున్నారు. గ్రామ తెదేపా నాయకులు, కమిటీ సభ్యుల సమక్షంలో రెండు కిలోమీటర్ల మేర ఉన్న ముళ్ల పొదలను జేసీబీతో తొలగిస్తున్నారు.

మురుగు సమస్యకు పరిష్కారం

ఓబులంపల్లె (ఆళ్లగడ్డ గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని ఓబులంపల్లె గ్రామంలో ప్రధాన దారిపై నెలకొన్న మురుగు సమస్య పరిష్కారమైంది. సర్పంచి శోభారాణి శనివారం జేసీబీ సహాయంతో మురుగును తొలగింపజేశారు. అనంతరం వృథా నీరు పారేందుకు వీలుగా కాల్వను తవ్వించారు. చాలా కాలంగా మురుగు నిల్వ ఉండటంతో దారి దుర్భరంగా ఉండేది. ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ క్రమంలో సమస్య పరిష్కారం అవడంతో ప్రయాణికులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

హత్యాయత్నంపై బాధితురాలి ఫిర్యాదు

గుంప్రమాన్‌దిన్నె (శిరువెళ్ల), న్యూస్‌టుడే: భర్త నాగసుబ్బరాయుడు తనపై హత్యాయత్నం చేశారని బాధితురాలు నాగశేషమ్మ శిరువెళ్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారు. అందులో సమాచారం ప్రకారం.. బనగానపల్లె మండలం టంగుటూరు గ్రామానికి చెందిన భర్త నాగసుబ్బరాయుడు నిత్యం అనుమానిస్తూ, చిత్రహింసలకు గురిచేస్తుండడంతో తట్టుకోలేక రెండురోజుల క్రితం పుట్టినిల్లు అయిన గుంప్రమాన్‌దిన్నెకు వచ్చేశానన్నారు. అయితే శనివారం భర్త ఇక్కడికొచ్చి గొడ్డలితో హత్యాయత్నానికి ఒడిగట్టాడని తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ మౌళీభాషా చెప్పారు.

వ్యక్తిపై దాడి కేసు నమోదు

ఆర్.కృష్ణాపురం (ఆళ్లగడ్డ గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని ఆర్.కృష్ణాపురం గ్రామానికి చెందిన సహదేవరెడ్డిపై ఐదుగురు దాడి చేసినట్లు ఎస్సై రామయ్య తెలిపారు. పాతకక్షలను దృష్టిలో ఉంచుకొని దాడి చేసి గాయపరిచారని బాధితుడు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు సోము సుబ్బరాయుడు, సురేష్, ప్రకాష్, నాగేంద్ర, మాణిక్యంలపై కేసు నమోదు చేశామని చెప్పారు.

సాంకేతిక లోపమా.. అధికారుల నిర్లక్ష్యమా!

- మరుగుదొడ్ల ఐడీలు స్టాంటన్‌పురం పంచాయతీలో లాగిన్
- కట్టుకొంటున్నా బిల్లులు రావడంలేదని లబ్ధిదారుల ఆవేదన

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ కల సాకారం కావాలంటే ప్రతి ఇంటా వ్యక్తిగత మరుగుదొడ్డి ఉంటేనే సాధ్యం. అందుకే వీటి నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లరూపాయలను వెచ్చిస్తున్నాయి. అయితే క్షేత్రస్థాయిలో అధికారుల, ప్రజల నిర్లక్ష్యం ఈ పథకానికి శాపంగా మారుతోంది. వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టుకోవాలని, తక్షణం బిల్లులు ఇస్తామని అధికారులు పేర్కొంటున్నా చాలాచోట్ల ప్రజలు ముందుకు రావడంలేదు. అయితే ఆళ్లగడ్డ మండలంలో ప్రజలు తాము సైతం ఈ పథకంలో భాగస్వాములం అవుతామని ముందుకొచ్చి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుంటున్నా ఇంతవరకు ఒక్క బిల్లు కూడా రాకపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు.

లాగిన్‌లోకి ఎలా వెళ్లింది?

ఒక పంచాయతీలోని గుర్తింపు సంఖ్య వేరొక పంచాయతీలోకి ఎలా వెళ్లిందనేది అర్థం కాని ప్రశ్నగా మిగిలింది. ఆళ్లగడ్డ మండలంలోని 6 గ్రామాల్లో 34 మంది లబ్ధిదారుల ఐడీలు స్టాంటన్‌పురం పంచాయతీలోకి వెళ్లాయి. వేలరూపాయలు ఖర్చు పెట్టి నిర్మాణం ప్రారంభించినా ఆన్‌లైన్లో ఈ నిర్మాణాల జరగడంలేదని వీరి గుర్తింపు సంఖ్యల ద్వారా తెలియడంతో అధికారుల ఒత్తిడిని భరించలేక అధికారులే వాటిని ఆ పంచాయతీలోకి మార్చారా లేక తమ వద్ద ఐడీలు లేకపోవడంతో వీటిని ఆన్‌లైన్లోంచి తమ పంచాయతీలోకి వారే మార్చుకున్నారో తెలియడంలేదు. అయితే మండలంలో అధికారుల ఆదేశాలతోనే మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టిన 34 మంది పరిస్థితి అయోమయంలో పడింది.

లక్ష్యం చూపే యత్నం.. బెడిసి కొట్టిన వైనం


సాధారణంగా సాధికారిక సర్వేలో వ్యక్తిగత మరుగుదొడ్ల వివరాలను సైతం సేకరిస్తారు. ఇవి లేని వారిని గుర్తించి మరుగుదొడ్లు నిర్మించుకునేలా ప్రోత్సహిస్తారు. ముందుకు వచ్చిన వారికి గుర్తింపు సంఖ్య ఇస్తారు. వీరు త్వరగా నిర్మాణం పూర్తిచేసుకునేలా చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఉన్నతాధికారులు లక్ష్యం నిర్దేశిస్తారు. అనుకున్న గడువులోగా లక్ష్యాన్ని మండల స్థాయిలోని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చేరుకోవాల్సి ఉంటుంది. ఆళ్లగడ్డ మండలంలో గుర్తింపు సంఖ్య పొందిన లబ్ధిదారులు వ్యక్తిగత పనుల ఒత్తిడితో మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఆలస్యం చేశారు. తర్వాత నెల కిందట అధికారుల సూచన మేరకు మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. మొదటి దశ బిల్లు కోసం వీరు బ్యాంకుకు వెళ్లి చూడగా ఖాతాలో డబ్బు జమ కాలేదు. వారం రోజుల పాటు తిరిగినా ఫలితం శూన్యం. ఎండీపీఓ కార్యాలయానికి వెళ్లి వాకబు చేయగా వీరి గుర్తింపు సంఖ్యలో స్టాంటన్‌పురం పంచాయతీలో లాగిన్ అయ్యాయనే విషయం తెలియజేశారు.



బిల్లులు అందని మరుగుదొడ్డి

బిల్లు కోసం ఎదురుచూస్తున్నా

-రామ్మోహన్, ఓబులంపల్లె



వ్యక్తిగత మరుగుదొడ్డి మంజూరు కావడంతో అధికారుల ఆదేశాల మేరకు నిర్మాణం ప్రారంభించాను. గుంతను తవ్వి దానిపైకప్పు కూడా వేశాను. అయితే మొదటి బిల్లు రాలేదు. వారం రోజుల తర్వాత ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లి వాకబు చేయగా నా ఐడీ స్టాంటన్‌పురంలో లాగిన్ అయ్యిందని తెలిసింది. ఐడీనే రానప్పుడు నాకు బిల్లు ఎలా వస్తుందో అర్థంకావడం లేదు. మరుగుదొడ్డి నిర్మాణం కోసం రూ.7 వేలు అప్పుచేశాను. అధికారుల తప్పిదం నాకు శాపంగా మారింది.

కట్టుకోమన్నారు.. బిల్లు ఇవ్వడం లేదు

-లక్ష్మి, ఓబులంపల్లె



నీకు మరుగుదొడ్డి మంజూరైంది కట్టుకోమని అధికారులు చెప్పడంతోనే నిర్మాణాన్ని ప్రారంభించా. తీరా ఐడీ నంబరు కన్పించడం లేదంటూ బిల్లు ఇవ్వలేదు. ఇప్పుడేమి చేయాలో అర్థంకావడం లేదు. అధికారులు స్పందించి బిల్లు ఇవ్వాలి.

తప్పును సరిదిద్దుతాం

- మధుసూదన్‌రెడ్డి, ఈఓఆర్డీ



ఆళ్లగడ్డ మండలంలోని ఆరు గ్రామాల పరిధిలోని 34 వ్యక్తిగత మరుగుదొడ్లు స్టాంటన్‌పురం పంచాయతీలో లాగిన్ అయ్యాయి. వీరు నిర్మాణం వెంటనే ప్రారంభించకపోవడంతో ఈ ఐడీలను ఆర్‌డబ్ల్యూఎస్ లాగిన్ నుంచి స్టాంటనుపురం పంచాయతీ తీసుకొంది. కొత్త ఐడీలు లేకపోవడంతో వీటిని తీసుకున్నారు. అయితే ఐడీలు వెళ్లిన విషయం గమనించలేదు. ఈలోగా 34 మంది నిర్మాణం ప్రారంభించారు. బిల్లు కోసం వచ్చినప్పుడు ఐడీలు కన్పించలేదు. ఈ సాంకేతిక సమస్యను పరిష్కరించేందుకు జడ్పీ సీఈఓతో మాట్లాడాం. వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకుంటామని వారన్నారు. వారంరోజుల్లో ఈ సమస్య పరిష్కారం అవుతుంది.

ఆకుకూరలతోనే ఆరోగ్యం

ఆళ్లగడ్డ గ్రామీణ, న్యూస్‌టుడే: మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా ఆకుకూరలు తీసుకోవాలని భూమాశోభానాగిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యులు శాంతయ్య అన్నారు. శనివారం కళాశాలలో విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు, చేయవలసిన వ్యాయామాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎమ్‌జీఎమ్ హెల్త్ కేర్ సభ్యులు వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ప్రధానాచార్యులు శాంతయ్య

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పట్టణ శివార్లలోని ఎస్.లింగందిన్నె దారిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం(45) లభ్యమైంది. ఏఎస్సై పాపయ్య తెలిపిన వివరాల ప్రకారం ఈ మృతదేహం కేసీ కాల్వలో కొట్టుకొచ్చిందన్నారు. ఇది బాగా కుళ్లిపోయిన స్థితిలో లభ్యమైందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని తెలిపారు.

'రైతు బంధు' అమల్లో ఆదర్శం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రైతు బంధు పథకం రైతులకు నిజంగా బంధువేనని ఆళ్లగడ్డ మార్కెట్టుయార్డు ఛైర్మన్ బీవీ రామిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ మార్కెట్టు యార్డు ద్వారా ఇంతవరకు రూ.38 లక్షల మేర రుణాలను రైతు బంధు పథకం కింద అందించామన్నారు. ఆళ్లగడ్డ పరిధిలో రూ.22 లక్షలతో పొలాలకు రస్తాలు ఏర్పాటు చేశామన్నారు. మార్కెట్టు యార్డులో 7 వేల మెట్రిక్‌టన్నుల సామర్థ్యం గల గోదాములు ధాన్యం నిల్వకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ గోదాముల్లో వరితో పాటు ఇతర ధాన్యాలను రైతులు నిల్వ ఉంచుకునేలా అవగాహన కల్పించే చర్యలు తీసుకొంటామన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి ఆళ్లగడ్డ రైతు బజారుకు ఆత్మకూరులోనే శంకుస్థాపన చేయనున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో మార్కెట్టు యార్డు పర్యవేక్షకులు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మార్కెట్టుయార్డు ఛైర్మన్ బీవీ రామిరెడ్డి



కోటపాడులో పింఛన్లు పంపిణీ చేస్తున్న పంచాయతీ కార్యదర్శి సుబ్బరాయుడు

పింఛన్ల పంపిణీ వేగవంతం చేశారు

శిరువెళ్ల, న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు గ్రామ సభల కారణంగా పింఛన్ల పంపిణీ సక్రమంగా నోచుకోకపోవడాన్ని 'న్యూస్‌టుడే' ఈ నెల 6వ తేదీన వృద్ధులు ఆశతో వస్తున్నారు.. నిరాశతో వెళ్తున్నారు అన్న కథనాన్ని ప్రచురితం చేసింది. దీనిపై శనివారం స్పందించిన మండల అభివృద్ధి అధికారి సద్గుణభాయి మండలంలోని 13 గ్రామపంచాయతీల కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అన్ని గ్రామాల్లో రెండురోజుల వ్యవధిలో పింఛన్ల పంపిణీని పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. దాంతో పంచాయతీ కార్యదర్శులు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేశారు.

ఈనాడు దినపత్రిక/అన్నదాత మాసపత్రిక కావలసిన వారు సంప్రదించాల్సిన ఫోన్ నెం. 80085 13479 80081 43687
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు 80085 35372 80082 39988
1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతి రోజు ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

ఆళ్లగడ్డ

వినతుల కేదీ పరిష్కారం

■ గ్రామసమస్యలపై దృష్టే లేదు
■ జన్మభూమిలో అంతా హంగామానే

శిరువెళ్ల, న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు కార్యక్రమం మంచి ఆలోచనే. గ్రామ సమస్యలు, ప్రజల వినతులను పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దీన్ని ఆలోచన చేసి.. అమలు చేస్తున్నారు. కాని వాస్తవంలో చూస్తే.. అధికారులు, ప్రజాప్రతినిధుల హంగామానే కనిపిస్తోంది. గ్రామసమస్యలకు గాని, ప్రజలు ఇచ్చే వినతులు గాని పరిష్కారానికి నోచుకోవడంలేదు. అర్హులకు సంక్షేమ పథకాలు అంటున్నారు. కాని ఆచరణలో దీనిలోనూ లోపాలు ఉన్నాయి. బలవంతులకే అవి అందుతున్నాయి. సామాన్య ప్రజలకు అవి చేరువ కావడంలేదు. నేటికి చాలా గ్రామాల్లో సరైనటువంటి విద్యుత్తు వ్యవస్థ లేదు. రాళ్లు తేలిన రహదారులు, కంపుకొడుతున్న కాలనీలు, రహదారులపై చెత్తాచెదారం, దుమ్ము, అపరిశుభ్రత తదితర సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయి. ఇదీ శిరువెళ్ల మండల ప్రజల అభిప్రాయం. శనివారం పలువురితో మాట్లాడినప్పుడు వెల్లడైన అభిప్రాయాలే ఈ జనవాణి.




గుంప్రమాన్‌దిన్నెలో కాలువలు లేవు: సామేలు




గుంప్రమాన్‌దిన్నె గ్రామంలోని ఎస్సీ కాలనీలో మూడేళ్ల క్రితం సీసీ రహదారిని ఏర్పాటు చేశారు. కానీ నేటికీ ఇరువైపులా కాలువలు ఏర్పాటు చేయలేదు. దాంతో వర్షం పడిన సమయంలో కాలనీ ముంపు పాలవుతోంది. ఇక రోజూ వాడుక నీరు రోడ్డు మీదకు చేరుతోంది. రాకపోకలకు ఇబ్బంది అవుతోంది. ఈ విషయాన్ని 2, 3, 4 విడతల జన్మభూమి మాఊరు గ్రామసభల్లో పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అధికారులకు అందించాం. ఇదో ఉదాహరణ మాత్రమే. ఇలాంటి సమస్యలు గ్రామంలో చాలా ఉన్నాయి. కానీ ఏ ఒక్కటీ పరిష్కరింలేదు. ఇప్పుడు ఐదో విడత జన్మభూమి ఇది. మళ్లీ ఇప్పుడూ అదే సమస్యపై వినతిపత్రం ఇచ్చాను. సమస్యలన్నీ ఆన్‌లైన్ చేశామంటున్నారు. అదే జరిగితే పరిష్కారం ఉండేదేమో. మాటలు చెప్పడం తప్ప అలా చేయడంలేదని అనిపిస్తోంది.

రేషన్‌కార్డుకు రెండేళ్లుగా ఎదురుచూస్తున్నా: తిరుపాలు




గోవిందపల్లెలో మా కుటుంబం ఉంటోంది. అమ్మ నా దగ్గరనే ఉంటుంది. అయితే నూతనంగా పక్కా ఇల్లు నిర్మించుకోవాలంటే విడిగా రేషన్‌కార్డు కావాలని అధికారులు అంటున్నారు. దాంతో మా అమ్మకు రేషన్‌కార్డు కోసం రెండేళ్ల నుంచి గ్రామంలో జరిగే ప్రతి సమావేశంలో అర్జీ అందిస్తూనే ఉన్నాను. అయినప్పటికి కార్డు మంజూరు కావడం లేదు. ఇటీవల ముగిసిన గ్రామసభలో కొందరికి రేషన్‌కార్డులు ఇచ్చారు. వారంతా ఇటీవల దరఖాస్తు చేసుకొన్న వారే. వారందరి కంటే. . ముందుగా చేసుకొన్న మాకు మాత్రం రాలేదు. అంటే పలుకుబడి ఉన్న వారికే ఇస్తారేమో అనిపిస్తోంది. పింఛన్లు, రాయితీ రుణాలులోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. సామాన్యుల కష్టాలు అధికారులు పట్టించుకోరేమో మరి. కార్డు కోసం చేసిన దరఖాస్తుకు ఎందుకు మోక్షం లభించలేదో కనీసం అధికారులు తెలియజేస్తే బాగుంటుంది.

ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభం: బ్రహ్మానందరెడ్డి



కోటపాడు గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల వెనుక కాలనీలో ఓ విద్యుత్తు స్తంభం వాలిపోయి ప్రమాదకరంగా ఉంది. సంబంధిత విషయాన్ని స్థానిక లైన్‌మెన్‌కు, ఆపై స్థాయి అధికారులకు తెలియజేశాను. అయినా పట్టించుకునే వారే కరవయ్యారు. దీంతో గడచిన 4వ విడత గ్రామసభలో అర్జీ ఇచ్చాను. అప్పుడైనా సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశించినా ప్రయోజనం లేకపోయింది. ఇదే విషయాన్ని గ్రామంలో శనివారం జరిగిన 5వ విడత గ్రామసభలో మరోసారి అధికారుల దృష్టికి తీసుకెళ్లాను. ఆ సమయంలో ఆ శాఖ ఉద్యోగి ఒకరు.. ఇంతటి చిన్న సమస్యను సభలో ప్రస్తావించాలా అని ప్రశ్నించడంతో ఆశ్చర్యపోవడం మా వంతైంది. ఇది నా సమస్య కాదు.. గ్రామసమస్య. పైగా ఆ శాఖకు తెలియజేసి చాలాకాలమైంది. అయినా పరిష్కరించకపోగా ఇలా మాట్లాడితే.. ఇక ఈ సభ లెందుకు.. అధికారులంతా వచ్చి పరిశీలనెందుకు. ఇప్పటికైనా పరిష్కరించాలన్నది నా విన్నపం.

తాగునీటి సమస్య.. తీర్చేదెన్నడు: లక్కా లాజర్



కామినేనిపల్లె గ్రామంలో ఎస్సీ కాలనీలో సమస్య ఇది. ఉపరితల తొట్టె చాలాదూరం ఉండడంతో నీరు అరకొరగా అందుతోంది. ఒక్కబిందె తాగునీటి కోసం సుమారు అరగంట పాటు కుళాయి వద్ద వేచిచూడాల్సిన పరిస్థితి ఉంది. ఈ విషయమై స్థానికులతో చర్చించగా ఓ వ్యక్తి ముందుకొచ్చి తన సొంత స్థలం ట్యాంక్ నిర్మాణానికి విరాళంగా ఇస్తానని ముందుకొచ్చారు. సంబంధిత విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధితో పాటు గ్రామ, మండల, నియోజక వర్గస్థాయి అధికారులందరికీ తెలియజేశాము. ఇదంతా జరిగి రెండేళ్లవుతోంది. గత రెండు విడతల గ్రామసభల్లో కాలనీవాసులం అర్జీ పెట్టుకున్నాం. అయినా ఎలాంటి ప్రయోజనం లేదు. ఎప్పుడు అడిగినా చూస్తాం చేస్తాం అంటున్నారే తప్ప సమస్యకు పరిష్కారం చూపడంలేదు. ఇప్పుడైనా తగు చర్యలు తీసుకొని నీటి సమస్య పరిష్కరించాలి.

వైభవంగా దస్తగిరిస్వామి ఉరుసు

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి ముత్యాలపాడు బస్టాండు సమీపంలో చింతలచెరువు రస్తాలో వెలసిన దస్తగిరిస్వామి ఉరుసు అత్యంత వైభవంగా జరిపారు. దర్గా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన దీనిలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక ఫాతెహాలు సమర్పించారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది.

శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం,
షష్ఠిపూర్తి, విదేశీయానం, నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి
సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా?
అతితక్కువ ధరలో ప్రకటనల కోసం ఈనాడు ఏజెంటును
సంప్రదించండి లేదా వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
Cell: 79933 00429

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కోటపాడు (శిరువెళ్ల): గ్రామాల్లో అర్హులైన అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని మండల నోడల్ అధికారి సాంబశివరావు అన్నారు. శనివారం మండలంలోని కోటపాడు, కామినేనిపల్లె గ్రామాల్లో సర్పంచులు శకుంతలమ్మ, రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు గ్రామసభ జరిగింది. ముందుగా ప్రతిజ్ఞ చేశారు. ఆపై సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సమయంలో పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ పలువురు అర్హత లేకున్నా పింఛన్లు, ఎన్‌టీఆర్ గృహనిర్మాణాలు పొందుతున్న విషయాన్ని ప్రస్తావించారు. స్థానిక వీరభద్ర, చెన్నకేశవ స్వామి ఆలయానికి సుమారు 130 ఎకరాల మాన్యం ఉందని, తద్వారా రూ.లక్షల ఆదాయం సమకూరుతోందని, వచ్చే భక్తులు కాలకృత్యాలు తీర్చుకొనేందుకు మరుగుదొడ్డి సదుపాయం కూడా కల్పించలేరా అంటూ వాగ్వాదానికి దిగారు. సంబంధిత సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని అధికారులు చెప్పడంతో వారు శాంతించారు. అనంతరం ప్రభుత్వం ద్వారా మంజూరైన నూతన ఫించన్లు, రేషన్‌కార్డులు, ఉపకారవేతనాలు, చంద్రన్నభీమా సభ్యత్వ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు.

యర్రగుంట్ల (శిరువెళ్ల): రాష్ట్రాభివృద్ధి తెదేపాతోనే సాధ్యమవుతుందని గ్రామసర్పంచి సద్దాంహుసేన్ అన్నారు. శనివారం గ్రామంలోని 6 ప్రభుత్వ చౌకదుకాణాల్లో సంక్రాంతి కానుకలను గ్రామసర్పంచి, పలువురు తెదేపా నాయకులు పంపిణీ చేశారు.

ముత్తలూరు (రుద్రవరం): పేదల సంక్షేమానికే ప్రభుత్వం పలు పథకాలను అమలుచేస్తోందని నోడల్ అధికారి శివారెడ్డి, తహసీల్దార్ శివరాముడు అన్నారు. మండల పరిధిలోని ముత్తలూరు, నరసాపురం గ్రామాల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో వారు మాట్లాడారు. పేదలకు మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. సర్పంచి ప్రసాదరెడ్డి, ఎంపీడీఓ నీరజ, ఆయా శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: జన్మభూమి- మా ఊరు ప్రజాసమస్యల పరిష్కార వేదిక అని మార్కెట్టుయార్డు ఛైర్మన్ బీవీ రామిరెడ్డి, ఛైర్‌పర్సన్ ఉషారాణి అన్నారు. శనివారం 9వ వార్డులో ఈ కార్యక్రమంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వారు ప్రసంగిస్తూ ప్రజల తమ సమస్య పరిష్కారం కోసం కార్యాలయాల, అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితిని ఇది దూరం చేసిందన్నారు. ఇక్కడ ఇచ్చిన ప్రతి అర్జీని ఆన్‌లైన్లో నమోదు చేయడమే కాకుండా వాటి పరిష్కారానికి అనుశీలన ఉంటుందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు వెంకటలక్ష్మి, ఐసీడీఎస్ పర్యవేక్షకులు దస్తగిరమ్మ పాల్గొన్నారు.



రైతురథం ట్రాక్టరును నడిపి ప్రారంభిస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి

కాకరవాడ (ఉయ్యాలవాడ): ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జన్మభూమి మా ఊరు కార్యక్రమం చేపట్టిందని తెదేపా మండల అధ్యక్షుడు కూడాల నారాయణరెడ్డి అన్నారు. శనివారం కాకరవాడలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. సర్పంచి సుబ్బారెడ్డి నేతృత్వంలో చంద్రన్న కానుకలు, పేదలకు 20 రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా కింద జిలాని బాష, ఉసేన్‌బాషలకు రూ.5 లక్షల ప్రకారం, 40 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. వైద్యం, పశువైద్య శిబిరాలకు మంచి స్పందన వచ్చింది.

అర్జునాపురం (దొర్నిపాడు):: ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధే లక్ష్యంగా చర్యలు తీసుకొంటున్నట్లు సర్పంచి చిన్న గుర్రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అమ్మిరెడ్డినగరం, అర్జునాపురం గ్రామాల్లో ఆయన ఆధ్వర్యంలో మండల నోడల్ అధికారి వరప్రసాద్ అధ్యక్షతన జన్మభూమి- మాఊరు కార్యక్రమం జరిగింది. ముందుగా సర్పంచి గ్రామాభివృద్ధికి చేపట్టిన చర్యలు తెలియజేశారు. అమ్మిరెడ్డినగరంలో ప్రస్తుతం నలుగురే ఇళ్లు నిర్మించుకొంటున్నారని, మిగతా అందరూ కూడా ఈ విషయంలో ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని గృహనిర్మాణ శాఖ ఏఈ వీరాంజనేయరెడ్డి అన్నారు.

మల్లెవేముల (చాగలమర్రి): గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాల లబ్ధితో పాటు, అండగా తామున్నామన్న భరోసా లభిస్తోందని తెదేపా పరిశీలకుడు గోవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ అన్నపురెడ్డి భాగ్యలక్ష్మిలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని మల్లెవేముల, గొట్లూరు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలను మండల నోడల్ అధికారి సంజీవరాజు ఆధ్వర్యంలో జరిపారు. వీటికి పరిశీలకుడు డీఎఫ్‌ఓ శివప్రసాదు, తెదేపా పరిశీలకుడు గోవర్ధన్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. గ్రామంలో రైతురథం పథకంలో మంజూరైన ట్రాక్టరును ఎంపీపీ అన్నపురెడ్డి భాగ్యలక్ష్మి నడిపి ప్రారంభించారు. చాగలమర్రిలోపి 2, 3 వార్డుల్లో ఉన్న రేషన్ దుకాణాల్లో చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. శనివారం తెదేపా మాజీ సర్పంచి అన్సర్‌బాషా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభించారు. తెదేపా చాగలమర్రి అధ్యక్ష, ఉపాధ్యక్షులు అమీర్, ఖాజారసూల్, నాయకులు గుత్తి నరసింహులు, అబ్దుల్, నూర్‌బాషా, నాగూర్, షాబుల్ తదితరులు పాల్గొన్నారు.

చదువు, ఆటపాటల్లో పోటీపడాలి

చాగలమర్రి, న్యూస్‌టుడే: చదువు, ఆటపాటల్లో విద్యార్థులంతా పోటీపడాలని ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక వాసవీ జూనియర్ కళాశాల (ఎయిడెడ్) వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన దీనిలో వాసవీ విద్యాసమాజం గౌరవాధ్యక్షులు మురికి వేణుగోపాల్, జూనియర్, డిగ్రీ కళాశాలల కరెస్పాండెంట్లు ఆర్.శ్రీనివాసరావు, గురుప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రత్యేక వక్తగా హాజరైన విశ్రాంత తెలుగు అధ్యాపకులు కృష్ణమూర్తి విద్యార్థినీ, విద్యార్థులకు పలు సలహాలూ, సూచనలు ఇచ్చారు. ఇందుకు ముందుగా వివిధ రకాల క్రీడాపోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఆపై సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులంతా ఆడి, పాడి ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు రామసుబ్బారెడ్డి, రామకృష్ణ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

ఆటపాటలతో విద్య

నరసాపురం (రుద్రవరం), న్యూస్‌టుడే: పాఠశాలల చిన్నారులకు ఆటపాటలతోనే విద్య నేర్చుకోవడం సులభతరం అవుతుందని తహసీల్దార్ శివరాముడు, నోడల్ అధికారి శివారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలోని ప్రత్యేక పాఠశాలలో అనందలహరి అభ్యసన గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ తీసుకువచ్చిన బృహత్తర కార్యక్రమమే అనందలహరి అభ్యసన (అల)గా పేర్కొన్నారు. గ్రామ సర్పంచి ప్రసాదరెడ్డి, మండల విద్యాధికారి సాహెబ్ ఉస్సేని, ఉపాధ్యాయుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

బోడెమ్మనూరు (ఉయ్యాలవాడ):ఆటపాటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మండల విద్యాశాఖాధికారి రఘురామిరెడ్డి అన్నారు శనివారం బోడెమ్మనూరు ఉన్నత పాఠశాలలో ఆటలు- మానసిక ఉల్లాసం అన్న అంశంపై విద్యార్థులు, గ్రామస్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడల్లో ఉన్న నైపుణ్యాలను గుర్తించటానికి విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. లాంగ్‌జంప్, పరుగు పోటీలు నిర్వహించారు. ఇంజేడులో మహిళలకు ఆటల పోటీలు వెలుగు శాఖ ఏబీఎం గురుస్వామి నిర్వహించారు. ఆటల్లో ప్రతిభ చూపిన మహిళలకు ఈ నెల 11వ తేదీన బహుమతులు అందజేస్తామన్నారు.

పాఠశాలలో స్వచ్ఛ భారత్

చాకరాజువేముల (దొర్నిపాడు), న్యూస్‌టుడే: మండలంలోని చాకరాజువేముల గ్రామ ప్రాథమిక (మెయిన్) పాఠశాలలో విద్యార్థులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ నెల 7వ తేదీన జరగనున్న జన్మభూమి మాఊరు కార్యక్రమం కార్యక్రమంలో భాగంగా దీన్ని చేపట్టామన్నారు. పాఠశాల ఆవరణలో ముళ్ల పొదలు, గడ్డి తొలగించి శుభ్రపరిచామని ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ తెలిపారు.

ఆలయాల్లో పూజలు

చాగలమర్రి, న్యూస్‌టుడే: ముత్యాలపాడు గ్రామంలో వెలసిన మూర్తిలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ధనుర్మాస పూజలను నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. చాగలమర్రిలోని చెన్నకేశవస్వామి ఆలయంలోనూ ధనుర్మాస పూజలు జరిగాయి.

TET + DSC
క్లాసులు ప్రారంభమైనవి
మేఘన కోచింగ్ సెంటర్
నేడే కొత్త బ్యాచ్ ప్రారంభం
T.T.D Road
రైతు బజార్, నంద్యాల.
Cell: 99890 97799

(Dwaraka) https://t.me/telugudailynews

ఆలూరు

సీపీఎస్ రద్దు చేసేంత వరకు పోరాటం

ఆలూరు, న్యూస్‌టుడే : సీపీఎస్ విధానం రద్దు చేసేంత వరకు పోరాటం ఆగదని ఉద్యోగ సంఘ తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు బాలస్వామి, బాలకృష్ణ, మురళీ తెలిపారు. స్థానిక ఖజానా కార్యాలయం వద్ద శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9న నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఆర్థిక సాయం అందజేత

హొళగుంద, న్యూస్‌టుడే : స్థానిక కోటవీధిలో రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన రాజా సాహెబ్ (46) కుటుంబానికి చంద్రన్న బీమా కింద ఆర్థిక సాయం అందజేసినట్లు తెదేపా మండల సమన్వయకర్త తిప్పయ్య, నాయకులు పంపాపతి శనివారం తెలిపారు. వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన బీమా పథకం నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతోందన్నారు. కార్యక్రమంలో నాయకులు దుర్గయ్య, కరూరు పీరన్న, సురేష్ తదితరులు ఉన్నారు.

కూరగాయల ధరలు(కి. రూ)

ఆలూరు, న్యూస్‌టుడే : టమోటా 10, పచ్చిమిరప 30, వంకాయ 20, బీట్‌రూట్ 40, క్యారెట్ 40, ఉర్లగడ్డలు 20, ఉల్లిగడ్డలు 50, క్యాలీఫ్లవర్ 20, బీన్స్ 40, ముల్లంగి 20, దోసకాయ 20, కాకరకాయ 40, బెండకాయ 40, చిక్కుడు కాయలు 30, క్యాబేజి 30, బీరకాయలు 40.

తెరపై ఈనాడు

ఆలూరు : గోవర్ధన్ (డీటీఎస్) : 2 కంట్రీస్

నిత్యావసర వస్తువుల ధరలు (కి. రూ.)

బియ్యం కొత్తవి 40, బియ్యం పాతవి 48, మైదాపిండి 30, పప్పులు 75, వట్టికొబ్బెర 160, పెసరబేడలు 80, కందిబేడలు 55, కందిబేడలు (అకోల) 65, శనగబేడలు 75, చింతపండు 200, వెల్లుల్లి 50, ధనియాలు 80, ఉప్మా రవ్వ 40, గోధుమపిండి 30, చక్కెర 40, బెల్లం 45, ఉద్ది బేడలు 80, అటుకులు 50, బొంబాయిరవ్వ 40, సన్‌ఫ్లవర్ నూనె (లీటరు) 82, పామోలిన్ 72.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య

ఉద్యమాలకు సిద్ధం కావాలి

ఆస్పరి, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు నాగేంద్రయ్య పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి విరూపాక్షి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు పదో మహాసభను విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో ప్రగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఆస్పరిలో టమోటా జ్యూస్ పరిశ్రమ, వేదావతి నదిపై జలాశయం నిర్మాణం కావాలంటే ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, మారెన్న, నర్సప్ప, సంజయ్, అంజినయ్య, ఉరుకుందు తదితరులు పాల్గొన్నారు.

'మన బడి'కి సేవలతో రుణం తీర్చుకుందాం

హొళగుంద, న్యూస్‌టుడే : మీరు చదువుకున్న పాఠశాలకు ఎంతో మేలు చేస్తున్నారు.. భవిష్యత్తులో మీ సేవలు మరింత కావాలని ఉపాధ్యాయులు బాలానాయుడు, సురేంద్రగౌడ్ తదితరులు అన్నారు. హొళగుంద లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం మండలంలోని హొన్నూరు క్యాంపునకు చెందిన పూర్వ విద్యార్థి మిక్కిలినేని ప్రసాద్, విజయ్‌కుమార్‌ను వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏటా పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాలు అందించడంతో పాటు గత ఏడాది పదో తరగతి విద్యార్థులకు రూ. 2 లక్షల విలువైన స్టడీ మెటీరియల్ అందజేశారని వారు చెప్పారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ ఏడాది నుంచి పదో తరగతిలో ఉత్తమ మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 20 వేలు, రెండో స్థానానికి రూ. 10 వేలు, మూడో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 5 వేలు తమ పూర్వ విద్యార్థుల సంఘం తరఫున నుంచి అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏళ్లుగా సమస్యలు.. పరిష్కరించేవారెవరు

➠ నెరవేరని ముఖ్యమంత్రి హామీ ➠ కలగా మారుతున్న వేదవతి ప్రాజెక్టు నిర్మాణం

ప్రతి ఎకరాకు సాగు నీరు, ప్రతి గ్రామానికి తాగు నీరు అందించాలనేది ప్రభుత్వం లక్ష్యం. అందుకు తగినట్లుగానే 2014 సంవత్సరంలో ముఖ్యమంత్రి హోదాలో జిల్లాలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా జిల్లాకు అనేక వరాలు ప్రకటించారు. ఇందులో భాగంగానే జిల్లాలో వెనకబడిన నియోజకవర్గం ఆలూరులోని హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో ప్రవాహిస్తున్న వేదవతి నదిపై జలాశాయ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. దీంతోపాటు జింకల పార్కు ఏర్పాటుకూ వరాలు ప్రకటించారు. ఇవేవీ ఇప్పటి వరకు ఆమలుకు నోచుకోలేదు. తాజాగా మరోసారి ముఖ్యమంత్రి జిల్లాకు రానున్న నేపథ్యంలో 'న్యూస్‌టుడే' గత హామీలను గుర్తు చేస్తూ.. ప్రత్యేక కథనం.

-న్యూస్‌టుడే, హాలహర్వి

వేదవతి నది నీటిని ఎత్తిపోసి ఆనీటిని నిల్వ చేసేందుకు అధికారులు హాలహర్వి మండలం, ఆలూరు మండలంలో ప్రత్యేక స్థలాలను పరిశీలించారు. వేదవతి జలాశయం ఏర్పాటు చేయడం వల్ల జిల్లాలో 80 వేల ఎకారాలకు సాగు నీరు, కొన్ని వందల గ్రామాలకు, లక్షాలాది మందికి తాగు నీరు అందించవచ్చు.

ప్రతిపాదనలు సరే.. కదలికేదీ..?

జిల్లాలో అత్యంత వెనకబడిన నియోజకవర్గం ఆలూరు. ఇక్కడ ప్రతి కుటుంబం వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తోంది. గత మూడేళ్లు నుంచి సరైనా వర్షాలు లేక పంటల సాగు కాలేదు. దీంతో స్థానికంగా జీవనం సాగించడం కూడా చాలా కష్టతరంగా మారింది. ఉన్న భూముల్లో పంటలు సాగు చేయక వలసలు వెళ్లి చేసిన అప్పులు తీర్చాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికి తోడు అరకొరగా సాగు చేసిన పంటలు సైతం జింకల పాలవుతోంది.

◆ ఈరెండు సమస్యలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి 2014 సంవత్సరంలో జిల్లాకు అనేక వరాలు జల్లు కురిపించారు. ఇందులో భాగంగా గూళ్యం వద్ద వేదవతి నదిపై జలాశయం, హోళుగుంద మండలం దేవరగట్టులో జింకల పార్కు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నాలుగేళ్లవుతున్నా ఇంత వరకు ఎలాంటి పురోగతి లేదు.

◆ అప్పట్లో ఒక సారి జిల్లా సర్వోన్నతాధికారి, మరోసారి విశ్రాంత ఇంజినీర్లు సైతం పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు వామపక్షపార్టీలు సైతం పరిశీలించి వీటిపై వివిధ రకాలు కార్యక్రమాలు, ఉద్యమాలు సైతం చేపట్టారు. ఇదే కాక రాష్ట్ర ప్రభుత్వం మిత్ర పక్షమైనా భాజపా నాయకులు సైతం వేదవతి నదిని పరిశీలించి కేంద్రానికి నివేదించారు.

◆ గత నెలలో రాష్ట్ర సీఈ నేరుగా వేదవతి నదిని పరిశీలించి, నీటి స్థితిగతులు తెలుసుకోవడంతో కొంత ఆశలు చిగురించాయి. జలాశయం ఏర్పాటుకు సుమారుగా రూ. 650 నుంచి రూ. 700 కోట్లు వరకు ప్రతిపదనలు ప్రభుత్వానికి పంపే ఆలోచనలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ వల్ల సుమారుగా నాలుగు నియోజకవర్గాలకు తాగు, సాగు నీరు అందుతుంది.

◆ వేదవతి నదిలో ఏటా ఆరేడు నెలలు వరకు నీటి ప్రవాహం ఉంటుంది. ప్రవాహించే నీటిని మనం వినియోగించుకుండానే వృథాగా అవుతోంది. సద్వినియోగం చేసుకుంటే జిల్లా చాలా వరకు సస్యశామలం అవుతుంది. ఇందుకు హాలహర్వి మండలం బిలేహాల్ గ్రామంలో చెరువులో 4టీఎంసీలు వరకు నీటిని నిల్వ చేసేందుకు ప్రతిపాదించారు. అలాగే ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో 4.25 టీఎంసీలు సైతం నీటిని నిల్వ చేసేందుకు స్థలం కూడా పరిశీలించారు.




ప్రవహిస్తున్న వేదవతి నది



నదిని పరిశీలిస్తున్న సీఈ (పాతచిత్రం)

స్పందిస్తే మేలు

-గిడ్డయ్య, బిలేహాల్



మా గ్రామంలో ఉన్న చెరువుకు గండి పడి మూడు, నాలుగేళ్లవుతోంది. గండిని పూడ్చాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా సాగునీరు అందడంలేదు. తాజాగా గూళ్యంలోని వేదవతి నదిపై జలాశయం ఏర్పాటుకు కొంత వరకు అధికారులు సుముఖత చూపుతుండటం వల్ల చెరువుకు మహర్దశ పట్టనుంది. దీనికి ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



చలిమంట కాచుకుంటున్న వసతి గృహ విద్యార్థులు

చలి 'మంట' పుట్టిస్తోంది

చలి తీవ్రత రోజురోజుకీ ఎక్కువవుతోంది. సాయంత్రం 6 గంటల నుంచే చలి ప్రారంభమవుతుండటంతో ప్రజలు పనులను త్వరగా ముగించేస్తున్నారు. ఇదే విధంగా ఉదయం 7 గంటల వరకు మంచుతో పాటు చలి ఉంటుండటంతో చలి మంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు. ఆలూరులోని సమీకృత బాలుర వసతి గృహ విద్యార్థులు శనివారం ఉదయం పుల్లలు, గడ్డి తీసుకొచ్చి చలిమంటలను వేసుకోవడం కన్పించింది. ఇలాంటి దృశ్యాలు నిత్యం పల్లెలతో మొదలుకొని పట్టణాల్లో సైతం కన్పిస్తున్నాయి.

-న్యూస్‌టుడే, ఆలూరు

నిండుగా జలం.. సాగుకు బలం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీరు-చెట్టు కార్యక్రమం మండలంలో సత్ఫలితాలను ఇస్తోంది. మండలంలోని ఎల్లార్తి, నెరణికి, హెబ్బటం గ్రామాల పరిధిలో ఉన్న చెరువుల్లో నీరు-చెట్టు కార్యక్రమం కింద పూడిక తీయించారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు ఈ చెరువులు జలకళ సంతరించుకున్నాయి. ఎన్నో ఏళ్లుగా పూర్తిగా నిండని చెరువులు సైతం పూడిక తీత తర్వాత నిండటం గమనార్హం. ప్రత్యేకించి చెరువులకు నీటిని అందించే వంకల్లో పూడిక తొలగించడంతో వల్ల వాటిలోకి నీటి చేరిక పెరగడం ప్రస్తావనార్హం. దీంతో చెరువులపైనే ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్న రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

-న్యూస్‌టుడే, నెరణికితండా(హొళగుంద)



నీటితో కళకళలాడుతున్న నెరణికి చెరువు



క్రీడాసామగ్రిని అందిస్తున్న సర్పంచి సురేష్‌రెడ్డి

ప్రతిభకు ప్రోత్సాహం

చిప్పగిరి, న్యూస్‌టుడే : స్థానిక జూనియర్ కళాశాలకు చెందిన క్రీడాకారులకు చిప్పగిరి గ్రామ సర్పంచి సురేష్ రెడ్డి, బెల్డోణ పెట్రోల్ బంక్ యాజమాని వెంకటరాముడు బాల్‌బ్యాడ్మింటన్ కిట్లను శనివారం పంపిణీ చేశారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపుతుండటంతో క్రీడాసామగ్రిని అందించినట్లు తెలిపారు. 10 మంది క్రీడాకారులకు క్రీడ సామగ్రి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు బాగా రాణించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వెళ్లిన ఎంతో మంది క్రీడాకారులు క్రీడల్లో రాణిస్తున్నారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బెల్డోణ ఆనంద్, లోకన్న, రాజన్న పాల్గొన్నారు.

80085 13479
80081 43687
80085 35372
79950 02793
1800-425-8888
ప్రతి రోజు ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

ఆలూరు

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

మృతికి సంతాపం

ఆలూరు, న్యూస్‌టుడే : ఆలూరుకు చెందిన విశ్రాంత ఎంపీడీవో, కాస్మోపాలిటిన్ క్లబ్ సభ్యుడు ఎంవీ నాగేశ్వరరావు మృతికి పలువురు సంతాపం తెలిపారు. ఈయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈక్రమంలో కోలుకోలేక శనివారం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఈయన మృతి చెందడం విచారకరమని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గోవిందప్ప, వీరభద్రగౌడ్, ఖలందర్, దేవేంద్రప్ప, శ్రీనివాసులు, రామ కృష్ణ తదితరులు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం,
నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి
Cell: 80087 09793

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం

తెదేపా జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు


ఆస్పరి: మాట్లాడుతున్న జిల్లా తెదేపా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు

ఆస్పరి, న్యూస్‌టుడే : బడుగు, బలహీన వర్గాల నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెదేపా జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని కారుమంచి గ్రామంలో జన్మభూమి-మా ఊరు ఐదో విడత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, షాలివాహన రాష్ట్ర ఫెడరేషన్ ఛైర్మన్ తుగ్గలి నాగేంద్ర, ఆలూరు తెదేపా బాధ్యుడు వీరభద్రగౌడ్, ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ డైరెక్టర్ ప్రభాకర్ హాజరయ్యారు. గ్రామసభను వెంకమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషనుకార్డులు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. చంద్రన్న బీమా పథకం నిరుపేదల ఇళ్లలో వెలుగును నింపిందన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర వల్ల ఒరిగేదేమీ లేదన్నారు. అర్హులైన వారికి పథకాలు అందకపోతే నిలదీయడం కోసమే చంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. అనంతరం లబ్ధిదారులకు కొత్త పింఛన్లు, రేషనుకార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు బొజ్జమ్మ, ఎంపీపీ రత్నమ్మ, సాగునీటి సంఘం ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, డైరెక్టర్ కృష్ణాయాదవ్, తహసీల్దారు సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో సలీం బాషా, మండల విద్యాధికారి లక్ష్మణరావు, నాయకులు మల్లికార్జునరెడ్డి, నర్సిరెడ్డి, ఆత్మానంద, శేషిరెడ్డి, ఎస్. తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కమ్మరచేడు, మూసానపల్లె (ఆలూరు), న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు రాంభీంనాయుడు అన్నారు. ఆలూరు మండలం కమ్మరచేడు, మూసానపల్లె గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కమ్మరచేడులో ఎంపీడీవో, మూసానపల్లెలో తహసీల్దారుతో కూడిన రెండు బృందాలు సమావేశం జరిపారు. ప్రత్యేక అధికారి రాజశేఖర్, ఎంపీడీవో విజభాస్కర్, తహసీల్దారు సూర్యనారాయణ ప్రసాద్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోగిలతోట, సమ్మతగేరి (హొళగుంద), న్యూస్‌టుడే : ప్రజల సమస్యల పరిష్కారమే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తహసీల్దారు సతీష్, మండల ప్రత్యేకాధికారి లక్ష్మీప్రసాద్, ఎంపీడీవో మేరీ అన్నారు. మండలంలోని కోగిలతోట, సమ్మతగేరి గ్రామాల్లో శనివారం గ్రామసభలను నిర్వహించారు. సర్పంచి లక్ష్మీకాంత్, ఆయా శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు వద్దకే అధికారులు

బేవినహాల్, సాకిబండ(హాలహర్వి), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలు ఎలాంటి సమస్యలతో ఇబ్బందులు పడకుండా ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం చేపడుతోందని మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలో బేవినహాల్, సాకిబండ గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం నూతన రేషన్‌కార్డులు అందించారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ సుధకర్, ఎంపీడీవో అక్బర్‌సాహెబ్; తహసీల్దార్, హుసేన్‌సాహెబ్ వివిధ మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

అధికారుల డుమ్మా

● జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి ఎంపీఈవోలను నియమించారు. వీరు కార్యక్రమం ప్రారంభం నుంచి పాల్గొనడం లేదు. ఇందులో ఇద్దరు, ముగ్గురు ఎంపీఈవోలు పింఛన్లు పంపిణీ చేసేందుకు వెళుతున్నారు. మరికొందరు గ్రామంలో ఉన్న జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అయితే మధ్యాహ్నం నుంచి జరిగే కార్యక్రమంలో మాత్రం పాల్గొనడం లేదు. దీన్ని అధికారులు సైతం పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గుమ్మనూరు, ఖాజీపురం (చిప్పగిరి), న్యూస్‌టుడే: మండలంలో 246 మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు ప్రత్యేక అధికారి రామచంద్రారెడ్డి, తహసీల్దారు వలిబాషా అన్నారు. మండలంలోని గుమ్మనూరు, ఖాజీపురం గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు శనివారం నిర్వహించారు. మండల అధికారి అల్లాబకాష్, మండల విద్యాధికారి నారాయణస్వామి, తెదేపా మహిళ మండలి జిల్లా ఉపాధ్యక్షురాలు ఖాజీపురం నాగేంద్రమ్మ, సర్పంచులు వలిశక్క, మంగమ్మ పాల్గొన్నారు.


హాలహర్వి: రేషన్‌కార్డు అందిస్తున్న అధికారులు

నగరూరులో క్రికెట్ టోర్నీ

నగరూరు (ఆస్పరి), న్యూస్‌టుడే : నగరూరు గ్రామంలో హజ్రత్ బాబా సాహెబ్ వలి ఉరుసు సందర్భంగా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నవీన్, రాఘవేంద్ర, పరశురాం, శేషాద్రి, నాగేంద్ర తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ విజేతలకు రూ. 11,111, రూ. 5,555 వరుసగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు 9వ తేదీలోగా తమ జట్లను నమోదు చేసుకోవాలన్నారు. 10వ తేదీ నుంచి పోటీలు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.


కాలమానిని, దైనందినిని ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

ఆస్పరి, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేయాలని ఎస్టీయూ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు నాగేంద్రప్ప అన్నారు. శనివారం స్థానిక ప్రధాన పాఠశాలలో ఎస్టీయూ కాలమానిని, దైనందిని ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌బీఐ మేనేజరు లక్ష్మణబాబు పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి తమ వంతుగా కృషి చేస్తున్నామని వారు అన్నారు. మండల ఎస్టీయూ అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి కాంతారావు, నాయకులు తిమ్మప్ప, కాశీవిశ్వనాథ్, ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీపతి, బసవరాజు పాల్గొన్నారు.


అరికెరలో పిరమిడ్ విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

ప్రమాద బాధితుల కష్టాలు పట్టవా?

హొళగుంద, న్యూస్‌టుడే : బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నెరణికితండా మజరా కొత్తపేట గ్రామానికి చెందిన వలస కూలీల కుటుంబాలకు వెంటనే రూ. 10 లక్షల పరిహారం, గాయపడిన వారికి రూ. 5 లక్షలు అందజేయాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు ఎస్. కె. గిరి, గ్రామస్థులు శనివారం డిమాండు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే గ్రామానికి చెందిన 8 మంది ప్రమాదంలో చనిపోయినా.. ప్రభుత్వ అధికారులు ఎవరూ ఇప్పటి వరకు గ్రామానికి రాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాల కష్టాలను దృష్టిలో పెట్టుకుని వెంటనే ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఆయనతో పాటు గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యుడు భీమన్న, సాదన్న, గాదిలింగ, వెంకటేష్, గోవింద, గ్రామస్థులు ఉన్నారు.


కొత్తపేట గ్రామంలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు, గ్రామస్థులు

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

ఆలూరు, న్యూస్‌టుడే : చిన్నహోతూరు సమీపంలో వాహనం బోల్తాపడి మృతి చెందిన వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్త తెర్నేకల్లు వెంకప్ప కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హొళగుంద మండలం కొత్తపేటకు చెందిన 8 మంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదం జరిగి మృతి చెందారని వివరించారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు లేకపోవడంతోనే వారు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం వచ్చిందని వాపోయారు. మృతి చెందిన కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందించాలని డిమాండు చేశారు. ఇలా ఉండగా జనసేన పార్టీ తరపున మృతి చెందిన నారాయణప్ప కుమారుడి చదువు నిమిత్తం రూ.5 వేలను అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఒప్పంద కార్మికులపై సర్కారు నిర్లక్ష్యం

ఆలూరు, న్యూస్‌టుడే : ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న విద్యుత్తు ఒప్పంద కార్మికులను ప్రభుత్వం విస్మరిస్తోందని ఐక్య వేదిక జిల్లా నాయకులు సత్యనారాయణ అన్నారు. స్థానిక విద్యుత్తు కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. విద్యుత్తు సంస్థలో ఒప్పంద పద్ధతిన పని చేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించాలని ఆందోళనలు చేపడుతున్నా ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని వాపోయారు. ఏ సంస్థలో అయినా ఒప్పంద కార్మికుడు చేసే పనికి సమాన వేతనం ఇవ్వాలని కోర్టు తీర్పు ఇచ్చినా అమలు చేయడం లేదని చెప్పారు. విద్యుత్తు సంస్థలో పని చేస్తున్న కార్మికులకు తమిళనాడులో మాదిరిగా వయస్సు, విద్యార్హత నిమిత్తం లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండు చేశారు. ఇదే విధంగా ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.20 లక్షల బీమా, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 9న కర్నూలు విద్యుత్తు భవనం వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఉచ్చారెడ్డి, మాబుసాహెబ్, నాగరాజు, రాజశేఖర్, ఘని, జయరాములు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విద్యుత్తు ఒప్పంద కార్మికుల ఐక్య వేదిక జిల్లా నాయకుడు సత్యనారాయణ

చదువుతోనే ఉన్నత శిఖరాలు

ఆలూరు, న్యూస్‌టుడే : చదువుతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రధానాచార్యులు విజయభాస్కర్, సీనియర్ అధ్యాపకులు సత్యనారాయణరావు, అరికెర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరాస్వామి పిలుపునిచ్చారు. జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలూరు పాలిటెక్నిక్ కళాశాల, అరికెర ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అరికెర ఉన్నత పాఠశాల విద్యార్థులు చేసిన పిరమిడ్ విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

సీపీఐ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా భూపేష్, బాషా

ఆలూరు, న్యూస్‌టుడే : ఆలూరు సీపీఐ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా భూపేష్, బాషా ఎన్నికయ్యారు. ఆస్పరిలో గురువారం జరిగిన జిల్లా మహాసభల్లో తమను అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నుకున్నట్లు శనివారం వారు తెలిపారు. జిల్లాలోనే అత్యంత వెనుకబడిన ఆలూరు మండలంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై నిరంత పోరాటాలు చేసి పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని వివరించారు. ప్రధానంగా మండలంలో ప్రజలు తాగు నీటికి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మంది పాలకులు మారినా నీటి సమస్యను మాత్రం తీర్చలేకపోతున్నారని వాపోయారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా భూపేష్, బాషాను ఎన్నుకోవడం హర్షణీయమని పట్టణ అధ్యక్షుడు రాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు బాబు, సుంకన్న, ఏఐటీయూసీ నాయకులు నాగరాజు, వీరేష్ తదితరులు అన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

బనగానపల్లి

కూరగాయల ధరలు (కిలో..రూల్లో) (నిన్నటివి)

బనగానపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే : టమోటా : 08, మిర్చి : 34, ఆలు : 20, బీర : 50, బెండ : 45, మట్టికాయలు : 45, వంకాయలు : 30, క్యాబేజి : 35, క్యారెట్ : 50, కాకర : 44, దొండ : 35, బీట్రూట్ : 55, అల్లం : 60, బీన్స్ : 60, ఉల్లి : 50, చిక్కుడు : 45, క్యాలీఫ్లవర్ : 36, దోసకాయ : 32.

తెరపై ఈనాడు

బనగానపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: కోవెలకుంట్ల : ఏవీఆర్ : మళ్లీరావా, **ఎస్ఎల్‌వీటీ :** ప్రేమిక, **పాండురంగ :** ఎంసీఏ.

బనగానపల్లి : శివరామ్ : మళ్లీరావా, **జీఎం :** ఎంసీఏ.

మాంసం ధరలు (కిలో..రూల్లో) : పొట్టేలు మాంసం : 460, కోడిమాంసం : 140, కోడిగుడ్లు (డజన్) : 56.

(Dwaraka) https://t.me/telugudailynews


పంపిణీకి నోచుకోని చంద్రన్న కానుకలు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే : కోవెలకుంట్ల మండలంలో సంక్రాంతి చంద్రన్న కానుకలు ఇంకా పూర్తి స్థాయిలో పంపిణీ కాలేదు. జిల్లా పౌర సరఫరా శాఖ నుంచి కోవెలకుంట్ల పరిధిలోని 44 వేల కార్డులకు కానుకలను సివిల్ సప్లయ్ గోదాముకు ఈనెల ఒకటో తేదీన సరఫరా చేశారు. వీటిని వెంటనే చౌక దుకాణాలకు తరలించాల్సి ఉంది. ఇందులో బెల్లం ముద్దగా మారిపోవడంతో పాటు గోధుమపిండి ప్యాకెట్లపై ఉన్న వినియోగం గడువు పూర్తి అయిన పొట్లాలు సరఫరా అయ్యాయి. వీటిని స్థానిక అధికారులు గోప్యంగా ఉంచారు. దెబ్బతిన్న సరకులను పక్కన ఉంచి మిగిలిన వాటిని కొన్ని చౌక దుకాణాలకు అందించారు. కోవెలకుంట్లలోని 8 చౌక దుకాణాలకు మండలంలోని సౌదరదిన్నె, అమడాల గ్రామాలకు ఇంకా సరకులు చేరలేదు. ఈ విషయమై గోదాము అధికారి సోమశేఖర్ రెడ్డిని వివరణ కోరగా.. సరఫరా అయిన బెల్లం ముద్దగా మారడంతో పంపిణీ కష్టంగా మారిందన్నారు. జిల్లాలో పంపిణీ కాగా మిగిలిన సరకులు ఎక్కడ ఉన్నాయో గుర్తించి వాటిని తెప్పించి రెండు రోజుల్లో పంపిణీ పూర్తి చేస్తామన్నారు.

వేధిస్తున్న సర్వర్ సమస్య

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే : కోవెలకుంట్లలో చౌక దుకాణాల డీలర్లను సర్వర్ సమస్యలు వేధిస్తున్నాయి. వేలిముద్రలు వేస్తేనే బియ్యం పంపిణీ చేయాల్సి రావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈనెల ఒకటి నుంచి సరకులు అందజేయాల్సి ఉండగా సర్వర్ సమస్యతో పంపిణీలో జాప్యం నెలకొంటుంది. ఒకటవ తేదీనే 90 శాతం కార్డు దారులకు రేషన్ పంపిణీ చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే 6వ తేదీ దాటినా 50 శాతం దాటలేదని డీలరు సుబ్బారెడ్డి శనివారం న్యూస్‌టుడేతో వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు



మిరపను పరిశీలిస్తున్న ప్రతినిధులు

పేరుసోముల (సంజామల), న్యూస్‌టుడే : సేంద్రియ ఎరువులతో సాగు చేసిన పంటలు అధిక దిగుబడులు వస్తున్నాయని గ్లేజ్ ట్రేడింగ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ప్రతినిధి దుర్గారెడ్డి అన్నారు. పేరుసోముల గ్రామంలోని మిరప పంటను శనివారం సంస్థ ప్రతినిధులు పరిశీలించి రైతులతో సాగుపై చర్చించారు. ఈ సందర్భంగా రైతు గయిని ఓబులేసు తెలిపిన వివరాల మేరకు... 2.50 ఎకరాల్లో సాగు చేసిన మిరపలో ఏటా 50 నుంచి 60 బస్తాల వరకు పొటాష్ వాడటం వల్ల పెట్టుబడి ఎకరాకు రూ.60 వేలు కాగా ఇతర పెట్టుబడి కింద రూ.లక్ష పైబడే వచ్చేదన్నారు. ఈ ఏడాది సేంద్రియ ఎరువులతో పాటు సుడోమోనాస్, ట్రైకోడర్మా మందులను 4 లీటర్లు పిచికారి చేసి 50 కిలోల యూరియా మాత్రమే వాడినట్లు వివరించారు. 2.50 ఎకరాకు పెట్టుబడి రూ.50 వేలకు మించలేదన్నారు. చీడపీడల బెడద సైతం లేదన్నారు. మంచి దిగుబడి చేతికందే పరిస్థితి కన్పిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.

ఘనంగా త్యాగరాజు జయంతి

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే : కొలిమిగుండ్లలో త్యాగరాజు జయంతి ఉత్సవాన్ని శనివారం నాయి బ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా త్యాగరాజు చిత్రపటానికి పూజలు చేశారు. తెదేపా జిల్లా కార్యవర్గ సభ్యుడు బెలుం వెంకట సుబ్బారెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు విజయగోపాల్, నాయకులు బొట్టు స్వామి, నాగార్జున రెడ్డి, రాము, సంఘం సభ్యులు తదితరులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం త్యాగరాజు చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి ప్రధాన వీధుల్లో గ్రామోత్సవం జరిపారు.

దీని 'బండ' పడ

◆ మరుగుదొడ్ల నిర్మాణానికి 'బండ' ◆ గుంతల తవ్వకానికి అడ్డుగా మారిన రాళ్లు ◆ ఒక అడుగు గొయ్యి పడని వైనం ◆ లబ్ధిదారులకు నిరాశ ◆ దృష్టి సారించని అధికారులు



అంకిరెడ్డి పల్లెలో ఆగిపోయిన తవ్వకం

అవుకు న్యూస్‌టుడే : ఇంటింటికీ మరుగుదొడ్డి .. ఇది ఆత్మ గౌరవానికి ప్రతీక. బహిరంగ మల విసర్జన నిర్మూలించి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఈమేరకు ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని అవగాహన కల్పిస్తుండటంతో పాటు తగిన ఆర్థిక ప్రోత్సాహం అందిస్తోంది. ఎన్ని చేసినా కొందరికి మరుగుదొడ్ల నిర్మాణం తలకు మించిన భారంగా తయారవుతోంది. మురుగు నిల్వకు వీలుగా గొయ్యి సమకూరక పోవడమే ఇందుకు ప్రధాన కారణం. అవుకు, కొలిమిగుండ్ల మండలాల్లోని కొన్ని గ్రామాలు పూర్తిగా బండపైన ఏర్పడ్డాయి. అన్ని వసతులతో ఇళ్లను నిర్మింకున్నా మరుగుదొడ్డి వద్దకు వచ్చేసరికి సమస్య ఏర్పడుతోంది. సంపన్నులైతే మందు గుండుతో బండలను పేల్చి గొయ్యి ఏర్పాటు చేసుకోవడం ద్వారా సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. సాధారణ, మధ్య తరగతి ప్రజలకు గొయ్యి సమస్యగానే కొనసాగుతోంది. ప్రస్తుతం శౌచాలయం నిర్మాణానికి ప్రభుత్వ పరంగా సాయం అందుతున్నా గుంత సమస్యతో ఆసక్తి చూపడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే స్వచ్ఛ గ్రామం కాగితాలకే పరిమితం కానుందనే అభిప్రాయం సర్వత్రా వినిపిస్తోంది. అధికారులే క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రత్యామ్నాయం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య ఇలా

అవుకు మండలంలోని కునుకుంట్ల, ఉప్పలపడు, జూనూతల, కొండమనాయునిపల్లె గ్రామాలు ఎర్ర రాతి కొండపై ఉన్నాయి. ఈ గ్రామాల పరిధిలో కనీసం ఒక్క అడుగు గొయ్యి కూడా పడని పరిస్థితి. వాస్తు రీత్యా అనువైన ప్రదేశంలో గొయ్యి ఏర్పాటు చేసుకునే అవకాశం లేకపోవడంతో మరుగుదొడ్డి వ్యవహారాన్ని మరుగున పడేశారు. ఇలాంటి పరిస్థితే కొలిమిగుండ్ల మండంలోని బెలుం, అంకిరెడ్డిపల్లె, బందార్లపల్లె, గొర్విమానిపల్లె, పెట్నికోట, తుమ్మలపెంట పరిసరాల్లో కొనసాగుతోంది.



గోతులు లేకపోవడంతో వీధుల్లోకి వస్తున్న మురుగు నీరు

అసంపూర్తిగా నిర్మాణాలు

మరుగుదొడ్డి నిర్మాణం కోసం ప్రభుత్వ పరంగా రూ.15 వేల వరకు సాయం అందుతోంది. గదిని నిర్మించడంతో పాటు నిబంధనల మేరకు కనీసం నాలుగు అడుగుల లోతు నాలుగు అడుగులు వెడల్పుతో గోతులను తవ్వాలి. సమస్యాత్మక గ్రామాల్లో ఇది కేవలం 20 శాతం ప్రజలకు కూడా సాధ్యం పడటం లేదు. గోతులు పడని కారణంగా నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి.

కొన్ని గ్రామాల వారీగా కేటాయింపులు, నిర్మాణాలు


గ్రామం	మంజూరైన మరుగుదొడ్లు	పూర్తి అయినవి
కునుకుంట్ల	130	90
జూనుతల	80	72
కొండమనాయునిపల్లె	110	60
తుమ్మలపెంట	138	48
అంకిరెడ్డిపల్లె	421	170

ఉపయోగం సగమే

ఇది ఇలా ఉండగా కొందరు మరుగుదొడ్లు నిర్మించుకున్నా వాటిని ఆ అవసరాలకు వాడటం లేదు. గ్రామం వెలుపలికి వెళ్లే అలవాటును కొనసాగిస్తున్నారు. గ్రామాల వారీగా ప్రాథమిక అంచనాల మేరకు దాదాపు సగంమంది మరుగుదొడ్లను ఇతర అవసరాలకు వాడుకుంటున్నారు.

ప్రత్యేక నిధులు ఇవ్వాలి

- నారాయణ రెడ్డి సర్పంచి కొండమనాయునిపల్లె



బండలు ఉండటంతో గోతులు ఏర్పాటు చేయడం సమస్యగానే మారింది. లబ్ధిదారులు పూర్తి స్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేసుకోలేకపోతున్నారు. ప్రభుత్వం ఇస్తున్న సాయంతో రూము నిర్మించుకున్నా..మురుగు నిల్వకు గుంత తవ్వడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బండలు పడటంతో గుంత పడటం లేదు. ఇందుకు గాను ప్రత్యేక నిధులు ఇవ్వాలి. అప్పుడే ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి సాధ్యపడుతుంది.

సమస్యాత్మక గ్రామాల వారికి వెసులబాటు

- ఖరీముల్లా ఏఈ

సమస్యాత్మక గ్రామాల్లో లబ్ధిదారులకు అధికారులు కొంత వెసులబాటు కల్పించారు. గోతులు పడని గ్రామాల్లో ఎత్తు ప్రదేశంలో నాలుగు అడుగుల లోతు ఎనిమిది అడుగులు వెడల్పుతో రాతి కట్టడాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంది. మరుగుదొడ్లు నిర్మించిన వ్యక్తులు వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలి.

శివ దీక్ష ప్రారంభం



వినాయకునికి పూజలు చేస్తున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి దంపతులు

యాగంటి (బనగానపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే : బనగానపల్లి మండల పరిధిలోని యాగంటి ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో శివమాల దీక్ష శనివారం ప్రారంభమైంది. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని మాల స్వీకరించారు. పాణ్యం మాజీ ఎమ్మెల్యే, భాజపా నేత కాటసాని రాంభూపాల్ రెడ్డి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన శివమాలధారణ స్వీకరించారు. దీక్ష 41 రోజులు ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

పల్లె కబుర్లు

బనగానపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే :

పాతపాడు : గ్రామంలో జన్మభూమి కార్యక్రమం సందర్భంగా గ్రామ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వివిధ ఆకారాల్లో ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటుకున్నారు.

నందవరం : గ్రామంలోని పలు చౌక దుకాణాల్లో శనివారం తెదేపా నాయకులు కుమార్‌రెడ్డి, గ్రామ సర్పంచి నారాయణమ్మ చంద్రన్న సంక్రాంతి కానులు పంపిణీ చేశారు.

మొక్కల సంరక్షణతో పర్యావరణ పరిరక్షణ

ఆల్వకొండ (సంజామల), న్యూస్‌టుడే : మొక్కల సంరక్షణతోనే పర్యావరణం పరిరక్షింపబడి వాతావరణంలో సమతుల్యం ఏర్పడుతుందని యాక్టివ్ ఉపాధ్యాయుడు సూర్యుడు అన్నారు. జన్మభూమిలో భాగంగా ఆల్వకొండ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం మొక్కలను నాటి వాటి సంరక్షణకు బాధ్యతలు చేపట్టడంతో పాటు విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ మొక్కలను మనం రక్షిస్తే అవి మనకు ప్రాణవాయువు అందిస్తాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వాసుదేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాల్వలో పడి వ్యక్తి మృతి

అవుకు, న్యూస్‌టుడే : కాల్వలో పడి వ్యక్తి దుర్మరణం పాలైన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. అవుకు గ్రామానికి చెందిన గొల్ల రాముడు (35) చెర్లోపల్లె సమీపంలోని గాలేరు నగరి కాల్వలో పడి మృతి చెందినట్లు ఎస్సై వెంకట్రామిరెడ్డి తెలిపారు. లోడింగ్ కార్మికుడుగా పనిచేసే రాముడు శుక్రవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లి కాల్వలో శవమై తేలినట్లు ఎస్సై వివరించారు. మృతుడు తాగుడుకు బానిస అని తాగిన మైకంలో కాల్వలో పడినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా వెల్లడైందన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నట్లు తెలిసింది. మృతదేహాన్ని బనగానపల్లి వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

పశువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఆల్వకొండ (సంజామల), న్యూస్‌టుడే : పశు వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ ఏడీ రామాంజనేయ నాయక్ తెలిపారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం ఆల్వకొండలో ఆయన మాట్లాడుతూ పశువులకు వ్యాధి లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. అనంతరం కృత్రిమ గర్భధారణ పరీక్షలు రెండింటికి, 25 దూడలకు, 65 గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు, 25 పశువులకు ప్రథమ చికిత్స, 8 పశువులకు గర్భకోశ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేసి మందులను అందజేశారు.

80085 13479
80081 43687
80085 35372
80082 39988
1800-425-8888
ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతి రోజు ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

డోన్

గ్యాస్ సమాచారం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలో గ్యాస్ సిలిండర్ల కోసం ఈ నెల 7వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు ఆదివారం పంపిణీ చేస్తున్నట్లు భారత్, హెచ్‌పీ గ్యాస్ పంపిణీదారులు రాజా విజయ్‌కుమార్, విశ్వమోహన్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

కూరగాయల ధరలు (కిలో..రూల్లో) (నిన్నటివి)

డోన్ పట్టణం, న్యూస్‌టుడే : టమోటా : 07- 08, మిర్చి : 30, ఉల్లి : 50, కాకర : 40, బెండ : 30, క్యాబేజి : 20, చిక్కుడు : 30, బీన్స్ : 30, క్యారెట్: 30, వంకాయ : 20, ముల్లంగి : 30, బీట్రూట్ : 40, సొర : 20, దోస : 20, బీర : 30, దొండ : 30, చౌళెకాయ : 30, క్యాలీఫ్లవర్ : 20, బుడమ : 20, బంగాళదుంప : 20, ఆకుకూరల కట్ట : 03.

తెరపై ఈనాడు

డోన్ : రాజా : ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి, **శ్రీరామ :** ఒక్క క్షణం, **రాఘవేంద్ర :** హలో, **శ్రీనివాస :** 2 కంట్రీస్.


ప్రధానోపాధ్యాయురాలు, డ్రాయింగ్ మాస్టర్‌తో చిత్రలేఖనం వేసిన పిల్లలు

చిత్ర లేఖనంలో నైపుణ్యాన్ని పెంపొందించాలి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే : విద్యార్థినులకు చిత్ర లేఖనంలో నైపుణ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని ప్రధానోపాధ్యాయురాలు కె.కళావతి పేర్కొన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం బాలికలకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 8, 9 తరగతులకు చెందిన వారు సాంఘిక శాస్త్రం, సామాన్య శాస్త్రం పాఠ్యాంశాల్లోనివే కాకుండా ఇతర బొమ్మలు, పుష్పాలు, వంటి పలు చిత్రాలను వేశారు. ఇందులో బహిరంగ మల విసర్జన వల్ల కలిగే అనర్థాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంతో వచ్చే ప్రయోజనాలను చిత్రాల రూపంలో ప్రదర్శించి అందరినీ మెప్పించారు. ఈ కార్యక్రమంలో చిత్రలేఖన ఉపాధ్యాయురాలు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమికి 96 దరఖాస్తులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే : పురపాలక పరిధిలోని 10, 11 వార్డుల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి పలు సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి 96 దరఖాస్తులు వచ్చినట్లు పురపాలక కమిషనర్ ఎ.వి. రమేష్‌బాబు తెలిపారు. రెండు వార్డులో పింఛన్లకు 22, మరుగుదొడ్ల నిర్మాణాలకు 9, రేషన్‌కార్డులకు 15, ఇంటి స్థలాలకు 27, పక్కా గృహాలకు 21 దరఖాస్తులలు రాగా మొత్తం మీద 96 అర్జీలు వచ్చినట్లు పేర్కొన్నారు.

ముస్లింలకు అండగా తెదేపా ప్రభుత్వం

డోన్, న్యూస్‌టుడే : ముస్లింలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ తెదేపా ప్రభుత్వం అండగా ఉంటోందని ఆ పార్టీ డోన్ నియోజకవర్గ బాధ్యుడు కేఈ ప్రతాప్ అన్నారు. శనివారం స్థానిక గుత్తి రోడ్డులోని మదరసా కాంపౌండులో డోన్ ఈద్గా, మసీదు కమిటీల ఆధ్వర్యంలో పేద ముస్లింలకు సామూహిక నిఖా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధికి కేఈ కుటుంబం ఎల్లప్పుడూ సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్సీ శమంతకమణి, ఈద్గా కమిటీ నాయకులు రియాజ్, అక్బర్‌బాషా, అల్లాబకాష్, రహింఖాన్, చాంద్‌బాషా, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ గుర్తింపునకు పోటీలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు సుమేధా ఆంగ్ల మాధ్యమం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ విజయనాగరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక పాఠశాలలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని రంగోళి ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని వివిధ ఆకారాల్లో ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటారు. విజేతలకు సంక్రాంతి రోజున బహుమతులు అందజేస్తామని కరస్పాండెంట్ చెప్పారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే : రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందిస్తున్నారని అనంతపురం ఎమ్మెల్సీ శమంతకమణి పేర్కొన్నారు. పురపాలక పరిధిలోని 10, 11 వార్డులకు సంబంధించి శనివారం స్థానిక చిగురుమానుపేటలోని చర్చి కాంపౌండ్ దగ్గర పురపాలక అధ్యక్షురాలు కోట్రికె గాయత్రీదేవి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తెదేపా నియోజకవర్గ బాధ్యులు కేఈ ప్రతాప్ మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు కల్పిస్తూ జీవనోపాధిని కల్పిస్తుందన్నారు. అనంతరం 2016 ఆగస్టు నుంచి 2017 ఏప్రిల్ వరకు సంబంధించి పొదుపు మహిళలకు రూ.68.70 లక్షల వడ్డీ మాఫీ చెక్కును మెప్మా అధికారులు విశాలాక్షి, వాసుదేవరెడ్డి ఎమ్మెల్సీ శమంతకమణి, కేఈ ప్రతాప్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే చంద్రన్న బీమా పథకం కింద బాండ్లను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ రమేష్‌బాబు, మార్కెట్ యార్డు అధ్యక్షుడు మురళీకృష్ణ గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కె. ఫణిరాజ్, కౌన్సిలర్లు నాయకులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : అర్హులైన పేద ప్రజలకు న్యాయం చేయాలన్నదే జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎంపీపీ లక్ష్మీదేవి అన్నారు. కొత్త బురుజు, కొట్రాయి గ్రామాల్లో శనివారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. అనంతరం కొట్రాయిలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను తహసీల్దారు మునికృష్ణయ్య, సర్పంచి వేణమ్మ తదితరులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ క్యాతరిన్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


రూ.68.70 లక్షల వడ్డీ మాఫీ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్సీ శమంతకమణి, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కేఈ ప్రతాప్, తదితరులు

జన్మభూమిని సద్వినియోగం చేసుకోండి

ముద్దవరం (బేతంచెర్ల), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఎంపీపీ కిట్టమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు పద్మావతి తెలిపారు. ముద్దవరం, ఎం.పెండేకల్లు గ్రామాల్లో తహసీల్దార్ అంజనాదేవి, ఎంపీడీఓ మోహన్‌కుమార్ అధ్యక్షతన శనివారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు అభివృద్ధి నివేదికలను చదివి వినిపించారు. పెండేకల్లులో బియ్యం కార్డులకు 38, ఇంటి స్థలాల కోసం 8, గృహాలు మంజూరు చేయాలని 36, ఈపాస్ పట్టాదార్ పాసు పుస్తకాలకు 11, పింఛన్లకు 10, ఉపకార వేతనాలకు 2, సెల్‌టవర్ ఏర్పాటు చేయాలని 1, విద్యుత్తు సమస్యను పరిష్కరించాలని కోరుతూ 2, సామూహిక మరుగుదొడ్డి నిర్మాణానికి ఇలా మొత్తం 119 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ తెలిపారు. ముద్దవరంలో గృహ నిర్మాణానికి 56, బియ్యం కార్డులకు 22, ఫింఛన్లకు 23, ఈపాస్ పుస్తకాలకు 5 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ చెప్పారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ అశోక్‌కుమార్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు వలశల రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా తెదేపా

బూరుగుల (ప్యాపిలి), న్యూస్‌టుడే : రైతులకు తెదేపా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా గొర్రెల పెంపకందార్ల సంఘం అధ్యక్షులు వై.నాగేశ్వరరావు యాదవ్, మాజీ ఎంపీపీ టి.శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బూరుగుల, కౌలుపల్లె, నేరేడుజర్ల గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారిణి ఉమా మహేశ్వరమ్మ, ఎంపీడీఓ అమృతరాజ్, తహసీల్దారు గోవింద్‌సింగ్ నేతృత్వంలో శనివారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకెళ్తున్నారన్నారు. అనంతరం బూరుగుల గ్రామంలో రైతు రథం కింద రాయితీపై రైతుకు ట్రాక్టర్‌ను అందించారు. వ్యవసాయాధికారి అల్లీపీర మాట్లాడుతూ మండలంలో రైతు రథం కింద 19 మందికి ట్రాక్టర్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జన్మభూమి సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరంలో వైద్యాధికారి మాధవీ పశువులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు నేరేడుజర్ల వెంకటేష్, జి.రామ్మోహన్, గ్రామ నాయకులు చిన్నికృష్ణ, వెంకట్రాముడు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


కొట్రాయిలో చంద్రన్న సంక్రాంతి కానుకలు అందిస్తున్న తహసీల్దారు, తదితరులు


బియ్యం కార్డులను అందిస్తున్న ఎంపీపీ కిట్టమ్మ, జడ్పీటీసీ పద్మావతి


రైతుకు ట్రాక్టర్ అందిస్తున్న నాయకులు, అధికారులు

గ్రామాభివృద్ధికి సహకారం

బుగ్గానిపల్లె (బేతంచెర్ల), న్యూస్‌టుడే : గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెదేపా మండల బాధ్యుడు బుగ్గన సంజీవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామంలో ప్రజల సౌకర్యార్థం బుగ్గన మురళీధర్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన మొదటి వర్ధంతిని పురస్కరించుకొని బుగ్గన సంజీవ రెడ్డి సొంత నిధులు రూ.6 లక్షలతో శుద్ధజల కేంద్రాన్ని నిర్మించారు. దీనిని శనివారం సాయంత్రం మురళీధర్ రెడ్డి భార్య బుగ్గన రాధమ్మ, సంజీవరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో తెదేపా అధికార ప్రతినిధి పోలూరు భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు గౌరి వెంకట్రామిరెడ్డి, మండల కన్వీనర్ అశోక్ కుమార్, మహిళా అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తెదేపా మండల బాధ్యుడు బుగ్గన సంజీవరెడ్డి

మట్కా, పేకాటపై ఉక్కుపాదం మోపుతాం

బేతంచెర్ల, న్యూస్‌టుడే : మండలంలో మట్కా, పేకాట, నాటుసారా తయారీ చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఎస్సై తిరుపాల్ హెచ్చరించారు. బేతంచెర్ల గ్రామంలోని కొత్త బస్టాండులో ఓ నిర్వాహకుడు మట్కా రాస్తున్నట్లు సమాచారం అందటంతో ఏఎస్సై భాస్కర్, సిబ్బంది యశోధ, తిరమలేష్, జనార్దన్ రాజుతో కలిసి ఎస్సై దాడులు నిర్వహించారు. కైప మురళీధర్ రెడ్డి మట్కా రాస్తుండగా అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ. 63,400 నగదు, చీటీలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై తిరుపాల్

(Dwaraka) https://t.me/telugudailynews

ఈనాడు దినపత్రిక/అన్నదాత మాసపత్రిక కావలసిన వారు సంప్రదించాల్సిన ఫోన్ నెం. 80085 13479 80081 43687
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు 80085 35372 80086 44430
1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతి రోజు ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు

డోన్

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

నేటి తాగునీటి సరఫరా ప్రాంతాలు

డోన్, న్యూస్‌టుడే : పట్టణ పరిధిలో ఆదివారం పాతపేట, కొండపేట, కొత్తపేట, చిగురుమాన్‌పేట, సుందర్‌సింగ్ కాలనీలో కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా చేయనున్నారు. తారకరామనగర్‌లోని 17వ వార్డు ప్రాంతాల్లో నీటి సరఫరా చేయనున్నట్లు పురపాలక అధికారులు శనివారం తెలిపారు.

డోన్ రైల్వే స్టేషన్ తనిఖీ

డోన్, న్యూస్‌టుడే : డోన్ రైల్వే స్టేషన్‌ను గుంతకల్లు డివిజన్ రైల్వే మేనేజర్ ప్రతాప్‌సింగ్ శనివారం తనిఖీ చేశారు. ఈనెల 18న రైల్వే జనరల్ మేనేజర్ తనిఖీ నిమిత్తం డోన్‌కు వస్తున్నారు. దీంతో ఈ రైల్వే పరిధిలో జరుగుతున్న పలు పనులను డీఆర్‌ఎం పరిశీలించారు. ప్రత్యేక రైలులో డోన్‌కు వచ్చిన ఆయన స్టేషన్‌లో దిగి కొద్దిసేపు ఉన్నారు. రైల్వే గేట్లు మూసివేయడం వలన ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని, గేట్లు మూయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు పట్టణ ప్రజలు ఆయనకు వినతిపత్రం అందించారు. వెంటనే ఆయన మళ్లీ రైలులో జీఎం తనిఖీ చేసే మార్గంలో పనులు చూసుకుంటూ వెళ్లారు. ఈయన వెంట డోన్ స్టేషన్ మేనేజర్ నాగేశ్వరరావు, సిబ్బంది బషీర్‌నాయక్, డివిజన్ స్థాయి అధికారులు ఉన్నారు.



రైల్వేస్టేషన్‌లో గుంతకల్లు డీఆర్‌ఎం ప్రతాప్‌సింగ్, తదితరులు



విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న రోటరీ సభ్యులు

పేద విద్యార్థులను ప్రోత్సహించాలి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే : పేద విద్యార్థులు విద్యాభ్యాసంలో ప్రతిభను చాటుతున్నా.. వారికి తగిన ప్రోత్సాహం లేక వెనుకబడుతున్నారని, రోటరీ క్లబ్ అధ్యక్షుడు సత్యసేనా రెడ్డి పేర్కొన్నారు. అటువంటి విద్యార్థులకు ప్రోత్సాహం అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గుత్తి రోడ్డులో ఉన్న ఎస్సీ కళాశాలల బాలుర వసతిగృహంలో సంరక్షకుడు వెంకటేశ్వర్లు అధ్యక్షతన రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పారిశ్రామికవేత్త గంగిరెడ్డి ఆర్థిక సాయంతో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి రాజయ్య గౌడ్, మాజీ అధ్యక్షులు పీవీ రంగయ్య, ఎస్ఎండీ రఫి, ఎస్వీ సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే భవిష్యత్తు

పెద్దపాయికొట్టాల (ప్యాపిలి), న్యూస్‌టుడే : చదువుతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని హుసేనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జ్ఞాన ప్రసురాంబ అన్నారు. శనివారం మండలంలోని పెద్దపాయికొట్టాల గ్రామంలో ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో ఒకటి నుంచి పది వరకు చదువుతున్న విద్యార్థులకు రాత పుస్తకాలను, బ్యాగులు, పెన్నుల అందించారు. సర్పంచి లక్ష్మమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గోపాల్, రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థుల ఉన్నతికి సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లారెడ్డి, ఆర్డీటీ ప్రతినిధులు ఆర్.శ్రీనివాసులు, కె.రాజయ్య, మాధవయ్య, కె.శివాజి, కె.కుమార్, ఆదిలక్ష్మమ్మ, పద్మావతి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ చేసే వరకు ఉద్యమం

గోర్లగుట్ట (బేతంచెర్ల), న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసే వరకు తీవ్ర స్థాయిలో ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జెల్లా శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం గోర్లగుట్ట గ్రామంలోని ఎస్సీ కాలనీలో గ్రామ స్థాయి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ బిల్లుపై తీర్మానం చేసి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగేంద్రుడు, ఉపాధ్యక్షులుగా రాముడు, ప్రధాన కార్యదర్శిగా ఓగుల రాముడు, మరికొంత మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు గిడ్డయ్య, సుందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడితో అధిక దిగుబడులు

హెచ్‌కొట్టాల (బేతంచెర్ల), న్యూస్‌టుడే : పంట మార్పిడితో అధిక దిగుబడులు సాధించవచ్చునని నంద్యాల వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ జయలక్ష్మి, సీనియర్ శాస్త్రవేత్త ధనలక్ష్మి అన్నారు. శనివారం మండల పరిధిలోని హెచ్‌కొట్టాల గ్రామంలో ఈ సంవత్సరం రబీలో సాగు చేసిన నంద్యాల శనగ-1, ఎన్‌బీఈజీ-49 రకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కొత్త వంగడాలను సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలన్నారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలన్నారు. దీని వల్ల పెట్టుబడులు కూడా తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త కామాక్షి, బాలరాజు, భవంతి శ్రీను, రైతులు రామయ్య, జగదీష్, రఘుకులోత్తమరావు తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌కొట్టాల గ్రామంలో శనగ పంటను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

8న ఉపముఖ్య మంత్రి కేఈ కృష్ణమూర్తి రాక

కృష్ణగిరి, న్యూస్‌టుడే: కృష్ణగిరి మండలానికి ఈ నెల 8వ తేదీ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి వస్తున్నట్లు ఎంపీడీవో మురళీ మోహనమూర్తి తెలిపారు. మండల పరిధిలోని కోయిలకొండ, చిట్యాల గ్రామాల్లో జరిగే జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొంటారన్నారు.

శీతలగిడ్డంగి...ఉపయోగం ఏదండి?



డోన్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన శీతలగోదాం

డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : డోన్ వ్యవసాయ మార్కెట్‌లో రూ.40 లక్షలతో శీతల గోదాము ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో పండించే పండ్లను ఎలాంటి రసాయన మందులతో అవసరం లేకుండా ఇందులో మాగబెట్టి ప్రజలకు నాణ్యమైనవి అందించాలన్న ఉద్దేశంతో అధికారులు దీనిని నెలకొల్పారు. అయితే కర్షకులు ఉపయోగించుకోవడం లేదు. ఇప్పటికైనా గోదాము ఉపయోగించుకుంటే ప్రజలకు నాణ్యమైన పండ్లను అందించిన వారవుతారు. దీంతో ఇటు రైతులకు, అటు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ముురుగు తొలగించండి

కన్నపకుంట (డోన్), న్యూస్‌టుడే : కన్నపకుంట ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న మురుగు కుంటతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమల వ్యాప్తితో పాటు దుర్వాసనతో అల్లాడుతున్నారు. ప్రధానంగా మధ్యాహ్న భోజనం సమయంలో అవస్థలు పడుతున్నారు. పంచాయతీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో శనివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివన్న మరికొంత మంది విద్యార్థులు గ్రామానికి వెళ్లి సమస్యను పరిశీలించారు. అనంతరం వారు మండల కేంద్రానికి చేరుకొని మురుగు సమస్యను పరిష్కరించాలని ఎంఈవో కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందించారు.

నివేదన



పాఠశాల వద్ద నిలిచిన మురుగు

శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం, స్వదేశీ, విదేశయానం, నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి
సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా?
అతితక్కువ ధరలో ప్రకటనల కోసం ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
Cell: 80087 09793

నాటు సారా విక్రేత అరెస్ట్

డోన్, న్యూస్‌టుడే : డోన్ మండల పరిధిలోని ఆవులదొడ్డి సమీపంలో నాటు సారా తరలిస్తున్న వ్యక్తిపై ఎక్సైజ్ సిబ్బంది శనివారం దాడి చేశారు. వెల్దుర్తి మండలం ఎల్.బండ తండాకు చెందిన కృష్ణానాయక్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని నుంచి 25 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై సోమశేఖర్ తెలిపారు. అతని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామన్నారు. అలాగే యర్రగుంట్ల గ్రామంలో ఉన్న సారా బట్టీలపై దాడులు చేసి బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మధుసూదన్ రెడ్డి, ప్రకాష్, ఇజ్రాయిల్, ఇందు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కుమార్తె అదృశ్యంపై తల్లి ఫిర్యాదు

ఓబులదేవరపల్లె (ప్యాపిలి), న్యూస్‌టుడే : తన కుమార్తె కనిపించడం లేదంటూ ఓ తల్లి ప్యాపిలి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వివరాల మేరకు.. మండలంలోని ఓబులదేవరపల్లెకి చెందిన దివంగత ఎల్లగౌడ్ కుమార్తె వాణి ఈనెల 4వ తేదీ నుంచి కన్పించడం లేదు. దీంతో ఆమె తల్లి రంగమ్మ శనివారం తమకు ఫిర్యాదు చేసినట్లు ఏఎస్సై పుల్లన్న నాయక్ తెలిపారు. కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

సృజనాత్మకతను పెంచేందుకు పోటీలు

ప్యాపిలి, న్యూస్‌టుడే : సృజనాత్మకతను, కళానైపుణ్యాన్ని వెలికి తీసి ప్రోత్సహించేందుకే ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆర్య వైశ్య మహిళా సంఘం నాయకురాళ్లు తెలిపారు. శనివారం స్థానిక కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో సంతూర్ సబ్బుల సంస్థ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి మూడు బహుమతులు వరుసగా సి.తనూష, బి.ఉషా, ఎ.శ్రీదేవికి దక్కాయి. న్యాయ నిర్ణేతలుగా సంఘం అధ్యక్షురాలు జి.రాధ, భాగ్యలక్ష్మి, ఆర్.రేణుక వ్యవహరించారు. అనంతరం విజేతలకు నిర్వాహకులు బహుమతులను అందించారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

డోన్, న్యూస్‌టుడే : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని ఎన్జీవో సంఘం డోన్ నియోజకవర్గ అధ్యక్షుడు కృష్ణమోహన్ డిమాండు చేశారు. శనివారం జరిగిన పలు జన్మభూమి సభల్లో సీపీఎస్ రద్దు చేయాలని వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పింఛను విధానంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందన్నారు. సీపీఎస్ రద్దును కోరుతూ ఈనెల 9న తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నామన్నారు.

రాజేష్ మృతి బాధాకరం

గార్లదిన్నె (ప్యాపిలి), న్యూస్‌టుడే : కారు దగ్ధమై బయటికి రాలేక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన గార్లదిన్నె ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాజేష్ మృతి బాధాకరమని కర్నూలు, నంద్యాల రీజనల్ మేనేజర్లు రామసుబ్బారావు, శివశంకర రెడ్డి అన్నారు. శనివారం ఉదయం రాజేష్ నంద్యాల నుంచి కారులో వస్తున్నారు. ఈక్రమంలో బనగానపల్లి సమీపంలో దద్దణాల ప్రాజెక్టు వద్దకు రాగానే కారులో ఒక్క సారిగా పొగలు వచ్చి మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో రాజేష్ సజీవదహనమయ్యారు. సమాచారం అందుకున్న ఏపీజీబీ రీజనల్ మేనేజర్లతో పాటు రీజనల్ కార్యాలయం మేనేజర్లు జగదీశ్వర్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, కేఎస్.రావు, గార్లదిన్నె బ్యాంకు సిబ్బంది, ప్యాపిలి, హుసేనాపురం, జలదుర్గం ఏపీజీబీ మేనేజర్లు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేశారు. అలాగే హుసేనాపురం సింగిల్‌విండో అధ్యక్షులు సీమ సుధాకర్ రెడ్డి, తదితరులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పల్లె కబుర్లు

డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : జగదుర్తి గ్రామంలో ఆదివారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ క్యాతరిన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే సమావేశం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

(Dwaraka) https://t.me/telugudailynews

ఎమ్మిగనూరు

నేడు 5కే రన్ కార్యక్రమం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని 5కే రన్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు పురపాలక కమిషనర్ రఘునాథ్‌రెడ్డి శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు, క్రీడాకారులు ఇందులో పాల్గొనాలని కోరారు. కార్యక్రమాన్ని ఉదయం 6 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి పరుగు ప్రారంభమవుతుంది.

గోనెగండ్ల ఆదర్శ పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు

గాజులదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రధానాచార్యురాలు ఆశాజ్యోతి శనివారం తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరీక్ష 08-04-2018న ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు పాఠశాలను సంప్రదించాలని కోరారు.

జకాయతీ పేరిట దోపిడీ

☛ అదనంగా రూ.20 వసూలు ☛ అందరి వ్యాపారులకు ఇదే టోపీ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: జాతరలో అమ్మకానికి తెచ్చిన పశువులు, వివిధ పరికరాలు, ఇతర దుకాణాలను ఏర్పాటు చేసుకున్న వ్యక్తుల నుంచి గుత్తేదారుల రూపంలో దోపిడీ చేస్తున్నారు. వాస్తవంగా పురపాలక నిబంధనల మేరకు వసూలు చేయాల్సిన గుత్తేదార్లు ఇష్టారాజ్యంగా చేస్తున్న పట్టించుకునే నాథులే లేరు. వసూళ్లు చేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు.



జకాతీ పేపర్‌ను అతికించిన రైతు



ఎడ్ల బండ్ల వద్ద రైతులు కొనుగోలు చేసుకుంటున్న సామగ్రి

పశువుల సంతలో...

ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర జాతర అంటే పశువులను సంతకు తెచ్చి అమ్మకాలు చేస్తారు. ప్రస్తుతం పశువుల సంతను మంత్రాలయం రహదారిలో ఏర్పాటు చేశారు. నాలుగు రోజుల పాటు సంతలో పశువుల అమ్మకాలు సాగుతాయి. ఈ సంతకు తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల నుంచి ఎద్దులను అమ్మకానికి తెస్తారు. దాదాపు 1000 నుంచి 15000 పశువుల వరకు అమ్మకాలు చేస్తారు. ఒక పశువుకు పురపాలక నిబంధనల మేరకు రూ. 60 వసూలు చేసి రశీదు ఇవ్వాలి. ఇక్కడ గుత్తేదారు పశువుకు రూ. 100 వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలోని తితిదే కల్యాణ మండపం సమీపంలో ఎద్దుల బండ్లు, చక్రాలు, ఇనుపసామగ్రి, ఇతర అంగళ్లు దాదాపు 50కి పైగానే ఉన్నాయి. వీరి వద్ద నుంచి అదనంగా రూ. 40 వసూలు చేస్తున్నారని బాధితులు వాపోయారు. దాదాపు జాతరలో దందాలు రూ. లక్షల్లో వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. రోడ్డు పక్కన వేసుకునే ప్రతి ఒక్కరితో అనదంగా డబ్బు వసూలు చేస్తున్నారు. ఇలా దాదాపు రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షలకు పైగానే దండుకుంటున్నారు.



ఎమ్మిగనూరు జాతర సంతకు వచ్చిన ఎద్దులు



ఎద్దులు కొనుగోలు చేసుకుంటున్న రైతులు

పశువుకు రూ.100 ఇచ్చాను


- తిక్కయ్య, ఎమ్మిగనూరు



రెండు ఎద్దులను అమ్మేందుకు మేం తెచ్చాం. ఇక్కడ ఒకదానికి రూ. 100 తీసుకున్నారు. పశువులకు ఎలాంటి వసతులు కల్పించలేదు. మా వద్ద నుంచి డబ్బు తీసుకుంటారే తప్ప కనీసం సౌకర్యాలు మెరుగు పడలేదు. తాగునీటి వసతి లేదు. కొన్నిచోట్ల వీధి దీపాలు లేక చీకటిగా ఉంటోంది. అధికారులు తక్షణమే అదనంగా డబ్బు వసూలు చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి.

అదనంగా వసూలు చేస్తే చర్యలు

- రఘునాథ్‌రెడ్డి, కమిషనర్, ఎమ్మిగనూరు



పురపాలక సంఘంలో ఉన్న నిబంధనలకు అనుగుణంగా వసూలు చేస్తున్నారు. వాస్తవంగా ప్రతి రైతు నుంచి రూ. 60 ప్రకారం వసూలు చేయాలి. ఎక్కువ డబ్బు ఇచ్చిన బాధితులు మాకు ఫిర్యాదు చేస్తే కారకులపై చర్యలు తీసుకుంటాం. అధికారుల సూచించిన మార్గాల్లో నడవాలి.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

నందవరం, న్యూస్‌టుడే: ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా లేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు బసవరాజు పేర్కొన్నారు. శనివారం నందవరంలోని ఎమ్మార్సీ భవనంలో మండల విద్యాధికారి సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా ఎస్టీయూ



కాలమానిని ఆవిష్కరిస్తున్న నాయకులు

కాలమానిని, దైనందినిని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేసి వెంటనే నూతన పీఆర్సీ కార్యవర్గాన్ని ఏర్పాటుచేయాలని ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించరాదని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నీలకంఠం, మోహన్, రామాంజినేయులు, బసవరాజు, నరసప్ప, రత్నప్రసాద్, మహబూబ్‌బాష, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకులు

సోనామసూరి బియ్యం 30, పాతవి 42, తెల్లజొన్నలు 44, హైబ్రీడ్ జొన్నలు 25, ఎండు మిరపకాయలు 100, సజ్జలు 18, కొర్రబియ్యం 42, వేరుసెనగ నూనె(లీటరు) 115, చక్కెర 41, బెల్లం 52, ఉప్మారవ్వ 32, బాంబేరవ్వ 32, గోధుమ పిండి 41, మైదాపిండి 40, పప్పులు 108, వేరుసెనగ విత్తనాలు 75, వెల్లుల్లి 55

నియోజకవర్గ అధికారుల చరవాణి సంఖ్యలు

ఏసీబీ డీఎస్పీ :	94404 46178
ఎమ్మిగనూరు సీఐ :	91211 01146
పురపాలక కమిషనర్ :	98499 05861
ఎమ్మిగనూరు తహసీల్దార్:	98499 04177
ఎంపీడీవో :	97042 34607
వ్యవసాయ శాఖ ఏడీఏ :	88866 13944
విద్యుత్తు ఏడీఈ:	94408 13340
నీటి పారుదల శాఖ డీఈ :	98906 10409
పురపాలక డీఈ :	98499 06657
పంచాయతీ రాజ్‌డీఈ:	88861 11531
ఆర్అండ్‌బీ డీఈ :	94408 18399
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ:	91001 22590
ఎమ్మిగనూరు టౌన్ ఎస్సై :	91211 01147
గ్రామీణ ఎస్సై :	91211 01148
ట్రాఫిక్ ఎస్సై :	91211 01149
నందవరం ఎస్సై :	91211 01150

మాంసం ధరలు(కిలో రూ.ల్లో)

కోడి మాంసం(వెంకాబ్): 135 మాంసం: 480, డజన్ గుడ్లు:56

కూరగాయల ధరలు(కిలోరూ.ల్లో)

టమోటా 10, వంకాయ 16, బెండ 35, ఆలుగడ్డ 22 బీన్స్ 35 క్యారెట్ 30, దోసకాయ 35, బీర 30, బీట్‌రూట్ 35, దొండ 22 ఉల్లిగడ్డ 42, గోబీపువ్వు 40 పచ్చిమిరప 22, చౌళెకాయ 24

మైదానంగా మారిన మురుగు గుంత

గంజహళ్లి(గోనెగండ్ల, న్యూస్‌టుడే): మండలంలోని గంజహళ్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ముందు ఉన్న ముళ్లపొదలతో కూడిన మురుగుంత విద్యార్థులకు ప్రమాదకరంగా ఉండేది. మురుగు నీటి వల్ల భరించరాని దుర్వాసన వెదజల్లేది. ఉపాధిహామీ పథకం ద్వారా రూ. 7 లక్షలతో గుంతను పూడ్చివేయించినట్లు ఎంపీడీవో నాగరాజు చెప్పారు. మైదానంలో అంగన్‌వాడీ భవన నిర్మాణం చేపట్టినుట్ల పేర్కొన్నారు. మురుగు గుంతను పూడ్చివేయడం వల్ల పాఠశాల విద్యార్థులకు ఆహ్లాదకరమైన ఆటస్థలంగా మారడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



నాడు గంజహళ్లిలో మురుగు గుంత



నేడు ఉపాధి పనులతో మైదానంగా మారిన స్థలం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కోసిగి, న్యూస్‌టుడే : కోసిగికి చెందిన భూగేని శ్రీనివాసులు అనే వ్యక్తికి చెందిన గుడిసె గత కొన్ని రోజులు కిందట ప్రమాదవశాత్తు నిప్పంటుకొని కాలిపోయింది. స్పందించిన నందమూరి అభిమానులు డీలర్ నరసన్న గాలెం వీరేష్, వాల్మీకులు శనివారం బాధితుడికి రూ. 5 వేలు నగదు అందజేశారు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

బనవాసి ఫారం(ఎమ్మిగనూరు వ్యవసాయం), న్యూస్‌టుడే: బనవాసిఫారం రాగిమాన్‌దొడ్డి మలుపు వద్ద ద్విచక్ర వాహనాన్ని ఇన్నోవా వాహనం ఢీకొని బోయ నారాయణ(28), బోయ రంగన్న(26)లు తీవ్రంగా గాయపడ్డారు. ఆస్పరి మండలం బినిగేరి వారు సొంతూరని పోలీసులు తెలిపారు. ఎమ్మిగనూరు జాతరకు వచ్చి తిరిగి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఇన్నోవా వాహనం ఢీకొట్టింది. క్షతగాత్రులను చికిత్స కోసం పోలీసు భద్రత వాహనంలో కానిస్టేబులు బీఎన్ బాషా, ఆనంద్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేశారు.



ప్రమాదానికి గురైన ద్విచక్ర వాహనం





గాయడిన వ్యక్తులు



క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తూ..



ఇన్నోవా వాహనం

ఈనాడు దినపత్రిక/అన్నదాత మాసపత్రిక కావలసిన వారు సంప్రదించాల్సిన ఫోన్ నెం. 80085 13479 80081 43687
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు కార్యాలయాన్ని సంప్రదించండి లేదా ఈ నెంబర్లకు ఫోన్ చేయండి 80085 35372 79950 02793
1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతి రోజు ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

ఎమ్మిగనూరు

తెరపై ఈనాడు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మినీశివ: ఎంసీఏ, **శివప్రియ:** ఒక క్షణం, **రాఘవేంద్ర:** టూ కంట్రీస్, **అబ్బాస్:** టెన్, **లక్ష్మణ్ :** రాజాదిగ్రేట్, **శివ:** ప్రాజెక్టు జెడ్(తెలుగు), **మినీశ్రీనివాస :** హలో.., **శ్రీనివాస:** జవాన్..

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం,
విదేశీయానం, నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి
సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా?
అతితక్కువ ధరలో ప్రకటనల కోసం ఈనాడు ఏజెంటును
సంప్రదించండి లేదా వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
Cell: 80087 09793


రథం వద్ద మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు


బండ లాగుతున్న ఒంగోలు ఎద్దులు


పోటీలను తిలకించేందుకు వచ్చిన మహిళలు


మిఠాయి దుకాణాల వద్ద ప్రజలు

హరహర మహాదేవ..

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: నెల రోజుల పాటు జరిగే శ్రీనీలకంఠేశ్వర స్వామి రథం భాగంలో ప్రజలు తండోప తండాలుగా తరలివస్తున్నారు. పట్టణంలోని ప్రధాన దేవాలయంలో శ్రీ నీలకంఠేశ్వరుడిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకుంటున్నారు. చాలామంది ప్రజలు తేరు బజార్‌లోని రథం వద్ద టెంకాయ, కుంకుమార్చనలు చేస్తున్నారు. అనంతరం పట్టణంలోని తేరుబజార్‌లో వెలసిన గాజుల అంగళ్లు, బొమ్మలు, స్టీల్, పసుపు కుంకుమ, ఇతర అంగళ్లలో వివిధ వస్తువులను కొనుగోలు చేసుకుంటున్నారు. దాదాపు 300లకు పైగానే అంగళ్లు వెలిశాయి. ఈ జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. అందులో భాగంగా రోజుకు 30 వేలకుపైగానే ప్రజలు జాతరలో కొనుగోళ్లు చేస్తున్నారు. రూ.కోట్ల వ్యాపారం సాగుతోంది.

ఆకట్టుకున్న బండలాగుడు పోటీలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: శ్రీనీలకంఠేశ్వరస్వామి జాతర సందర్భంగా నిర్వహిస్తోన్న ఒంగోలు జాతి వృషభాల బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. శనివారం న్యాకేటగిరి ఎద్దుల బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. పాలపళ్ల విభాగంలో మొత్తం 23 జతల ఎద్దులు పోటీలో పాల్గొనగా కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా పల్కందోడికి చెందిన ఖాజా హుసేన్, బనగానపల్లె మండలం నందవరానికి చెందిన పీఆర్ వెంకటేశ్వరరెడ్డికి చెందిన వృషభాలు 5,100 అడుగులు లాగి రెండు మొదటి స్థానంలో నిలిచాయి. కడప జిల్లా బాలయ్యగారి పల్లెకు చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి ఎద్దులు 4,800 అడుగులు లాగి ద్వితీయ స్థానం సంపాదించాయి. కడప జిల్లా ఇసుకపల్లెకు చెందిన మామిల్లపల్లి చెన్నారెడ్డి వృషభాలు 4,550 అడుగులు, ఆదోని మండలం బైచిగేరికి చెందిన బ్రహ్మానందరెడ్డి ఎద్దులు 4,336 అడుగులు లాగి మూడు, నాలుగోస్థానాల్లో నిలిచాయి. న్యాకేటగిరి విభాగంలో మొత్తం 15 జతలు పాల్గొనగా పోటీలు జరుగుతున్నాయి. పోటీల వ్యాఖ్యాతగా వాడాల నాయుడు వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కొండయ్యచౌదరి, నిర్వాహకులు మిఠాయి నరసింహులు, రామదాసుగౌడు, హరిప్రసాద్‌రెడ్డి, ఆచారి పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో శనివారం గుడిసె దగ్ధమైన ఘటన ఎమ్మిగనూరు పట్టణంలో చోటుచేసుకుంది. ఐదో వార్డులో వీరేష్ కూలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. రాత్రి నిద్రిస్తుండగా విద్యుత్తు మీటర్ల వద్ద చిన్నగా మంటలు వ్యాపించాయి. ఒక్కసారిగా మంటలు ఎగిసి పడడంతో భయంతో కుటుంబ సభ్యులు బయటకు వచ్చారు. గుడిసెలో ఉన్న ఆహార పదార్థాలు, ఇంట్లో సామగ్రి కాలిపోయిందని బాధితుడు వాపోయారు. బజాజ్ స్కూటర్, రెండు సైకిళ్లు, బియ్యం సంచులు, ఇతర సామగ్రి కాలిపోయినట్లు బాధితుడు తెలిపారు. ఈమేరకు తమకు రూ.2 లక్షల నష్టపోయినట్లు వాపోయారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని అధికారులను వారు కోరారు. బాధితుడికి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పరామర్శించి రూ.6 వేల నగదు, 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితుడికి ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అందుకుంటామని తెలిపారు.


దగ్ధమైన ద్విచక్రవాహనాలు, సామగ్రి


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎన్జీవో సంఘం తాలుకా అధ్యక్షుడు ఈశ్వరయ్య

సీపీఎస్ రద్దు కోసం ఉద్యమాలు చేస్తాం

★ సమన్వయ కమిటీ ఏర్పాటు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దు కోసం ఉద్యమాలు చేస్తామని ఏపీఎన్జీవో సంఘం తాలుకా అధ్యక్షుడు ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని ఏపీ ఎన్జీవో కార్యాలయంలో ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహించారు.

సమావేశంలో తాలుకా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల తీవ్ర వ్యతిరేకత భావంతో ఉందన్నారు. ప్రతి పనికి అడ్డంకులు చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన వేతనాలు విషయంలో నాన్చుడి వ్యవహారం చేస్తుందని విమర్శించారు. తెదేపా ప్రభుత్వం మూడేళ్ల అధికారంలోకి వచ్చిన ఉద్యోగులకు న్యాయం చేయలేదన్నారు. ఉద్యోగుల చేత వెట్టి చాకిరి చేయిస్తున్నారని ధ్వజమెత్తారు. డీఏ విషయంలో సర్కార్ హామీ ఇచ్చి పంపిణీ చేయలేదన్నారు. వేతన స్కేల్ సవరణ విషయంలో కమిటీని ఏర్పాటు చేయలేదని ధ్వజమెత్తారు. రాబోయే రోజుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ అన్ని శాఖల ఆధ్వర్యంలో ఉద్యమాలు తీవ్రం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పింఛన్ల సాధన సమితిని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా ఈశ్వరయ్య, సభ్యులుగా రాఘవేంద్ర(యూటీఎఫ్), ప్రసన్నరాజు(ఎస్టీయూ), ఈశ్వరరెడ్డి(డీటీఎఫ్), చంద్రశేఖర్(డీటీఎఫ్), జోసఫ్, పాపన్న తదితరులు పాల్గొన్నారు.

తెదేపా హయాంలోనే గ్రామాల అభివృద్ధి

బైలుప్పల(గోనెగండ్ల, న్యూస్‌టుడే): తెదేపా హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలో బైలుప్పల, గంజహళ్లి గ్రామాల్లో జరిగిన జన్మభూమి గ్రామ సభలకు ఆయన హాజరయ్యారు. గంజహళ్లిలో అంగన్‌వాడీ భవనం, రూ.2 కోట్లతో నిర్మించిన విద్యుత్తు ఉప కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. మండలంలో బైలుప్పల, గంజహళ్లి, అగ్రహారం గ్రామాల్లో తాగునీటి సమస్య తీర్చేందుకు రూ.74 లక్షలతో తాగునీటి పథకాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈనెల 22వ తేదీలోపు పనుల ప్రారంభం కోసం శంకుస్థాపన చేస్తున్నట్లు పేర్కొన్నారు. 11 గ్రామాలకు దాహార్తి తీర్చేందుకు రూ.43 కోట్లతో గాజులదిన్నె తాగునీటి పథకం నిర్మాణం పనులు త్వరలో ప్రారంభమైనట్లు చెప్పారు. మండలంలో రూ.10 కోట్లతో కున్నూరు, ఎర్రబాడు-పిల్లిగుండ్ల, వీరంపల్లి- తిప్పనూరు గ్రామాలకు బీటీ రోడ్లు వేయించినట్లు వివరించారు. తెదేపా పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షనేత పాదయాత్రలో అసత్య ఆరోపణలు చేశారన్నారు. ప్రతి గ్రామంలో పార్టీలకు అతీతంగా అర్హులకు పింఛన్లు, సంక్షేమ పథకాలు మంజూరు కల్పించిన ఘనత తెదేపా ప్రభుత్వానిదేనన్నారు. కార్యక్రమంలో విద్యుత్తు డీఈ చెంచయ్య, మండల నోడల్ అధికారి మురళీకృష్ణ, పత్తికొండ సీడీపీవో విజయ, కన్వీనర్ పార్వతమ్మ, సర్పంచి శ్రీనువాసులు, ఎంపీటీసీ సభ్యుడు చిన్నబసప్ప, తెదేపా నాయకులు రంగారెడ్డి, కృష్ణమనాయుడు, నరసయ్యగౌడు, రంగన్న, దేవేంద్ర, బడేసా, రహ్మతుల్లా పాల్గొన్నారు.


విద్యుత్తు ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జన్మభూమితో సమస్యలు పరిష్కారం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను తెలుసుకుని జన్మభూమిలో పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పురపాలక ఛైర్‌పర్సన్ సాయసరస్వతి పేర్కొన్నారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని 21, 22, 23, 24వ వార్డుల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఛైర్‌పర్సన్ సాయసరస్వతి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి గూడు సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో అందరికీ ఇళ్లను మంజూరు చేసిందన్నారు. పట్టణంలో శివన్న నగర్, మైనారిటీ కాలనీలో జీప్లస్ త్రీ ఇళ్లు శరవేగంగా చేపడుతున్నారని తెలిపారు. ప్రతి వార్డులోనూ పింఛను, ఇతర సంక్షేమ పథకాలను పంపిణీ చేస్తామని తెలిపారు. పట్టణంలోని తాగునీటి సమస్య, విద్యుత్తు, రేషన్‌కార్డులు, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు కొండయ్యచౌదరి, పురపాలక కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు హరిప్రసాద్‌రెడ్డి, తిమ్మప్ప, ఉషా, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి సాకారానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని ముబారక్ పాఠశాల కరస్పాండెంట్ మహబూబ్ అన్నారు. శనివారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కటికపేటలో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అనేక సమస్యల పరిష్కరిస్తోందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


23వ వార్డులో ప్రసంగిస్తున్న పురపాలక ఛైర్‌పర్సన్ సాయసరస్వతి

సమస్యలపై నిలదీత

నందవరం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని నద్దికైరవాడి, కొత్తకైరవాడి గ్రామాల్లో శనివారం జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో అధికారులకు చేదు అనుభవం ఎదురైంది. మూడేళ్లుగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నామని, రేషన్‌కార్డుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగినా పట్టించుకోని మీరు గ్రామాలకు వచ్చి మా సమస్యలను ఎలా పరిష్కరిస్తారో చెప్పాలని అధికారులతో ప్రజలు వాగ్వాదానికి దిగారు. ఇంకుడు గుంతలు తవ్వుకుని రెండేళ్లు కావస్తున్నా ఇంతవరకు బిల్లులు చెల్లించలేదని ఉపాధి అధికారులను నిలదీస్తూ నిరసన వ్యక్తం చేశారు. అధికారులు ప్రజలకు సర్దిచెప్పేందుకు ప్రయత్నించినా వినకపోవటంతో పోలీసులు కల్పించుకుని సర్దిచెప్పారు. ప్రజలు చేసిన ఆరోపణలు, ఫిర్యాదులను త్వరలోనే పరిష్కరిస్తామని ప్రత్యేక అధికారి జంబన్న, ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ ఈరన్న తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ మల్లయ్య, గృహనిర్మాణ ఏఈ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కందనాతిలో...

కందనాతి(ఎమ్మిగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో సమస్యలు అధికారులు పరిష్కరించడం లేదంటూ ప్రజలు నిలదీశారు. శనివారం మండల పరిధిలోని ఎంపీడీవో రమణమూర్తి ఆధ్వర్యంలో కందనాతి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కడివెళ్ల గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఉదయం కడివెళ్ల గ్రామంలో గ్రామస్థుడు ఫకృద్దీన్ ఎంపీడీవోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు నిర్మించేందుకు కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేతో అనుమతి తీసుకుని వస్తే ఎంపీడీవో కొర్రీలు పెట్టి అనుమతి ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎంపీడీవో రమణమూర్తి సమాధానం చెప్పలేక అక్కడి నుంచి జారుకున్నారు. కందనాతిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో మసీదుపురంలో తాగునీటి సమస్యపై ఎంపీడీవో, సర్పంచి ప్రసాద్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో కొందరు కావాలనే పైపులైన్ పగులుగొట్టి కింద కాలనీలకు తాగునీరు రాకుండా చేస్తున్నారని సర్పంచి దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోవడం లేదన్నారు.

ఆలస్యంగా ప్రారంభం

కందనాతి, కడివెళ్ల గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు శనివారం ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 10 గంటలకు రావాల్సిన అధికారులు కొంత మంది రాకపోవడంతో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైంది. కందనాతిలో ఎంపీడీవో ఆలస్యంగా వచ్చారు.

(Dwaraka) https://t.me/telugudailynews

కోడుమూరు

యథావిధిగా పాఠశాలలు పనిచేయాలి

కోడుమూరు, న్యూస్‌టుడే: మండలంలోని పాఠశాలలన్నీ యథావిధిగా పనిచేయాలని మండల విద్యాధికారి అనంతయ్య కోరారు. జిల్లా విద్యాధికారి నుంచి ఆదేశాలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆదివారం పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. విద్యార్థులకు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కొనసాగించాలని కోరారు.

శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం,
స్వదేశీ, విదేశీయానం, నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి
ప్రకటనలపై జి.ఎస్.టీ. 5% అదనం
Cell: 80080 12489

ప్యాలకుర్తిని అభివృద్ధి చేస్తాం

- ఉప ముఖ్యమంత్రి కె.ఇ.కృష్ణమూర్తి

ప్యాలకుర్తి(కోడుమూరు), న్యూస్‌టుడే: మండలంలోని ప్యాలకర్తి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి కె.ఇ.కృష్ణమూర్తి పేర్కొన్నారు. గ్రామంలో జరిగిన 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రహదారి విషయం పరిష్కరిస్తామని తెలిపారు. ముస్లింలకు షాదీఖానా కట్టించాననన్నారు. అనంతరం కలెక్టర్ సత్యనారాయణ, ఎంపీ బుట్టారేణుక, ఎమ్మెల్యే మణిగాంధీ, ఎంపీపీ నాగిరెడ్డి, కొత్తకోట ప్రకాష్‌రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతుండగా నీవు గ్రామానికి ఏమీ చేయలేదంటూ కొందరు ప్రసంగాన్ని అడ్డు కున్నారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఈశ్వర్, నోడల్‌అధికారి భాస్కర్‌రెడ్డి, మండల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కె.ఇ. కృష్ణమూర్తి

కూరగాయల ధరలు

కోడుమూరు గ్రామీణ, న్యూస్‌టుడే: (కిలో రూ.లలో) టమోట 5, ఉల్లి 40, ఆలు 20, వంకాయలు 20, కాకర 30, బెండకాయలు 30, చిక్కుడు 50, ముల్లంగిగడ్డ 30, చౌళెకాయలు 50, బీరకాయలు 30, బీట్‌రూట్ 30, క్యారెట్ 50, క్యాబేజి 30, మునక్కాయలు 180, కాలీఫ్లవర్ 40, పచ్చిమిర్చి 30, క్యాప్సీకం 50, దోసకాయలు 50, దొండకాయలు 40, అల్లం 50, నిమ్మకాయలు(డజను) 24.

మాంసం ధరలు (కిలో రూ.లలో): పొట్టేలు 440, కోడి 160, చేపలు 130, కోడి గుడ్లు(డజను) 72.

మౌలిక సదుపాయాల ఏర్పాటులో ముందుంటాం

నిడ్జూరు, జి.సింగవరం(కర్నూలు గ్రామీణ), న్యూస్‌టుడే ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం శనివారం ఐదో రోజు నిడ్జూరు, జి. సింగవరం గ్రామాల్లో జరిగింది. నిడ్జూరు షాదీఖానాలో తహసీల్దారు వెంకటరమేష్ బాబు మౌలిక సదుపాయాల ఏర్పాటుపై వివరించారు. చిన్నారులకు రాగిజావా ఇచ్చారు. గర్భిణులకు సీమంతం చేశారు. ఉపకుల పతి వై.నరసింహులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే స్వచ్ఛత, ఆలోచనల్లో అభివృద్ధి రావాలని సూచించారు. రహదారులు, కాల్వల విస్తరణపై సర్పంచి లావణ్యకృష్ణ అధికారులకు వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రత్యేక నమూనాలతో స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వీసీ నరసింహులు, కళాశాల ప్రిన్సిపాల్ శౌర్యల్‌రెడ్డి తదితరులు వారిని అభినందించారు. జి. సింగవరం ఎంపీయూపీ పాఠశాలలో ఎంపీడీవో నాగశివలీల ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు తమ సమస్యలపై వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, వీఆర్వో శ్రీనివాసులు, గ్రామపెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిడ్జూరులో విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనా

సమస్యల పరిష్కార వేదిక

గుండ్రేవుల(సి.బెళగల్), న్యూస్‌టుడే: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమం వేదిక లాంటిదని మండల నోడల్ అధికారి ప్రసాదరావు అన్నారు. మండలంలోని గుండ్రేవుల పంచాయతీ కార్యాలయంలో సర్పంచి సుజనప్రియ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎంపీడీవో సిద్ధలింగమూర్తి మాట్లాడుతూ ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రను నియమించాలన్నారు. ఈవోఆర్డీ, ఏవో సుమిత్రమ్మ తదితరులు అభివృద్ధి పనులపై వివరించారు. అనంతరం ఎంపీపీ నాగమణి నోడల్ అధికారులు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఈశ్వరమ్మకు టాక్టరును అంద జేశారు.. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి వైద్య శిబిరం నిర్వహించి 60గొర్రెలు, మేకలకు 27దూడలకు నట్టలనివారణ మందులు ఇచ్చారు. వైద్యాధికారి మాధవి, ఆరోగ్య వైద్యాధికారి ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరాలు నిర్వహించారు. ఇనగండ్ల నుంచి ఆర్‌అండ్‌బీ రహదారి వరకు మూడు కిలోమీటర్ల మేర బీటీ రహదారి నిర్మించినా బస్సు సర్వీసులు కల్పించాలని స్థానికులు వినతి పత్రం అందజేశారు.



ఈశ్వరమ్మకు టాక్టరును అందజేస్తున్న ఎంపీపీ నాగమణి

హలో... ఈనాడు

కోడుమూరు గ్రామీణ, న్యూస్‌టుడే:

సమస్య: మొండి కట్టల వాగు నుంచి ఉన్నత పాఠశాల వరకు కర్నూలు-బళ్లారి ప్రధాన రహదారిపై విపరీతమైన దుమ్ము రేగుతోంది. దాంతో దుకాణ దారులకు, పాదచారులకు, వాహనచోదకులకు ఇబ్బందిగా మారింది.

- షబ్బీర్ అహ్మద్, వ్యాపారి, కోడుమూరు

సమాధానం: రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. దాంతో ఈ పరిస్థితి నెలకొంది. తాత్కాలిక చర్యలలో భాగంగా గుత్తేదారు దుమ్మురాకుండా నీళ్లు చల్లిస్తున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

-అధికారి, రహదారుల, భవనాల శాఖ

సమస్య: తహసీల్దారు కార్యాలయం వద్ద ఇళ్లకు అత్యల్ప విద్యుత్తు సమస్య వేధిస్తోంది. ఉదయం ఏడు గంటల నుంచి 10 గంటల వరకు సమస్య ఉంది. దాంతో ఇబ్బందులు పడుతున్నాం.

- విక్టర్, ఉపాధ్యాయుడు, కోడుమూరు

సమాధానం: వెల్డింగ్ దుకాణాలుంటే అలాంటి సమస్య ఉంటుంది. పరిశీలించి పరిష్కరిస్తాం.

- ప్రియాంక, ఏఈ, విద్యుత్తు శాఖ

సమస్య: ఉన్నత పాఠశాల వద్ద చెత్త కుప్పలు వేయడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. వాటిని తొలగించాలని కోరుతున్నాం.

- లక్ష్మణ్, గోరంట్ల

సమాధానం: చెత్త కుప్పలు, పేడ దిబ్బలు వేసుకున్న వారికి గతంలో చెప్పడంతో తొలగించారు. మరోసారి అక్కడ వేయకుండా ఉండేలా చర్యలు తీసుకుంటాం. **- సుభాన్, పంచాయతీ కార్యదర్శి**

తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

ఆర్‌ఖానాపురం(గూడూరూ గ్రామీణ), న్యూస్‌టుడే: రాష్ట్రంలో తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమని తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆర్.ఖానాపురంలో సర్పంచి మద్దిలేటి అధ్యక్షతన నిర్వంచిన 'జన్మభూమి మా ఊరు' గ్రామసభలో ఆయన మాట్లాడుతూ పంటలు ఎండిపోకుండా సాగునీరిచ్చి కాపాడామని తెలిపారు. నీటి సమస్య తీర్చేందుకు రూ.1.75కోట్లు మంజపూరు చేశారని, త్వరలో పనులు చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు ఎంపీపీ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు

గూడూరు, న్యూస్‌టుడే: వివిధ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాల ఫలాలను అందిపుచ్చుకోవాలని ఛైర్ పర్సన్ బి.ఇందిరసుభాషిణి పేర్కొన్నారు. పట్టణంలో శనివారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం కమిషనర్ నయీం ఆహ్మద్ నిర్వహించారు. కౌన్సిలర్లు పద్మావతి, ఉశేన్‌బీ అధ్యక్షత వహించగా ఆయా శాఖల అధికారులు మాట్లాడారు. అధి కారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గర్భిణులకు సీమంతం చేశారు.

నీటికుంటల అభివృద్ధికి సహకరించండి

కోడుమూరు, న్యూస్‌టుడే: మండలంలోని ప్యాలకుర్తిలో భూగర్భజలాలు అడుగంటిపోవడమే నీటి ఎద్దడికి కారణమని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి వచ్చిన ఆయన స్థానిక రైతులతో మాట్లాడుతూ నీటికుంటలు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామంలో ఎద్దడి నివారణకు రూ.25లక్షలతో ప్రతిపాదనలు పంపామని, హంద్రీ నుంచి పైపులైను వేసి నీరందిస్తామని తెలిపారు. శాశ్వత పరిష్కారానికి నిధులకోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని తెలిపారు. ప్యాలకుర్తి మూడో వార్డులో సీసీ రహదారి వేసేందుకు అంగీకరించారన్నారు.

24 గంటల అత్యవసర వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి



← ముగ్గుల పోటీలో పాల్గొన్న యువతి



ముగ్గుల పోటీల్లో ముగ్గులకు రంగులు దిద్దితున్న బాలుడు →

ఉల్చాలలో ముగ్గుల పోటీలు

ఉల్చాల(కర్నూలు గ్రామీణ), న్యూస్‌టుడే: ఉల్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సర్తార్‌జున్నీసా బేగం ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలను నోడల్ అధికారి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. విజేతలకు ఆదివారం బహుమతులకు అందిస్తున్నామని ప్రధానోపాధ్యాయిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పద్మావతి, సుజాత, మాధవి, విజయనిర్మల, దాదా బాషా, వీఆర్‌వో శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పోటీల్లో పాల్గొన్న మహిళలు

తెరపై ఈనాడు

కర్నూలు బీక్యాంపు, న్యూస్‌టుడే : ఐనాక్స్ సినీ కాంప్లెక్స్: టైగర్ జిందా హై, జ్యూమాంజి (తెలుగు, ఇంగ్లిషు), ఇన్సిడియస్, అమేజింగ్ అడ్వెంచర్ **వి సెల్యూలాయిడ్స్ ఆనంద్ సినీ కాంప్లెక్స్:** అమేజింగ్ అడ్వెంచర్, ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి, టూ కంట్రీస్, టైగర్ జిందా హై, జ్యూమమాంజి (తెలుగు, ఇంగ్లిషు), ఇన్సిడియస్.

80085 13479
80081 43687
80085 35372
80086 44429
80086 44430
1800-425-8888
ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతి రోజు ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

కోడుమూరు

నేడు 5కె పరుగు

కోడుమూరు, న్యూస్‌టుడే: కోడుమూరులో ఆదివారం ఎంపీడీవో ఆదెయ్య ఆధ్వర్యంలో 5కె పరుగు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో తెలిపారు. ఉదయం 6.30 గంటలకు ఈ పరుగు కోట్ల సర్కిల్ నుంచి ప్రారంభమై ప్రభుత్వ ఆసుపత్రి వరకు కొనసాగుతుందన్నారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు యువత, అన్ని శాఖల అధికారులు పాల్గొనాలన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

కోడుమూరు, న్యూస్‌టుడే: కోడుమూరు ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 10వతేదీ నుంచి దరఖాస్తు చేసుకోవాలని ప్రధానాచారిణి జోషిలా వాట్స్ పిలుపు నిచ్చారు. ఫిబ్రవరి 16వ తేదీ వరకు గడువు ఉందన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.100, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు రూ.50 రుసుము చెల్లించాలన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 8న నిర్వహిస్తున్నట్లు ప్రధానాచారిణి తెలిపారు.



చిత్రపటాన్ని వీధుల్లో ఊరేగిస్తున్న భక్తులు

వైభవంగా త్యాగరాజ ఆరాధన

కోడుమూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయిబాబా ఆలయంలో నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యాన త్యాగరాజ ఆరాధన శనివారం వైభవంగా నిర్వహించారు. త్యాగరాజు చిత్రపటాన్ని సాయంత్రం పుర వీధులలో ఊరేగించారు. ఆలయం నుంచి రాములవారి దేవాలయం వరకు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం నేతలు గోవిందు, మద్దిలేటి, స్వామి, నగేష్ పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధులు

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిస్తాం

గుండ్రేవుల(సి.బెళగల్), న్యూస్‌టుడే: సి.బెళగల్ మండలంలోని రెండు గ్రామాల్లో 200 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించేందుకు పుణెకు చెందిన మహిళా ఫౌండేషన్ సంస్థ ప్రతినిధి కవితా హింగే ముందుకు వచ్చారు. ఎంపీడీఓ సిద్ధలింగమూర్తి, ఏపీవో మోదిన్‌బాషా, ఏపీఎం జయశ్రీతో చర్చలు జరిపారు. సి.బెళగల్, పోలకల్లు గ్రామాల్లో నిర్మాణాలు పూర్తి చేయిస్తామని తెలిపారు.



దప్పిక తీర్చుకుంటున్న విద్యార్థులు

విద్యార్థులకు తీరని దాహం

గూడూరు, న్యూస్‌టుడే: వేసవి రాక ముందే విద్యార్థులకు తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. స్థానిక భారతీయ ఉన్నత పాఠశాల పట్టణానికి కిలోమీటరు దూరంలో ఉంది. విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లాలన్నా, పాఠశాలకు చేరాలన్నా.. పుస్తకాలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. వేసవిలో ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా వెంటనే నీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది.

మత్స్యకారుల ఆందోళన

కర్నూలు బీక్యాంపు, న్యూస్‌టుడే : సంప్రదాయ మత్స్యకారుల పట్ల ముఖ్యమంత్రి అమానుషంగా మాట్లాడారని, దీనికి క్షమాపణ చెప్పాలని కోరుతూ గంగపుత్రుల సంఘం నాయకులు శనివారం కలెక్టరేట్ వద్దనున్న గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేశారు. దీనిపై స్పందించకుంటే 8వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో మత్స్యకారులు, గెలుగు, బెస్త, గంగపుత్ర సంఘం నాయకులు మద్దిలేటి, వేదప్రకాశ్, శీను, అనిల్, సుభాష్ చంద్రబోస్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.



- నిధుల లేమితో కునారిల్లుతున్న వైనం
- ప్రభుత్వం చర్యలు చేపడితే ఒట్టు
- సిబ్బందికి జీతాలూ కరవే

కర్నూలు నగరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 'కుడా' ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. వేలాది ఎకరాలను దీని పరిధిలోకి తీసుకొస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిధులు సైతం కేటాయిస్తున్నట్లు పేర్కొంది. ఈ ప్రకటనతో జనం సైతం హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి రాకెట్‌లా దూసుకెళ్తుందని భావించారు. నెలలు గడిచినా అభివృద్ధి మాట దేవుడెరుగు.. కనీసం రూపాయి కూడా జమ కాక.. అటు జీతాలు అందక అధికారులు అల్లాడుతున్నారు.

న్యూస్‌టుడే-కర్నూలు (నగరపాలకసంస్థ)

కుడా.. అభివృద్ధిలో కడ

జిల్లా అభివృద్ధిని ప్రతిబింబించేలా ప్రాంతాల మధ్య ప్రగతికి వారధిగా నిలవాల్సిన కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) కార్యాలయం గత కొన్ని నెలలుగా అలంకారప్రాయంగా మారింది. గతేడాది మే నెలలో ఆర్భాటంగా ఏర్పాటైన 'కుడా' నెలలు గడిచినా ఆరంభశూరత్వంగా మారి విమర్శలను మూటగట్టుకుంటోంది. కార్యాలయ నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించినా ఇప్పటి వరకు అందులో నయాపైసా కూడా విడుదల కాకపోవడం గమనార్హం. కుడాను నమ్ముకుని ఇతర శాఖల నుంచి వచ్చిన అధికారులకు వేతనాలు సైతం కరవయ్యాయి. కార్యాలయంలో ఛైర్మన్ మొదలుకుని వైస్ ఛైర్మన్, కార్యదర్శి, డీడీ, ఈఈ, ఉప తహసీల్దారు, గణాంకాధికారి.. ఇలా ఎనిమిది కీలక స్థానాలను భర్తీ చేశారు. కానీ వీరికి ఇంత వరకు జీతాలు చెల్లించలేదు. దాదాపు ఏడు నెలలుగా వేతనాలు అందక అల్లాడుతున్నా పట్టించుకునేనాథుడే కరవయ్యారు. వీరితోపాటు మరో ముగ్గురు నాలుగో తరగతి ఉద్యోగులకు సైతం వేతనాలు అందని దుస్థితి.

విలువైన భూములు

జిల్లాలోని 9 మండలాల్లో దాదాపు 2,200 చదరపు కిలోమీటర్ల పరిధిలో 'కుడా'ను ఏర్పాటుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టాలంటే తప్పనిసరిగా కుడా అనుమతి తీసుకోవాల్సి ఉంది. మరోవైపు పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తే మౌలిక వసతులు ఏర్పాటుచేయడంతో పాటు అభివృద్ధి ఓ ప్రణాళిక ప్రకారం జరుగుతుంది.



కార్యాలయం లోపలి భాగంలో హంగులు

ఇంతవరకు బాగానే ఉన్నా అసలు నిధులే లేకపోవడం సమస్యగా మారింది. ప్రస్తుతం కుడా ఏర్పడడంతో భూముల విలువలు పెరిగాయి. మరోవైపు ఆయా ప్రాంతాల్లోని భూములను 'కుడా' పరిధిలోకి తీసుకుని అభివృద్ధి చేయాల్సి ఉంది. ఈ బాధ్యతలు నిర్వర్తించేందుకు అధికారులు ఉత్సుకతతో ఉన్నప్పటికీ జీతాలు, వాహనాలు అందుబాటులో లేకపోవడంతో లక్ష్యానికి అనుగుణంగా పనిచేయలేని పరిస్థితి నెలకొంది.

'మరుగు'న ప్రగతి

కుడా కార్యాలయ అధికారులు, ఉద్యోగులకే వేతనాలు లేకపోతే 'కుడా' ప్రగతికి నిధులు ఏ మాత్రం అందుబాటులోకి వస్తాయనేది వేధిస్తున్న ప్రశ్న. వాస్తవానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న అధికారులకు క్షేత్రస్థాయిలో బాధ్యతలు, నిర్వహణ అధికంగా ఉంటుంది. ఈ క్రమంలో వారికి తప్పనిసరిగా వాహన సౌకర్యం ఉండాలి. కానీ జీతాలకే నిధులు కేటాయించకపోతే ఇక వాహనాలు ఎక్కడి నుంచి వస్తాయని కార్యాలయ వర్గాలు పెదవి విరుస్తున్నాయి. అధికారులకు వేతనాలు అందజేసి వాహనాలను సర్దుబాటు చేస్తే క్షేత్రస్థాయిలో పర్యటించి అందుబాటులోని స్థలాలను స్వాధీనం చేసుకుని అక్కడి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.

నిధులు విడుదలైతేనే..

కుడా కార్యాలయం ఏర్పాటు, మౌలిక వసతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించింది. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసినా ఇప్పటివరకు నిధులు రానే లేదు. కార్యాలయం గురించి పట్టించుకున్నవారే కరవవడం.. దీనికితోడు ఎప్పటికప్పుడు సమీక్షించేవారే లేకపోవడంతో కుడా ఏర్పాటుచేసినా ప్రయోజనం లేకపోతోంది. ఈ నేపథ్యంలో ఇకనైనా అధికారులు, పాలకవర్గం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా 'కుడా' అభివృద్ధిపథంలో దూసుకెళ్లే అవకాశం ఉంది.

సీఎం దృష్టికి తీసుకెళ్లాం

- సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కుడా ఛైర్మన్

కుడా పరిధిలో మంజూరైన నిధులతోపాటు సిబ్బంది వేతనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విన్నవించాం. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలోనే నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది. ఫలితంగా సమస్యలన్నీ సర్దుకుంటాయి. అర్హత కలిగిన ప్రతి అధికారికి వాహన సౌకర్యం కల్పిస్తాం. క్షేత్రస్థాయిలో పర్యటించేలా చర్యలు తీసుకుంటాం.

సీపీఎం మహాసభలను జయప్రదం చేయండి

గూడూరు, న్యూస్‌టుడే: జిల్లాలో రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై చర్చించేందుకు నిర్వహిస్తున్న సీపీఎం 21వ మహాసభలను జయప్రదం చేయాలని కోడుమూరు సబ్ డివిజన్ సీఐటీయూ నాయకుడు మోహన్ పిలుపు నిచ్చారు. ఈ నెల 10వతేదీ నుంచి 13వ తేదీ వరకు ఆలూరులో జరిగే మహాసభలకు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. శనివారం గూడూరులో ఆయన గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కె.రాజు, మునెప్ప, సుధాకర్, దేవరాజు, మాధవరంగడు తదితరులు పాల్గొన్నారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: ఆలూరులో జరిగే సీపీఎం జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ మండల సీపీఎం నాయకులు శనివారం గోడపత్రికలను విడుదల చేశారు. ఎత్తిపోతల పథకాలు, సాగునీటి ప్రాజెక్టులపై చర్చిస్తామని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మండల నాయకులు ఇబ్రహీం, మాబు, ఉసేన్ తదితరులు కోరారు.



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న గుడిశె కృష్ణమ్మ

ఆహార భద్రతా చట్టం అమలు చేయడమే లక్ష్యం

గూడూరు, న్యూస్‌టుడే: ఆహార భద్రతా చట్టం పకడ్బందీగా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఆహార భద్రతా కమీషన్ సభ్యురాలు గుడిశె కృష్ణమ్మ తెలిపారు. గూడూరులో శనివారం పర్యటించిన ఆమె స్థానిక 11వ చౌక దుకాణం, మండల గోదాములను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ గోదాముల్లో నిల్వ చేసిన ధాన్యం వెంటనే పేదలకు అందించాలని సూచించారు. కోడుమూరు డివిజన్‌లోని గూడూరు, కోడుమూరు, సి.బెళగల్ మండలాల్లో 53,558 బియ్యం కార్డులుండగా చంద్రన్న కానుకలకు ప్రభుత్వం రూ.120లక్షలు ఖర్చు చేసిందని వివరించారు. 11వ చౌక దుకాణంలో 709 కార్డులకు కానుకలు అందేలా చూడాలని సీఎస్‌డీటీ నవీన్‌కుమార్‌కు సూచించారు. చట్టాన్ని దుర్వినియోగం చేస్తే సెక్షన్-26ఎ కింద కేసు నమోదు చేసి రూ.15వేల జరిమానా విధిస్తామన్నారు.

విద్యతో పాటు క్రీడలు అవసరం



ఖో ఖో ఆడుతున్న విద్యార్థులు

అనుగొండ(కోడుమూరు గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యతో పాటు విద్యార్థులు క్రీడలలో రాణించాలని ఎంఈవో అనంతయ్య కోరారు. 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమానికి ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న ఎంఈవో శనివారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను సాధించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చెత్త సేకరణ నుంచి సంపద తయారీ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు నిర్వహిస్తూ స్వచ్ఛత కోసం పాటుపడుతున్నారన్నారు. సీఎం చంద్ర బాబునాయుడు ప్రసంగాన్ని టీవీ ద్వారా ప్రజలకు వివరించారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఖో ఖో పోటీలను నిర్వహించారు.

(Dwaraka) https://t.me/telugudailynews

కర్నూలు

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి

బాధ్యతల స్వీకరణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: మీసేవ ఏవోగా పనిచేస్తున్న ఉప తహసీల్దారు ఆదినారాయణను దేవనకొండ ఉప తహసీల్దారుగా నియమించారు. దీంతో ఆ పోస్టు ఖాళీ ఏర్పడింది. ఈ క్రమంలో కలెక్టరేట్‌లోని రెవెన్యూశాఖలో ఎఫ్. సెక్షన్ సూపరింటెండెంటుగా పనిచేస్తున్న తహసీల్దారు శ్రీనివాసులును ఇన్‌ఛార్జి మీసేవ ఏవోగా నియమించడంతో ఆయన శనివారం బాధ్యతలు తీసుకున్నారు.

శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం,
స్వదేశీ, విదేశీయానం, నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి
సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా?
అతితక్కువ ధరలో ప్రకటనల కోసం ఈనాడు ఏజెంటును
సంప్రదించండి లేదా వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
Cell: 80080 12489



- నిధుల లేమితో కునారిల్లుతున్న వైనం
- ప్రభుత్వం చర్యలు చేపడితే ఒట్టు
- సిబ్బందికి జీతాలూ కరవే

కర్నూలు నగరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 'కుడా' ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. వేలాది ఎకరాలను దీని పరిధిలోకి తీసుకొస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిధులు సైతం కేటాయిస్తున్నట్లు పేర్కొంది. ఈ ప్రకటనతో జనం సైతం హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి రాకెట్‌లా దూసుకెళ్తుందని భావించారు. నెలలు గడిచినా అభివృద్ధి మాట దేవుడెరుగు.. కనీసం రూపాయి కూడా జమ కాక.. అటు జీతాలు అందక అధికారులు అల్లాడుతున్నారు.

న్యూస్‌టుడే-కర్నూలు (నగరపాలకసంస్థ)

కుడా.. అభివృద్ధిలో కడ

జిల్లా అభివృద్ధిని ప్రతిబింబించేలా ప్రాంతాల మధ్య ప్రగతికి వారధిగా నిలవాల్సిన కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) కార్యాలయం గత కొన్ని నెలలుగా అలంకారప్రాయంగా మారింది. గతేడాది మే నెలలో ఆర్భాటంగా ఏర్పాటైన 'కుడా' నెలలు గడిచినా ఆరంభశూరత్వంగా మారి విమర్శలను మూటగట్టుకుంటోంది. కార్యాలయ నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించినా ఇప్పటి వరకు అందులో నయాపైసా కూడా విడుదల కాకపోవడం గమనార్హం. కుడాను నమ్ముకుని ఇతర శాఖల నుంచి వచ్చిన అధికారులకు వేతనాలు సైతం కరవయ్యాయి. కార్యాలయంలో ఛైర్మన్ మొదలుకుని వైస్ ఛైర్మన్, కార్యదర్శి, డీడీ, ఈఈ, ఉప తహసీల్దారు, గణాంకాధికారి.. ఇలా ఎనిమిది కీలక స్థానాలను భర్తీ చేశారు. కానీ వీరికి ఇంత వరకు జీతాలు చెల్లించలేదు. దాదాపు ఏడు నెలలుగా వేతనాలు అందక అల్లాడుతున్నా పట్టించుకునేనాథుడే కరవయ్యారు. వీరితోపాటు మరో ముగ్గురు నాలుగో తరగతి ఉద్యోగులకు సైతం వేతనాలు అందని దుస్థితి.

విలువైన భూములు

జిల్లాలోని 9 మండలాల్లో దాదాపు 2,200 చదరపు కిలోమీటర్ల పరిధిలో 'కుడా'ను ఏర్పాటుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టాలంటే తప్పనిసరిగా కుడా అనుమతి తీసుకోవాల్సి ఉంది. మరోవైపు పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తే మౌలిక వసతులు ఏర్పాటుచేయడంతో పాటు అభివృద్ధి ఓ ప్రణాళిక ప్రకారం జరుగుతుంది.



కార్యాలయం లోపలిభాగంలో హంగులు

ఇంతవరకు బాగానే ఉన్నా అసలు నిధులే లేకపోవడం సమస్యగా మారింది. ప్రస్తుతం కుడా ఏర్పడడంతో భూముల విలువలు పెరిగాయి. మరోవైపు ఆయా ప్రాంతాల్లోని భూములను 'కుడా' పరిధిలోకి తీసుకుని అభివృద్ధి చేయాల్సి ఉంది. ఈ బాధ్యతలు నిర్వర్తించేందుకు అధికారులు ఉత్సుకతతో ఉన్నప్పటికీ జీతాలు, వాహనాలు అందుబాటులో లేకపోవడంతో లక్ష్యానికి అనుగుణంగా పనిచేయలేని పరిస్థితి నెలకొంది.

'మరుగు'న ప్రగతి

కుడా కార్యాలయ అధికారులు, ఉద్యోగులకే వేతనాలు లేకపోతే 'కుడా' ప్రగతికి నిధులు ఏ మాత్రం అందుబాటులోకి వస్తాయనేది వేధిస్తున్న ప్రశ్న. వాస్తవానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న అధికారులకు క్షేత్రస్థాయిలో బాధ్యతలు, నిర్వహణ అధికంగా ఉంటుంది. ఈ క్రమంలో వారికి తప్పనిసరిగా వాహన సౌకర్యం ఉండాలి. కానీ జీతాలకే నిధులు కేటాయించకపోతే ఇక వాహనాలు ఎక్కడి నుంచి వస్తాయని కార్యాలయ వర్గాలు పెదవి విరుస్తున్నాయి. అధికారులకు వేతనాలు అందజేసి వాహనాలను సర్దుబాటు చేస్తే క్షేత్రస్థాయిలో పర్యటించి అందుబాటులోని స్థలాలను స్వాధీనం చేసుకుని అక్కడి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.

నిధులు విడుదలైతేనే..

కుడా కార్యాలయం ఏర్పాటు, మౌలిక వసతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించింది. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసినా ఇప్పటివరకు నిధులు రానే లేదు. కార్యాలయం గురించి పట్టించుకున్నవారే కరవవడం.. దీనికితోడు ఎప్పటికప్పుడు సమీక్షించేవారే లేకపోవడంతో కుడా ఏర్పాటుచేసినా ప్రయోజనం లేకపోతోంది. ఈ నేపథ్యంలో ఇకనైనా అధికారులు, పాలకవర్గం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా 'కుడా' అభివృద్ధిపథంలో దూసుకెళ్లే అవకాశం ఉంది.

సీఎం దృష్టికి తీసుకెళ్లాం

- సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కుడా ఛైర్మన్

కుడా పరిధిలో మంజూరైన నిధులతోపాటు సిబ్బంది వేతనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విన్నవించాం. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలోనే నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది. ఫలితంగా సమస్యలన్నీ సర్దుకుంటాయి. అర్హత కలిగిన ప్రతి అధికారికి వాహన సౌకర్యం కల్పిస్తాం. క్షేత్రస్థాయిలో పర్యటించేలా చర్యలు తీసుకుంటాం.

హలో... ఈనాడు



సమస్య : వెంకటరమణ కాలనీ సమీపంలోని న్యూపోస్టల్ కాలనీ మొదటిలైన్‌లో మురుగుకాల్వల నుంచి రహదారిపై ప్రవహిస్తోంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

- గురుస్వామి, స్థానికుడు.

సమస్య : గాయత్రీ ఎస్టేట్‌లోని మోడల్ అపార్ట్‌మెంట్స్ వద్ద కాల్వలు పూర్తిగా నిండి మురుగు రహదారిపై చేరుతోంది.

- వెంకటరెడ్డి , స్థానికుడు.

సమస్య : కోట్ల స్టేషన్ టికెట్ బుకింగ్ కార్యాలయం ఎదుట చెత్త పేరుకుపోయింది. జనం ఇబ్బందులు పడుతున్నారు.

- ప్రయాణికులు.

సమస్య : అశోక్‌నగర్ లేబరు కాలనీలో ఉన్న కాల్వల్లో కొందరు మరుగుదొడ్ల నుంచి నేరుగా కాల్వల్లోకి గొట్టాలను వదులుతున్నారు. భరింపరాని దుర్గంధం వస్తోంది. **- కాలనీవాసులు**

సమస్య : శ్రీరామదేవాలయం మార్గంలో వ్యర్థాలు పెద్దఎత్తున పేరుకుపోయాయి. పారిశుద్ధ్య సిబ్బంది పట్టించుకోవడం లేదు.

- షుకూర్‌బాషా

సమస్య : మౌర్య ఇన్ ఎదురుగా షాదీఖానా కాంప్లెక్స్‌లో వందకుపైగా దుకాణాలు ఉన్నాయి. దుకాణ సముదాయం దగ్గర్లో సులభ్ కాంప్లెక్స్ లేకపోవడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు.

- వెంకటేష్, ఫొటోగ్రాఫర్.

సమస్య : శకుంతల కాంప్లెక్స్ ఎదుట ఉన్న శ్రీనగర్‌కాలనీలో 87-479-4 ఇంటి ముందు మురుగు పేరుకుపోతోంది.

- వెంకటేశ్వర్లు, స్థానికుడు

సమస్య : బాలాజీనగర్‌లోని చరితవైన్స్ వెనుకవైపు ఉన్న వీధిలో కాలువలు నిర్మించినా ప్రయోజనం లేకపోయింది. కాల్వలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. **- రామిరెడ్డి, స్థానికుడు.**

సమాధానం : ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను సిబ్బందికి చెప్పి పరిశీలింపజేసి వీలైనంత త్వరలో పరిష్కారానికి చర్యలు చేపడుతాం. **- హరినాథ్‌రెడ్డి, కమిషనర్, నగరపాలకసంస్థ**

- న్యూస్‌టుడే, కర్నూలు గ్రామీణ

సమస్యలు తెలపాల్సిన ఫోన్ నంబరు 97014 76343
తెలపాల్సిన సమయం ప్రతిరోజూ ఉదయం 10.30-12.30

సీఎం పర్యటనల ఖర్చుతో ప్రాజెక్టులు పూర్తయ్యేవి

- వైకాపా పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు బీవై రామయ్య

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాకు పలుమార్లు వచ్చారని, ఆయన పర్యటనలకు ఖర్చైన సొమ్ముతో ప్రాజెక్టులు పూర్తయ్యేవని వైకాపా పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు బీవై రామయ్య విమర్శించారు. నగరంలోని వైకాపా జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. వచ్చినప్పుడల్లా హామీలివ్వడం తప్ప అమలు చేయడం లేదని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, నాలుగు జన్మభూమిల్లో వచ్చిన అర్జీలను పరిష్కరించలేదన్నారు. కర్నూలు పార్లమెంటు పరిధిలో అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టడం లేదని స్వయంగా ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు గేట్లెత్తిన ప్రాజెక్టులన్నీ జలయజ్ఞం పథకం ద్వారా చేపట్టినవేనని నందికొట్కూర్ ఎమ్మెల్యే ఐజయ్య అన్నారు. గతంలో మచ్చుమర్రి సభలో దళితుడని, ఎమ్మెల్యే అని చూడకుండా అవమానకరంగా ప్రవర్తించారని మండిపడ్డారు.



మాట్లాడుతున్న బీవై రామయ్య

ఇష్టపడి చదవాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : బాలికలు అన్ని రంగాల్లో ముందుండి భవిష్యత్తులో స్థిరపడాలని కర్నూలు ఎంపీ బుట్టా రేణుక సూచించారు. స్థానిక ఎస్‌ఎల్‌ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన రామయ్య విద్యాసంస్థల వార్షికోత్సవంలో శనివారం పాల్గొని జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న పరీక్షలకు సంబంధించి ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొని ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించాలన్నారు. ప్రతిఒక్కరు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ విజయగౌరి, జేవీ శ్రీనివాసులు, ఎన్.మాధవి పాల్గొన్నారు.

కాలనీల్లో కష్టాలు తీర్చారు

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : కర్నూలు రామచంద్రామిషన్ సమీపంలోని సాయివైభవ్ నగర్ బోర్డు వద్ద వీధిదీపం గత పదిహేను రోజులుగా నిరంతరం వెలుగుతోందంటూ 5వ తేదీన 'హలో ఈనాడు'లో ప్రచురితమైంది. స్పందించిన కమిషనర్ హరినాథ్‌రెడ్డి సిబ్బందికి చెప్పి ఆన్ ఆఫ్ స్విచ్‌ను ఏర్పాటుచేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ● నగరంలో రిజిస్ట్రార్ కార్యాలయం వెనుకవైపు ఉన్న అబ్బాస్ నగర్ హౌసింగ్‌బోర్డు కాలనీ రెండో లైనులో కేపీహెచ్‌బీ-బి11 వీధిదీపం వెలగడం లేదని 5వ తేదీన 'హలో ఈనాడు'లో సమస్య ప్రచురితమైంది. స్పందించిన అధికారులు వీధిదీపం వెలిగేలా చేశారు.



మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ఈనాడు దినపత్రిక/అన్నదాత మాసపత్రిక కావలసిన వారు సంప్రదించాల్సిన ఫోన్ నెం. 80085 13479 80081 43687
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా ఈ నెంబర్లకు ఫోన్ చేయండి 80085 35372 80086 44429 80086 44430
1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతి రోజు ఉదయం 9 గం|| నుంచి సాయంత్రం 5.30 గం|| వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

కర్నూలు

'అనుచరులకే సంక్షేమ ఫలాలు'

కర్నూలు పాతనగరం : ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలు తెదేపా నాయకుల అనుచరులకే అందుతున్నాయని, పేదలకు దూరమవుతున్నాయని మాజీ ఎమ్మెల్సీ చంద్ర శేఖర్‌రావు ఆరోపించారు. నగరంలోని బంగారుపేటలో సీపీఐ నాయకురాలు నాగేశ్వరమ్మ అధ్యక్షతన శనివారం జరిగిన నగర మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. 6 లక్షల మంది జనాభా ఉన్న నగరంలో వేలాదిమందికి ఇంటి స్థలాలు, రేషన్‌కార్డులు లేవన్నారు. రాష్ట్ర విభజన తర్వాత మొదటిసారి జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి పెద్దఎత్తున హామీలిచ్చారని, దీనిని అమలుచేయలేదన్నారు. సీపీఐ రాష్ట్ర నాయకులు భీమ లింగప్ప, జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, నగర కార్యదర్శి రసూల్ మాట్లాడారు. ఈ సందర్భంగా నగర నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగర కార్యదర్శిగా గోవింద్, సహాయ కార్యదర్శులుగా మహేంద్ర, చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రావు

మత్స్యకారుల ఆందోళన

కర్నూలు బీక్యాంపు, న్యూస్‌టుడే : సంప్ర దాయ మత్స్యకారుల పట్ల ముఖ్యమంత్రి అమానుషంగా మాట్లాడారని, దీనికి క్షమాపణ చెప్పాలని కోరుతూ గంగపుత్రుల సంఘం నాయకులు శనివారం కలెక్టరేట్ వద్దనున్న గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేశారు. దీనిపై స్పందించకుంటే 8వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో మత్స్యకా రులు, గెలుగు, బెస్త, గంగపుత్ర సంఘం నాయకులు మద్దిలేటి, వేదప్రకాశ్, శీను, అనిల్, సుభాష్ చంద్రబోస్, నాగన్న తదిత రులు పాల్గొన్నారు.

మోటారుసైకిల్ అపహరణ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగరంలోని కల్లూరుకు చెందిన జయరా ముడు పల్సర్ వాహనం (ఏపీ 21 ఏఎల్ 0061) అపహరణకు గురైంది. ఈనెల 5వ తేదీన టీచర్స్ కాలనీలో తన స్నేహితుడు రామనాథ్‌రెడ్డి ఇంటి ముందు పార్క్ చేసి ఉండగా మాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కర్నూలు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

పోరాటంతోనే సమస్యల పరిష్కారం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఉపా ధ్యాయ, ఉద్యమ యోధుడు, మాజీ ఎమ్మెల్సీ మార్పు బాలకృష్ణయ్య వర్ధంతి సభ ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్. ఇస్మాయిల్ ఆధ్వర్యంలో టౌన్‌మోడల్ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేశారు. అంతకుముందు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు మాట్లాడుతూ సంఘం సహకారంతో 60 ఏళ్లకుపైగా పోరాడి చారిత్రాత్మక మైన రీగ్రూపింగ్ స్కేల్స్, ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంటు పథకం తదితరాలను పోరాడి సాధించామ న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.కమలాకరరావు, జిల్లా ప్రధాన కార్యద ర్శులు ఐ.మరియానందం, సీహెచ్.పుల్లారెడ్డి, ఎన్. వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు

సంక్షిప్త సమాచారం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : తెలుగుభాషా వికాస ఉద్యమం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాకు చెందిన డా.మాడుగుల ఆదినారాయణ శాస్త్రిచే భారత ఉపన్యాసం ఉంటుందని తెలుగుభాషా వికాస ఉద్యమం వ్యవస్థాపకుడు జేఎస్‌ఆర్‌కే శర్మ ఒక ప్రకటనలో తెలి పారు. మద్దూరునగర్‌లోని పింగళి సూరన తెలుగుతో టలో ఆదివారం ఉదయం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు.

కర్నూలు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే : పారిశు ద్ధ్య నిర్వహణకు ప్రజారోగ్య సిబ్బంది రోజుల తరబడి రాకపోవటంతో విసిగి వేసారిన స్థానికులు తామే స్వచ్ఛం దంగా పరిసరాల పరిశుభ్రత, కాలువల్లో పూడికతీతకు నడుం బిగించారు. లక్ష్మీనగర్‌లో గత కొద్ది రోజులుగా పారిశుద్ధ్య సిబ్బంది కాలువల్లో చెత్తాచెదారాలు తొలగించ కపోవడంతో చివరికి స్థానికులే శనివారం పూనుకున్నారు.

కర్నూలు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే : తెదేపా హయాంలో ముస్లిం మైనార్టీల సంక్షేమంతోపాటు మసీదు, ఈద్గాల అభివృద్ధి జరిగిందని తెదేపా నగర అధ్యక్షుడు షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. వైకాపా నాయకుడు హఫీజ్‌ఖాన్ విషయం తెలుసుకోకుండా అనవసర ఆరోప ణలు చేయటం తగదని, ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో పెద్దఎత్తున నిధులు వచ్చాయన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కల్లూరు మండలం దూపాడు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమా దంలో మణిదీప్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో చదివే ఇతడిని కారు ఢీకొట్టింది. కారు చోదకుడే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఉల్లిందకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తుది పోరుకు సిద్ధం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక ఇండస్ పాఠశాలలో మేక్ డెమ్ స్మైల్ ఆర్గ నైజేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న దివ్యాం గుల రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు హోరాహో రీగా సాగుతున్నాయి. ఈ పోటీల్లో కర్నూలు, పశ్చిమగోదావరి జట్లు తుది పోరుకు అర్హత సాధించాయి. శనివారం జరిగిన పోటీల్లో పశ్చిమగోదావరి జట్టు విజ యనగరంపై 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. కర్నూలు జట్టు విజ యనగరంపై 8 వికెట్ల తేడాతో గెలుపొం దింది. పశ్చిమగోదావరి జట్టు శ్రీకాకుళంపై ఐదు వికెట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసుకుంది.



తలపడుతున్న క్రీడాకారులు

నగరపాలికలో అంతర్గత బదిలీలు

కర్నూలు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే : నగరపాలక కార్యాలయంలో అంతర్గత బదిలీ జరిగాయి. ప్రధానంగా రెవెన్యూ విభాగంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్ల స్థానాల కేటాయింపులో మార్పులు చేశారు. నాగరాజును రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాధ్యతల నుంచి తప్పించి ప్రజారోగ్య విభాగంలో పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించారు. ఆయన పరిధిలోని పేటలను సాదిక్‌కు బదలాయించారు. ప్రసాద్‌గౌడ్‌ను సాంకేతిక విభాగం పర్యవేక్షకుడిగా రిలీవ్ చేశారు. వీరితోపాటు గణాంక విభాగం, రెవెన్యూ విభాగంలోని దిగువశ్రేణి సహాయకులు, బిల్ కలెక్టర్లకు అదనంగా బాధ్యతలు కేటాయించటంతోపాటు మరికొన్ని మార్పులు చేశారు.

'డీఈవోపై చర్యలు తీసుకోవాలి'

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : జిల్లాలో విద్యా దికారిణిగా విధులు నిర్వహించే తహెరాసుల్తానా తన సర్వీసు రిజిస్టర్‌లో బీసీ-బిగా పొందుపరిచా రని, ప్రభుత్వాన్ని మోసం చేసి విద్యాభ్యాసం కొనసాగించి ఉద్యోగంలో చేరారని భాషోపా ధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ షావలి ఆరోపించారు. దీనిపై సీఎం డ్యాష్ బోర్డుకు ఫిర్యాదు చేయగా తగిన చర్యల కోసం ప్రభుత్వం రెండు మెమోలు (858922, 859864) జారీ చేస్తూ చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు ఆదేశించిందన్నారు. 15 రోజుల్లో విచారణ పూర్తి చేయకపోతే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని చెప్పారు.

5కె పరుగును విజయవంతం చేయండి



సమావేశానికి వ్యాయామ ఉపాధ్యాయులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6.30కు నగరంలో జరిగే 5కె రన్ విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని డీఎస్ఏ ఫుట్‌బాల్ కోచ్ ఎం. ఎన్.వి.రాజు కోరారు. నగరంలోని డీఎస్ఏ ఛాంబరులో 5కె రన్‌పై వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరుగు సీ క్యాంపు కూడలి నుంచి ప్రారంభమై డీఎస్ఏ స్టేడియం వరకు సాగుతుంద న్నారు. గెలుపొందిన 10 మందికి నగదు బహుమతులు కూడా ఇస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో క్రీడ సంఘాల ప్రతినిధులు హర్షవర్ధన్, డీఎస్ఏ సిబ్బంది శేషఫణి, ఇర్ఫాన్ తది తరులు పాల్గొన్నారు.

టీఎస్ఎఫ్ నేతల నిరసన

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : గిరిజనుల మనోభావాలు దెబ్బతినేలా వాల్మీకులను ఎస్టీలుగా చేర్చాలంటూ లోక్‌సభలో ఎంపీ బుట్టా రేణుక మాట్లాడారని టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రప్ప ఆరోపించారు. నగరంలోని ఆమె ఇంటి వద్ద శనివారం ఆందోళన చేశారు. రాష్ట్రంలో 40 లక్షల మంది గిరిజనులు విద్య, ఉపాధి లేక సమాజంలో అవమానాలతో బతుకుతుంటే పట్టించుకోకుండా కేవలం ఓట్ల కోసం మాట్లాడటం తగదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజు, వెంకటేష్, శంకర్ నాయక్, గుండాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ ఇంటి ముందు ఆందోళన చేస్తున్న టీఎస్ఎఫ్ నేతలు

★ ఎస్టీల కోసం ఎంపీ నిధులు రూ. 1,24,90,000 ఖర్చు చేసినట్లు ఎంపీ బుట్టా రేణుక కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. విద్య, ఉపాధి కోసం తమను సంప్రదిస్తే న్యాయం చేస్తామని తెలిపారన్నారు.

ఇంజినీరింగ్, ఫార్మసీ విద్యపై నిపుణులచే
నేడు అవగాహనా సదస్సు
రాజంపేట, కడప మరియు తిరుపతి అన్నమాచార్య ఇంజినీరింగ్ మరియు ఫార్మసీ కళాశాలల వారు ఇంజినీరింగ్ మరియు ఫార్మసీ కోర్సులలో చేరబోవు విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలు మరియు ప్రమాణీకరణతో కూడిన విద్యను అందించే కళాశాలలు, కోర్సుల ఎంపిక మొదలగు అంశాల మీద అవగాహన సదస్సును నిర్వహించుచున్నారు. ఈ సదస్సులో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని ఉత్తమమైన, మంచి నాణ్యతా ప్రమాణాలు కలిగిన కళాశాలలను ఎంచుకొనుటలో తగు నిర్ణయం తీసుకుని మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోగలరని కోరుచున్నాము.
వేదిక : AP టూరిజం హరిత హోటల్ (పున్నమి రెస్టారెంట్)
వెంకటరమణ కాలనీ, కర్నూలు.
తేది. 07.01.2018 ఆదివారం ఉదయం 10.00 గంటలకు
ముఖ్యఅతిథి : డా|| S.రఘునాథరెడ్డి గారు
ప్రొఫెసర్, యోగివేమన యూనివర్సిటీ, కడప.
అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, రాజంపేట.
(అటానమస్)
మరిన్ని వివరాలకు - 9966852170, 9848998644.

అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ వారిచే కర్నూలులో
Apollo HOSPITALS
వాస్కులర్ సర్జరీ క్లినిక్
డా. నిహార్ రంజన్ ప్రధాన్
MS,DNB(Vascular Surgery), FVES(UK)
సీనియర్ వాస్కులర్ సర్జన్, అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్
వ్యాధి లక్షణాలు: నడిచేటప్పుడు కాలు లేదా తుంటి నొప్పి, కాళ్లు మొద్దు బారడం, కాళ్ళ బలహీనత, అరికాళ్ళలో మంటలు, తిమ్మిర్లు, కాళ్లు, పాదాలలో మానని గాయాలు, పిక్కలు, చర్మ రంగు మారటం, కాళ్ళ మీద వెంట్రుకలు రాలిపోవడం పై లక్షణాలు గల వారికి వాస్కులర్ సర్జన్ సలహా ఎంతో అవసరం.
శ్వాసకోశ వ్యాధుల వైద్య శిబిరం
డా|| విజయ కుమార్ చెన్నంశెట్టి
MD (Pulmonary Medicine), IDCC (Critical Care) FSM (Sleep Medicine)
కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ & స్లీప్ డిసార్డర్ స్పెషలిస్ట్, అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్
శ్వాసకోశ వ్యాధి లక్షణాలు: అలసట, కఫంతో కూడిన దగ్గు, కఫంలో రక్తం పడుట, క్షయ, ఊపిరాడక పోవడం, గురక, ఆస్తమా, ఊపిరితిత్తుల క్యాన్సర్ సంబంధిత వ్యాధులకు సంప్రదించగలరు.
కాలేయ (LIVER) వ్యాధుల క్లినిక్
డా|| ఎల్. శశిధర్ రెడ్డి MS, FMAS, DMS
ఫెలోషిప్ ఇన్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ మరియు లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (ఐఎల్‌బిఎస్ ఇజర్, న్యూఢిల్లీ)
లాపరోస్కోపిక్ మరియు రోబోటిక్ సర్జన్, లివర్ ట్రాన్స్‌ప్లాంట్ మరియు హెచ్‌పిబి సర్జరీ అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్
కామెర్లు మరియు కాలేయ మార్పిడి (Liver Transplantation) సమస్యలు కలవారు సంప్రదించగలరు.
మంగళవారం 9 జనవరి, 2018 ఉ|| 10 గం||ల నుండి మ|| 2 గం||ల వరకు
వివరాలకు దిగువ చిరునామా యందు సంప్రదించగలరు.
అపోలో మెడికల్ సెంటర్
ఎన్.ఆర్.పేట్, కర్నూల్.
ఫోన్: 08518-225888, 225889, 95506 64066

(Dwaraka) https://t.me/telugudailynews

మంత్రాలయం

వాహనాల స్వాధీనం

మంత్రాలయం, న్యూస్‌టుడే: మంత్రాలయం మండలంలో మాధవరం, మంత్రాలయం పరిధిలో ఆదోని డివిజన్ ఉప రవాణ శాఖ అధికారిణి కుసుమ శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. 8 వాహనాలు సీజ్ చేశారు. వీటిని రెండో పోలీసు స్టేషన్‌లో ఉంచారు. రహదారి ప్రమాదంలో మహిళ మృతికి కారణమైన ద్విచక్రవాహనం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అజీం తదితరులు ఉన్నారు.

జిల్లాకు నిధులు కేటాయించాలి

కోసిగి, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లాకు సంవత్సరానికి రూ.500 కోట్లు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రాముడు డిమాండు చేశారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద ఆసంఘం నాయకుల ఆధ్వర్యంలో 21వ మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలు విడుదల చేశారు.



జిలవాడి: జన్మభూమి కార్యక్రమంలో ఘర్షణ వాతావరణం

ఇరువురి ఘర్షణ

పెద్దకడబూరు, న్యూస్‌టుడే : మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో అధికారులు, నాయకుల సాక్షిగా వైకాపా, తెదేపా కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. ఇది కాస్త ఘర్షణకు దారి తీసింది. పోలీసుల రంగప్రవేశంతో అంతా సద్దుమణిగింది. తెదేపా జిల్లా కార్యదర్శి రమాకాంతరెడ్డి వివిధ పథకాల గూర్చి మాట్లాడుతున్న సమయంలో కొందరు వినతులు అందజేయడానికి వేదిక వద్దకు వెళ్లారు. ఈసమయంలో వైకాపా, తెదేపా కార్యకర్త మధ్య వాదోపవాదాలు జరిగాయి. వైకాపా కార్యకర్తపై తెదేపా కార్యకర్త చేయి చేసుకోవడంతో వివాదం రేగింది. అరగంట పాటు కార్యక్రమానికి అంతరాయం ఏర్పడింది. పోలీసుల రాకతో కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కోసిగి, న్యూస్‌టుడే : కోసిగికి చెందిన భూగేని శ్రీనివాసులు అనే వ్యక్తికి చెందిన గుడిసె గత కొన్ని రోజులు కిందట ప్రమాదవశాత్తు నిప్పంటుకొని కాలిపోయింది. ఇందుకు స్పందించిన నందమూరి అభిమానులు డీలర్ నరసన్న గాలెం వీరేష్, వాల్మీకులు శనివారం బాధితుడు శ్రీనివాసులు చేతికి రూ. 5 వేలు నగదు అందజేశారు. అధికారులతో మాట్లాడి ప్రభుత్వ ఇల్లు మంజూరుకు కృషి చేస్తామన్నారు. అభిమానులు రణ తిక్కన్న, ఈరన్న, మూసయ్యలు ఉన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

హాల్వి(కౌతాళం గ్రామీణ), న్యూస్‌టుడే : మండలంలోని హాల్వి గ్రామంలో సిద్ధేశ్వర స్వామి జాతర సందర్భంగా క్రికెట్ పోటీలను నిర్వహించనున్నారు. ఈపోటీలను ఈనెల 9వ తేదీన ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రథమ విజేతకు రూ.15016, ద్వితీయ రూ.10016 నగదు బహుమతులను అందజేయనున్నట్లు వారు తెలిపారు.

✦ ఎరిగేరి గ్రామంలో శివరాత్రి సందర్భంగా క్రికెట్ పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీలను ఈనెల 8వ తేదీ ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.20016, ద్వితీయ బహుమతి రూ. 10016 అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

హోరాహోరీగా పోటీలు

కౌతాళం న్యూస్‌టుడే : కౌతాళం జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శనివారం ఆటల పోటీలను నిర్వహించారు. జన్మభూమి మావూరు కార్యక్రమంలో భాగంగా కళాశాలలో ప్రధాన అధ్యాపకులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అభివృద్ధిలో తాము కూడా భాగమౌతామన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

ఆధ్యాత్మిక వైభోగం

సుళేకేరి (కౌతాళం గ్రామీణ), న్యూస్‌టుడే : మండలంలోని సుళేకేరి గ్రామంలో వెలసిన బనశంకరీదేవి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శనివారం అమ్మవారికి గ్రామస్థులు, భక్తులు కుంభోత్సవాలను నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళల కలశాలు మేళతాలతో గ్రామస్థులు కుంభాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.




సుళేకేరి: పూజలందుకున్న అమ్మవారు




గ్రామంలో కుంభోత్సవం

వేంకటనాథుడికి ప్రత్యేక పూజలు

కౌతాళం న్యూస్‌టుడే: మండలకేంద్రంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. ఆధ్యాత్మిక విశేష రోజు శనివారాన్ని పురస్కరించుకుని గ్రామంలోని భక్తులు స్వామిని దర్శించుకున్నారు. స్వామి విగ్రహాన్ని వెండి ఆభరణాలు,, పట్టువస్త్రాలతో అలంకరించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



పూజలందుకున్న స్వామి



అలంకరణలో సుధర్మేంద్రతీర్థుల బృందావనం

సుధర్మేంద్ర తీర్థుల ఆరాధన

మంత్రాలయం, న్యూస్‌టుడే : పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో పూర్వ పీఠాధిపతి సుధర్మేంద్రతీర్థుల ఆరాధనోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. పీఠాధిపతి సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో స్వామి బృందావనానికి అభిషేకాలు, అలంకరణలు, దూపదీప నైవేద్యాలను సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గ్రామదేవత మంచాలమ్మ, రాఘవేంద్రస్వామి మూలబృందావనం, పూర్వ పీఠాధిపతుల బృందావనాల్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

మత్స్యకారుల నిరసన

మంత్రాలయం, న్యూస్‌టుడే: విశాఖపట్నం జిల్లాలో జన్మభూమి మా ఊరి కార్యక్రమంలో గంగపుత్రులు, మత్స్యకారులకు చెందిన ఎమ్మెల్యేను ముఖ్యమంత్రి దుర్భాషలాడటాన్ని నిరసిస్తూ.. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనల్లో భాగంగా శనివారం మంత్రాలయంలో మత్స్యకారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల్లో ర్యాలీ చేసి రాఘవేంద్రకూడలీలో బైఠాయించి నిరసన తెలిపారు. మత్స్యకార సమైఖ్య జిల్లా కార్యదర్శి డీఎస్ నవీన్‌కుమార్ , రాష్ట్ర కార్యకవర్గ సభ్యులు ఈరన్న, రాముడు, మండల గంగపుత్ర సంఘం అధ్యక్షుడు హండే శాంతయ్య, గౌరవ అధ్యక్షుడు దేవన్న, గ్రామ సర్పంచి భీమయ్య, ఆర్‌కెఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న మత్స్యకారులు



నాటికలోని ఓ సన్నివేశం

బాల్య వివాహాలతో అనర్థం

కామవరం (కౌతాళం గ్రామీణ), న్యూస్‌టుడే : మండలంలోని నదిచాగి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాలు, బాలికల చదువు, ఆరోగ్య సమస్యలు, చట్టాలు తదితర వాటిపై మహిళా సమతా సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాలలోపు బాలికలకు వివాహాలు చేయకూడదని ,బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, బిడ్డ ఎదుగుదల, మానసిక స్థితి, కష్టాలు, నష్టాలు తదితర వాటి గురించి నాటిక రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తలు జ్యోతి, గ్లోరి, రాణి, హసీనా, భాగ్యలక్ష్మి, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన

మంత్రాలయం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులను ప్రజల వద్దకే పంపిన ఘనత రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దుక్కుతుందని తెదేపా జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలో రచ్చుమర్రి, సుంకేశ్వరి గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు మీ వద్దకే వస్తున్నారని ,ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవరం రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు అమర్‌నాథ్‌రెడ్డి, రామయ్య పాల్గొన్నారు.



రచ్చుమర్రిలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరెడ్డి



సుళేకేరి: గ్రామస్థులకు విరాళం అందజేస్తున్న నాయకులు

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

సుళేకేరి(కౌతాళం గ్రామీణ), న్యూస్‌టుడే : మండలంలోని సుళేకేరి గ్రామంలో వెలసిన బనశంకరీదేవి ఆలయ నిర్మాణానికి మంత్రాలయం తెదేపా బాధ్యుడు తిక్కారెడ్డి రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ నగదును మండల తెదేపా నాయకులు హులిగయ్య, చెన్న బస్సప్ప, వెంకటపతిరాజు, అల్లుడు సుధీర్‌రెడ్డిలను పంపి వారి ద్వారా గ్రామస్థులకు పంపిణీ అందజేశారు. ఈ క్రమంలో భాగంగా నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.

వ్యాపారులకు చెత్త బుట్టలు అందజేత

మంత్రాలయం, న్యూస్‌టుడే: మంత్రాలయంలో రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛమంత్రాలయం కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి దుకాణదారులకు తడి, పొడి చెత్తను వేసేందుకు బుట్టలను పంపిణీ చేశారు. మఠం నుంచి ర్యాలీగా వచ్చిన అధికారులు ప్రతి దుకాణానికి వెళ్లి బట్టలను అందజేశారు. చెత్తను రోడ్లపై పారబోయకుండా బట్టలోనే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీమఠం అధికారులు ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ గిరిధర్, ఈఈ సురేష్, గ్రామ సర్పంచి భీమయ్య, ఉప సర్పంచి గోరుకల్లు కృష్ణ, ధార్మిక అధికారి శ్రీపతిచార్, సీఆర్ఓ చిలకలడోణ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



బుట్టలు పంపిణీ చేస్తున్న మఠం అధికారులు

80085 13479
80081 43687
80085 35372
79950 02793
1800-425-8888
ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతి రోజు ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

మంత్రాలయం

శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం, స్వదేశీ, విదేశీయానం, నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి
సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా?
అతితక్కువ ధరలో ప్రకటనల కోసం ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
Cell: 80087 09793

శ్రీమఠంలో నేటి పూజలు



మంత్రాలయం, న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో ధనుర్మాసం సందర్భంగా ఆదివారం వేకువజాము నుంచే ప్రహ్లాదరాయల పాదపూజ, కనకాభిషేకం, మూలబృందావనానికి పంచామృతాభిషేకం, కనక కవచ సమర్పణ, అలంకరణ, బంగారు పల్లకోత్సవం, అర్చన సహిత హస్తోదకం సేవలు నిర్వహించనున్నారు. తెల్లవారుజామున 4:30 గంటల నుంచి 8 గంటలలోపు పూజలు పూర్తి చేస్తారు. సాయంత్రం ప్రాకారంలో కొయ్య, వెండి, బంగారు రథాల ఊరేగింపు, ఊంజల్ సేవ జరపనున్నారు.

దర్శన వేళలు: తెల్లవారుజామున 4:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు దర్శనం చేసుకోవచ్చు.

అన్నపూర్ణ భోజనశాల: ఉదయం 10:00 గంటల నుంచి 12:30 గంటల వరకు. సాయంత్రం 7:30 గంటల నుంచి 9 గంటల వరకు

వసతి గృహాల సమాచారం: డీవీజీ (దీరేంద్ర), వ్యాసమందిరం, పంచముఖి దర్శన్, సర్వజ్ఞ మందిరం, సుజయీంద్ర విశ్రాంతి భవన్, విజయ్ విఠల్ మందిరం, వీవీజీ (వంద గదులు), సుయతీంద్ర విశ్రాంతి నిలయం (200 గదులు). సీఆర్వో (ముఖ్య కార్యాలయం) ఫోన్ నంబరు: కోడ్ 08512-279 659, 279 495, ఎస్‌వీజీ: 85006 88990, బృందావన్ గార్డెన్: 85006 88996, అంతర్జాలంలో ఎస్ఆర్ఎస్ఎమ్.ఓఆర్‌జీ(వెబ్‌సైట్)లో గదులు నమోదు చేసుకోవచ్చు. 50 గదులు అందుబాటులో ఉన్నాయి.

శ్రీమఠం మేనేజర్ కార్యాలయం: 279 888, సెల్ 94400 77284, పీఆర్వో(పూజా సమాచారం కోసం) కార్యాలయం: 279 700.

రవాణ సమాచారం: మంత్రాలయం ఆర్టీసీ బస్టాండ్ విచారణ కేంద్రం: 279 477, తుంగభద్ర రైల్వేస్టేషన్ (మంత్రాలయం రోడ్) విచారణ కేంద్రం: 259 930, మంత్రాలయం పోలీసు స్టేషన్ : 279 433, మంత్రాలయం సీఐ చరవాణి: 91211 01151. ఎస్ఐ (మంత్రాలయం) చరవాణి: 91211 01152, మాధవరం ఎస్ఐ చరవాణి: 91211 01153.

అర్హులందరికీ ఎన్టీఆర్ గృహాలు

పల్లెపాడు (కోసిగి), న్యూస్‌టుడే: అర్హులందరికీ ప్రభుత్వం ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తుందని తెదేపా జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పల్లెపాడులో సర్పంచి చంద్ర అధ్యక్షతన జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి ఇంటికి పింఛనుదారుడు ఉన్నారంటే ఆ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్ని అర్హులందరికీ అందుతున్నాయన్నారు. అనంతరం పింఛను, రేషన్ కార్డులు, విద్యార్థుల ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. విద్యార్థులు నృత్యాలు చేశారు. అలాగే మండలంలోని జంపాపురంలో ఇన్‌ఛార్జి తహసీల్దార్ రజనీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోసిగి సర్పంచి ముత్తురెడ్డి, సాగునీటి సంఘం మండల అధ్యక్షుడు రామిరెడ్డి, నాయకులు వక్రాణి వెంకటేశులు, మారెప్ప, వీరారెడ్డి, వెంకటరెడ్డి, ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో వరలక్ష్మి, ఏఈ గోపాల్, ఈఓపీఆర్డీ అయ్యన్న ఉన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు

ఎరిగేరి, తోవి (కౌతాళం గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ఎరిగేరి, తోవి గ్రామాల్లో శనివారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులతోపాటు తెదేపా నియోజకవర్గ బాధ్యుడు తిక్కారెడ్డి, మండల తెదేపా నాయకులు హులిగయ్య, చెన్నబస్సప్ప, సురేష్ నాయుడు, వెంకటపతిరాజు, సుధీర్‌రెడ్డి, సర్పంచులు చంద్రశేఖర్, నరసప్ప హాజరయ్యారు. కార్యక్రమంలో తెదేపా బాధ్యుడు తిక్కారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా, చిన్న పెద్ద తేడా లేకుండా అమలు చేస్తున్నామన్నారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలను అందజేశారు. పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు కూడా ప్రజల అర్జీలను స్వీకరించి పరిష్కరించాలని వారికి సూచించారు.



పల్లెపాడులో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరెడ్డి



కానుకను అందజేస్తున్న తిక్కారెడ్డి, హులిగయ్య, చెన్నబస్సప్ప



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

కోసిగి, న్యూస్‌టుడే: గ్రామంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని యూనిసెఫ్ సంస్థ సభ్యులు మిత్రస్వామి, ఉమాపతి అన్నారు. శనివారం ఆదోనిలో ఉన్న భీమ కళాశాల విద్యార్థులతో కలసి కోసిగిలో మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.15 వేలు మంజూరు చేస్తున్నారన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడం వల్ల వాతావరణం కాలుష్యం కాకుండా ఉంటుందన్నారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ మహిళలకు మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

బనవాసిఫారం(ఎమ్మిగనూరు వ్యవసాయం), న్యూస్‌టుడే: బనవాసిఫారం రాగిమాన్‌దొడ్డి మలుపు వద్ద ద్విచక్ర వాహనాన్ని ఇన్నోవా వాహనం ఢీకొని బోయ నారాయణ(28), బోయ రంగన్న(26)లు తీవ్రంగా గాయపడ్డారు. ఆస్పరి మండలం బినిగేరి వారు సొంతూరని పోలీసులు తెలిపారు. ఎమ్మిగనూరు జాతరకు వచ్చి తిరిగి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఇన్నోవా వాహనం ఢీకొట్టింది. క్షతగాత్రులను చికిత్స కోసం పోలీసు భద్రత వాహనంలో కానిస్టేబులు బీఎన్ బాషా, ఆనంద్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేశారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

నందవరం, న్యూస్‌టుడే: ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా లేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు బసవరాజు పేర్కొన్నారు. శనివారం నందవరంలోని ఎమ్మార్సీ భవనంలో మండల విద్యాధికారి సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా ఎస్టీయూ కాలమానిని, దైనందినిని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేసి వెంటనే నూతన పీఆర్సీ కార్యవర్గాన్ని ఏర్పాటుచేయాలని ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించరాదని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నీలకంఠం, మోహన్, రామాంజనేయులు, బసవరాజు, నరసప్ప, రత్నప్రసాద్, మహబూబ్‌బాష, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో శనివారం గుడిసె దగ్ధమైన ఘటన ఎమ్మిగనూరు పట్టణంలో చోటుచేసుకుంది. ఐదో వార్డులో వీరేష్ కూలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. రాత్రి నిద్రిస్తుండగా విద్యుత్తు మీటర్ల వద్ద చిన్నగా మంటలు వ్యాపించాయి. ఒక్కసారిగా మంటలు ఎగిసి పడడంతో భయంతో కుటుంబ సభ్యులు బయటకు వచ్చారు. గుడిసెలో ఉన్న ఆహార పదార్థాలు, ఇంట్లో సామగ్రి కాలిపోయిందని బాధితుడు వాపోయారు. బజాజ్ స్కూటర్, రెండు సైకిళ్లు, బియ్యం సంచులు, ఇతర సామగ్రి కాలిపోయినట్లు బాధితుడు తెలిపారు. ఈమేరకు తమకు రూ.2 లక్షల నష్టపోయినట్లు వాపోయారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని అధికారులను వారు కోరారు. బాధితుడికి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పరామర్శించి రూ.6 వేల నగదు, 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితుడికి ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అందుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రంగస్వామిగౌడు, తదితరులు పాల్గొన్నారు.

కర్నూలులో అద్దె గదిలో మద్యం కల్తీ

కోసిగి, న్యూస్‌టుడే: కోసిగిలో కల్తీ మద్యంపై వీరారెడ్డి అనే ముద్దాయిని స్థానిక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ రాఘవేంద్ర ఆధ్వర్యంలో విచారణ చేసిన సంగతి విదితమే. శనివారం ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ మాట్లాడుతూ.. ముద్దాయిని కల్తీ మద్యంపై విచారించి కర్నూలులోని గోర్ల వెంచర్ వీధిలో ఒక గదిలో ఉన్న 33 పెట్టెల 1584 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు ఆదేశాలు మేరకు విచారణకు వచ్చినట్లు తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల మేరకు కర్నూలులోని గోర్ల వెంచర్ వీధిలో గదిని అద్దెను తీసుకున్నారన్నారు. మద్యం సీసాలను నేరుగా గదిలోకి తీసుకెళ్లి అక్కడ మూతలు తీసి నీరు కలిపి అక్కడ నుంచి నేరుగా కోసిగిలో ఉన్న మద్యం దుకాణానికి తీసుకొచ్చేవాళ్లన్నారు. ఇందులో కర్నూలుకు చెందిన రామాంజనేయులు మద్యాన్ని కల్తీ చేసేవాడన్నారు. అలాగే డోన్‌కు చెందిన ఈడిగ పుల్లయ్యగౌడ్ సీసాలకు సంబంధించిన మూతలు తీసుకొని వచ్చి సీల్ చేసేవాడన్నారు. ఈ కల్తీ మద్యం విషయంలో కర్నూలులో గదిని అద్దె ఇచ్చిన యజమానితోపాటు రామాంజనేయులు, ఈడిగ పుల్లయ్యగౌడ్, కోసిగి మద్యం దుకాణంలో అమ్మకాలు నిర్వహించే మస్తాన్, దానమయ్య, లైసెన్సుదారుడు లక్ష్మీకాంతరెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరంతా ప్రస్తుతం పరారీలో ఉన్నారన్నారు. త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. ఇందులో డీటీఎఫ్ సీఐ కృష్ణమూర్తి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ కృష్ణకుమార్, ఇన్‌ఛార్జి ఎక్సైజ్ సీఐ నాగసునీత, ఎస్సై లక్ష్మీదేవి ఉన్నారు.



స్వాధీనం చేసుకున్న కల్తీ మద్యంతో డీఎస్పీ రాఘవేంద్ర



పంపిణీ చేసిన దుస్తులతో క్రీడాకారులు

కబడ్డీ జట్టుకు దుస్తుల పంపిణీ

కోసిగి, న్యూస్‌టుడే: కోసిగికి చెందిన దుర్గా ఫ్రెండ్ కబడ్డీ జట్టు క్రీడాకారులకు శనివారం హీరో షోరూం యజమాని బసవరాజు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో క్రీడలంటేనే కోసిగి గుర్తుకు వస్తుందన్నారు. పెద్దల కాలం నుంచి కోసిగిలో పేరుగాంచిన క్రీడ కబడ్డీ అని తెలిపారు. మండలంలో ఉండే వివిధ క్రీడాకారులకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. ప్రతి క్రీడాకారుడు ఆటలను స్నేహభావంతో ఆడాలన్నారు. ఇందులో పీడీ ఖలీల్ అహ్మద్ పాల్గొన్నారు.

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

అవినీతిపరులకు అధికారమిస్తే రాష్ట్రం అగ్ని గుండమే

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: అవినీతిపరులకు అధికారం కట్టబెడితే రాష్ట్రం అగ్ని గుండమేనని తెదేపా జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జగన్ ప్రస్తుతం పలు కేసుల్లో నిందితులని, అలాంటి వారు రాజకీయాలకు పనికిరారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థుడని, విడిపోయి కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు, బియ్యం కార్డులతోపాటు 40 పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమస్యలు ఉంటే మీకు అందుబాటులో ఉండే నియోజకవర్గ బాధ్యుడు తిక్కారెడ్డి దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. పాఠశాలలో ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంగన్‌వాడీలో ఉండే చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ డైరెక్టర్ ప్రభాకర్, మంత్రాలయం తెదేపా బాధ్యుడు తిక్కారెడ్డి, జిల్లా కార్యదర్శి రమాకాంతరెడ్డి, మండల కార్యదర్శి బసలదొడ్డి ఈరన్న పాల్గొన్నారు.



కంబళదిన్నెలో మాట్లాడుతున్న సోమిశెట్టి

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

నందికొట్కూరు

నేడు తిమ్మాపురంలో 5కే రన్

తిమ్మాపురం, (మహానంది), న్యూస్‌టుడే: ఎం.తిమ్మాపురంలో ఆదివారం ఉదయం 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా ఎంపీడీఓ ఎస్.నరసింహులు శనివారం తెలిపారు. ప్రతి వ్యక్తి శారీరక, మానసిక ఆనందాన్ని సాధించేందుకు పరుగు ఓ దివ్యౌషధంగా మారుతుందన్నారు. ప్రతి గ్రామం నుంచి ఈ 5కే రన్‌లో పాల్గొనాలని విజ్ఞప్తిచేశారు.

ఘనంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: సున్నిపెంటలోని డీఏవీ ఉన్నత పాఠశాలలో శనివారం రాత్రి శ్రీసద్గురు త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా ఏపీ జెన్‌కో కుడిగట్టు జల విద్యుత్కేంద్రం ముఖ్య ఇంజినీరు కుమార్‌బాబు, దేవస్థానం ఈవో ఎన్.భరత్‌గుప్తా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సంగీత గాత్రకచేరీతో అబ్బురపరిచారు. వీణ, తబలా, హార్మోనీ వంటి వాయిద్యాలను అలవోకగా వాయించి ఆకట్టుకున్నారు. కుడిగట్టు జల విద్యుత్కేంద్రం పర్యవేక్షక ఇంజినీరు రాంబాబు, సంగీత ఉపాధ్యాయులు కోటి, తెలుగు ఉపాధ్యాయులు శర్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు 34 బస్సులు సిద్ధం

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలంలోని 11 గ్రామపంచాయతీలు, 9 మజరా గ్రామాల నుంచి 34 బస్సుల్లో ఆత్మకూరు మండలం సిద్ధాపురం గ్రామంలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యక్రమానికి వెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఆశలన్నీ అడియాశే..
అర్హత ఉన్నా అందని ద్రాక్షే

❑ పింఛను కోసం నియోజకవర్గంలో దరఖాస్తులు 5800

❑ మంజూరు 2 వేలు

పగిడ్యాల, న్యూస్‌టుడే: వృద్ధాప్యంలో వృద్ధులకు ఎంతో ఆసరా నిలవాలనే సంకల్పంతో ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తోంది. గత ప్రభుత్వం హయాంలో రూ. 200 నుంచి ఈ సొమ్ము రూ. 1000 కి పెంచారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా అర్హత ఉన్నప్పటికి పింఛన్లు అందక ఎందరో వృద్ధులు నిత్యం కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఏటా నిర్వహించే జన్మభూమి కార్యక్రమాల్లో దరఖాస్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అరకొరగా పింఛన్లు మంజూరు చేస్తున్నా అవి కూడా రాజకీయ నాయకుల అండదండలు, జన్మభూమి కమిటీ సిఫారసులు ఉన్నవారికే అందుతున్నాయి. అర్హులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. వారి ఇబ్బందులు వారి మాటల్లో ఇలా...


పింఛను కోసం మీకోసంలో ఎంపీడీఓ విజయలక్ష్మికి మొరపెట్టుకున్న వృద్ధులు (దాచిన చిత్రం)



ప్రతి జన్మభూమిలో దరఖాస్తు చేస్తున్నా..
- భాగ్యమ్మ, నెహ్రూనగర్

ప్రతి జన్మభూమిలోనూ క్రమం తప్పకుండా దరఖాస్తు చేస్తున్నా పింఛను మంజూరు కావడం లేదు. వృద్ధాప్యం కారణంగా ఏ పని చేయలేకున్నా. పింఛను వస్తే ఆసరాగా ఉంటుంది అనుకుంటే రావడం లేదు. అధికారులు స్పందించి మంజూరు చేసి మా లాంటి నిరుపేదలను ఆదుకోవాలి



అంధుడిని.. అయినా పింఛను మంజూరు కాలేదు
- చిన్న స్వాములు, ముచ్చుమర్రి

మాది ముచ్చుమర్రి. నాకు 68 ఏళ్లు. కళ్లు కనిపించవు. 75 శాతం వికలాంగత్వ ధ్రువీకరణ పత్రం ఉంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ప్రతి నెల మందుల కోసం వేల రూపాయలు ఖర్చవుతుంది. అయినా పింఛను మాత్రం రాలేదు. అధికారులు స్పందించి ఈ జన్మభూమి కార్యక్రమంలోనైనా ఇవ్వాలి.



కంటి చూపు కనిపించడం లేదు
- సుబ్బమ్మ , పగిడ్యాల

మాది పగిడ్యాల. నా వయస్సు 70 ఏళ్లు. ప్రస్తుతం ఒక కన్ను పూర్తిగా కనిపించడం లేదు. దీనికి తోడు నడుము నొప్పి బాధపెడుతోంది. పింఛను వస్తే కొంత వరకైనా అవసరాలు తీరుతాయి. నాలుగేళ్లుగా దరఖాస్తు చేస్తున్నా మంజూరు కావడం లేదు.



చెప్పులు అరిగేలా.. తిరిగినా...
- సుంకమ్మ, వన ములపాడు

మాది ముచ్చుమర్రి పంచాయతీలోని వనముల పాడు గ్రామం. నాభర్త 10 ఏళ్ల క్రితమే మృతి చెందారు. వితంతు పింఛను కోసం అప్పటి నుంచి దరఖాస్తు చేస్తున్నా మంజూరు కాలేదు. అనర్హులకు ఇస్తున్నారు కానీ నాకు ఇవ్వడం లేదు. కార్యాలయాల చుట్టు తిరిగినా ప్రయోజనం లేకపోయింది.

అవి...ఇవీ...అన్నీ..

పాములపాడు, న్యూస్‌టుడే : పాములపాడులోని ఆయుర్వేద ఆసుపత్రిని ఆయుర్వేద ఆర్‌డీడీ వెంకటనారాయణనాయక్ శనివారం తనిఖీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో ఉంచాలని, మూతపడినట్లు ఫిర్యాదులు అందితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

* **కృష్ణారావుపేట:** కృష్ణారావుపేటలో నెట్‌సెంటర్‌ను ఆంధ్రాబ్యాంకు మేనేజర్ మణిసుధీర్ ప్రారంభించారు. బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని అన్నారు. బ్యాంకు రుణం పొందిన శేషన్న నెట్‌సెంటర్‌ను పెట్టుకున్నారని, యువకులు ఉపాధిదిశగా అందిపుచ్చుకోవాలని అన్నారు.

* **వేంపెంట :** నెల్లూరు జిల్లాలో 45వ జేఎన్ఎన్ఎం ఈఈ ఎగ్జిబిషన్‌లో వేంపెంట జిల్లాపరిషత్తు పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శేఖర్ జిల్లా తరఫున పాల్గొని 'గుడ్‌బైటు మస్కిటోస్ విత్ ఎన్‌టీఈ కోన్స్' అనే అంశంపై రూపొందించిన ప్రదర్శనను రాష్ట్రస్థాయిని న్యాయనిర్ణేతలు ఎంపిక చేశారు. ఈ ఎంపికపై ఉపాధ్యాయ బృందం శనివారం ఆయనను సన్మానించింది.

6 ఎన్‌డికె 4 : సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ ముత్తజావలి

నియోజకవర్గానికి 58,309 సంక్రాంతి కానుకలు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గానికి సంక్రాంతి పండగ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు 58,309 మంజూరయ్యాయి. బెల్లం, శనగ, కందిబాళ్లు 500గ్రా, గోధుమ పిండి 1 కిలో, పామాయిల్ 1/2 లీ, నెయ్యి 100 గ్రా బరువుతో వస్తువులను కార్డుదారులకు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయనున్నారు.

మండలం	దుకాణాలు	కార్డులు	సంక్రాంతి వస్తువులు
నందికొట్కూరు	41		18,416
జూపాడుబంగ్లా	27		9,495
పగిడ్యాల	21		7,776
మిడుతూరు	27		10,263
పాములపాడు	29		6,458
కొత్తపల్లి	26		5,772

ఆయా మండలాలకు మంజూరయిన సంక్రాంతి కానుకలను జన్మభూమి కార్యక్రమంలో పంపిణీ చేస్తున్నారు. శనివారం అన్ని మండలాల్లో పంపిణీ చేశారు.


సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ ముత్తజావలి

విద్యుత్తు సౌకర్యం కల్పించిన దాతకు సన్మానం

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే : మండలంలోని పారుమంచాల జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించిన పూర్వవిద్యార్థి శరాభరెడ్డికి శనివారం సన్మానం చేశారు. ప్రతి ఒక్కరు పుట్టిన ఊరుకు, చదివిన పాఠశాల అభివృద్ధికి కృషిచేయాలని ఎంఈఓ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు సువర్ణమ్మ అన్నారు. పాఠశాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు రూ. 30 వేలు ఖర్చు పెట్టడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు విరాళాలు ఇచ్చి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఆయనకు సన్మానించారు.


సన్మానం చేస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

జూపాడు బంగ్లా, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూ, ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. మండ్లెం గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీచైర్మన్ మల్లెల రాజశేఖర్, నందికొట్కూరు తెదేపా నియోజకవర్గ బాధ్యులు మాండ్రశివానందరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సీపీఎస్ విధానాన్ని అమలు చేయడంతో పదవీ విరమణ చేసిన తర్వాత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి జీవితం దుర్భరంగా మారిందని చెప్పారు. జన్మభూమి ద్వారా ప్రభుత్వానికి సమస్య వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయసంఘాల నాయకులు మద్దిలేటి, జాకీర్‌హుసేన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నన్నూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అలియాస్ భీమన్న (36) మృతి చెందినట్లు నందికొట్కూరు ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు పాములపాడు మండలం రుద్రవరంలో వివాహం చేసుకున్నారు. భార్య రుద్రవరంలో ఉండటంతో అక్కడికి వెళ్లి స్వగ్రామమైన ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతూ బ్రాహ్మణకొట్కూరు దాటిన తర్వాత ఎదురుగా వస్తున్న ఆటో ఢీ కొనడంతో ఎగిరి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు తలకు తీవ్రగాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

జాతీయ స్థాయి పోటీలకు సెపక్‌తక్రా శిక్షణ

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీనవనంది పాఠశాల మైదానంలో రాష్ట్రస్థాయిలో గెలుపొందిన సెపక్‌తక్రా క్రీడాకారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్నూలులో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఏపీ క్రీడాకారులకు నందికొట్కూరు వేదికయ్యింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని పురపాలక కమిషనర్ కేవీఎన్‌రెడ్డి, ఎస్సై లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గెలుపొందేందుకు నందికొట్కూరులో శిక్షణ ఇవ్వడం సంతోషించతగ్గ విషయమన్నారు. ఈ శిక్షణ వల్ల మెలకువలు నేర్చుకుని జాతీయస్థాయిలో ప్రతిభ కనపరచాలన్నారు. అనంతరం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్రాంత పీడీ శంకరరెడ్డి, శిక్షణ నిర్వాహకుడు నవనంది పాఠశాల డైరెక్టర్ శ్రీధర్, రాష్ట్ర సెపక్‌తక్రా కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.


సెపక్‌తక్రా ఆడుతున్న క్రీడాకారులు

ఈనాడు దినపత్రిక/అన్నదాత మాసపత్రిక కావలసిన వారు సంప్రదించాల్సిన ఫోన్ నెం. 80085 13479 80081 43687 ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు పత్రికను పొందలేకపోయినా లేదా ఈ నెంబర్లకు ఫోన్ చేయండి 80085 35372 80086 44429 1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి ప్రతి రోజు ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

నందికొట్కూరు

గోకవరంలో జన్మభూమి

కొత్తపల్లి, న్యూస్‌టుడే: గోకవరంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం శనివారం గ్రామ సర్పంచి పుష్పలత ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి సుబ్బారావు, తహసీల్దారు రామకృష్ణ మాట్లాడుతూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకే వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

నేడు పాఠశాలలు పనిచేస్తాయి

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ వంటి పాఠశాలలన్నీ పనిచేస్తాయని మండల విద్యాధికారి రామసుబ్బయ్య తెలిపారు. ఆదివారం సాధారణ సెలవుగా ఉండేదాన్ని జన్మభూమి-మాఊరు కార్యక్రమాల సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

కోర్కెలు తీర్చే కొంగు బంగారం....బరక సంజీవుడు

- ఈనెల 25 నుంచి 7వ వార్షికోత్సవాలు
- రథోత్సవం, ఎద్దుల బల ప్రదర్శన, పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ

రోళ్లపాడు (మిడుతూరు), న్యూస్‌టుడే: భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా బరక సంజీవరాయుడు (ఆంజనేయస్వామి) విశేష పూజలందుకుంటున్నాడు. మిడుతూరు, వెలుగోడు, జూపాడుబంగ్లా, ఆత్మకూరు, గడివేముల తదితర మండలాల్లోని వివిధ గ్రామాల ప్రజలకు బరక సంజీవ రాయుడు ఇంటి ఇలవేల్పుగా పూజలకుందుకుంటున్నారు. మండలంలోని రోళ్లపాడు సమీపంలో వెలసిన బరక సంజీవరాయ స్వామి సప్తమ వార్షికోత్సవాలు ఈ నెల 25,26,27 తేదీల్లో వైభవంగా నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త పేరెడ్డి మురళీమోహన్‌రెడ్డి వెల్లడించారు.



ఆలయ ముఖద్వారం

రోళ్లపాడుకు ఉత్తరం దిక్కున రెండు కిలో మీటర్ల దూరంలో కొలువైన బరక సంజీవ రాయుడు 300 ఏళ్లుగా భక్తుల కోర్కెలను తీర్చే కొంగు బంగారంగా, ఇంటి ఇలవేల్పుగా ఉన్నాడు. ఇంతటి ప్రాశస్త్యం కలిగిన స్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకోగా భక్తుల సహాయ సహకారాలతో ఆగమ శాస్త్రానుసారం ఆరేళ్ల క్రితం జీర్ణోద్ధరణ చేశారు. అప్పటి నుంచి ఏటా వార్షికోత్సవాలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ నెల మొదటి వారం నుంచి స్వామి ఉత్సవ విగ్రహాన్ని అన్ని మండలాల్లో ఊరేగిస్తున్నారు. సప్తమ వార్షికోత్సవాలు ఈనెల 25న గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశస్థాపన, 27న సీతారామస్వామి వారి కల్యాణం, పల్లకీ సేవ, అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు. 26న నాటకం, 27న ఎద్దుల బండలాగుడు పోటీలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.



పశ్చిమాభిముఖం కలిగిన బరక సంజీవరాయుడి మూల విరాట్టు

సంజీవ రాయ స్వామి విశిష్టతలు

- అరుదైన, పశ్చిమాభిముఖం కలిగిన ఏక శిలా విగ్రహం ఆంజనేయ (సంజీవరాయుడు) స్వామి వారి ప్రత్యేకత.
- ప్రతి అమావాస్య వేడుకలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.
- ఈ సందర్భంగా స్వామికి విశేష పూజలు, పల్లకీసేవ, భక్తులకు అన్నదానం చేస్తారు.

రంగవల్లుల పోటీలు




లక్ష్మాపురం పాఠశాలల్లో ముగ్గులు వేస్తున్న ఉపాధ్యాయులు, చిన్నారులు



రంగు రంగుల రంగవల్లుల వద్ద విద్యార్థులు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: కొణిదేల పాఠశాలలో విద్యార్థులకు రంగోళి పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ రంగులతో ముగ్గులను తీర్చిదిద్దారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ స్థానిక ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యం, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. వడ్డెమానులో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

లక్ష్మాపురం (పగిడ్యాల), న్యూస్‌టుడే: లక్ష్మాపురం, నెహ్రూనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించి వీరికి జన్మభూమి చివరి రోజున ప్రత్యేక బహుమతులు పంపిణీ చేస్తామన్నారు. ప్రధానోపాధ్యాయులు మీనాక్షి, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కొత్త ముచ్చుమర్రి (పగిడ్యాల) , న్యూస్‌టుడే: ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి వీరారెడ్డి అన్నారు. శనివారం కొత్త ముచ్చుమర్రిలో సర్పంచి దాసు అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, తహసీల్దార్ కుమారస్వామి, ఆయాశాఖల అధికారులు, ఎంపీటీసీ గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ నిధులతో సమస్యలు పరిష్కారం

నందికొట్కూరు, న్యూస్‌టుడే: గ్రామంలో తాగునీరు. రహదారి సమస్యలను జడ్పీ నిధులతో పరిష్కరిస్తామని జడ్పీ ఛైర్మన్ మల్లెల రాజశేఖర్ హామీ ఇచ్చారు. శనివారం నందికొట్కూరు మండలం వడ్డెమానులో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. 1, 2వ వార్డుల్లో నీటి సమస్య ఏడాదిగా ఉందని పరిష్కరించడంలేదని, వర్షాకాలం వస్తే రహదారిపై మోకాలు లోతు నీరు నిలుస్తోందని ప్రజలు ఫిర్యాదు చేశారు. వెంటనే పనులు ప్రారంభించాలని సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్ ఏఈలను ఆదేశించారు. గ్రామంలో తిష్టవేసిన ప్రజా సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఎంపీపీ ప్రసాదరెడ్డి, ప్రత్యేక అధికారి సుదర్శన్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జగన్ వెంట ఉన్న నాయకులు రుణమాఫీ పొందారు

మండ్లెం (జూపాడుబంగ్లా), న్యూస్‌టుడే : రుణమాఫీ కాలేదని ప్రతిపక్ష నాయకులు ఆరోపించడం విడ్డూరంగా ఉందని, జగన్ వెంట తిరుగుతున్న నాయకులు రుణమాఫీ తీసుకోలేదానని జిల్లాపరిషత్తు ఛైర్మన్ రాజశేఖర్, నియోజకవర్గబాధ్యులు మాండ్రశివానందరెడ్డి ప్రశ్నించారు. మండలంలోని మండ్లెం గ్రామంలో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం సర్పంచి శివమ్మ, మండల ఉపాధ్యక్షురాలు అరుణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామంలో ఇంటిస్థలాలు లేనివారు 250 మంది ఉన్నారని వారికి స్థలాలు ఇచ్చి ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలని, ఎస్సీ కాలనీలో సీసీ రహదారి వేయాలని, మల్యాల ఎత్తిపోతల ద్వారా పైపులు ఏర్పాటు చేస్తే 4 వేల ఎకరాలు అదనంగా సాగులోకి వస్తుందని నీటిసంఘం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి వారి దృష్టికి తీసుకొచ్చారు. ఇంటి స్థలాల కోసం 4 ఎకరాలు కేటాయిస్తున్నామని కొలతలు వేసి నెలలోపు వారికి స్థలాలు చూపించాలని తహసీల్దార్ జాకీర్‌హుసేన్‌కు ఆదేశాలు జారీచేశారు. వివిధ శాఖల అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చౌట్కూరు (మిడుతూరు), న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తహసీల్దారు భూలక్ష్మీ అన్నారు. శనివారం చౌట్కూరు, 49 బన్నూరు గ్రామాల్లో సర్పంచులు బీబీ, వెంకటరమణల అధ్యక్షతన జన్మభూ మి మా ఊరు కార్యక్రమం జరిగింది.

- **స్థలం చూపించరూ:** గ్రామంలో ఉన్నత పాఠశాల నడుస్తోందని, ప్రస్తుత సౌకర్యాలకనుగుణంగా తరగతి గదులు సరిపోక ఇబ్బందులు పడుతున్నట్లు మండల విద్యాధికారి మౌలాలి తహసీల్దారు భూలక్ష్మీకి విన్నవించారు. గ్రామంలో 1-2 ఎకరాల స్థలాన్ని చూపించాలని ఆయన సూచించారు.



మాండ్రశివానందరెడ్డిని అడ్డుకున్న గ్రామస్థులు

జన్మభూమి రసాభాస

వేంపెంట(పాములపాడు),న్యూస్‌టుడే : మండలంలోని వేంపెంటలో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం రసాభసాగా మారింది. తెదేపా నందికొట్కూరు నియోజకవర్గ బాధ్యుడు మాండ్రశివానందరెడ్డిని గ్రామస్థులు అడ్డుకున్నారు. గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న విక్రయించిన రెండు నెలలైనా డబ్బులు అందలేదని నిలదీశారు. వేంపెంటలో నిర్మిస్తున్న జలవిద్యుత్తు కేంద్రాన్ని రద్దు చేయాలని కోరుతూ మూడేళ్లుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు. గ్రామానికి పింఛన్లు కేటాయించడంలేదని, గ్రామాల్లో రహదారులు నిర్మించేందుకు చర్యలు తీసుకోవడంలేదని నిలదీయడంతో మాండ్ర మధ్యలోనే వెనుదిరిగి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల మంజూరు పత్రాన్ని పంపిణీ చేస్తున్న ప్రత్యేక అధికారి, ప్రజాప్రతినిధులు



జన్మభూమిలో రేషన్‌కార్డును పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్మన్, తెదేపా నాయకులు



పింఛను కోసం దరఖాస్తులను తీసుకుంటున్న తహసీల్దారు భూలక్ష్మీ

తెరపై ఈనాడు

శివశంకర్-2 **కంట్రీస్,** మినీఅప్సర- **ఆక్సిజన్,** శ్రీకృష్ణ- **హలో,** శ్రీరామ- **ఎంసీఏ,** శాంతి- **ఒక్క క్షణం**

కూరగాయల ధరలు (శనివారం కిలో...రూ.ల్లో)

వంకాయలు-30, ఆలుగడ్డ(తెల్లగడ్డలు)-40, ఎర్రగడ్డలు-40, మిరపకాయలు(సీడురకం), నాటురకం-40, దొండకాయలు-60, దోసకాయలు-40, బెండకాయలు-40, కాకర(నాటు)-40, సీడు-40, మటికి-40, చిక్కుడు-40, క్యారెట్-30, అల్లం-100, ఉల్లిగడ్డలు-40 నుంచి 60, టమోట-5, బీరకాయ-40, క్యాబేజీ-40, క్యాలీఫ్లవర్-40.

మాంసం ధరలు (కిలో...రూ.ల్లో)

పొట్టేలు, మేక-440, బ్రాయిలర్ చికెన్-160, స్కిన్‌లెస్ చికెన్-180, నాటు చికెన్-400, గుడ్లు డజను-60, హోల్ సేల్-56, చేపలు-120 నుంచి 150.

నిత్యావసర వస్తువుల ధరలు (కిలో...రూ.ల్లో)

రాయచూరు జొన్నలు-42, మహేంద్ర జొన్నలు-30, సోనామసూరి బియ్యం-40, కందిబేడలు(తాండూరు)-80, సాధారణం-70, శనగబేడలు-70, పామాయిల్-78, వేరుశనగ నూనె-90, సూర్యకాంతి నూనె-85, ఉప్మారవ్వ(మొదటి రకం)-38, రెండవ రకం-35, మైదాపిండి-30, వేరు శనగ విత్తనాలు-85, పొప్పులు-80, చింతపండు-160, ఎర్ర మిరపకాయ-80, నువ్వులు-100.

శ్రద్ధాంజలి



కీ॥ శే॥ డా॥ వి.ఎన్.శాస్త్రీ గారు
మరణం: 05-01-2018,
నందికొట్కూరు.

మా గురువు గారైన
కీ॥ శే॥ వి.ఎన్.శాస్త్రీ గారు
స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాను. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆభగవంతున్ని ప్రార్థిస్తూ... వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెల్పుతూ...

ప్రియశిష్యులు
కె.మధుసూదన్ ఆచారి
జ్ఞానేశ్వర్ ఆచారి
కొణిదేల

(Dwaraka) https://t.me/telugudailynews

నంద్యాల

మీటరు రీడింగ్‌లకు సహకరించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు మీటర్ రీడింగ్‌లు తీసుకునేందుకు వచ్చే విద్యుత్తు సిబ్బందికి గృహ వినియోగదారులు సహకరించాలని ఏడీఈ కనికె నాగరాజు కోరారు. నెలవారీ విద్యుత్తు బిల్లుల్లో భాగంగా సిబ్బంది మీటర్ రీడింగ్‌లు తీసుకుంటున్నారని శనివారం ఆయన పేర్కొన్నారు. వినియోగదారుల సహకారంతో సరైన రీడింగ్‌లు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: గోస్పాడు గ్రామానికి చెందిన హసీనా శనివారం నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆమెను నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడటానికి గల కారణాలు తెలియాల్సి ఉందని గోస్పాడు పోలీసులు చెప్పారు.

ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఏపీ విద్యుత్తు ఒప్పంద కార్మికుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన శనివారం కొనసాగింది. స్థానిక 220 కేవీ ఉప విద్యుత్తు కేంద్రం ఎదుట కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సంఘం నాయకులు పెద్దన్న, నారాయణరెడ్డి, మల్లి, లక్ష్మీరెడ్డి, కృష్ణ, శ్రీను, రంగస్వామి, రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలన్నారు. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే ఈ నెల 27 నుంచి నిరవధిక సమ్మెలోకి రాష్ట్రంలోని 24 వేల మంది కార్మికులు వెళ్తున్నట్లు తెలిపారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

త్యాగరాజస్వామి గుడిలో సంగీత కచేరీ

నంద్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే: నంద్యాల తోట వీధిలోని త్యాగరాజస్వామి ఆలయంలో త్యాగరాజుస్వామి 251వ జయంతి, 171వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా శనివారం రాత్రి సంగీత కచేరీ నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు రామాయణం త్యాగరాజు ఆధ్వర్యంలో ఉదయం నుంచి స్వామివారికి విశేష పూజలు చేశారు. అనంతరం పంచరత్న సేవలు, స్థానిక కళాకారులతో సంగీత కచేరీ నిర్వహించారు. నంద్యాల ఎంపీ ఎస్పీవై రెడ్డి సౌజన్యంతో రాత్రి 7 గంటల నుంచి గాత్ర కళాకారులు మాళవిక సుందర్ (చెన్నై) కచేరీ ఏర్పాటు చేశారు.



సంగీత కచేరి నిర్వహిస్తున్న కళాకారులు

శోభిల్లిన ముందస్తు సంక్రాంతి

నంద్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే: నంద్యాల బాలాజీ సముదాయంలో కల్యాణ మండపం ముగ్గులతో సంక్రాంతి శోభను సంతరించుకుంది. శనివారం నంద్యాల బాలాజీ మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా చిత్రకారుడు చింతలపల్లి కోటేష్, కళాకారిణి వాణి పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులు ప్రకటించారు. ప్రథమ బహుమతిని వి.శశికళ, ద్వితీయ బహుమతిని జి.సుధామణి, తృతీయ బహుమతి వి.మేధసహస్ర, ప్రోత్సాహక బహుమతులు బి.సుజాత, ఎస్.విజయలక్ష్మి అందుకున్నారు. ఈ సందర్భంగా వీరభద్ర షాపింగ్ మాల్ జనరల్ మేనేజర్లు కిశోర్, నాగేశ్వరరావు విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు కేవీ రాజేశ్వరి, అధ్యక్షురాలు సుభాషిణి, ప్రధాన కార్యదర్శి భారతి, కల్యాణ మండపం గౌరవాధ్యక్షుడు కశెట్టి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ముగ్గులు వేస్తున్న మహిళలు

మహిళాభివృద్ధితోనే సమాజ వికాసం



సీమంతం నిర్వహిస్తున్న ఫరూక్, కేఈ ప్రభాకర్

నంద్యాల, న్యూస్‌టుడే: మహిళలు అభివృద్ధి సాధిస్తేనే సమాజ వికాసం సాధ్యమవుతుందని శాసన మండలి ఛైర్మన్ ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 23వ వార్డులో సాయిబాబానగర్ షాదీఖానాలో నిర్వహించిన జన్మభూమిలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జన్మభూమిని ఇంటింటా సంక్షేమం, సంతృప్తి పేరుతో తొమ్మిది ప్రభుత్వ కార్యక్రమాలతో చేపట్టారన్నారు. ఇందులో మహిళలు కీలక పాత్ర పోషించాలన్నారు. పట్టణంలో ఇళ్లు లేకుండా ఏ పేదవాడు ఉండకూడదన్న ఉద్దేశంతో నందమూరినగర్, ఎస్సార్బీసీ కాలనీ, అయ్యలూరుమెట్ట ప్రాంతంలో నిర్మిస్తున్న 13 వేల గృహాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతానికి ఆ స్థలాలు ఊరికి దూరంగా ఉన్నప్పటికీ భవిష్యత్తులో పట్టణాలకు కేంద్రంగా మారుతాయన్నారు. ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ.. పుట్టిన గడ్డకు సేవ చేసుకునే జన్మభూమిని విజయవంతం చేయాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాముఖ్యం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, శ్రీశైల దేవస్థానం మాజీ ఛైర్మన్ జయచంద్రారెడ్డి, పురపాలక ఇంజినీర్ సత్యనారాయణరావు, సహాయ కమిషనరు మోదకొండ, సీడీపీఓ ఆగ్నేస్ ఏంజల్, మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న హుస్సేన్ పాల్గొన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.



పాటలు పాడుతున్న విద్యార్థినులు

విద్యార్థులకు పోటీలు

జన్మభూమిని పురస్కరించుకుని పట్టణంలో పురపాలక పాఠశాలలో పలు ఆటలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. పట్టణంలో జన్మభూమిలో భాగంగా నాలుగు బృందాల ఆధ్వర్యంలో మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఈ పోటీలు ఏర్పాటు చేశారు. ముగ్గుల పోటీలు, చిన్నారులకు పాటలు, లఘునాటికలు, పరుగుపందెం, ఇండోర్ గేమ్‌లు నిర్వహించారు.



జూలేపల్లెలో మాట్లాడుతున్న ఎంపీడీవో సుగుణశ్రీ

గోస్పాడు మండలంలో....

జూలేపల్లె, నెహ్రూనగర్ (గోస్పాడు), న్యూస్‌టుడే: మండలంలోని జూలేపల్లె, నెహ్రూనగర్ గ్రామాల్లో శనివారం జన్మభూమి-మన ఊరు నిర్వహించారు. జూలేపల్లెలో ఎంపీడీవో సుగుణశ్రీ ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. నోడల్ అధికారి నాగరాజు హాజరయ్యారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తెలుగు తల్లి వేషధారణలో నృత్యం చేశారు. ఎంఈవో అబ్దుల్ కరీం జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తమ శాఖల ప్రగతిని వివరించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పార్థసారథిరెడ్డి, ఉప తహసీల్దార్ రామనాథరెడ్డి, ఏఈ సుగాలన్న పలువురు పాల్గొన్నారు. నెహ్రూనగర్‌లో తహసీల్దార్ సుధాకర్ ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. గ్రామసభ నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. అంగన్‌వాడీ పాఠశాలలో తహసీల్దార్ చిన్నారులకు బాలామృతం పంపిణీ చేశారు. గోస్పాడు వైద్యాధికారి ప్రేంకుమార్ వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్‌కుమార్, ఏవో సుధాకర్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న చిన్నారులు

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

మిట్నాల, బ్రాహ్మణపల్లె (నంద్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి-మా ఊరు చేపట్టిందని తహసీల్దార్ జయరామిరెడ్డి, ఎంపీడీవో భాస్కర్ పేర్కొన్నారు. శనివారం వారు బ్రాహ్మణపల్లె, మిట్నాల గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు అందజేస్తుందన్నారు. ఇంకా ఎవరికైనా రాకపోతే దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బ్రహ్మం, ఏవో ఆయూబ్‌బాషా, ఇంజినీర్ ప్రభాకర్, మిట్నాల ఎంపీటీసీ సభ్యుడు మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



బ్రాహ్మణపల్లెలో సీమంతం చేస్తున్న తహసీల్దార్ తదితరులు

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు



కప్పును అందుకున్న గురురాజ పాఠశాల జట్టు క్రీడాకారులతో అతిథులు

నంద్యాల క్రీడా విభాగం, న్యూస్‌టుడే: విద్యార్థులకు క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్ ఉందని నంద్యాల క్రికెట్ సంఘం గౌరవాధ్యక్షుడు పోచా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. నాలుగు రోజులుగా జరుగుతున్న ఎన్‌సీఏ సచిన్ తెందూల్కర్ క్రికెట్ ట్రోఫీ టోర్నమెంటు శనివారం ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయనతోపాటు క్రికెట్ సంఘం అధ్యక్షుడు డా.రవికృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. ఈ పోటీలను 17 ఏళ్ల నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పద్మావతినగర్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెట్స్ ఏర్పాటు చేసి ఉచిత శిక్షణ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పోటీలలో మొదటి బ్యాటింగ్ చేసిన ఎస్పీజీ పాఠశాల 16 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 120 పరుగులు చేసింది. అనంతరం గురురాజ పాఠశాల 15.4 ఓవర్లలో 121 పరుగులతో విజయం సాధించారు. గురురాజ పాఠశాల విద్యార్థులు వరుసగా ఏడేళ్ల నుంచి విజేతగా నిలిచినట్లు తెలిపారు. విజేత జట్టుకు రోలింగ్ కప్పు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బైసాని రమేష్, భవనాసి మహేష్, గురురాజ పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు దివాకర్, సుబ్బరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీయడానికి స్ప్రింగ్ ఫేస్ట్ 2కే18

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: యువతలో ప్రతిభను వెలికి తీయడానికి స్ప్రింగ్ ఫేస్ట్ 2కే18 కార్యక్రమం ప్రతి ఏడాది డిగ్రీ, పీజీ కళాశాలల్లో నిర్వహిస్తున్నట్లు రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డా.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక రామకృష్ణ పీజీ కళాశాలలో జాతీయ స్థాయి స్ప్రింగ్ ఫేస్ట్ 2కే18 ముగింపును శనివారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఆయన మాట్లాడుతూ. యువతలో ఉండే సృజనాత్మకతను వెలికి తీయడానికి నృత్యంతో పాటు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ పోటీలకు వివిధ 16 కళాశాలల నుంచి 300 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి, కళాశాల డైరెక్టర్ ఆచార్య చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శివారెడ్డి, పీడీ విజయకుమారి, కళాశాల మేనేజర్ హేమంత్‌రెడ్డి, కార్యక్రమం ఇన్‌ఛార్జి నాగరాజమ్మ, అధ్యాపకులు రత్నారెడ్డి, వెంకట్రావు, వసుధ, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని బహుమతి అందజేస్తున్న డా.రామకృష్ణారెడ్డి

ఈనాడు దినపత్రిక/అన్నదాత మాసపత్రిక కావలసిన వారు సంప్రదించాల్సిన ఫోన్ నెం. 80085 13479 80081 43687
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు 80085 35372 80082 39988
1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతి రోజు ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

నంద్యాల

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

యాళ్లూరు (గోస్పాడు), న్యూస్‌టుడే: మండలంలోని యాళ్లూరులో శనివారం చంద్రన్న బీమా పరిహారాన్ని అందజేశారు. ఇటీవల గరికె నాగేశ్వరరావు మృతి చెందారు. ఆయన భార్య వెంకమ్మకు సర్పంచి వరలక్ష్మి, ఉప సర్పంచి గంగుల వెంకటరెడ్డి చేతుల మీదుగా తక్షణ సాయంగా రూ.5 వేలు బీమామిత్ర సుధారాణి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యనిర్వహణాధికారిణి శ్యామల, వెలుగు సీసీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

8న సంక్రాంతి వంటల పోటీలు

నంద్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే: నంద్యాల బాలాజీ కాంప్లెక్స్ కల్యాణ మండపంలో బాలాజీ మహిళా మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఈ నెల 8న ఉదయం 11 గంటలకు వంటల పోటీలు నిర్వహించనున్నట్లు కశెట్టి రాజేశ్వరి తెలిపారు. 7న ఉదయం 11 గంటలలోపు రూ.20 రుసుంతో పోటీలో పాల్గొనేవారు తమ పేర్లను కల్యాణ మండపం వద్ద నమోదు చేసుకోవాలని కోరారు.

కమిషనర్‌గా రమణారెడ్డి బాధ్యతల స్వీకరణ

నంద్యాల, న్యూస్‌టుడే: నంద్యాల పురపాలక కమిషనర్‌గా జి.రమణారెడ్డి శనివారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు నగర పాలక సంస్థ సహాయ కమిషనర్‌గా పని చేస్తున్న ఆయన బదిలీపై నంద్యాలకు వచ్చారు. ఇంత వరకు పూర్తి అదనపు బాధ్యతలతో కమిషనర్‌గా వ్యవహరిస్తున్న పురపాలక ఇంజినీర్ సత్యనారాయణరావు నుంచి ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన శాసన మండలి ఛైర్మన్ ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందారెడ్డి, పురపాలక అధ్యక్షురాలు దేశం సులోచన, ఆర్డీవో రాంసుందర్‌రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు.



మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివయ్య

పొదుపు మహిళలపై సంక్షేమ పథకాల బాధ్యత

నంద్యాల, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత పొదుపు మహిళలేదనని ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం మెప్మా ఆధ్వర్యంలో రీసోర్స్ పర్సన్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చడంలో పొదుపు మహిళలు కీలక పాత్ర పోషించారని తెలిపారు. అందువల్ల భవిష్యత్తులోనూ ప్రభుత్వానికి అండగా ఉంటూ ప్రజలకు చేరువ కావాలన్నారు. పొదుపు మహిళలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ నెల 8న మార్కెట్ యార్డులో కుట్టుమిషన్లను పంపిణీ చేయబోతున్నామని, అలాగే అన్ని కార్యక్రమాల్లో రీసోర్స్ పర్సన్లు చొరవ చూపాలని కోరారు. మెప్మా పీడీ రామాంజనేయులు మాట్లాడుతూ.. పట్టణంలో ఈ ఏడాది రూ.42 కోట్ల రుణ మంజూరు లక్ష్యం కాగా, ఇంతవరకు రూ.35 కోట్లు పంపిణీ చేశామన్నారు. 92 మంది రీసోర్స్ పర్సన్లు ఉన్నారన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ రమణారెడ్డి, కౌన్సిలర్లు పడకండ్ల సుబ్రహ్మణ్యం, మధుబాబు, కత్తి శంకర్, కృపాకర్, తెదేపా నాయకులు మామిడి నాగరాజు, జేవీసీ ప్రసాద్ పాల్గొన్నారు.

చంద్రన్న బీమా నమోదుపై శ్రద్ధ వహించండి

పేద బడుగు, బలహీన వర్గాల వారికి ప్రభుత్వం వరంలా ప్రవేశపెట్టిన చంద్రన్న బీమా పథకాన్ని నమోదు చేసుకోవడంలో ప్రజలు శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కోరారు. పట్టణంలో శనివారం 24, 25, 26 వార్డుల్లో జరిగిన జన్మభూమిలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కౌన్సిలర్లు దిలీప్‌కుమార్, తెలుగు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చంద్రన్న బీమాలో రూ.15 చెల్లింపుతో చేరితే ఆ కుటుంబంలో చదువుకుంటున్న ఇద్దరికి రూ.1200 ఉపకార వేతనాలు, కుటుంబ యజమాని ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అనంతరం ఆ వార్డుల్లో సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులను, చంద్రన్న బీమా పాలసీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక అధికారులు జి.శ్రీనివాసులు, కౌన్సిలర్లు కత్తి శంకర్, కృపాకర్, పడకండ్ల సుబ్రహ్మణ్యం, కరీముల్లా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

సీపీఎస్ రద్దు చేయాలని 9న ధర్నా

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఈ నెల 9న తాలూకా కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివయ్య పేర్కొన్నారు. శనివారం రాత్రి స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఆయన జిల్లా నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో సీపీఎస్ కింద 1,87,000 మంది ఉద్యోగులు ఉన్నారన్నారు. వీరికి కనీసం పింఛను భద్రత లేనివిధంగా తమ జీతాల నుంచి 10 శాతం చెల్లించి తీసుకోలేని పరిస్థితి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు భాస్కర్‌రెడ్డి, నౌమన్, బాలయ్య, రామచంద్రారెడ్డి నంద్యాల మండల నాయకులు పాల్గొన్నారు.

నేడు 5కే పరుగుపందెం

నంద్యాల, న్యూస్‌టుడే: పట్టణంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6 గంటలకు 5కె పరుగుపందెంను పురపాలక కార్యాలయం నుంచి నిర్వహిస్తున్నట్లు కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. పురపాలక కార్యాలయం నుంచి సంజీవనగర్, తితిదే కల్యాణ మండపం, టెక్కె, పద్మావతి నగర్, సూరజ్ హోటల్ మీదుగా తిరిగి పురపాలక కార్యాలయం చేరుకుంటుందని, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు.

నంద్యాల మండలంలో..

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని నూనెపల్లెలో ఉన్న ఎంపీడీవో కార్యాలయం నుంచి ఆదివారం ఉదయం మండలంలోని పొన్నాపురం గ్రామం వరకు 5కె పరుగు నిర్వహిస్తున్నటు ఎంపీడీవో భాస్కర్ శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6:30 గంటలకు ఎంపీడీవో కార్యాలయానికి రావాల్సిందిగా కోరారు.

లోక్ అదాలత్‌లో రెండు కేసులు పరిష్కారం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాలలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో రెండు కేసులు పరిష్కారమయ్యాయి. స్థానిక న్యాయస్థానాల ఆవరణలో శనివారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించారు. కార్యక్రమంలో భూనిర్వాసితులకు సంబంధించిన రెండు కేసులు పరిష్కారమయ్యాయి. నిర్వాసితులకు న్యాయమూర్తి నాగేశ్వరరావు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

సైకాలజి స్టేట్ ఫేం G.JOSEPH సార్ క్లాసులు Jan-13, 14
TET-SGT/SA (ALL)/HINDI
సర్వేపల్లి రాధాకృష్ణ SRK
రామనాథ్ థియేటర్ వెనుక, నంద్యాల 95737 86759

TET+DSC/ నేడే కొత్త బ్యాచ్ ప్రారంభం
మెగా ఫ్రీడెమో: 7-1-18 (ఆది) 2 PM - 6 PM
ప్రతిభ అకాడమి
శ్రీనివాస సెంటర్, కెనరా బ్యాంక్ పైన, నంద్యాల.
Cell: 99086 99136

TET + DSC క్లాసులు ప్రారంభమైనవి
మేఘన కోచింగ్ సెంటర్
నేడే కొత్త బ్యాచ్ ప్రారంభం
T.T.D Road రైతు బజార్, నంద్యాల.
Cell: 99890 97799

గత టెట్‌లో 5,9 ర్యాంకులు, డీయస్సీలో 105 టీచర్ పోస్టులు
ఫ్లాష్.. ఫ్లాష్.. డైట్ విద్యార్థుల కోసం టార్గెట్
TET-DSC
ఫ్రీ డెమో: ఆదివారం ఉ॥ 9 గం॥లకు (7/1/2018)
By: ట్రై మెథడాలజి: శ్రీనివాస్ అవనిగడ్డ
కొత్త బ్యాచ్: 8.01.2018 at 9 AM
క్లాసు విని నచ్చితేనే చేరండి
శ్రీ రాజేశ్వరి 91103 04693
స్థలం: శ్రీ రామక్రిష్ణా డిగ్రీకళాశాల
ఆఫీస్: మెడినోవా ఎదురుగా (శ్రీనిధి టిఫిన్ సెంటర్ వద్ద), నంద్యాల

WANTED
A Well Qualified Experienced & active
(1) Social Studies Teacher is required to handle Classes VI-X
(2) Clerk (Ladies)
(3) Receptionist (Ladies)
Contact Time: 9.30 AM - 4.00 PM
EXCELLENT EM High School
Near Me-Seva, Noonepalli, NANDYAL
Contact: 94402 44851

'అభ్యాస్' వారి ఆత్మీయ అవగాహనా సదస్సు
10వ తరగతి విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు
వేదిక: TTD కళ్యాణమండపం, శ్రీనివాసనగర్, నంద్యాల
తేది: 07-01-2018 (ఆదివారం) సమయం: సాయంత్రం 5 గంటల నుండి
1. Ranks సాధనలో ఎందుకు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు ? వాటికి నివారణ లేదా ?
2. ఒక సాధారణ స్థాయి విద్యార్థిని Ranker గా మార్చలేమా ?
3. 10th క్లాస్‌లో ఎక్కువ G.P.A. సాధించుట ఎలా ?
4. టెన్షన్ లేకుండా పబ్లిక్ ఎగ్జామ్స్‌లో మంచి మార్కులు సాధించటం ఎలా ?
5. JEE, NEET లో మంచి Rank సాధించటం ఎలా ?
6. 10th ఫైనల్ ఎగ్జామ్‌లో లాంగ్వేజెస్ నందు మంచి మార్కులు సాధించటం ఎలా ?
మొదలగు అంశాలపై అభ్యాస్ వారి అవగాహన సదస్సు
ప్రవేశం ఉచితం
Abhyaas IIT - JEE & NEET, MBBS Result
Total SUCCESS % in MBBS 59/176 = 31.8%
Total SUCCESS % in BDS 73/176 = 41.4%
Total SUCCESS % in NEET 132/176 = 75%
IIT, JEE (All India) Ranks 91, 93, 103, 127, 163, 178, 194, 231
Central Office Chandramoulinagar, Guntur
Guntur — Sri Vaishnavi — Hyderabad
ABHYAAS JUNIOR COLLEGES
Contact 8074778794 0863-2323066
IIT & NEET కోచింగ్‌లో దేశంలోనే పేరుగాంచిన 'కోట' (రాజస్థాన్) నందు గల RESONANCE IIT ACADEMY, PHOTON MEDICAL ACADEMY లతో అనుసంధానమైన 'అభ్యాస్'. నూతన ప్రణాళికలతో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి విద్యార్థిని ర్యాంకర్లుగా మలిచేందుకు ప్రత్యేక ప్రోగ్రాములను ప్రవేశపెట్టబోతున్నాము.
ABHYAAS Talent Hunt Test
Dt.12-01-2018 Friday (Bi.PC & MPC Streams)
For 10th Class Students
1st Prize : Rs.1,00,000 + Free Seat*
2nd Prize : Rs.50,000 + Free Seat*
3rd Prize : Free Seat*
(Abhaas IIT Academy / Medical Academy)
Exam Centers : BOYS : Resonance IIT Academy, Ankireddypalem, Guntur
GIRLS & Day Scholars : Photon Medical ACademy, 3rd line, Chandamoulinagar, Guntur
Contact 7995002592 7995002593

10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు శుభవార్త!
నారాయణ విద్యాసంస్థలు విజయవాడ వారి ఆధ్వర్యంలో
10 వ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థిని, విద్యార్థులు పరీక్షల సమయంలో ఎదురైయ్యే ఒత్తిడిని అధిగమించుటకు ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీ గంపా నాగేశ్వరరావు గారిచే విలువైన సలహాలు, సూచనలతో...
అవగాహన సదస్సు
తక్కువ మంది విద్యార్థులతో ఎక్కువ ఫలితాలు (అత్యుత్తమ ఫలితాలే) లక్ష్యంగా...
• 10 వ తరగతి తర్వాత...
• ఇంటర్‌లో ఏ కోర్సు ఎంపిక చేసుకోవాలి ?
• ఏ కోర్సు తీసుకుంటే ఏ రంగంలో రాణించవచ్చు ?
• ఏ రంగంలో విజయావకాశాలు ఉన్నాయి ?
• ఎలాంటి నిర్ణయం తీసుకుంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది ?
ఇలాంటి పలు సందేహాలకు సమగ్ర విశ్లేషణతో కూడిన సమాధానాలు వివరించే చర్చావేదిక
ముఖ్యాంశాలు
• ఇంటర్మీడియట్ విద్యాప్రాముఖ్యత
• ఇంటర్‌లో చదువబోయే కోర్సుల వివరాలు
• ఇంటర్‌లో సరైన కళాశాల ఎంపికలో తీసుకోవల్సిన జాగ్రత్తలు
• లక్ష్యసాధనకై తగిన మానసిక సంసిద్ధత, మార్గనిర్దేశకత్వం
• తల్లిదండ్రులతో ముఖాముఖి
ఈ సదస్సుకు హాజరైన వారికి 10వ తరగతి CCE PATTERN మెటీరియల్ ఉచితంగా ఇవ్వబడుతుంది.
వేదిక: టి.టి.డి. కళ్యాణ మండపము, శ్రీనివాస నగర్, నంద్యాల
తేది: 07-01-2018 ఆదివారం, సమయం: ఉ॥ గం॥ 10.30 ని॥ లకు
నారాయణ విద్యాసంస్థలు - విజయవాడ
మరిన్ని వివరములకు
కె.శ్రీనివాసరావు: 9490856712, అంజిరెడ్డి: 7036430666, రఘునాథరెడ్డి: 8374754399

పాణ్యం

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి

బాధ్యతల స్వీకరణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: మీసేవ ఏవోగా పనిచేస్తున్న ఉప తహసీల్దారు ఆదినారాయణను దేవనకొండ ఉప తహసీల్దారుగా నియమించారు. దీంతో ఆ పోస్టు ఖాళీ ఏర్పడింది. ఈ క్రమంలో కలెక్టరేట్‌లోని రెవెన్యూశాఖలో ఎఫ్. సెక్షన్ సూపరింటెండెంటుగా పనిచేస్తున్న తహసీల్దారు శ్రీనివాసులును ఇన్‌ఛార్జి మీసేవ ఏవోగా నియమించడంతో ఆయన శనివారం బాధ్యతలు తీసుకున్నారు.

శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం, స్వదేశీ, విదేశీయానం, నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి
సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా?
అతితక్కువ ధరలో ప్రకటనల కోసం ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
Cell: 80080 12489



- నిధుల లేమితో కునారిల్లుతున్న వైనం
- ప్రభుత్వం చర్యలు చేపడితే ఒట్టు
- సిబ్బందికి జీతాలూ కరవే

కర్నూలు నగరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 'కుడా' ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. వేలాది ఎకరాలను దీని పరిధిలోకి తీసుకొస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిధులు సైతం కేటాయిస్తున్నట్లు పేర్కొంది. ఈ ప్రకటనతో జనం సైతం హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి రాకెట్‌లా దూసుకెళ్తుందని భావించారు. నెలలు గడిచినా అభివృద్ధి మాట దేవుడెరుగు.. కనీసం రూపాయి కూడా జమ కాక.. అటు జీతాలు అందక అధికారులు అల్లాడుతున్నారు.

న్యూస్‌టుడే-కర్నూలు (నగరపాలకసంస్థ)

కుడా.. అభివృద్ధిలో కడ

జిల్లా అభివృద్ధిని ప్రతిబింబించేలా ప్రాంతాల మధ్య ప్రగతికి వారధిగా నిలవాల్సిన కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) కార్యాలయం గత కొన్ని నెలలుగా అలంకారప్రాయంగా మారింది. గతేడాది మే నెలలో ఆర్భాటంగా ఏర్పాటైన 'కుడా' నెలలు గడిచినా ఆరంభశూరత్వంగా మారి విమర్శలను మూటగట్టుకుంటోంది. కార్యాలయ నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించినా ఇప్పటి వరకు అందులో నయాపైసా కూడా విడుదల కాకపోవడం గమనార్హం. కుడాను నమ్ముకుని ఇతర శాఖల నుంచి వచ్చిన అధికారులకు వేతనాలు సైతం కరవయ్యాయి. కార్యాలయంలో ఛైర్మన్ మొదలుకుని వైస్ ఛైర్మన్, కార్యదర్శి, డీడీ, ఈఈ, ఉప తహసీల్దారు, గణాంకాధికారి.. ఇలా ఎనిమిది కీలక స్థానాలను భర్తీ చేశారు. కానీ వీరికి ఇంత వరకు జీతాలు చెల్లించలేదు. దాదాపు ఏడు నెలలుగా వేతనాలు అందక అల్లాడుతున్నా పట్టించుకునేనాథుడే కరవయ్యారు. వీరితోపాటు మరో ముగ్గురు నాలుగో తరగతి ఉద్యోగులకు సైతం వేతనాలు అందని దుస్థితి.

విలువైన భూములు

జిల్లాలోని 9 మండలాల్లో దాదాపు 2,200 చదరపు కిలోమీటర్ల పరిధిలో 'కుడా'ను ఏర్పాటుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టాలంటే తప్పనిసరిగా కుడా అనుమతి తీసుకోవాల్సి ఉంది. మరోవైపు పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తే మౌలిక వసతులు ఏర్పాటుచేయడంతోపాటు అభివృద్ధి ఓ ప్రణాళిక ప్రకారం జరుగుతుంది.



కార్యాలయం లోపలిభాగంలో హంగులు

ఇంతవరకు బాగానే ఉన్నా అసలు నిధులే లేకపోవడం సమస్యగా మారింది. ప్రస్తుతం కుడా ఏర్పడడంతో భూముల విలువలు పెరిగాయి. మరోవైపు ఆయా ప్రాంతాల్లోని భూములను 'కుడా' పరిధిలోకి తీసుకుని అభివృద్ధి చేయాల్సి ఉంది. ఈ బాధ్యతలు నిర్వర్తించేందుకు అధికారులు ఉత్సుకతతో ఉన్నప్పటికీ జీతాలు, వాహనాలు అందుబాటులో లేకపోవడంతో లక్ష్యానికి అనుగుణంగా పనిచేయలేని పరిస్థితి నెలకొంది.

'మరుగు'న ప్రగతి

కుడా కార్యాలయ అధికారులు, ఉద్యోగులకే వేతనాలు లేకపోతే 'కుడా' ప్రగతికి నిధులు ఏ మాత్రం అందుబాటులోకి వస్తాయనేది వేధిస్తున్న ప్రశ్న. వాస్తవానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న అధికారులకు క్షేత్రస్థాయిలో బాధ్యతలు, నిర్వహణ అధికంగా ఉంటుంది. ఈ క్రమంలో వారికి తప్పనిసరిగా వాహన సౌకర్యం ఉండాలి. కానీ జీతాలకే నిధులు కేటాయించకపోతే ఇక వాహనాలు ఎక్కడి నుంచి వస్తాయని కార్యాలయ వర్గాలు పెదవి విరుస్తున్నాయి. అధికారులకు వేతనాలు అందజేసి వాహనాలను సర్దుబాటు చేస్తే క్షేత్రస్థాయిలో పర్యటించి అందుబాటులోని స్థలాలను స్వాధీనం చేసుకుని అక్కడి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.

నిధులు విడుదలైతేనే..

కుడా కార్యాలయం ఏర్పాటు, మౌలిక వసతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించింది. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసినా ఇప్పటివరకు నిధులు రానే లేదు. కార్యాలయం గురించి పట్టించుకున్నవారే కరవవడం.. దీనికితోడు ఎప్పటికప్పుడు సమీక్షించేవారే లేకపోవడంతో కుడా ఏర్పాటుచేసినా ప్రయోజనం లేకపోతోంది. ఈ నేపథ్యంలో ఇకనైనా అధికారులు, పాలకవర్గం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా 'కుడా' అభివృద్ధిపథంలో దూసుకెళ్లే అవకాశం ఉంది.

సీఎం దృష్టికి తీసుకెళ్లాం

- సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కుడా ఛైర్మన్

కుడా పరిధిలో మంజూరైన నిధులతోపాటు సిబ్బంది వేతనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విన్నవించాం. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలోనే నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది. ఫలితంగా సమస్యలన్నీ సర్దుకుంటాయి. అర్హత కలిగిన ప్రతి అధికారికి వాహన సౌకర్యం కల్పిస్తాం. క్షేత్రస్థాయిలో పర్యటించేలా చర్యలు తీసుకుంటాం.

హలో... ఈనాడు



సమస్య : వెంకటరమణ కాలనీ సమీపంలోని న్యూపోస్టల్ కాలనీ మొదటిలైన్‌లో మురుగుకాల్వల నుంచి రహదారిపై ప్రవహిస్తోంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

- గురుస్వామి, స్థానికుడు.

సమస్య : గాయత్రీ ఎస్టేట్‌లోని మోడల్ అపార్ట్‌మెంట్స్ వద్ద కాల్వలు పూర్తిగా నిండి మురుగు రహదారిపై చేరుతోంది.

- వెంకటరెడ్డి , స్థానికుడు.

సమస్య : కోట్ల స్టేషన్ టికెట్ బుకింగ్ కార్యాలయం ఎదుట చెత్త పేరుకుపోయింది. జనం ఇబ్బందులు పడుతున్నారు.

- ప్రయాణికులు.

సమస్య : అశోక్‌నగర్ లేబరు కాలనీలో ఉన్న కాల్వల్లో కొందరు మరుగుదొడ్ల నుంచి నేరుగా కాల్వల్లోకి గొట్టాలను వదులుతున్నారు. భరింపరాని దుర్గంధం వస్తోంది. **- కాలనీవాసులు**

సమస్య : శ్రీరామదేవాలయం మార్గంలో వ్యర్థాలు పెద్దఎత్తున పేరుకుపోయాయి. పారిశుద్ధ్య సిబ్బంది పట్టించుకోవడం లేదు.

- షకూర్‌బాషా

సమస్య : మౌర్య ఇన్ ఎదురుగా షాదీఖానా కాంప్లెక్స్‌లో వందకుపైగా దుకాణాలు ఉన్నాయి. దుకాణ సముదాయం దగ్గర్లో సులభ్ కాంప్లెక్స్ లేకపోవడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు.

- వెంకటేష్, ఫొటోగ్రాఫర్.

సమస్య : శకుంతల కాంప్లెక్స్ ఎదుట ఉన్న శ్రీనగర్‌కాలనీలో 87-479-4 ఇంటి ముందు మురుగు పేరుకుపోతోంది.

- వెంకటేశ్వర్లు, స్థానికుడు

సమస్య : బాలాజీనగర్‌లోని చరితవైన్స్ వెనుకవైపు ఉన్న వీధిలో కాలువలు నిర్మించినా ప్రయోజనం లేకపోయింది. కాల్వలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. **- రామిరెడ్డి, స్థానికుడు.**

సమాధానం : ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను సిబ్బందికి చెప్పి పరిశీలింపజేసి వీలైనంత త్వరలో పరిష్కారానికి చర్యలు చేపడుతాం. **- హరినాథ్‌రెడ్డి, కమిషనర్, నగరపాలకసంస్థ**

- న్యూస్‌టుడే, కర్నూలు గ్రామీణ

సమస్యలు తెలపాల్సిన ఫోన్ నంబరు 97014 76343
తెలపాల్సిన సమయం ప్రతిరోజూ ఉదయం 10.30-12.30

సీఎం పర్యటనల ఖర్చుతో ప్రాజెక్టులు పూర్తయ్యేవి

- వైకాపా పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు బీవై రామయ్య

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాకు పలుమార్లు వచ్చారని, ఆయన పర్యటనలకు ఖర్చైన సొమ్ముతో ప్రాజెక్టులు పూర్తయ్యేవని వైకాపా పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు బీవై రామయ్య విమర్శించారు. నగరంలోని వైకాపా జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. వచ్చినప్పుడల్లా హామీలివ్వడం తప్ప అమలు చేయడం లేదని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, నాలుగు జన్మభూమిల్లో వచ్చిన అర్జీలను పరిష్కరించలేదన్నారు. కర్నూలు పార్లమెంటు పరిధిలో అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టడం లేదని స్వయంగా ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు గేట్లెత్తిన ప్రాజెక్టులన్నీ జలయజ్ఞం పథకం ద్వారా చేపట్టినవేనని నందికొట్కూర్ ఎమ్మెల్యే ఐజయ్య అన్నారు. గతంలో మచ్చుమర్రి సభలో దళితుడని, ఎమ్మెల్యే అని చూడకుండా అవమానకరంగా ప్రవర్తించారని మండిపడ్డారు.



మాట్లాడుతున్న బీవై రామయ్య

ఇష్టపడి చదవాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : బాలికలు అన్ని రంగాల్లో ముందుండి భవిష్యత్తులో స్థిరపడాలని కర్నూలు ఎంపీ బుట్టా రేణుక సూచించారు. స్థానిక ఎస్ఎల్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన రామయ్య విద్యాసంస్థల వార్షికోత్సవంలో శనివారం పాల్గొని జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న పరీక్షలకు సంబంధించి ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొని ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించాలన్నారు. ప్రతిఒక్కరు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ విజయగౌరి, జేవీ శ్రీనివాసులు, ఎన్.మాధవి పాల్గొన్నారు.

కాలనీల్లో కష్టాలు తీర్చారు

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : కర్నూలు రామచంద్రామిషన్ సమీపంలోని సాయివైభవ్ నగర్ బోర్డు వద్ద వీధిదీపం గత పదిహేను రోజులుగా నిరంతరం వెలుగుతోందంటూ 5వ తేదీన 'హలో ఈనాడు'లో ప్రచురితమైంది. స్పందించిన కమిషనర్ హరినాథ్‌రెడ్డి సిబ్బందికి చెప్పి ఆన్ ఆఫ్ స్విచ్‌ను ఏర్పాటుచేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ● నగరంలో రిజిస్ట్రార్ కార్యాలయం వెనుకవైపు ఉన్న అబ్బాస్ నగర్ హౌసింగ్‌బోర్డు కాలనీ రెండో లైనులో కేపీహెచ్‌బీ-బీ11 వీధిదీపం వెలగడం లేదని 5వ తేదీన 'హలో ఈనాడు'లో సమస్య ప్రచురితమైంది. స్పందించిన అధికారులు వీధిదీపం వెలిగేలా చేశారు.



మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ఈనాడు దినపత్రిక/అన్నదాత మాసపత్రిక కావలసిన వారు సంప్రదించాల్సిన ఫోన్ నెం. 80085 13479 80081 43687
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా ఈ నెంబర్లకు ఫోన్ చేయండి 80085 35372 80086 44430 80082 39988
1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతి రోజు ఉదయం 9 గం|| నుంచి సాయంత్రం 5.30 గం|| వరకు
(Dwaraka) https://t.me/telugudailynews

పాణ్యం

ఘర్షణ కేసు నమోదు

గడివేముల, న్యూస్‌టుడే: మండలంలోని కొరటమద్దిలో కృష్ణారెడ్డి, కృష్ణమాచారి మధ్య ఘర్షణ జరిగిందని ఎస్సై రామాంజనేయరెడ్డి తెలిపారు. గతంలో ఇరువురి మధ్యఘర్షణ జరిగిందని కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పాత కేసు విషయంపై మరోసారి ఘర్షణ పడ్డారన్నారు. దీంతో శనివారం ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

నేడు పాణ్యంలో 5కే రన్

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పాణ్యంలో ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు నిర్వహిస్తున్న 5కే రన్ కార్యక్రమం విజయవంతం చేయాలని ఈవోఆర్డీ రమణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో భాగంగా పాణ్యంలో యువకులు, స్థానికులు పాల్గొనేలా 5కే రన్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఉదయం ఎనిమిది గంటలకు పాణ్యం బస్టాండు నుంచి రన్ ఏర్పాటు చేశామన్నారు.

కల్లూరు అభివృద్ధికి చర్యలు తీసుకోండి



మాట్లాడుతున్న గౌరుచరితారెడ్డి

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కల్లూరు పట్టణ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. కల్లూరులోని 31వ డివిజన్ ముజఫర్‌నగర్, 32వ డివిజన్ కల్లూరు ప్రాంతంలో 'జన్మ భూమి మా ఊరు' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ గత జన్మభూమిలో వచ్చిన వినతులను పరిష్కరించాలని కోరారు. సీపీఎం నాయకులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక ఉప కమిషనర్ పాండురంగ, రమణమూర్తి, మౌలాలి, లక్ష్మీరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురం, బొల్లవరం: మండలంలోని లక్ష్మీపురం, బొల్లవరం గ్రామాలలో శనివారం 'జన్మ భూమి మా ఊరు' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీపురంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎంపీపీ వాకిటి మాధవి మాట్లాడుతూ రెండు గ్రామాలలో 67 రేషన్ కార్డులను పంపిణీ చేశారు. 62మంది విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. దూపాడులో 139 సర్వే నంబరులో పట్టాలను రద్దుచేసి దూపాడు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం నాయకులు వెంకట రాముడు, సోమన్న డిమాండు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీపురంలో గ్రామస్థులతో కలిసి నినాదాలు చేశారు. బొల్లవరంలో జరిగిన జన్మభూమి కార్య క్రమంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని నాయకులు ఎ.కృష్ణ తదితరులతో కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సీవీ రమణయ్య, తహసీల్దారు నరేంద్రనాథ రెడ్డి, తెదేపా నాయకులు చిన్నమాద్రెన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో అగ్రస్థానం

నన్నూరు(ఓర్వకల్లు), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని తెదేపా పాణ్యం ఇన్‌ఛార్జి ఏరాసు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని నన్నూరు, మీదివేముల గ్రామాల్లో శనివారం 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏరాసు ప్రతాపరెడ్డితోపాటు నోడల్ అధికారిణి తహెరాసుల్తానా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏరాసు ప్రతాపరెడ్డి రూ.30లక్షలతో నీటిట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఏరాసు మాట్లాడుతూ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం నుంచి జాతీయ రహదారి వరకు బీటీ రహదారి ఏర్పాటుకు రూ.60లక్షలు మంజూరయ్యాయన్నారు. త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు చొరవతో ఆర్థికంగా అభివృద్ధికి బాటలు పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాధవీలత, తహసీల్దారు రజనీకుమారి, మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవిందరెడ్డి, సర్పంచులు శ్రీరెడ్డిచెన్నారెడ్డి, లక్ష్మీదేవమ్మ పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఏరాసు ప్రతాపరెడ్డి



జన్మభూమిలో అధికారులను నిలదీస్తున్న మహిళలు

మద్యం దుకాణం తొలగించాలంటూ ఆందోళన

నన్నూరు(ఓర్వకల్లు), న్యూస్‌టుడే: మండలంలోని నన్నూరులో మహిళలకు ఇబ్బందిగా మారిన మద్యం దుకాణాన్ని ఎత్తివేయాలని సీపీఎం పాణ్యం డివిజన్ కార్యదర్శి రామకృష్ణ డిమాండు చేశారు. స్థానిక మహిళలు శనివారం గ్రామంలో నిర్వహించిన 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున హాజరై మద్యం దుకాణాన్ని తొలగించాలని, జాతీయ రహదారిపై ఉపరితల వంతెన ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో అధికారులు, మహిళలకు మధ్య వాగ్వాదం జరిగింది. ఎస్ఐ చంద్రబాబునాయుడు, ఏరాసు ప్రతాపరెడ్డి జోక్యం చేసుకుని మద్యం దుకాణాన్ని మూసివేయించారు. రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో హుసేనాపురం, నన్నూరు గ్రామాల్లో ఉపరితల వంతెన లేనందున ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే ప్రజాగ్రహం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగన్న, షాజాహన్, మహిళలు పాల్గొన్నారు.

రహదారి సమస్య తీర్చండి

నెరవాడ, తొగర్చేడు(పాణ్యంగ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని నెరవాడ గ్రామంలో రైల్వే వంతెనతో ఇబ్బంది పడుతున్నామని అధికారులకు గ్రామస్థులు విన్నవించారు. మండలంలోని నెరవాడ, తొగర్చేడు గ్రామాల్లో శనివారం 'జన్మభూమి - మాఊరు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిత్యం మురుగు చేరి బురద ఉండడంతో ఇబ్బంది పడుతున్నామని అధికారులకు గ్రామస్థులు వివరించారు. రైలు ట్రాక్ కింద వంతెన ఏర్పాటు చేయడంతో పాఠశాల బస్సులు, లారీలు రావడానికి ఇబ్బందిగా మారిందన్నారు. గర్భిణులకు సీమంతం నిర్వహించి చిన్నారులకు అన్నప్రాసన చేశారు. మండలంలోని తొగర్చేడులో ఎంపీడీవో చంద్రశేఖరరావు బృందం 'జన్మభూమి మాఊరు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఫాతిమా, విజేయుడు, ఈవోఆర్డీ రమణ, ఏపీవో శేషన్న, ఎంఈవో కోటయ్య, ఐసీడీఎస్ అధికారి పద్మావతి, రామయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

చిందుకూరు(గడివేముల), న్యూస్‌టుడే: గ్రామంలో ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'జన్మభూమి మాఊరు' కార్యక్రమం ఏర్పాటుచేశారని ఎంపీపీ పద్మావతి తెలిపారు. గ్రామంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ గ్రామస్థులు తమ సమస్యలపై దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వందశాతం మరుగుదొడ్లు నిర్మించినందుకు సర్పంచి వెంకటకృష్ణారెడ్డిని సన్మానించారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. గ్రామంలో 39 మందికి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గడిగరేవులలో తహసీల్దారు వెంకటేష్‌నాయక్ ఆధ్వర్యంలో 29 రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. 212 దరఖాస్తులు వచ్చాయి.



సీమంతం నిర్వహిస్తున్న తహసీల్దారు అనురాధ

ద్విచక్రవాహనం అపహరణ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగరంలోని కల్లూరుకు చెందిన జయరాముడు పల్సర్ వాహనం (ఏపీ 21 ఏఎల్ 0061) అపహరణకు గురైంది. ఈనెల 5వ తేదీన టీచర్స్ కాలనీలో తన స్నేహితుడు రామనాథ్‌రెడ్డి ఇంటి ముందు పార్క్ చేసి ఉండగా మాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కర్నూలు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కల్లూరు మండలం దూపాడు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మణిదీప్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో చదివే ఇతడిని కారు ఢీకొట్టింది. కారు చోదకుడే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఉల్లిందకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

5కె పరుగును విజయవంతం చేయండి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6.30కు నగరంలో జరిగే 5కె రన్ విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని డీఎస్ఏ ఫుట్‌బాల్ కోచ్ ఎం.ఎన్.వి.రాజు కోరారు. నగరంలోని డీఎస్ఏ ఛాంబరులో 5కె రన్‌పై వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరుగు సీ క్యాంపు కూడలి నుంచి ప్రారంభమై డీఎస్ఏ స్టేడియం వరకు సాగుతుందన్నారు. గెలుపొందిన 10 మందికి నగదు బహుమతుల కూడా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు హర్షవర్ధన్, డీఎస్ఏ సిబ్బంది శేషఫణి, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి వ్యాయామ ఉపాధ్యాయులు

పోరాటంతోనే సమస్యల పరిష్కారం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఉపాధ్యాయ, ఉద్యమ యోధుడు, మాజీ ఎమ్మెల్సీ మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతి సభ ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఇస్మాయిల్ ఆధ్వర్యంలో టౌన్‌మోడల్ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేశారు. అంతకుముందు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు మాట్లాడుతూ సంఘం సహకారంతో 60 ఏళ్లకుపైగా పోరాడి చారిత్రాత్మకమైన రీగ్రూపింగ్ స్కేల్స్, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంటు పథకం తదితరాలను పోరాడి సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.కమలాకరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఐ.మరియానందం, సీహెచ్.పుల్లారెడ్డి, ఎన్.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక

యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడము ఏమనగా నాక్లయింటు G.లక్ష్మన్న S/o G.కృష్ణుడు, D.No. 1-13, పందిపాడు గ్రామం, కల్లూరు మండలము, కర్నూలు జిల్లా గారు మునగాల గోపాలు S/o M.మద్దయ్య, D.No. 8/752, ముజఫర్‌నగర్, కర్నూలు సిటీ గారి నుండి క్రింది షెడ్యూలు దాఖలా ప్లాటును కొనుగోలు చేయుచున్నారు. M.గోపాలు గారి పేరుమీద కర్నూలు S.R.O.లో DOC No. 6151/2000గా రిజిష్టర్ అయివున్నది. ఈ షెడ్యూలు ప్లాటుపై ఎవరికైనా ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 7 రోజులలోపు మాకు తెలుపుకొనవలయును. లేనిచో ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించబడును. తర్వాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవని తెలియజేస్తున్నాము.

షెడ్యూలు

పందిపాడు గ్రామం Sy.No. 29, 30 భూమిలో వేయబడిన శ్రీలక్ష్మీ ప్రియనగర్‌లోని 'C' బ్లాక్‌లోని ప్లాట్లు పైకి 4వ నెంబరు. **ఇందుకు చెక్కుబంది.** **తూ:** 5వ నెంబరు ప్లాటు, **ప:** 3వ నెంబరు ప్లాటు, **ఉ:** ఇతరుల భూమి, **ద:** ప్లాను దాఖలా రోడ్డు, విస్తీర్ణము: 122.2 చ.గ.

ఇట్లు: Sd/- D.Narasimhulu, B.Com., LL.B., Advocate, Kurnool

ప్రమాదాలకు నిలయం

గడివేముల, న్యూస్‌టుడే: మండలంలోని నంద్యాల-నందికొట్కూరు రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. జిందాల్ పరిశ్రమకు వచ్చే వాహనాలు ఇష్టానుసారంగా తిరుగు తున్నాయి. రహదారిపై నిలిపి వేస్తుండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. బిలకలగూడూరు మలుపు వద్ద వాహనాలు నిలిపేస్తున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. గ్రంధివేముల సమీపంలో, పెట్రోల్‌బంకు సమీపాన వాహనాలు ఇరువైపులా నిలిపివేస్తున్నారు. తిరుపాడు గ్రామం వద్ద ఇదే పరిస్థితి. వాహనాలు నిలుపకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



రహదారిపైనే నిలిచిన వాహనాలు

సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

నెరవాడ(పాణ్యం), న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం అన్నారు. కళాశాలలో మెకానికల్ విద్యార్థులకు 'అప్లికేషన్స్ ఆఫ్ ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్ ఇన్ మెటీరియల్ సైన్స్' అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కొరియా, జియోంగ్‌శ్యాగ్ నేషనల్ యూనివర్సిటీ మెకానికల్ విభాగ ప్రొఫెసర్ సుబ్బారెడ్డి హాజరై విద్యార్థులు పలు విషయాలను వివరించారు. కళాశాలల్లో నిర్వహించే కార్య క్రమంలో పాల్గొని విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, సమన్వయకర్త రమేష్ రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం

(Dwaraka) https://t.me/telugudailynews

కూరగాయల ధరలు- నిన్నటివి (కిలో రూ.లలో)

పత్తికొండ గ్రామీణ: టమోటా 10, ఉల్లిగడ్డలు 40, పచ్చిమిర్చి 20, వంకాయలు 30, బీర 20, చౌళికాయలు 30, క్యాబేజీ, 30 క్యారెట్ 40, ఆలూ 30, బెండ 30, బీన్స్ 50

మాంసం, చికెన్ ధరలు (కిలో రూ.లలో)

మాంసం 440, చికెన్ 150

8న ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి రాక

కృష్ణగిరి, న్యూస్‌టుడే: కృష్ణగిరి మండలానికి ఈ నెల 8వ తేదీ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి వస్తున్నట్లు ఎంపీడీవో మురళీమోహన మూర్తి తెలిపారు. మండల పరిధిలోని కోయిలకొండ, చిట్యాల గ్రామాల్లో జరిగే జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొంటారన్నారు.

తెరపై ఈనాడు

పత్తికొండ- లక్ష్మి: హలో

వెల్దుర్తి- గౌరి: ఉన్నది ఒకటే జిందగి

'అల'వోకగా సాధన.. బోధన




'అల' విధానంలో పాఠ్యాంశాలను నేర్పుతున్న ఉపాధ్యాయులు

పత్తికొండ పట్టణం, న్యూస్‌టుడే: పలకా, బలపం పట్టుకుని బడికెళ్తే, దానిమీద అఆలనో, ఏబీసీడీలనో రాసి సాయంత్రం వరకు దిద్దమనే రోజులు పోయాయి. ఎందుకంటే ఈ రోజుల్లో చిన్నారులు చరవాణిలతో ఆటలాడే నేర్పు కలిగివుంటున్నారు. అందుకే వారి ఆలోచనలకు తగినట్లుగా విద్యాశాఖ బోధనలో సరికొత్త మార్పులను తీసుకొస్తోంది. సమయం తెలియకుండానే పాఠశాలలో గడిపేలా 'ఆనంద లహరి అభ్యాసన (ఏఎల్ఎ) అల' పథకాన్ని రూపొందించారు. దీని కోసం జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో రెండు పాఠశాలలను ఎంపిక చేసి 'అల' పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకంలో బొమ్మల ద్వారా పాఠాలు బోధిస్తారు. అక్షరాల గుర్తింపు, పదాల అల్లిక, గణితం, పక్షులు, వాటి ఆహారపు అలవాట్లు అలానే జంతువుల జీవన విధానాలు అన్నీ కూడా బొమ్మలతోనే 20 మంది విద్యార్థులు కూర్చొని బొమ్మలతో పాఠాలను నేర్చుకునేలా మేజా బల్లల (టీపాయ్)ను సిద్ధం చేశారు. వీటి కోసం దాదాపు రూ.లక్ష వరకు ఖర్చు చేశారు. పిల్లలతో పాటు ఉపాధ్యాయుడూ కూర్చొని పాఠాలను ఆసక్తికరంగా వివరిస్తూ వారితోనే బోధించే విధానమే 'అల' పథకం.

■ సరికొత్త విధానాన్ని ప్రారంభించిన విద్యాశాఖ

■ రెండేసి పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా అమలు

ఆనంద లహరి విధానంలో పాఠ్యపుస్తకాలు కిట్‌ల (చిత్రాలతో కూడిన బోధనా వస్తువులు) రూపంలో ఉంటాయి. కృత్యాధార కార్డులు, ట్యాబ్‌ల ద్వారాను పాఠ్యాంశాలు బోధిస్తారు. ఈ విధానాన్ని మల్టీగ్రేడ్, మల్టీలెవల్ అని పిలుస్తున్నారు. ఈ పద్ధతిలో ఉపాధ్యాయులు ఏకకాలంలో వివిధ తరగతుల్లో విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించగలరు. అయినప్పటికీ విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి ఉండదు. మల్టీలెవల్ (నిచ్చెన పద్ధతిలో) బోధన జరుగుతుంది. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు తెలుగు, గణితం, ఆంగ్లం అంశాల్లో మైలు రాళ్లు ఉంటాయి. ఒక్కో దాంట్లో వివిధ కృత్యాలు ఉంటాయి. ఒక దాన్ని దాటుకుని మరో దాన్ని చేరుకోవాలి. ఇలా ఒకదాని తర్వాత మరో దాన్ని చేరుకునే క్రమంలోనే విద్యార్థులు తమ సామర్థ్యాన్ని మెరుగుపర్చుకొంటారు. ఈ మొత్తం ప్రక్రియ ఒక ఆట ఆడుతున్నట్లుగా విద్యార్థి అభ్యసనంలో ఆనందడోలికల్లో తేలియాడుతూ తన సామర్థ్యాన్ని పెంచుకుంటాడు. ఈ క్రమంలోనే ప్రతి ఐదుగురు విద్యార్థులను ఓ సమూహంగా ఏర్పాటు చేసి వారికి ట్యాబ్‌ను అందించే కృత్యాలను చేయిస్తారు. కథలను, ఇతర సాంస్కృతిక, కళారూపాలను చూపించి వాటి గురించి వివరిస్తూ, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యాబోధన చేసే కార్యక్రమమే ఆనంద లహరి.



ఆనంద లహరి చిత్రం

చాలా మంచి కార్యక్రమం

- ఇందిర, ఎంఈవో



ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఆనంద లహరి' కార్యక్రమం చాలా మంచిది. శిక్షణలో తెలుసుకున్న విషయాలను ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులకు బోధిస్తే విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి చెందుతుంది. విద్యార్థుల సామర్థ్యాలకనుగుణంగా బోధన సాగుతుంది. విద్యార్థులు కూడాఆసక్తితో ట్యాబ్‌ల ద్వారా నేర్చుకోవచ్చు. ఆటల ద్వారా బోధన కనుక వారిలో ఆసక్తి పెరుగుతుంది. చిన్నారులు పాఠశాలకు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తారు.

ఆదర్శపాఠశాలలో ఆరోతరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పత్తికొండ పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్)లో ఆరోతరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 8వ తేదీ ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు ప్రధానాచార్యులు చంద్రశేఖర్ తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను వచ్చే నెల 16వ తేదీ లోగా పంపాలన్నారు. ఇతర వివరాలకు పాఠశాల కార్యాలయంలో పనివేళల్లో సంప్రదించాలని సూచించారు.

ఇసుక తరలిస్తున్న వాహనాలు స్వాధీనం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు వాహనాలను ఎస్ఐ ఖాజావలి శనివారం స్వాధీనం చేసుకున్నారు. నార్లాపురం సమీపంలోని పెద్దవంక ప్రాంతంలో జేసీబీతో రెండు ట్రాక్టర్లకు ఇసుక నింపుకుని వస్తున్నట్లు ముందస్తుగా సమాచారం అందిందన్నారు. దీంతో నిఘా పెట్టి ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను, ఇసుకలోడు చేసిన జేసీబీ వాహనాన్ని సీజ్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించామన్నారు. వాహన యజమాని కిట్టు, వాహనాల చోదకులు ఈశ్వరయ్య, చిరంజీవి, విజయుడులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి అబ్దుల్ జలీల్

ఉచిత న్యాయసహాయం పొందవచ్చు

పత్తికొండ, న్యూస్‌టుడే: న్యాయవాదిని నియమించుకొనే ఆర్థికస్తోమత లేనివారు ఉచిత న్యాయసహాయం పొందవచ్చని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి అబ్దుల్ జలీల్ అన్నారు. శనివారం ఆయన స్థానిక ఉప కారాగారాన్ని తనిఖీ చేసి ఖైదీల యోగ క్షేమాలు తెలుసుకొన్నారు. కారాగారంలో ఖైదీలకు అందుతున్న సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో జైలర్ ప్రసాద్‌బాబు, ఏజీపీ జరంగిరాజు, న్యాయవాదులు రవికుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

పల్లె కబుర్లు

జొన్నగిరి: జొన్నగిరి, రాంపురం గ్రామాలలో ఆదివారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఉంటుందని తాత్కాలిక ఎంపీడీఓ అమృతరాజ్ తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చెన్నంపల్లి: చెన్నంపల్లి కోటలో 25వ రోజు శనివారం నామమాత్రంగా పనులు జరిగాయి. తవ్వకాలలో కోట బురుజులో బయట పడిన బండరాళ్లను కూలీలు పగుల గొట్టారు. పనులను తహసీల్దారు గోపాలరావు, వీఆర్వో కాశిరంగస్వామి దగ్గరుండి పర్యవేక్షించారు. 25 రోజులుగా తవ్వకాలు జరిపినప్పటికి ఎటువంటి ఖనిజ నిక్షేపాలు బయట పడలేదు.

-న్యూస్‌టుడే, తుగ్గలి

ఉద్యమాలకు సిద్ధం కావాలి

ఆస్పరి, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు నాగేంద్రయ్య పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి విరూపాక్షి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు పదో మహాసభను విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో ప్రగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఆస్పరిలో టమోటా జ్యూస్ పరిశ్రమ, వేదావతి నదిపై జలాశయం నిర్మాణం కావాలంటే ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, మారెన్న, నర్సప్ప, సంజయ్, అంజినయ్య, ఉరుకుందు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య



మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్

సావిత్రిబాయిపూలే ఆశయాలను నిజం చేయాలి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: సావిత్రిబాయిపూలే ఆశయాలను నిజంచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ అన్నారు. స్థానిక కస్తూరిభాగాంధీ పాఠశాలలో శనివారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా ఆమె పనిచేశారన్నారు. మహిళలు చదువుకునేందుకు ఎంతో కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభావతి, మండల విద్యాధికారి ఇందిర, యూటీఎఫ్ నాయకులు జయరాజు, మద్దిలేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలయేసు ఉత్సవాలు ప్రారంభం

మద్దికెర, న్యూస్‌టుడే: స్థానిక పురాతన రోమన్ క్యాథలిక్ చర్చిలో బాలయేసు ఉత్సవాలు ప్రారంభయ్యాయి. శనివారం నవదిన ప్రార్థనలు, దివ్య బలిపూజ కార్యక్రమంతో చర్చి ఫాదర్ విజయ్‌కుమార్ వీటిని ప్రారంభించారు. ఈ నెల 14 వరకూ ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఉత్సవాలకు తరలి వచ్చే వందలాది మంది భక్తులకు అన్నదానం చేస్తామని చెప్పారు.





మద్దికెర రోమన్ క్యాథలిక్ చర్చి, పూజలందుకుంటున్న బాలయేసు

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి

ఈనాడు దినపత్రిక/అన్నదాత మాసపత్రిక కావలసిన వారు సంప్రదించాల్సిన ఫోన్ నెం. 80085 13479 80081 43687

80085 35372 80086 44430 79950 02793

1800-425-8888 ఉచితంగా ఫోన్ చేయండి

ప్రతి రోజు ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

పత్తికొండ

నేడు పత్తికొండలో 5కె రన్

పత్తికొండ పట్టణం, న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరులో భాగంగా ఆదివారం పట్టణంలో 5 కిలోమీటర్ల మేర పరుగుపందెం నిర్వహిస్తున్నట్లు మండల నోడల్ అధికారి మదన్‌మోహన్ శెట్టి తెలిపారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయం నుంచి ఆర్‌అండ్‌బి వసతి గృహం, మార్కెట్‌యార్డు, బైపాస్ గుండా అంబేడ్కర్ కూడలి వరకు ఇది ఉంటుందన్నారు.

శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
పిల్లల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం,
స్వదేశీ, విదేశీయానం, నూతన గృహప్రవేశం, షష్టిపూర్తి
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
Cell: 80087 09793

రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరిస్తాం

యడవలి (మద్దికెర), న్యూస్‌టుడే: రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దారు వేణుగోపాల్ అన్నారు. శనివారం మండలంలోని యడవలి గ్రామంలో సర్పంచి నెట్టి కంఠమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభ జరిగింది. ఇందులో ఆయన మాట్లాడుతూ రైతులు ఎర్ర చుక్కల భూముల వల్ల అత్యవసరమైన సమయంలో తమ పొలాలు అమ్ముకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్య తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టామన్నారు. వ్యవసాయ శాఖాధికారి కిరణ్ మాట్లాడుతూ రైతులకు రాయితీపై పవర్‌స్ప్రేయర్లు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నారాయణనాయక్, ఎంపీడీఓ సుధాకరరాజు, ఎంపీపీ పద్మావతి, జడ్పీటీసీ సభ్యుడు పురుషోత్తమచౌదరి, ఎంపీటీసీ సభ్యుడు ఆనందు, పెరవలి ఆలయ కమిటీ అధ్యక్షుడు బారిక అంజనయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

తుగ్గలి: ప్రజలు తమ సమస్యలు తెలియజేసుకొనేందుకు జన్మభూమి వేదిక అని జెడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి అన్నారు. శనివారం జన్మభూమి మాఊరు కార్యక్రమం పగిడిరాయి, కడమకుంట్ల గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు లక్ష్మీదేవి, సునీత ఆధ్వర్యంలో జరిగాయి. పగిడిరాయి గ్రామంలో అంగన్‌వాడీల ఆధ్వర్యంలో జరిగిన సీమంతం కార్యక్రమం నిర్వహించారు. కడమకుంట్ల ఎంపీటీసీ సభ్యులు రామాంజనేయులు, ఉప తహసీల్దారు వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ఆగవేలి గ్రామంలో పొదుపు మహిళలకు చెక్కులు అందిస్తున్న తహసీల్దారు రామసుబ్బయ్య, జన్మభూమి కమిటీ చైర్మన్ కేఈ జయన్న

ఉపాధి బిల్లులు ఎప్పుడిస్తారు?

వెల్దుర్తి: ఉపాధి హామి పనులు చేపట్టి నెలల గడుస్తున్న బిల్లులు అందడంలేదని రామళ్లకోట గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం కొందరికి మాత్రం బిల్లులు అందిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంపై ఎంపీడీవో అబ్దుల్‌వహిద్ స్పందిస్తూ బిల్లులు సాంకేతిక కారణాల కారణంగా జాప్యం జరిగాయని, అందరికీ అందుతాయని పేర్కొన్నారు. మండలంలోని రామళ్లకోట, గోవర్ధనగిరి గ్రామాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మండల ప్రత్యేకాధికారి జుబేదాబేగం మాట్లాడుతూ వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. గోవర్ధనగిరి గ్రామంలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరారు. అనంతరం ఎంపీపీ శైలజసుబ్బరాయుడు కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకారవేతనాలను పంపిణీ చేశారు.

పోతుగల్లు, ఆగవేలి (కృష్ణగిరి): సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడమే జన్మభూమి మా ఊరు లక్ష్యమని తహసీల్దారు రామసుబ్బయ్య, జన్మభూమి కమిటీ ఛైర్మన్ కేఈ జయన్న, ఎంపీడీవో మురళీమోహన మూర్తి తెలిపారు. శనివారం వారు మండల పరిధిలోని ఆగవేలి, పోతుగల్లు గ్రామాల్లో సర్పంచులు వెంకటేశ్వరమ్మ, పద్మావతిల అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకొని వాటిని వాడాలన్నారు. అనంతరం రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో నాయకులు కేఈ సుభాషిణి, కేఈ దేవేంద్ర, నబిసాహెబ్, మర్రి శ్రీరాములు, గ్రామ నాయకులు సోమలింగడు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల బిల్లులు ఇవ్వాలి

చిన్నహుల్తి (పత్తికొండ గ్రామీణ),: మరుగుదొడ్లు కట్టుకోమంటారు, కట్టుకుంటే సకాలంలో బిల్లులు ఇవ్వరు అంటూ చిన్నహుల్తి గ్రామంలోని లబ్ధిదారులు ఆరోపించారు. మండల పరిధిలోని చిన్నహుల్తిలో శనివారం జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన అధికారులను కొందరు ఇలా నిలదీశారు. దీంతో సభలో కొంత సేపు గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. మరుగుదొడ్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికీ బిల్లులు ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాల్లోకి వేస్తుందని, ఎవ్వరూ ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని ఎమ్పీడీవో తెలిపారు. గ్రామ సర్పంచి హుల్తెమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్పీటీసీ సభ్యురాలు లింగమ్మ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వెల్దుర్తి: రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న తహసీల్దారు రామాంజులునాయక్



చిన్నహుల్తిలో అధికారులను నిలదీస్తున్న లబ్ధిదారులు

హలో... ఈనాడు



బండిగేరి వీధిలో మురుగు కాలువ దుస్థితి

పత్తికొండ గ్రామీణ, న్యూస్‌టుడే: మేజర్ గ్రామ పంచాయతీ, నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారా? ఇళ్ల ముంగిట సమస్యలతోపాటు పరిసర ప్రాంతాల్లోని సమస్యలను ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నారా? ఇక ఆ చింత వీడండి. హలో ఈనాడు చరవాణి: 70939 81612కి చేసి సమస్యను తెలియజేయండి. మీకు ఆసక్తి ఉంటే ఆ సమస్య చిత్రాన్ని తీసి, దానికి వివరణ రాసి ఇదే నెంబర్‌కు వాట్సప్ చేయండి. ఇలా వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరం పరిష్కరించేలా కృషి చేస్తాం.

సమస్య: పట్టణంలోని 2వ వార్డులో ఇళ్ల సమీపంలోనే చెత్తా చెదారాన్ని పడేస్తున్నారు. దీంతో పందుల బెడద అధికంగా ఉంది. పరిసర ప్రాంతాల ప్రజలు వ్యాధులు ప్రబలే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **-సత్తార్‌వలి, కాలనీ వాసి**

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బంది కొరత కారణంగా అక్కడక్కడా కొంత చెత్త పేరుకుపోతోంది. ప్రతి రోజు కొన్ని వార్డుల్లో మురుగు కాలువలు శుభ్రం చేయిస్తున్నాం. సమస్య తీవ్రంగా ఉన్న చోట తక్షణమే చెత్తను తొలగించే పనులు చేపడతాం. బండిగేరి వీధిలో మురుగుకాలువను వెంటనే బాగు చేయిస్తాం.
-వెంకటేశ్వర్లు, శానిటరీ అధికారి

సమస్య: ఇళ్లలోని చెత్తను బయట వేయాలంటే ఇబ్బందిగా ఉంది. చెత్తకుండీలు లేదా చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన రిక్షాలు అన్ని వీధుల్లోకి వస్తే బాగుంటుంది. **-రహీంతుల్లా, కాలనీవాసి**

సమాధానం: పత్తికొండ గ్రామ పంచాయతీలో మూడు నాలుగు చెత్త సేకరణ రిక్షాలు మాత్రమే ఉన్నాయి. అవి కూడా ఇరుకు సందుల్లోకి వెళ్లడానికి అవకాశం లేదు. అదనపు సిబ్బంది, రిక్షాలు వస్తే ప్రతి వీధికి పంపుతాం. **- వెంకటేశ్వర్లు, శానిటరీ అధికారి**

సమస్య: పత్తికొండ పట్టణంలోని గాంధీనగర్ వద్ద ప్రధాన కాలువలో బురద పేరుకుపోయింది. దీంతో పరిసర ప్రాంతాల ఇళ్ల వారు మురుగు కంపుతో ఇబ్బంది పడుతున్నారు. కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. పూడుకుపోయిన మట్టిని తీసేయాలి. **-కాశన్న, కాలనీ వాసి**

సమాధానం: కాలువల్లో పేరుకుపోయిన మట్టిని ఎప్పటికప్పుడు తొలగిస్తున్నాం. గాంధీనగర్‌లోనూ కాలువలు శుభ్రం చేయిస్తాం. మురుగునీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకొంటాం.
-కృష్ణకుమార్, ఈవో

సమస్య: చిన్నహుల్తి గ్రామంలోని వీరభద్ర ఆచారి కాలనీలో రహదారి మధ్య మురుగునీరు ప్రవహిస్తున్న కారణంగా కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. కాలనీలో సీసీ రహదారి వేసి మురుగు కాలువలు ఏర్పాటు చేయాలి. **-చంద్రశేఖర్, కాలనీవాసి**

సమాధానం: గ్రామంలో చాలా చోట్ల సిమెంటు రహదారులు ఏర్పాటు చేశాం. వీరభద్ర ఆచారి కాలనీ మురుగు పరిస్థితి మా దృష్టికి వచ్చింది. తక్షణ సమస్య పరిష్కారానికి రహదారిలో మట్టి వేస్తాం. **-రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి**

సీపీఐ మండల కార్యదర్శిగా సుధాకర్

పత్తికొండ గ్రామీణ, న్యూస్‌టుడే: పత్తికొండ మండల, పట్టణ కార్యదర్శులుగా కడవల సుధాకర్, బి.సురేంద్రకుమార్‌లు ఎన్నికయ్యారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన మండల, పట్టణ కమిటీ సమావేశాల్లో సభ్యులు వీరిని ఎన్నుకొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యదర్శులు సుధాకర్, సురేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను చేపడతామన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వ్యవసాయ కూలీలు, కార్మికులు, కర్షకులను కూడగట్టి పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

చదువు, ఆటపాటల్లో పోటీపడాలి

చాగలమర్రి, న్యూస్‌టుడే: చదువు, ఆటపాటల్లో విద్యార్థులంతా పోటీపడాలని ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక వాసవీ జూనియర్ కళాశాల (ఎయిడెడ్) వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన దీనిలో వాసవీ విద్యాసమాజం గౌరవాధ్యక్షులు మురికి వేణుగోపాల్, జూనియర్, డిగ్రీ కళాశాలల కరెస్పాండెంట్లు ఆర్.శ్రీనివాసరావు, గురుప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రత్యేక వక్తగా హాజరైన విశ్రాంత తెలుగు అధ్యాపకులు కృష్ణమూర్తి విద్యార్థినీ, విద్యార్థులకు పలు సలహాలూ, సూచనలు ఇచ్చారు. ఇందుకు ముందుగా వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఆపై సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులంతా ఆడి, పాడి ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు రామసుబ్బారెడ్డి, రామకృష్ణ భగవాన్ పాల్గొన్నారు.



పెళ్లికానుక మంజూరు పత్రాలు అందజేస్తున్న శ్యాంబాబు

పేదల చిరునవ్వులే.. ముఖ్యమంత్రి ఆకాంక్ష

పత్తికొండ పట్టణం, న్యూస్‌టుడే: పేదల కన్నీళ్లు తుడుస్తూ ఆర్థికచేయూతనిస్తూ వారి మొహాల్లో చిరునవ్వులే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కేఈ శ్యాంబాబు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం జరిగిన ఓ కార్యక్రమంలో పేద ముస్లిం యువతుల వివాహానికి ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున పెళ్లి కానుకగా రూపొందించిన దుల్హన్ పథకం కింద 50 మంది మహిళలకు మంజూరైన పత్రాలను ఆయన అందజేశారు. వారి బ్యాంకు ఖాతాల్లోకి ప్రభుత్వం సొమ్ము జమచేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సాంబశివారెడ్డి, నరసింహయ్యచౌదరి, బి.టి.గోవిందు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతత ధ్యానంతో సాధ్యం

పత్తికొండ పట్టణం, న్యూస్‌టుడే: ధ్యానంతోనే మానసిక ప్రశాంతత సాధ్యమని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం రాజయోగిని బ్రహ్మకుమారి పుష్ప అన్నారు. విశ్వవిద్యాలయ స్థానిక శాఖా కార్యాలయంలో ఐదు రోజులు నిర్వహించే రాజయోగ శిక్షణ తరగతులను శనివారం ఆమె ప్రారంభించారు. వైద్యపరంగా ధ్యానం విశిష్టతను ఆమె వివరించారు. సమాజంలో ఈ మార్పు కోసం విశ్వవిద్యాలయ రాజయోగ శిక్షణ తరగతులను నిర్వహిస్తోందన్నారు. బ్రహ్మకుమారి శ్రీలక్ష్మి, ఓం శాంతి సభ్యులు రంగస్వామి, రంగన్నలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈశ్వరీయ విద్యాలయం రాజయోగిని బ్రహ్మకుమారి పుష్ప

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

పిల్లల్లో నైపుణ్యాలకు ఆనంద లహరి

యడవలి (మద్దికెర), న్యూస్‌టుడే: ఆనంద లహరి కార్యక్రమం ద్వారా పిల్లల్లో నైపుణ్యం పెరుగుతుందని ఎంపీపీ పద్మావతి, జడ్పీటీసీ సభ్యుడు పురుషోత్తమచౌదరి, ఎంఈఓ రంగస్వామి అన్నారు. శనివారం మండలంలోని యడవలి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో వారు ఆ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలకు ట్యాబ్‌ల ద్వారా విద్యాబోధన జరుగుతుందని చెప్పారు. గ్రామ సర్పంచి నెట్టి కంఠమ్మ, యాజమాన్య కమిటీ అధ్యక్షుడు ఓబులేసు, ఆయాశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews